1. Yemmiganur, Kurnool District, Preliminary Notification issued.
2. Markapur, Kurnool District, Preliminary Notification issued.
3. Dharmavaram, Anantapur District, Preliminery Notification issued.
4. Rayadurg, Anantapuram district, Preliminery Notification issued.
5. Kadiri, Anantapur district, Preliminary Notification issued.
6. Ponnur and Nidubrole, Guntur district, Preliminary Notification issued.
7. Chilakaluripeta, Guntur district, Preliminary Notification issued.
8. Vetapalem, Guntur district, Preliminary Notification issued.
9. Sattenapalli, Guntur district, Preliminary Notification issued.
10. Nidadavole, West Godavari district, Under scrutiny.
11. Kovvur, West Godavari district, Under scrutiny.
12. Jaggayyapeta, Krishna district, Under scrutiny.
13. Nuzvid, Krishna district, Under scrutiny.
14. Vuyyuru, Krishna district, Under scrutiny.
15. Chodawaram, Visakhapatnam district, Under scrutiny.

[c] The proposals relating to conversion of Yemmiganur and Markapur panchayats in Kurnool District into

Municipalities are under consideration of the Government. Preliminary notification has already been issued in regard to both the panchayats.

(ఎ) మదనపల్లి మరియు కావలి. కాని కోర్టు స్టే ఆర్డర్ వల్ల కావలి ఇంకా పంచాయతీగానే పరిగణింప బడుతున్నది.

(బి) ఈ క్రింద పేర్కొనబడిన పంచాయతీలను పురపాలక సంఘములుగా మార్పు ప్రతిపాదనలు ప్రభుత్వ ఆలోచనలో ఉన్నవి. ఎమ్మిగనూరు, మార్కాపూర్, ధర్మవరం, రాయదుర్గం, కదిరి, పొన్నూరు, నిడుబ్రోలు, చిలకలూరిపేట, వేటపాలెం, సత్తెనపల్లి, నిడదవోలు, కొవ్వూరు, జగ్గయ్యపేట, నూజివీడు, వుయ్యూరు. మరియు చోడవరం.

(సి) కర్నూలుజిల్లాలో ఎమ్మిగనూరు, మార్కాపూర్, పంచాయతీలను పురపాలక సంఘములుగమార్పు ప్రతిపాదనలు ప్రభుత్వంవారి ఆలోచనలో ఉన్నవి. ఈ మార్పువిషయం ప్రాథమిక ప్రకటనలో ప్రచురించబడినది.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు : ఎమ్మిగనూరు పంచాయతీలో మరికొన్ని గ్రామాలను చేర్చే ఆలోచన గలదా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య : ప్రత్యేకప్రశ్న అవసరం.

LEASE OF TEMPLE LANDS OF
SRI PRASANNA KASI VISWESWARASWAMI, VATAMBEDU

1101—

* 2185 Q.—*Sri S. Vemayya:* Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state :

(a) whether the Government are in receipt of the representation, dated 2nd August, 1962 from Sri S. Vemayya, M. L. A. regarding lease of temple lands of Sri Prasanna Kasi Visweswaraswami, Vatambedu village, Sullurpet taluk, Nellore district (vide Government's No. 2450/E. II/62-2, dated 13th August, 1962) ; and

(b) if so, the action taken thereon ?

The Minister for Religious and Charitable Endowments (*Smt. T. N. Sadalakshmi*) : (a) Yes. Sir.

(b) As the lands belonging to the temple had already been leased out for a period of six years, no action could be taken on the representation.

శ్రీ ఎస్. వేమయ్య : Leaseకు ఇచ్చిన తరువాతకూడ ప్రభుత్వానికి రావలసిన దబ్బు కట్టుటలో violate చేశారు. ఇతరులు అంతకంటె ఎక్కువ ఇస్తామని ముందుకు వస్తున్నారు. అలాంటప్పుడు ప్రస్తుత lease ను ఎందుకు cancel చేసి ఇతర సొసైటీలకు ఇవ్వకూడదు ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : Lease సరిగా కట్టుటలేదు. ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరాలేదు.

RELIGIOUS INSTITUTIONS

1102—

* 2547 Q.—*Sri P. Rajagopal Naidu [Put by Sri Ramachandra Rao Deshpande]:* Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

the number of religious institutions in the State published under Section 38 during 1961-62 ?

Smt. T. N. Sadalakshmi: No religious iustitution was published under Section 38 of the Act during 1961-62.

PRESENTATION OF PETITIONS

re:—Rehabilitation of Goldsmiths who have become unemployed consequent on the implementation of Gold Control Order.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : కేంద్రప్రభుత్వ గోల్డుకంట్రోలు వచ్చినందున నిరుద్యోగులైన స్వర్ణకారులు పునరావాసవృత్తి కోరుతూ, సమర్పించిన మహాజరులను కమిటీవారి పరిశీలనార్థమై present చేస్తున్నాను.

Mr. Speaker : Petitions presented.

I will send them to the Petions Committee for examination. They will send their recommendations.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

Re:—Slow-down or dropping of the construction of the Heavy Electricals at Ramachandrapuram by the Government of India.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ ఫ్యాక్టరీనిర్మాణం ఎక్కడ ఆపివేయబడుతుందోనని ప్రజలు ఆందోళన చెందడం, ప్రభుత్వం ఆలోచించడం తర్వాత దాని నిర్మాణం యథాతథంగా కొనసాగుతుందని తెలియజేయడం జరిగింది. అంతవరకు చాలా సంతోషమే. ఐతే ఇప్పుడుకూడ మరికొన్ని అనుమానాలు ఉన్నవి. అక్కడ ఉన్న foundry ని ఇంతకుముందు కొంత భోపాల్, కొంత హరిద్వార్, మరికొంత తిరుచునాపల్లికి తీసుకొని పోయినట్లుగా తీసుకపోతారనే అనుమాన మున్నది. ఆ foundry అక్కడ సుస్థిరంగా ఉంటుంది అనుకొనునట్లు చేయుటకు ఒక Administrative officer ను నియమించిన ఈ యూనిట్‌ను definite గా recognise చేశారనే సంతృప్తి ఉంటుంది. దీని expansion నిమిత్తం స్థలాలు తీసుకున్న రైతులలో అసంతృప్తి ప్రబలకుండా చెయాలనీ; ఈ నిర్మాణంతో slow-down కాకుండా నిర్మాణం జరుగునట్లు కేంద్రప్రభుత్వంతో కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి) : ఈ విషయమై నేను వివరంగా చెప్పాను. పత్రికలవారికి కూడ తెలుసు. ఏ అనుమానాలు లేవు. మొదట నూరు మెగావాట్ల్సు జెక్ గవర్నమెంటు చేయగలుగుతుందా ? లేదా ? లేక కనీసం 60 మెగావాట్లు చేస్తుందా ? లేదా ? అనే అనుమానం వచ్చింది. అప్పుడు ఫ్యాక్టరీ నిర్మాణం నిలుపుచేయువలసి ఉంటుందని కేంద్రప్రభుత్వం ఆలోచించినమాట నిజమే. అందువల్ల దేశంలో అలజడి వచ్చింది. అందులో తప్పులేదు. ప్రజలు, ప్రభుత్వం అసమ్మతి తెలియజేసిన పిమ్మట కేంద్రప్రభుత్వం జెక్ ప్రభుత్వంతో ఆలోచించి 60 మెగావాట్లును install చేయుటకు అంగీకరించడం జరిగింది. తరువాత నూరు మెగావాట్ల్సు వరకు అభివృద్ధిచేయుటకు కూడ అంగీకరించారు. శ్రీ సి. సుబ్రమణ్యం హైదరాబాదు వచ్చినప్పుడు ఆ విధంగా స్పష్టంచేశారు. అంతేగాక ప్రధానమంత్రిగారు కూడ ఈ ఫ్యాక్టరీని ఇచ్చటే నిర్మాణం చేయబడుతుందనీ, అభివృద్ధి చేయబడుతుందనీ అందులో అనుమానానికి ఆస్కారం లేదనీ ఉత్తరం వ్రాశారు. అందువల్ల ఇక మనమేమి అనుమానించనవసరం లేదు.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు క్రొత్త విషయం చెప్పుతున్నారు. Foundry విషయంలాంటిది నా దృష్టికి రాలేదు. అలాంటిదేమైనా ఉంటే మార్చకూడదని కేంద్రాన్ని కోరుతాము. ఇక Administrative Officer ఎక్కడో ఒక చోట కాకుండా హరిద్వార్ మొదలైన ప్రాంతాలన్నింటికి కలిపి ఒకరే ఉంటారు. నిర్మాణం

విషయంలో ప్రభుత్వం మెలకువగా ఉంటూ ఆంధ్రప్రాంతానికి నష్టం జరుగకుండా చూస్తుందనే హామీని గౌరవసభ్యులకు, ఆంధ్రప్రజలకు యిస్తున్నాను.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64.

Voting of Demands for Grants

Demand No. I Land Revenue — Rs. 91,93,000.

Demand No. X District Administration and Miscellaneous — Rs. 5,32,17,000.

Demand No. XLII Compensation to Zamindars Rs. 1,55,41,000.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి : అధ్యక్షా, నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూమంత్రిగారు ఉన్నతన్ కమిటీ రిపోర్టు వచ్చిందని, కాని దానిని చదవలేదని చెప్పారు అడ్మినిస్ట్రేషన్‌ను బాగుచేయాలని ఎన్నో రిపోర్టులు వచ్చినవి. గోర్వాల్, కొన్ని అమెరికన్ కమిటీలు వచ్చి కేంద్రప్రభుత్వానికి తమ రిపోర్టులను సమర్పించారు. కాని మంత్రులు ఆ కమిటీల నివేదికలను చదువకపోవడం, వాటిని అమలులో పెట్టక పోవడం చాలా విచారకరంగా ఉన్నది. ఇప్పటికైనా శ్రద్ధతీసుకొని ఆ నివేదికలను సమగ్రంగా పరిశీలించి అడ్మినిస్ట్రేషన్ బాగుచేయుటకు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ఇక land revenue శాఖ స్వాతంత్ర్యం రాకముందు ఎలాఉన్నదో ఇప్పుడూ అలాగే ఉన్నది. అది కేవలం revenue collecting department గా తయారైనది, కలెక్టర్లు, డెప్యూటీ కలెక్టర్లు, తహసిల్‌దార్లు ఆఫీసులలో, విధులలో ఎన్నో మార్పులు జరుగవలసి ఉన్నవి. మనం ప్రణాళికద్వారా సంక్షేమం కొరకు, అభ్యుదయంకొరకు పాటుబడుతున్నాం. దానికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం ప్రజానీకానికి అందుబాటులో ఉండాలి. అలా గాక కేవలం tax collection కొరకు వారిని ఇవ్వంది పెడితే లాభంలేదు.

యింటువంటి బడ్జెటు సమావేశాలలో 10 సంవత్సరములుగా చెప్పుతూనే వచ్చాము గాని దానిలో మాత్రము ఎటువంటి మార్పులు రాలేదు. పోయిన మార్చిలో బడ్జెటు సమావేశం జరిగింది. అప్పుడు కూడా చెప్పాం. ఇప్పుడు కూడా ఎన్నో ఉపన్యాసాలు విన్నాము. సభ్యులు సలహాలు ఇచ్చారు, వాటి ప్రకారము ఏవైనా మార్పులు చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని బలపరిచి పటిష్టంగా చేశారా అంటే చేయలేదు. సమర్థనీయులైన ఉద్యోగులను వేసి భర్తీ చేశారా అంటె చెయ్యలేదు. తప్పు చేసిన ఉద్యోగులకు శిక్షలు యిచ్చారా అంటే అది కూడా చేయలేదు. ఏవోవో procedural మార్పులు చేశామని మంత్రిగారు అన్నారు గాని spectacular achievements

యీ సంవత్సరం లోపల ఏమి చేయగలిగారో మంత్రిగారు తమ జవాబులో చెప్పుతారని ఆశిస్తున్నాను. తరువాత వారు రెవిన్యూ శాఖ నిర్వహణపై వివరిస్తూ నానాట పెరుగుతున్న శ్రేయోరాజ్య అవసరాలను తీర్చడం కోసం అదనపు రాబడి సమకూర్చుకోవడానికి అదనపు శిస్తు శాసనం ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ చట్టం ద్వారా 16 కోట్ల 50 లక్షల రూపాయలు వస్తుందని వివరించారు కూడా. కాని యివి ఎంతవరకు నిజమో వివరించాలని కోరుతున్నాను. తరువాత ఈ అదనపు శిస్తు శాసనంలో చాలా లోపాలు వున్నాయి. వాటిని సవరించగలమని ఎక్కడా వివరించలేదు. అందుచేత ఒక కమిటీని తొందరగా వేసి యీ లోపాలను సవరించాలని కోరుతున్నాను. తరువాత అమలులో వున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఆదాయం సమకూర్చే ఉద్దేశ్యముతో 11 కోట్ల రూపాయలకు పైగా వున్న బకాయీలను ప్రభుత్వము వసూలు చేయదలచుకున్నట్లు చెప్పారు. కాని ఆ మొత్తములో 5 కోట్ల రూపాయలు మాత్రం వారు వసూలు చేయగలిగారు. బీదలకు ఎక్కువ యిబ్బంది కలిగించవద్దని చెప్పామని కూడా చెప్పారు. కాని నేను మనవిచేసేదేమంటే చాలాచోట్ల యీ బకాయీలు బీదల వద్ద నుంచి కూడా నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఎవరు ఇవ్వగలుగుతారు—ఎవరు ఇవ్వలేరు అన్న విచక్షణ లేకుండానే వసూలు చేయడం జరుగుతున్న, ఇవ్వగలిగిన వారి నుంచి వసూలు చేయడం జరుగలేదు. నిదర్శనంగా మా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ తాలూకాయే చాలు. ఆ తాలూకాలో 10 రూపాయలు 5 రూపాయలు బకాయీలు వున్నవారి నుంచి ఆస్తులు జప్తు చేసిన ఘటనలు ఎన్నో వున్నాయి... మనము ఏవేవో orders యిక్కడి నుండి పంపాము కదా. ప్రజలకు యిబ్బంది ఏమీ వుండదని చెప్పడమే కాదు. అసలు ప్రభుత్వం యొక్క యంత్రాంగంలో వున్న లోపాలను సవరించి తగువిధమైన కట్టుదిట్టాలు చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. పోతే యిక procedural delays ను గురించి చాలా మంది సభ్యులు చాలా సూచనలు చేశారు. మనదగ్గర అమలులో ఉన్న టాటెన్‌హామ్ సిస్టమ్ 18వ శతాబ్దానికి చెందినది. దానిని Tottenham system అని వాడుకలో అంటారు కూడా. ఈ system మన శ్రేయోరాజ్యకార్యకలాపాల కనుగుణ్యంగా లేనందువల్ల పనులు సాగకుండా వున్నాయి. అందుచేత యీ system ను తీసివేసి ఒక క్రొత్త systemను evolve చేయాల్సి వుంటుంది. Procedure simplification ను గురించి కొన్ని methods suggest చేయాలని కోరగా revenue శాఖకు సంబంధించినటువంటి suggestions వచ్చాయి. వాటిని ఏ విధంగా implement చేయాలో తెలుసుకొనేందుకు ఒక non-official తో గాని officials తో గాని కమిటీని నియమించి district administration improve చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఈ red-tape ను నిర్మూలించాలని కూడా మంత్రిగారిని కోరుతున్నాను. ఇక "better distribution and scheduling of work" and

elimination of unnecessary reports and forms గురించి చెప్పాలంటే చాలావుంది. ఒక కలెక్టరుగాని డిప్యూటీ కలెక్టరుకుగాని ఒక పిటిషన్ పెట్టుకుంటే దాని ఆతీ గతీ తెలియదు. ఎన్నోసార్లు ఆ పిటిషన్ ఏ stage లో వుందో తెలుసుకోవడానికి ఆఫీసుల వెంబడి తిరగవలసి వస్తుంది. ఉదాహరణకు బావులకు సబ్సిడీ కావాలంటే ఒక్కొక్క బావికి 750 రూపాయలు యిస్తారు. ఇది మంజూరు కావడానికి ఎంతో procedure వుంది. ఈ అనవసరమైనటువంటి procedure ను తొలగించాలని మంత్రిగారితో నేను విన్నవించుకుంటున్నాను. మరొక ముఖ్య విషయమేమంటే ప్రస్తుతము ప్లానింగు శాఖకు రెవిన్యూ శాఖకు మధ్యను co-ordination లేదు. అటువంటి co-ordination వుండడం ఎంతైనా అవసరం. మన ఆంధ్ర ప్రదేశ్‌లో village levelలో planning, revenue శాఖల మధ్య Co-ordination లేదు. Planning కు రెవెన్యూ శాఖతోను, రెవెన్యూకు planning తోను సంబంధం వున్నది. అందుచేత యీ co-ordination లో వున్న difficulties తొలగించి ఒక procedure ను evolve చేయడానికి రెవెన్యూ శాఖా మంత్రి ప్లానింగు శాఖామంత్రి కూర్చొని ఆలోచించాలని కోరుతున్నాను. అంతగా అవసరం అనుకొంటే high level లో ఒక co-ordination కమిటీని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. అలాగానే రెవెన్యూ బోర్డుకు సెక్రటేరియట్ కు మధ్య కూడా co-ordination లేదు. Co-ordination లేదని చెప్పడానికి చాలా ఉదాహరణలు వున్నాయి. ఒక డిప్యూటీ కలెక్టరును transfer చేయాలంటే రెవెన్యూ బోర్డు చేయాలా లేక సెక్రటేరియట్ చేయాలనే అంశంపై ఒక నెలరోజులు గ్రంథం జరిగిన తగాదా మనకందరకు తెలుసును. ఆ డిప్యూటీ కలెక్టరు పేరు చెప్పదలచుకోలేదు గాని secretariat వున్న తరువాత Board of Revenue ఎందుకు ఉండవలసి వచ్చిందో నాకు తెలియదు. వారికి Commisioners అని వగైరా పేర్లు పెట్టారు. Second member అని 3rd member అని ఒక్కొక్కరికి ఒక్కొక్క శాఖ అప్పగించారు. Reforms Committee అని ఒకదానిని వేశారు. ఇప్పటికైనా యీ అత్యవసర పరిస్థితి దృష్ట్యా యీ administration పై ఖర్చు తగ్గించే నిమిత్తం యీ Revenue Board ను abolish చేయాలని కోరుతున్నాను. అంతేకాదు, యీ Revenue Board policy making body కూడా కాదు. Policy making అంతా cabinet ది. పూర్వం నుంచి కూడా యీ Revenue Board appellate authority గా మాత్రం పని చేస్తోంది. అంతేకాకుండా Government officials లో కూడా security వుండాలి. Government ఏ policy చేసినా యీ officers యొక్క behaviour పైనా ఆ policy implemention ఎక్కువగా ఆధారపడి వుంటుంది. ఎంతటి in sincere administration ను అయినా Minister గారు చాకచక్యంతో పని చేస్తే ఆ administration బాగా నడుస్తుంది. మనం

ఎన్నో విధాల యీ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు పోదామను కొంటుంటే రెవెన్యూ డిపార్టుమెంటు వారు దీనిని అమలులో పెట్టుతుండలేరు. అటు వంటి నిదర్శనలు ఎన్నోవున్నాయి. తరువాత land reforms గురించి కూడా pamphlet లో కొంత వరకు చెప్పారు. Consolidation of holdings ను గురించి కూడా చెప్పారు గాని 1963–64వ సంవత్సరానికి డబ్బు మాత్రం కేటాయించలేదు. ఈ land reforms, consolidation of holdings (కమతాల ఏకీకరణ అంచనా) వాటి కర్తవ్యాలు ఎమిటో గవర్నమెంటు గాని రెవిన్యూ డిపార్టు మెంటుగాని గుర్తించినట్లు లేదు. ఈ consolidation of holdings విషయంలో నాకు కొంత అనుభవం వుంది. పూర్వం హైదరాబాదు గవర్నమెంటులో land commission అని ఒక దానిని ఏర్పాటు చేశారు. అప్పుడు నేను సభ్యుడుగా వున్నాను. పంజాబు పోయి చూశాము. అక్కడ యీ consolidation of holdings కొరకు ఒక విధమైన compulsion (an element of compulsion) ను తీసుకొచ్చి 5 సంవత్సరములలో ఆ డిస్ట్రిక్టులో consolidation of holdings చేశారు. ఇది చాలా exemplary కేసు. ఇక్కడ నుంచి కొందరు officers training అయి వచ్చారు. మన రాష్ట్రంలో కూడా ఒక శాసనం చేసి 5 సంవత్సరాలు అయింది. ఇది ప్రస్తుతం తెలంగాణాలో అమలులో వుంది. దీనిని ఆంధ్ర కూడా extend చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం యీ విషయానికి importance యిచ్చి శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. గ్రామాధికారుల విషయమై ఎన్నో సార్లు చర్చలు వచ్చాయి. పలువురు సభ్యులు నిన్ననే దీని విషయములో కొన్ని విషయాలు చెప్పారు. గ్రామాధికారులకు సరియైన వేతనాలు యివ్వడంలేదు. సరియైన వేతనాలు మీరు యివ్వలేరు. గ్రామాధికారులకు ఒక insititution చెల్లిస్తూ వచ్చింది. దీనిని కొందరు abolish చేయాలని చూస్తున్నారు. ఈ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఆపారు. గ్రామాధికారులకు జీతాలు పెంచడం లేదు అంటే రివల్యూషన్ తీసుకురావలసింది గ్రామమే కాబట్టి ఆ chanceను రాష్ట్రంపోగొట్టుకుంటోంది. దీన్ని గురించి మనకు సరియైనstatistics లేవు. 1952 లో గ్రామాధికారుల యొక్క సమస్య ఎట్లా వుందో 10సంవత్సరాల తరువాత కూడా అట్లాగే ఉందనిమనవిచేస్తున్నాను. అన్ని statistics గ్రామాధికారుల నుంచి సేకరించి ఏదో ఒక చర్య తీసుకొనేలాగున ఆలోచిస్తారని మంత్రిగారు పై జవాబులకు సమాధానాలు చెప్పాలని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎ. రంగారెడ్డి : (నగరం) అధ్యక్షా ! రెవిన్యూ శాఖ అమాత్యులు ప్రవేశపెట్టిన మూడు డిమాండ్లను నేను బలపరచడమేకాకుండా వారిని నేను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ శాఖ అమాత్యులు యిద్దరూ రైతు వర్గానికి

చెంది ఉన్నారు కాబట్టి రైతు యొక్క కష్టసుఖాలు శీఘ్రంగా తెలుసుకొనే వారు. కాబట్టి పల్లెపట్టులలో జరుగుతున్న యిబ్బందులను రైతులే స్వయంగా వచ్చి వారితో కష్ట సుఖాల చెప్పుకుంటూ వుంటే వారు సావధానంగా వింటూ ఉన్నందుకు వారిని అభి నందిస్తున్నాను. అయితే ఈ సందర్భంలో Land Revenue కి సంబంధించినటువంటి విషయం ఒకటి ఉంది. ఆ విషయము ఏమిటంటే అదనపు శిస్తులు వచ్చిన తరువాత తాలూకాలలోను, జిల్లాలలోను వాటి implementation లో కొన్ని పొరపాట్లు జరిగాయి. ఏటి కాల్వలు క్రాస్ బండ్స్ విషయంలోను యింకా యితరత్రా సాగు భూముల విషయంలోను implementation లో అపార్థం చేసుకొన్నారేమో తెలియదు గాని, కొంత పొరపాటు మాత్రం జరిగింది. వాటిపై రు 7/-ల శిస్తు ఉంది. కాని యింప్లిమెంటేషన్‌లో రు 14/-ల శిస్తు ఉందని వసూలు చేశారు. దీన్ని గురించి ముఖ్యమంత్రి గారిక్కి, రెవెన్యూ మంత్రిగారిక్కి 7 రూపాయల బదులు రూ 14 లు రైతులవద్ద తీసుకొంటున్నారని దరఖాస్తులు పెట్టుకున్నారు. వాటి విచారణకు గాను మంత్రిగారు వ్రాశారు. దాన్ని పరిశీలించాలని మీద్వారా కోరుతున్నాను.

1347వ ఫసలీలో హైదరాబాదు ప్రభుత్వంలో "కానూన్ యింతఖలే హరాజీ" అనేదాని క్రింద హైదరాబాదులో ఉండే ప్రజలు భూములు అమ్ముకోడానికి, కొనుక్కో డానికి వీలు ఉండేది. ఆనాటి నుంచి భూమి ఖరీదు చేసేవారు (కొనుక్కొనే వారు) ఏదో దొంగతనంగా సాదా కాగితాలపై దస్తావేజులు వ్రాసుకుంటూ ఉండేవారు. ఇప్ప టికి వాటిని ప్రభుత్వం గుర్తించలేదు. సాదా కాగితంపై రైతు కనుక దస్తావేజు వ్రాస్తె ప్రభుత్వ ఆగ్రహానికి గురి అవుతున్నాడు. రెవిన్యూ మంత్రిగారు రైతు బాధలు, కష్ట సుఖాలు, సాధకబాధకాలు గుర్తించి సాదా కాగితంపై రెవిన్యూ స్టాంపు, రిజిస్ట్రేషన్ ఫ్యూటీ అయిన వాటిని ప్రభుత్వం గుర్తిస్తె బాగుంటుందని సలహా యిస్తున్నాను.

ఈ సంవత్సరం సూర్యాపేట తాలూకాలో మూడు ప్రాంతాల్లో వర్షాలు పడ లేదు. దాని కారణంగా రైతులు చాలా బాధలు పడ్డారు. వ్యవసాయం చేయుటలో ఎన్నో యిబ్బందులు పడ్డారు. అందులో ముఖ్యంగా పినపాడు, మాచారం, దుంపాడు, లింగాలకొట్లపాడు ఈ అయిదు గ్రామాలలో వర్షాలు పతలేదు. పూర్వం చెరువు అలు గులు పారుతూ ఉండేటటువంటివి వర్షములు లేకుండా పోయినవి. తిరుమలగిరి, తొండ, యాటూరు, అనంతారం ఈ నాలుగు గ్రామాలలో వర్షాలు పడలేదు. మరొకవైపు (మానుకోట వైపు) లింగంపల్లి, మిరియాల గోపాఎరం గ్రామాలలో వర్షాలు పడలేదు. అందువల్ల మోటలు, యింజనులతో రైతులు సతమతమైనారు. కాని యిన్నాళ్లు ఉండే శిస్తులే కాకుండా అదనపు పన్నులు కట్టుకోవలసి వస్తోంది. రైతుల సాధక బాధకాలను దృష్టిలో ఉంచుకొని సూర్యాపేట తాలూకాయందలి ఈ 15 గ్రామాల రైతులకు కొంత రెమిషన్ యిప్పించుటకు గాను ఆలోచిస్తారని నమ్ముతున్నాను. ఈ మూడు ఏరి

యాలలో తగు విచారణ జరిపించమని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే రైతు శిస్తులు కట్టవలసి వచ్చినప్పుడు తమ యింట్లో కూర్చుని లెక్క వేసుకునేటటువంటి సౌకర్యాలు రెవిన్యూ మంత్రిగారు శాసనాలలో కొంత సౌకర్యం కల్పించాలి. కొన్ని కట్టు దిట్టాలు చేయాలి. లేకపోతే రైతును అనేక తీరుల పటేలు, పట్వారీలు వత్తిడులు చేస్తూఉంటారు. పటేలు అంటాడు నీ పేర 5 ఎకరాల భూమి వ్రాస్తాను. నీవు నాకు ఏమి యిస్తావు అని అడుగుతూ ఉంటాడు. ఇప్పుడు రైతు అదనపు శిస్తు భరిస్తున్నాడు. ప్రభుత్వం వేసిన అదనపు శిస్తు వసూలు విషయంలో శాసనబద్ధంగా orders పాలిస్తేనే గాని రైతుకు అదనపు శిస్తు కట్టిన సంతోషం ఉండదు. కావున రైతుకు ఎటువంటి బాధలు లేకుండా చేయాలని రెవిన్యూ మంత్రిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): అధ్యక్షా, ఈ Revenue పద్దును ఏవిధంగానో బలపర్చడానికి కూడా అస్కారం లేదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే ఇప్పుడు మొదటి గౌరవ మంత్రిగారు మాత్రం ఈ అదనపు భూమి శిస్తు చట్టం ఏదో tail end లో వున్న భూములకు, యేదైనా జలపాదు లేని భూములకు సౌకర్యం కల్పించడానికి ఈ amendment తీసుకువచ్చారని అన్నారు. దానివల్ల ఎంతో సౌకర్యం కలుగుతుంది అన్నారు. Government వారి demand estimate లో ఇదివరకు ఉన్నట్టి estimate కి అదనపు భూమిశిస్తులో amendment ద్వారా వచ్చినటువంటి estimateకి తేడా వుండవచ్చునే గాని, పేద భూములకు tail end భూములు బాగుపర్చడానికి అని చెప్పేదానికి ఏమాత్రం అస్కారం లేదు. అది శుద్ధ అబద్ధం అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా! ఈ amendment యొక్క స్వభావం తమకు తెలిసినదే. నీటి వనరుల ఆయకట్టుపై ప్రాతిపదిక మీదనే ఈ amendment వచ్చింది ఈ tail end భూములకు ఈ సౌక్యం కోస్తాభూములకు ఈ సౌకర్యం అన్న పరిస్థితి లేదు. మొదటి రెండు group లోను, రెండు భాగాలు చేసారు. ఈ వివరాలలోకి యిప్పుడు వెడితే ఈ Act అంతా చర్చించినట్లు అవుతుంది. నేను సూక్ష్మంగా మీకు మనవి చేస్తాను. మొదట ఈ group లలో 1-5 తరాలు ఒక గ్రూపు 6, 7, 8 తరాలు మరో group, 9, 10, 11 తరాలు ఇంకో group చేసారు. దానిని దృష్టిలో పెట్టుకుని పేద తరాలకు మేలు చేసామా లేదా అంటున్నారు— కాని 3, 4 group ల పరిస్థితి విచారిస్తే దేశంలో మొత్తంమీద భూములు ఎక్కువగా 60, 70 వంతులు భూములు అన్ని 3, 4 group లోకి వస్తాయి. 3, 4 group లో ఈ తర విభాగాంతర విభేదం లేనేలేదు. ఈ 3 గ్రూపులో ఉన్నటువంటి ప్రాతిపదిక 500 ఎకరాల నుంచి 5,000 ల వరకు ఒక slab యిచ్చి యిది అంతా మూడవ group అన్నారు. 500, 5000 నుంచి ఒక block చేసారు. ఈ block చేసి ఒకటే rate నిర్ణయించారు. ఇందులోని సముద్రతీర ప్రాంతమో లేక చవిటి నేలలకో లేకపోతే tail end భూములకో ఆ

సౌకర్యం కలిగింది అని argument చేస్తున్నారు. అది అర్థంలేని argument అని నేను మనవి చేస్తున్నాను. ఏ విధమైన ఆస్కారం ఎప్పుడో జరుగలేదు. అది జరగడానికి కూడా చట్టం ప్రకారంగా వారు 90 conference లు పెట్టుకొని జిల్లా అధికారులు Revenue అధికారులు, conference లు పెట్టుకొని ఈ 500 ఎకరాలు, 5000 ఎకరాలు అని 50 ఎకరాలు, 500 ఎకరాలు అని, యిది 50 ఎకరాలలోపు అని ఈ difference లో ఉన్నటువంటి వాటికి ఏవిధమైన ఆస్కారం లేదు. పొరపాటు అధ్యక్షా! 5 వందలు, 50 వేలు ఎకరాలునుండి 50 ఎకరాలునుంచి 5 వేల ఎకరాలు ఒక slab పెట్టి ఒక group అన్నారు. 50 ఎకరాలలోపు అన్నీ నాల్గవ గ్రూపు అన్నారు. ఈ నాల్గవ group లో 50 ఎకరాల ఆయకట్టు వున్నదానికి minimum 9 రూపాయలు ఒకచేపంట పండిస్తే భూమిశిస్తు 9 రూపాయలు అన్నారు. 49 ఎకరాలు వుండేదానికి 6 రూపాయలు అన్నారు. 49 ఎకరాలనుంచి 50 ఎకరాలను ఆయకట్టు మారితే 10 పుట్లు పంట 20 పుట్లు పంట అవుతుందా? ఆయకట్టు మారినంత మాత్రాన భూమి సారం పెరుగుతుంది. పంట ఉత్పత్తి పెరుగుతుంది అని ఊహించడం చాలా పొరపాటు. అని మనవి చేస్తున్నాను. అందువల్ల యిది పేద భూములకు tail end భూములను ఉద్ధరించడానికి తెచ్చిన amendment అని అనడం పొరపాటు అని నేను మీకు మనవి చేస్తున్నాను. ఇటువంటివి చాలా introduce వున్నాయి. వంశధర, పైరిజావల్ అంతా కూడా మొత్తం రెండవ group లోకి వచ్చింది. ఈ రెండవ group లోకి వెళ్ళినానరికి minimum 15 రూ. లు కట్టాలి. ఈ రోజున థరిఖానక్ క్రిందను, కళింగపట్నం కోస్తాలో రూ. 3 చెల్లిస్తున్నా, పట్టాదారు భూమిశిస్తు యిప్పుడు ఈ చట్టం వల్ల 15 రూపాయలు కట్టవలసి వస్తున్నది. 5 రెట్లు, కొన్నిచోట్ల 3 రెట్లు పెరుగుతున్నది. రూపాయికి రూపాయి అని చెప్పి అదనపు భూమిశిస్తును 3, 5 రెట్లు పెంచడం అన్యాయం అని చెబుతున్నాను. చిన్న group లో గాని, పెద్ద group లో గాని 20 సెంట్లు, 50 సెంట్లు, రెండు ఎకరాల రైతులు ప్రతి group లోను వున్నారు. వారికి స్వయం పోషక శక్తి చాలదు. వారికి వున్నటువంటి పంటమీద వచ్చిన ఆదాయం వారి కుటుంబ జీవనానికి సరిపోదు గనుక నిజంగా వాళ్ళకు సహాయం చేయాలంటే ఈ ప్రాతిపదిక తప్పు అని దీనిని సవరించినప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. మరేవిధంగాను జరుగదు అని నేను మనవి చేసుకుంటున్నాను.

Demand notices లేకుండా యిప్పుడు శిస్తులు వసూలు చేస్తున్నారు. ఇది ఎంతటి అన్యాయమో Revenue Code కు ఆచరణలో ఉన్నటువంటి పద్ధతులకు చాలా తేడా వుంది. Demand notice అడిగితే తరువాత యిస్తాం ముందు రూపాయలు కట్టితే లెక్కలు తరువాత చూసుకుందాం లేకపోతే జప్తు చేస్తాం అంటున్నారు. జప్తు చేసే అధికారం ఈ Revenue అధికారులకు ఏ విధంగా ఉన్నదని నేను

అడుగుతున్నాను. Demand notice కు ఆస్కారం యివ్వకుండా, యెన్నో నెంబరు, భూమి విస్తీర్ణం యింత, అదనపు చట్టం ప్రకారం యింత చెల్లించాలి అని demand notice యివ్వకుండా అడిగే అధికారం ఏ అధికారికి వుంది అని నేను అడుగుతున్నాను. అది చాలా అక్రమం. దానిని ప్రతిఘటించే హక్కు ప్రతి రైతుకు వున్నది అని నేను మనవి చేస్తున్నాను. Demand notice యివ్వకుండా యిందుకు యే అధికారి వచ్చినా తలుపులు వేసి ఆ అధికారిని బయటకు పొమ్మనే అధికారం ప్రతి రైతుకు వున్నది.

శ్రీ జి. సూర్యనారాయణ : శిస్తు వసూలు చేసేటప్పుడు మామూలుగా రెండు, మూడుసార్లు అడుగుతారు. అంతకీ పలక్కపోతే 15 రోజులు time పెట్టి demand notice యిస్తారు.

శ్రీ జి. లచ్చన్న : గౌరవ సభ్యులు సూర్యనారాయణ గారికి నేను అదే మనవి చేస్తున్నాను. Demand notice అడిగే హక్కు రైతుకు వుంది ఆ Demand notice యివ్వకుండా జప్తు చేసే హక్కు ప్రభుత్వ అధికారికి లేదని మాత్రంమనవి చేస్తున్నాను. అందువల్ల గౌరవ సభ్యులు చెప్పినదానికి నేను చెప్పినదానికి తేడా లేదు. ఇవ్వమని నేను అడుగుతున్నాను. ఇచ్చి వసూలు చేయండి. ఏ రైతుకు కూడా ఎకరాబంది ఎంతో కూడా తెలియకుండా వుంది.

అధ్యక్షా! ఈ abolition of estates లో క్రొత్తగా resettlement అయినాయి. ఈ resettlement గురించి Revenue మంత్రిగారు చాలా శ్రమ తీసుకున్నారు. అందుకు నా కృతజ్ఞతనే కాకుండా రైతుల తరపునకూడా అభివందనలు తెలియజేస్తున్నాను. అయితే దీనిని గురించి కూడా ఒక చిన్న మనవి. ఈ అదనపు భూమిశిస్తుల demand notice లు రైతులకు అందేటట్లు చేయాలని. యిప్పుడు ఏవో Pass Book అమలులో పెట్టమన్నారు. యింతవరకు Pass Book అమలు పెట్టినట్లు మాకు తెలియదు. మంత్రిగారు చెప్పినటువంటి విషయంచూస్తే వారు Pass Book ను అమలులో పెట్టవలసిందని 22-7-1960 వ తేదీన 1354 G. O. లో జారీ చేశామని చెబుతున్నారు. కాని యింతవరకు 1963 సంవత్సరం వచ్చినా ఒక్క రైతుకు Pass Book రాలేదు. చాలా ఎక్కువమంది చదువులేనివారు అన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. అందువల్ల పూర్తిగా ప్రతివారికి రశీదు యిచ్చే పద్ధతి సవ్యంగా వుంటుంది గాని pass book పెట్టి వారు చూచుకోవడం చాలా కష్టమైన విషయం అని మనవి చేస్తున్నాను. ఇంకో ముఖ్య విషయం నేను మనవి చేస్తాను. (శ్రీ)కాకుళం జిల్లాకు సంబంధించి ఒక్క విషయం తమ దృష్టికి తీసుకు వస్తాను. 27-1-62 తేదీన ఫలానా ఫలానా భూములు ఈ అదనపు చట్టం ప్రకారంఫలానా group లోకి వస్తాయి

అని ఒక notification జారీ చేసే అధికారం జిల్లా Collector కు మన చట్టం యిచ్చింది. 27-1-62 తేదిన Srikakulam జిల్లా కలెక్టరుగారు notify చేసినటువంటి Gazette ను February 15 వ తేదిన Collector's Office లో చూచాను. Collector's Office కు పోయి నేను P.A. గారిని "మీరు Tahsildar గారికి పంపారా లేదా" అని అడిగితే గుమాస్తా యింకా మేము పంపలేదుఅన్నారు. February 15వ తేదిన, 27వ తేదీతో అయ్యే notification అచ్చుఅయినప్పటికి వారం రోజుల క్రిందటనే అయింది. చట్టం ప్రకారం 45 రోజులలోగా objection చెప్పుకోవాలి. February 15 వ తేదీవరకు కూడా జిల్లా కలెక్టరు నుంచి Tahsildar కు ఈ notification జారీ కావడంలేదు. ఇటువంటి లోపాలను మంత్రిగారు కొంచెము సానుభూతితో పరిశీలించాలని మనవి చేస్తున్నాను. Demand notice యిచ్చేంతవరకు కూడా Gazette notification ను అధికారికంగా తీసుకునేదానికంటే ప్రతి రైతుకూడా అదనపు భూమిశిస్తు ప్రకారంగా తనకు ఏయే నంబరు భూములు ఎంతెంత శిస్తో నిర్ణయించబడుందే, notice వచ్చిన 15 రోజుల వరకు వారు objection చెప్పుకునే అవకాశం కల్పించితేనేగాని రైతుకు పూర్తి న్యాయం జరుగదు అని మాత్రం మనవి చేస్తున్నాను. అందుకు కొన్ని పరిశీలనలు చేయవలసిందని కోరుతున్నాను.

ఇక పోతే, భూముల కేటాయింపుల గురించి దేశముకొరకు త్యాగము చేసినటువంటి జవాన్లకొరకు భూములు ఉంచవలసిన అవసరమున్నదని, అందుచేత మేము వీటి కేటాయింపు ఆపామని మంత్రిగారు అంటున్నారు. జవాన్లకు ఇవ్వడానికి, గవర్నమెంటు లెక్కలప్రకారమే, బంజరుభూములు ఇంకా కొన్ని లక్షల ఎకరాలు ఉన్నాయి, వాటిని యివ్వవచ్చు. పున్నయ్యగారు చెప్పినట్లు ఇదివరకు భూములు ఆక్రమించుకొని వాటికి మదింపుపెట్టి, బాగుచేసుకొని, కష్టపడి సాగులోకి తెచ్చుకొని final stage లో, పట్టా issue చేయవలసిన కేసులకుమాత్రము ఈ సూత్రము exempt చేయవలసిన అవసరం ఉన్నదనిమాత్రం నేను మనవిచేస్తున్నాను. అంతేకాకుండా గౌరవనీయ మంత్రిగారు ఇందులో ఇంకొక విషయం చెప్పారు. నిరాక్షేపణీయమైన సందర్భంలో శివాయి జమాదారులు సేద్యపు భూములను ఆక్రమించుకోడానికి అనుమతింపబడుతుంది గాని, భూములను వారికే కేటాయింప బడాలి అన్న హామీ ఏమీ ఉండదని అన్నారు. ఇది చాలా అపసవ్యమైనటువంటి క్లాజ్ అని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు permission లేకుంటే ఏ భూమిమీదికి ఎవరువెళ్ళినా వారిని punish చేస్తామన్న సూత్రానికి నేనేమీ అభ్యంతరం పెట్టను. నిజంగా ఆ విధంగా ఉండవలసిందనే నేను కోరుతున్నాను. ఆ సూత్రము పెట్టండి, అది న్యాయముగాని, ఆక్రమించుకొంటే, మీకు అనుమతి ఇస్తాము, మీరు దానికి పెట్టుబడిపెట్టి సాగులోనికి తెండి అని చెప్పినతరువాత, వారు కష్టపడి, పెట్టుబడిపెట్టి దానిని సాగులోకి తెచ్చిన

తరువాత, మా ఇష్టమైనవారికి అది పట్టా ఇస్తామని చెప్పడంమాత్రం ధర్మంకాదు. ఒక పేదరైతు పెట్టుబడిపెట్టి దానిని సాగులోనికి తీసుకొని వచ్చినతరువాత మరొకరికిఇచ్చే హక్కు మాకు ఉన్నదని చెప్పడంమాత్రం తప్పు. Permission లేకుండా ఎవరు కూడా శివాయి జమాభూములలోకి వెళ్ళకూడదు. వెళ్ళినట్లయితే వాళ్ళకు పట్టాలు ఇవ్వకపోవడమే కాకుండా prosecution చేస్తాము అనే condition పెడతారా, దానిని నేను బలపరుస్తాను. కాని ఆక్రమించుకొనడానికి అనుమతి యిచ్చి, పంటపండే స్థితికి భూమిని తెచ్చినతరువాత మా యిష్టంవచ్చినవారికి పట్టా ఇచ్చుకొంటామని చెప్పడంమాత్రం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. ఆ clause ను పునర్విచారణ చేయవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రతికూల ఋతు పరిస్థితులనుగురించి మంత్రిగారు చాలా దీర్ఘంగా కొన్ని విషయములు ఇందులో తెలియజేశారు, అందులో అన్ని జిల్లాలనుగురించి చెప్పి శ్రీకాకుళం జిల్లాను మినహాయించే సందర్భం ఎందుకు వచ్చిందో నాకు ఆశ్చర్యంగా ఉంది. శ్రీకాకుళంజిల్లాలో వరదలు రాలేదని ప్రభుత్వానికి రిపోర్టులు లేవా ? ఆలిగ్రాములు వచ్చినాయి, మహజర్లు ఇచ్చినారు, విన్నపాలు చేశారు. ఒక్క సోంపేట, బారువాలోనే రైతులు, కూలీలు, పేదవాళ్ళు ఉండినటువంటి సుమారు 600 ఇళ్ళు కూలిపోయినటువంటి సంఘటనను కూడా ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినాము, కోస్తా మొత్తంమీదను, నెల్లూరు చివరనుంచి, శ్రీకాకుళం ఉత్తర సముద్రప్రాంతము అంతా ఈ విధంగా నష్టపడిందని చెప్పితే, అది అతిశయోక్తి అని ఎవరుగాని చెప్పడానికి ఆస్కారం లేదని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళంజిల్లాలో సోంపేట, టెక్కలి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, నరసన్నపేట తాలూకాలు ఆవిధంగా వరదలవల్ల ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఈ కోస్తాప్రాంతములో నాలుగు అణాలు, ఆరు అణాలు పంటమాత్రమే వచ్చింది. ప్రత్యేకంగా సోంపేటతాలూకాలో రుసుబుగ్గ, బెంకిలమున్నగు గ్రామాలలో చేళ్లు పూర్తిగా కుళ్ళిపోయి కంపుకొట్టినటువంటి విషయంగురించి ప్రభుత్వానికి రిపోర్టు ఉండికూడా, శ్రీకాకుళంజిల్లాను mention చేయకపోవడం చాలా అన్యాయమని చెప్పక తప్పదు. ఈ విషయాన్ని తప్పనిసరిగా పరిశీలనచేసి ఆ యా జిల్లాలలో ఎక్కడ ఈ ఋతువులవల్ల నష్టము కలిగినదో తెలుసుకొని దానికి తగిన రక్షణ ఇప్పించవలసినదిగా కోరుతున్నాను. అంతే కాకుండా natural calamity వల్ల ఇళ్లు కూలిపోయి, బాధపడుతున్నటువంటి వారికి relief దొరకడంలేదు. సోంపేట, బారువలో ఈ విధంగా నష్టపోయినవారిని గురించి ఇంతవరకుకూడా దర్యాప్తు జరగలేదు. దయచేసి ఒకసారి ఆ విషయంగురించి విచారణచేయించి న్యాయము కలుగచేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత, అధ్యక్షా, అగ్నిప్రమాదాలు గురించి ఉమ్మడి మద్రాసురాష్ట్రములో నుంచికూడా ప్రభుత్వానికి సూచనలు చేయడం

జరుగుతున్నది. ఇదివరకు అది పరిశీలనలోనే ఉన్నదిగాని దానికి ఒకనిర్ణయం తీసుక రావడం జరగలేదు. ప్రతి ఏటాకూడా అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. దాని కొరకు ప్రభుత్వ ఖజానాలోనుంచి కొన్ని లక్షల రూపాయలు recurring expenditure చేస్తున్నారుగాని, ఈ అగ్నిప్రమాదాలు రాకుండాఉండేదానికి ఒక దీర్ఘ కాలిక మైనటువంటి ఒక ప్రణాళికను నిర్ణయించుకోవడం జరగలేదు. ఇప్పటికి రెండు పంచ వర్ష ప్రణాళికలు అయిపోయి మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉన్నాము. కోట్ల కొలది రూపాయలతో ఇళ్లుకట్టే స్కీముల పని జరుగుతున్నది. కాని ఇళ్ళు కాలిపోకుండా మట్టిగోడలమీద అగ్ని ప్రమాదాలకు లోబడనటువంటి జింక్ షీట్సుగాని, పెంకులుగాని వేసుకొనేదానికి ప్రభుత్వము ఒక ప్రణాళిక తయారుచేయకుండా ఉన్నది. దానికి ప్రభుత్వము ఒక ప్రణాళిక నిర్ణయించాలని కోరుతున్నాను. అగ్నిప్రమాదాలకు గురిఅయిన ఇళ్ళవిషయంలో ఇదివరకు 30 రూపాయలు relief ఇచ్చేది ఇప్పుడు 50 రూపాయలకు పెంచామని చెప్పారు. దానికి కొన్ని షరతులు పెట్టినారు. ఆ షరతులవల్ల వారికి ఆ relief అందడానికి ఆస్కారంలేకుండా పోతున్నది. ఇదివరకు అక్కడ నారాయణరావుగారు కలెక్టరుగా ఉండేటప్పుడు పోరుబంద అనే గ్రామంలో ఆ G. O. ప్రకారం 50 రూ.లు sanction చేశారు. కాని ప్రస్తుతం ఉన్న కలెక్టరు ఆ G. O. లో ఉన్నదానికి technical గా అర్థంచెప్పి, ఎక్కడైనా ఇళ్ళుకట్టుకొనే పరికరాలు గవర్నమెంటు పోరంబోకులో ఉంటే, 20 రూపాయలు విలువగలిగిన material supply చేయవచ్చునని, నగదు 20 రూపాయలు ఇవ్వాలని ఇందులో లేదని, కనుక నేను 30 రూపాయలు మాత్రమే ఇస్తాను. ఎక్కడైనా పోరంబోకులో చెట్టో, చేమో ఉంటే చెప్పండి, దానికి permission ఇస్తానని చెప్పారు. సాధారణంగా ఈ రోజులలో గవర్నమెంటు పోరంబోకులలో చెట్టు, చేమ మిగిలి ఉంటుందని అనుకుంటే అది చాలా పొరపాటు అని నేను ప్రత్యేకంగా చెప్పవల సిన అవసరం లేదు. అందువలన నిజంగా 50 రూపాయలు relief ఇవ్వడం న్యాయ మనుకొంటే, ఆ 50 రూపాయలు direct గా వారికి monetary help గా ఇవ్వవచ్చునని చెప్పితే అది న్యాయం అవుతుందిగాని అది Collector యొక్క discrimination కు వదలిపెట్టడం సరియైనది కాదు. అసలు ఈ relief కూడా ఇవ్వడానికి ఒక షరతు విధించినారు. 20 రూపాయలు భూమిశిస్తుగాని 50 రూపాయలు జీతము ఉన్నవారు అర్హులు, అని చెప్పినతరువాత, మళ్ళీ కలెక్టరుకు direction ఇచ్చి, మీకు న్యాయము, అనవసరము అని తోస్తె ఇవ్వండి, లేకపోతే మానివేయండి అని చెప్పడం అంటే, ఇచ్చినటువంటి సదుపాయము, సహాయముకూడ, లేకుండాచేసేదానికి ఆస్కారము ఉంటుంది. అందువల్ల ఈ discrimination లేకుంటే చేయాలి. ఈ 20 రూపాయలు భూమిశిస్తు లోపల ఉండాలిఅనే విషయంలో కూడా అది ఈ అదనపుశిస్తులు రాకముందు నిర్ణయించినటువంటి మొత్తము, ఇప్పుడు

ఆ 20 రూపాయలు 60 రూపాయలు అయింది. అందువల్ల ఆ 20 రూపాయలు అనే వరకు 50 రూపాయలవరకు పెంచాలి. ఒక సోంపేట, ఇచ్ఛాపురము, టెక్కలి తాలూకాలలో ఇటీవల డిసెంబరు తరువాతనే twenty five accidents జరిగినాయి. పాతపట్టణం తాలూకాలో ఒకదానికి relief ఇచ్చారు. మిగతావాటికి 30 రూ.లు చొప్పున ఇచ్చారు. కొందమా 20 రూ. లు కూడా వారికి ఇచ్చేటట్లు కలెక్టరుకు directions పంపించాలని నేను ముఖ్యంగా మనవిచేస్తున్నాను. రెండవది ఈ అగ్నిప్రమాదాలకు ప్రజలు గురికాకుండా ఒక పథకంగురించి త్వరగా పరిశీలించాలని కోరుతున్నాను. భూ సంస్కరణలగురించి ఒక para చెప్పిఉన్నారు. కాని ఇదివరకు ఈ భూ సంస్కరణల చట్టము 1961 లో అమలులోకి వచ్చింది అన్నారు. కాని ఈ చట్టము ప్రకారం ఎంత భూమి గవర్నమెంటుకు వచ్చిందో తెలియదు. ఆ లెక్క ఇందులో లేదు. అసలు రాలేదనేది స్పష్టంగా కన్పడుతున్నది. దానిప్రకారం ఎంత భూమి గవర్నమెంటుకు వచ్చిందో, ఎంతవరకు దానిని పేదరైతులకు పంచిపెట్టారో దయచేసి ఆ వివరాలు ప్రభుత్వము తెలియజేస్తే బాగుంటుంది. ఇక పోతే, సర్వే సెటిల్ మెంటుగురించి ఇదివరకే నేను మనవిచేశాను ప్రభుత్వము ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించిందని మరొకసారి చెప్పి, వారికి నాయొక్క కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం రెండు మూడు అవకాశాలు యిచ్చి నప్పటికినీ అనేకమంది రైతులు చదువురానివారు అగుటచేత ఆ విస్తీర్ణము లెక్కలు సరిగా ఉన్నాయో, తప్పుగా ఉన్నాయో తెలుసుకోలేకటువంటివారు చాలామంది ఉన్నారు. అందువల్ల demand notice ఇచ్చేటప్పుడు వారికి ఆ విస్తీర్ణముకూడా తెలియజేయాలి. కొత్త survey settlement ప్రకారం యింకా ఎంతోమందికి పట్టాలు రాలేదు. పట్టాలు వచ్చి demand notice వచ్చిన 15 రోజులవరకు కూడా వారి భూములను record చేయడంలో తప్పొప్పులు ఉంటే, వారు చెప్పుకొనే అవకాశం ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, ప్రభుత్వము ఈ విషయంలో జాగ్రత్త తీసుకొన్నట్లయితే, రైతులకు కల్పించినటువంటి వసుపాయాలు సార్థకమవుతాయి, సత్ఫలితాలు కలుగుతాయి. దాన్నిగురించి కాస్త ఉదారంగా ఉండాలని నేను మనవిచేస్తున్నాను. తరువాత Law Commission గురించి విశ్వనాథంగారు తెలియజేశారు. గ్రామోద్యోగుల గురించి ప్రభుత్వము సానుభూతితో చేస్తున్నామని అంటున్నారు. కోర్టు తీర్పు ఉన్నప్పటికికూడా గవర్నమెంటుకు ఉన్నటువంటి అధికారాలకు లోబడి, ఇదివరకు గ్రామోద్యోగుల బిడ్డలకు preference ఇచ్చి వారికి అవకాశాలు కల్పించండని అంటున్నాను. కాని వారికి ఇచ్చినటువంటి temporary relief చాలదని గ్రామోద్యోగస్తులు చేస్తున్న విన్నపము పరిశీలించాలి.

తరువాత ఈ అదనపుశిస్తుల విషయం చాలా ఆందోళనకరంగా ఉన్నది. పంటలు పోయి బాధపడుతూ, దేశమంతా ఆందోళనకరంగా ఉన్న ఈ పరిస్థితులలో ఈ అదనపు శిస్తు వసూలును కనీసం ఈ సంవత్సరానికైనా suspend చేయవలసిందిగా ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : అధ్యక్షా, అదనపు భూమిశిస్తు చట్టం వల్ల రైతులకు కలుగుతున్న బాధ అందరికీ తెలిసినదే. డెల్టాప్రాంతంలో ఉన్న సెలైన్‌లాండ్స్ వగైరా భూములలోని రైతులపై అదనంగాపడే పన్నుభారాన్ని ప్రభుత్వం గమనించి తర్వాత కొంత మార్పుచేసింది. పర్రెకాలవక్రింద భూములుగురించి, మరి ఇతర హార్డ్ కేసెస్ ఉన్నచోట్ల అఫీషియల్స్, నాన్‌అఫీషియల్స్‌తో ఒక సమావేశ మేర్పాటుచేసి, అవసరమైతే తగు మార్పులు చేస్తామని రెవిన్యూమంత్రిగారు ప్రకటించారు. హార్డ్ కేసెస్ ఉన్నచోట్ల మారుస్తామన్నారు,

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : హార్డ్ కేసస్ కావు. ఏవైనా ఎనామలీస్ ఉంటే, అవి సవరిస్తామన్నాము.

శ్రీ కె. గోవిందరావు : తెలంగాణా ప్రాంతంలోని పర్రెకాల్వక్రింద భూములలోనే గాక, ఇంకా మా ఎస్టేట్ ప్రాంతంలోని గ్రామాలలోకూడ కొన్ని ఎనామలీస్ ఉన్నవి. చెముడు ఎస్టేటులోని మునగపాక గ్రామంలో ఇదివరకు ఆ గ్రామం జమిందారుక్రింద ఉన్నప్పుడు మొత్తం చెల్లింపబడే భూమిశిస్తు 20 వేల రూపాయలు ఉంది. తర్వాత రెంట్ రిడక్షన్ యాక్టుప్రకారం ఆ శిస్తు 15 వేలకు దిగింది. గత పది, పదిహేనేళ్ళుగా మన ప్రభుత్వం పెంచిన శిస్తుప్రకారం అది 40 వేల రూపాయలు అయింది. ఇప్పుడు యీ ఎడిషనల్ ఎసెస్‌మెంట్ వేసినతర్వాత అక్కడ శిస్తు మొత్తం 50 నుండి 60 వేలకు పెరిగింది. అంటే, రెంట్ రిడక్షన్ యాక్టుప్రకారం అక్కడ 15 వేల రూపాయలకు తగ్గిన శిస్తు, యీ ఎడిషనల్ ఎసెస్‌మెంట్ ప్రకారం 300 పర్సెంట్ పెరిగినట్లు స్పష్టమవుతున్నది. చెరువులక్రింద ఉన్న పల్లపు భూములలో సెటిల్‌మెంట్ రేట్ రు 2-5-0 ఉండగా, యీ ఎడిషనల్ ఎసెస్‌మెంట్ యాక్టువల్ల అది 9 రు. ల పెరిగే ప్రమాదం ఏర్పడింది. వెట్‌లాండ్స్‌కు మొదటి రెండు కేటగిరీస్ తరంవారీగా చేశారు. మిగిలిన మూడు నాలుగు కేటగిరీస్‌లో ఏ రకమైన తరాలు ఫిక్స్ చేయలేదు. అందువల్ల మొత్తంగా ఒక్కసారి శిస్తు పెరగటం జరిగింది. ఎనామలీస్ ఉన్నచోట్ల, హార్డ్ కేసెస్ ఉన్నచోట్ల జాగ్రత్తగా ఆలోచించి తగువిధంగా సవరించి, 300, 400 పర్సెంట్ శిస్తు పెరిగే పరిస్థితి లేకుండా చేస్తారని నేను ఆశిస్తున్నాను. లాండ్‌రెవిన్యూ బకాయిలు 11 కోట్లలో ఇంకా వసూలు కాబడవలసినది మూడు కోట్లేనని, మిగిలిన మొత్తమంతా వసూలుచేయబడిందని చెప్పారు. ఇంకా మా ప్రాంతంలో చాలా

వసూలు చేస్తున్నారు. లాండ్ రెవిన్యూ బకాయిలు పేదవారినుండి వసూలుచేసే విషయంలో హెరాస్‌మెంట్ లేకుండా వసూలుచేయమని తాము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినట్లు మంత్రిగారు చెప్పారుగాని, ఆచరణలో హెరాస్‌మెంట్ లేకుండా వసూలు చేయబడటం లేదు. రెవిన్యూబకాయిల వసూళ్లలో హెరాస్‌మెంట్ చాలా తీవ్రంగా సాగుతున్నది. రెవిన్యూ బకాయిలు వసూలు చేయవద్దని నేను అనటంలేదు. తప్పకుండా వసూలు చేయవలసిందే. కాని బకాయిలు పెద్దవాళ్ళదగ్గరనుండి వసూలుచేసేది తక్కువగా ఉంది. పేదవాళ్ళదగ్గర బాగా వసూళ్ళుచేస్తున్నారు. అసలే ఎస్టేట్ గ్రామాలలో గందరగోళమైన పరిస్థితులు ఉన్నప్పుడు, వాటినిగురించి ఆలోచించకుండా తీవ్రంగా, నిర్బంధంగా శిస్తు వసూళ్ళు, బకాయివసూళ్ళు, జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. నాకు ఒక ఎకరం భూమిఉంటే రెండు ఎకరాలకు శిస్తు వసూలుచేస్తున్నారు. సెటిల్‌మెంట్ లెక్కలలో ఉన్న లోపాలవల్ల ఎవరికి ఎంత భూమిఉన్నది అన్న విషయంకూడ తెలియటంలేదు. ఎవరు ఎంత శిస్తు చెల్లించారో తెలియటంలేదు. నేనెంత చెల్లించాలని గ్రామాధికారిని అడిగితే వందరూపాయలు చెల్లించమంటారు. దేనికెంత వసూలుచేయాలో తెలియదు. ఈ అనిశ్చతమైన పద్ధతులలో జప్తులు చేయటం చాలా అన్యాయము. శంకరం అనే గ్రామానికి నేను స్వయంగా వెళ్ళి చూశాను. అక్కడ ఒక రైతు 200 రూపాయలు చెల్లించవలసి ఉన్నది. కాని, అతనికి 900 రూపాయలకు డిమాండ్‌నోటీసు జారీచేశారు. అతని ఆస్తి జప్తుచేసి అరెస్ట్‌చేశారు. అక్కడ వ్యవహారాలు చాలా దారుణంగా జరుగుతున్నవి. నీవెందుకు 900 రూపాయలకు డిమాండ్‌నోటీసు ఇచ్చావని గ్రామాధికారిని అడిగితే, నేను 18 నెంబరు ఎకౌంట్ తయారుచేయలేదు కాబట్టి 900 వేశామన్నారు. ఆ తర్వాత రెక్టిఫై చేసుకొన్నారు. సెటిల్‌మెంట్ ఎకౌంట్స్ డిఫెక్ట్స్ ఉన్నచోట్ల, ఎకౌంట్స్ సక్రమంగా లేనిచోట్ల ప్రభుత్వం జాగ్రత్తగా, హెరాస్‌మెంట్ లేకుండా, లీనియంట్‌గా బకాయిలు వసూలుచేయాలని కోరుతున్నాను. వరద బాధితప్రాంతాలలో కొంత సహాయము చేశామన్నారు. వారు చెప్పింది యదార్థము. రెవిన్యూమంత్రిగారు స్వయంగా వచ్చారు; విచారించారు. కొంతవరకు తక్షణసహాయం చేశారు. తర్వాత ఒకటి రెండు లక్షలు ఇచ్చామనికూడ తెలియజేశారు. మేము స్పెషల్ రెమిషన్ ఇమ్మనమని కోరాము. సెస్సులకు రెమిషన్ ఉండదు; కేవలం లాండ్ రెవిన్యూకు మాత్రమే రెమిషన్ ఉంటుంది. ఆ స్పెషల్ రెమిషన్ ఇమ్మనమని కోరాము. కలెక్టర్ రిపోర్టు రాలేదన్నారు. కలెక్టర్ రిపోర్టు వచ్చినతర్వాతకూడ అక్కడ శిస్తు వసూలు చేయబడుతోందంటే దాని అర్థమేమిటో ఆలోచించాలి. ప్రభుత్వం వరదబాధిత ప్రాంతములలో శిస్తువసూళ్ళ నిలుపుదల, తక్కావి లోన్స్ నిలుపుదల వెంటనే చేయాలి. వరదబాధిత ప్రాంతాలు కాకపోయినా, ఎస్టేటు ఏరియాలో చాలా గందరగోళంగా లెక్కలు ఉన్నచోట్ల, కాస్త లీనియంట్‌గా రెండు మూడు తేలికవాయిదాలలో బకాయిలు వసూలు

చేయాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో వెయ్యి ఎకరాల భూమిలో ఒకటి రెండు అడుగుల ఎత్తున ఇసుక మేటవేసింది. ఇదివరకు 1958 లో రెండువేల ఎకరాలలో ఇసుకమేటలు వేశాయి. ఇసుకమేటలు తీసివేయటం చాలా కష్టము. ప్రభుత్వం లోన్‌గాని, సబ్సిడిగాని ఇస్తేతప్ప, లేకపోతే ఆ భూమి ఎందుకు పనికిరాకుండా పోతుంది; ఆ రైతులు గ్రామాలువదలి పోవలసివస్తుంది. అందుచేత ఇసుకమేటలు తీయటానికి ప్రభుత్వాన్ని బుల్‌డోజర్స్ అడిగాము. బుల్‌డోజర్స్ ఇస్తే వాటికి ఉన్న ప్లేట్స్ అరిగి పోతాయి. అందుచేత ఇవ్వటానికి వీల్లేదన్నారు. తర్వాత జిల్లా కలెక్టర్ గారిని అడిగితే, ప్లేట్స్ అరిగిపోవటం కాదు, ఆ కేటర్ పిల్లర్స్ గొలుసు అరిగిపోతుంది. వాటికి స్పేర్‌పార్ట్సు దొరుకుతాయి ; కాబట్టి బుల్‌డోజర్స్ ఇచ్చినా ఎక్కువ నష్టంకాదు ; నేనుకూడ వాటికోసం గవర్నమెంటుకు వ్రాశాను ; మీరుకూడ ప్రయత్నించండి ; వారిస్తె మాకు అభ్యంతరం లేదని జిల్లా కలెక్టరుగారు అన్నారు. మనకు స్పేర్‌పార్ట్సు దొరికే అవకాశం ఉన్నప్పుడు, ప్రభుత్వం ఒకటి రెండు బుల్‌డోజర్స్ ఇవ్వటానికి ఒక పెద్ద సమస్యగా ఆలోచించ నవసరంలేదు. కాబట్టి ప్రభుత్వం తప్పక ఒకటి రెండు బుల్‌డోజర్స్ ఇచ్చి, అక్కడ వేసిన ఇసుకమేటలను తీయించాలని కోరుతున్నాను. ఎస్టేట్ ఇనామ్స్ ఎబాలిషన్ యాక్టు ననుసరించి రాష్ట్రంలో దాదాపు అన్ని ఎస్టేట్ ఇనామ్స్ రద్దు అయినప్పటికీ ఇంకా రద్దుకాకుండా ఉన్న గ్రామాలు కొద్ది ఉన్నవి. ఇంకా కొన్ని మిగిలి ఉండటం విపరీతమైన విషయము. శ్రీకాకుళంజిల్లాలో 250, విశాఖజిల్లాలో 50 ఇనాము గ్రామాలు ఉన్నాయి. ప్రభుత్వం టేకెన్ ఓవర్ చేయకుండా మిగిలిపోయి ఉన్న ఎస్టేట్స్ అవి. వాటిలో ఉన్న జలాధారాల స్థితి నేను చెప్పనక్కర లేదు. ప్రభుత్వం వాటిని వెంటనే రద్దుచేసి, ప్రభుత్వం తీసుకొని, అక్కడ జలాధారాలను మరమ్మతు చేయించాలని కోరుతున్నాను. ఇదివరకు రెవిన్యూడిపార్టుమెంటువారు మైనర్ ఇరిగేషన్ గురించి శ్రద్ధ తీసుకొనేవారు. ఇప్పుడు అవి జిల్లా పరిషత్‌లకు పంచాయతీసమితులకు అప్పగించిన తర్వాత "ఆ పనులు చేయటానికి ఎంత ఇస్తావని" అక్కడి ప్రజలను కంట్రిబ్యూషన్ అడుగుతున్న పరిస్థితి ఉన్నది. రైతులపైన అనేక రకాల పన్నులు విధించినతర్వాతకూడ ప్రతిదానికి వారు కంట్రిబ్యూషన్ ఇవ్వాలంటే గ్రామాలలో రైతులు ఏమిపంట పండించి బ్రతుకగలరు ? కాబట్టి మైనర్ ఇరిగేషన్ వర్క్స్ జిల్లా పరిషత్, పంచాయతీ సమితులు చేసే పద్ధతి పెట్టవద్దు. ఒకవేళ వాటికి ఇస్తే, ప్రతి పనికి అక్కడి ప్రజలు కంట్రిబ్యూషన్ ఇవ్వాలనే పద్ధతి తీసివేసి, ఆ పనులు సరియైన పద్ధతిలో ఇరిగేటట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. అప్పడుదొర (భోగాపురం) : అధ్యక్షా, గౌరవనీయులైన రెవెన్యూ మంత్రులు ప్రవేశపెట్టిన demandను హృదయ పూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. జమాబంది అన్నది రైతులకు నష్టదాయక మేకాని లాభదాయకం కాదు. బంజరుభూముల ఆక్రమణ పోరంబోకు భూముల

అక్రమణ. వీటిలో బినామీ చార్జిలుకూడ పెడుతున్నారు. వీటిలో రైతులకు సక్రమంగా నోటీసులు serve చేయడంగాని, విచారణ సక్రమంగా జరిపించడంగాని లేదు. జమాబంది లెక్కలు తేల్చడం వాటిమీద పెనాల్టీలు వగైరాలు విధించడం, సంవత్సరాంతంలో అవి demand చేయడం, అవి నిర్బంధంగా వసూలు చేయడం అప్పుడు రైతులు తెలుసుకోవడం జరుగుతున్నది. అందువల్ల జమాబందిలో, విచారణలో రైతులకు అవకాశం కలుగజేసి విని ఆ ఏర్పాట్లు చేస్తేగాని జమాబందివల్ల రైతులకు ఎట్టి లాభములేదని నేను తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అభ్యంతరంలేని పోరంబోకు భూములమీద పెనాల్టీలు వేయడం న్యాయంగా లేదు. అభ్యంతరం ఉన్నచో తప్పక కఠినమైన action తీసికొని, ఆక్రమణ చేయకుండా తొలగింపచేసే పద్ధతి చేయాలిగాని అభ్యంతరంలేని వాటికి రైతు దగ్గరగా ఉన్న భూములు సాగుచేసి ఎక్కువ ఫలితం తెచ్చేటప్పుడు అట్టి భూములను సాగుచేసే రైతులకు పెనాల్టీ విధించడం న్యాయంకాదని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. మెట్టభూమిని పల్లంక్రిందకు తీసుకువచ్చి పల్లంసాగుకు ఉపయోగపరచినప్పుడు, ఆ పల్లపు సాగువల్ల తదితర రైతులకు ఏ విధమైన ఆటంకం లేనప్పుడు అట్టి భూములకు అదనపు శిస్తు విధించడం న్యాయంకాదని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అట్టి పల్లపు సాగుచేసేటప్పుడు తదితర పల్లపు భూములకు నష్టం సంభవించింది అన్నప్పుడు తప్పక action తీసుకొని ప్రభుత్వం అటంకపరచాలని కోరుతున్నాను. ప్రభుత్వం జరిపించిన సర్వేలో అనేక పొరపాట్లు జరిగి ఉన్నవి. తక్కువ, ఎక్కువ పడిఉన్నాయి. ఒకరైతు భూమి యింకొక రైతు పేరకూడ పడిఉన్నవి. ఇలాంటి పొరపాట్లు దిద్దాలంటే రైతులకు యిచ్చే రసీములో విస్తీర్ణంతోపాటు సర్వేనంబర్లు కూడ వేయాలి. ఈ పద్ధతివల్ల సర్వే పొరపాట్లు సవరించుటకు కొంతవరకు ఉపయోగపడుతుందని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. మా భీమునిపట్నం తాలూకా అక్కివరం గ్రామంలో court litigationలో receiverగా ఒక రైతును appoint చేసి షుమారు 20 ఎకరాలు మెట్ట పల్లం భూములు ఆయన స్వాధీనంలో ఉంచారు. కోర్టువారు యిచ్చిన భూముల తాలూకు విస్తీర్ణములతో హద్దులతో వారు వ్రాసియిచ్చిన స్టేటుమెంటు నాకు యిచ్చినది వారికియిచ్చిరి రసీదులో వాటి తాలుకు విస్తీర్ణం సర్వేనంబర్లు వ్రాసి యివ్వవలసింది అంటే అట్లు యిచ్చుటకు అవకాశంలేదని, యివ్వమని గ్రామాధికారులు deny చేస్తే తాలూకా ఆఫీసరు 60 సంవత్సరం ఏప్రిల్‌లో 100 రూపాయలు money order చేస్తూ, ఎక్కువ అయితే తిరిగి money order చేసుకుంటాను తెలియపరచవలసిందని, తక్కువ అయితే ఈ సొమ్ము జమకట్టుకొని మిగతాది వాపస్ యివ్వవలసిందని వ్రాశారు. దానికి రసీదు యిప్పించలేదు. గత 71వ ఫసలీలో ఆ రైతుదగ్గర నిర్బంధంగా వసూలుచేసి ఆయన స్వాధీనంలోలేని ఫసలీకూడ enter చేసి రసీదులు యిచ్చి ఉన్నారు. దరిమిలా ఈ సంవత్సరంకూడా గత ఫిబ్రవరి అఖరు

వారంలో తాలూకా అధికారులతో ఈ విషయాన్ని స్వయంగా చెప్పుకొని రసీదులో సర్వేనంబర్లు యివ్వకపోతే సొమ్ము కట్టేదిలేదు జప్తుజరిపిస్తే జరిపించండి ఏ విధంగా నైనా నన్ను బాధించండి, నేను money order చేస్తున్నానని 100 రూపాయలు money order చేశారు. అదికూడ యిప్పుడు pendingలో ఉన్నది దానిని ప్రభుత్వం సరైన మార్గంలో పెట్టిస్తారని ఆశిస్తూ తమ దృష్టికి తీసుకువస్తున్నాను. సర్వే settlementలో జరిగిన పొరపాట్ల విషయమై రెవెన్యూ మంత్రులు మా జిల్లాలో పర్యటన చేసినప్పుడు సకాలంలో ఈ పొరపాట్లను సవరణ చేయించవలసిందని రెవెన్యూ అదికారులకు చెప్పాము అని తెలవిచ్చారు. కాని రెవెన్యూ అధికారులు అట్టి పొరపాట్లు సవరించేందుకు action తీసుకున్నట్లు నా దృష్టిలో కన్పించదు. నేను పదేపదే తాసిల్దారుతో, R.D.Oతో మా గ్రామాలకు campకు వచ్చినప్పుడు చేపితే, రైతులు యింతవరకు చేయించుకోలేదు దరఖాస్తులు పెట్టుకోలేదని ఏదో మిష చెపుతున్నారు. నా నియోజక వర్గానికి సంబంధించినంత వరకు చెపుతున్నాను. రైతులు తాలూకు బాధ్యత నేను వహిస్తున్నాను. ఆ పొరపాట్లన్నీ సవరణ చేయిస్తారా అంటే ఏదో గ్రామాధికారులకు చెప్పడం కరణంగారిని చేయమనడమేగాని నేటివరకు అది జరిపించి ఉండలేదు. గ్రామకరణాల పరిస్థితి చెప్పనక్కర లేదు. రైతు చేయించుకోలేదు అంటే—అది దారుణంగా చెప్పవలసి వస్తుంది. రైతు చేయించుకోకపోవడం బుద్ధి పూర్వకంగా జరుగుతుందా? ఎంతైన డబ్బు కావాలి అంటారు. ఇచ్చుకొనే పరిస్థితిలో రైతు లేడు. ఇదీ ఉన్న యిబ్బంది. అట్టిదిలేకుండా సవ్యంగా చేయిస్తారని ఆశిస్తున్నాను. ఇప్పటికే ప్రభుత్వం యిచ్చిన time మించిపోయింది. ఆ time హెచ్చింపజేసి సకాలంలో ఏర్పాటు చేయించాలని, దానికి కఠినమైన వ్యవహారం జరిపిస్తారని నేను ఆశిస్తున్నాను. రైతులకు ప్రభుత్వం యిచ్చే రెవెన్యూ loans Co-operative Credit Societies యిచ్చే loans, తదితర loans తెచ్చుకొనేటప్పుడు ఉమ్మడి పట్టాలవల్ల అనేక యిబ్బందులు సంభవిస్తున్నాయి. అవి Revenue Inspector levelలో సవరించ వచ్చునని చెప్పారు గాని అది ఏదీ ఆచరణలో ఉన్నట్లు కన్పించదు. అదికూడ మంత్రిగారు చేయిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ యస్. యతిరాజారావు (చన్నూరు): అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన demand సందర్భంలో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. అదనపు శిస్తు బిల్లుకు సంబంధించి తెలంగాణా ప్రాంతం వరకు చెపుతున్నాను. 5 ఎకరాలలోపల ఉన్న భూములకు 14 రూపాయలు అని fix చేశారు. తెలంగాణా ప్రాంతంలో 17,18 రూపాయలు ఉన్న భూములు చాల ఉన్నాయి. చాల గ్రామాలలో ఈ విధంగా ఉన్నది. Reduction చేయమనలేదు కాబట్టి మేము చేయమని గ్రామాధికారులు అంటున్నారు. వరంగల్ జిల్లాలోకూడ ఈ పద్ధతి అవలంభించబడ్డది. మేము కూడ జిల్లా

అధికారులకు reperesent చేయడంజరిగింది. అయినప్పటికి వారు దానిని తగ్గించడం లేదు. మాకు reduction చేయమని రాలేదు. enhancement చేయమని వచ్చింది కాబట్టి అల్లే చేస్తామని అంటున్నారు. ఇది సరైన పద్ధతికాదని, దీనికి తగిన చర్య వెంటనే తీసుకోవలసిందని కోరుతున్నాను. ఈ కారణంవల్ల ఎన్నో గ్రామాలలో శిస్తు కట్టలేదు. మేముకూడ రైతులతో చెప్పాము. ఈ విషయం మేము దృష్టికి తీసుకు వెళ్ళుతున్నాము, అంతవరకు దాకా ఆపవలసింది, ప్రభుత్వంవారు త్వరలో దీనిపైన నిర్ణయిస్తారు అని చెప్పాము. కాబట్టి మంత్రిగారు తమ సమాధానములో ఈ విషయం విశదీకరిస్తారని కోరుతున్నాను. మల్లికార్జునరావుగారు చెప్పారు. Section 92,98 ననుసరించి బేదఖలు చేయవలసిందిగా డిప్యూటీ కలెక్టరుగారికి అధికారాలు ఇస్తూ High court తీర్పుయిచ్చింది. ఆSectionsకు సవరణలు తీసుకురావలసిందని మంత్రిగారిని కోరుతున్నాను. వరంగల్ జిల్లాలో ముఖ్యంగా జనగాం తాలూకాలో యిదిచాల పెద్ద సమస్యగా ఉన్నది. ఈ విధంగా బేదఖలు చేసేందుకు పెద్ద భూస్వాములు ఎంతో మంది ప్రయత్నం చేస్తున్నారు, బేదఖలుచేసే అవసరంలేకుండా శ్రద్ధ తీసుకోవలెనని మంత్రిగారిని కోరుతున్నాను.

గ్రామాధికారులకు స్టేషనరీ సప్లయిచేసే విషయమున్నది. జనగామ తహసీలు గూర్చి చెబుతాను. ఇంతవరకు అక్కడ స్టేషనరీ సప్లయ్ చేయలేదు. ప్రజల ప్రతినిధులు, గ్రామాధికారుల సంఘ ప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి యీ విషయాన్ని తీసుకురావడం జరిగింది. అయినా, యింతవరకు యివ్వలేదు. ఈ విషయంలో తగు చర్యలు తీసుకు నవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంక మా జిల్లాకు సంబంధించి రెండు, మూడు విషయాలు తెలియజేస్తాను. అది రెవిన్యూ మంత్రిగారి జిల్లాకావడం మా దురదృష్టమనుకుంటాను. పరిపాలనా విషయంలో ఆ మంత్రిగారు కల్పించుకుంటున్న జోక్యంగూర్చి చెప్పాలంటే ఎన్నిరోజులు చాలవు. ఒకవేళ వారి డిపార్టుమెంటుకు సంబంధించిన విషయాలలో జోక్యం కల్పించు కున్న ఫరవాలేదు. వారికి ఏ మాత్రం సంబంధంలేని సెంట్రల్ సబ్జక్టులోకూడ జోక్యం కల్పించుకుంటున్నారు. అందుకు అనేక నిదర్శనాలు చూపవచ్చు. అందుకు నేను సిద్ధంగా వున్నాను. మా గ్రామంలో బ్రాంచి పోస్టుమాస్టర్ పై ప్రజలంతా మహజర్లు పెట్టారు. పోస్టల్ సూపరింటెండెంటుగారు వచ్చి ఎంక్వయిరీజరిపి తీసివేశారు. ఆతనిని మంత్రిగారు కలెక్టరుద్వారా తిరిగి వేయించారు. దీనిని ఋజువు చేయడానికి నావద్ద తగిన ఆధారాలున్నాయి. కలెక్టరుకు నేరుగా వ్రాస్తే బాగుండదని అక్కడి జిల్లా పరిషత్తు చైర్మన్‌కు మంత్రిగారు D.O. వ్రాసి ఆ పనిని చేయించడం జరిగింది. అతడు 250 రూపాయల పోస్టల్ జీతగాడు మా తాలూకాలో పరిస్థితులు ఎంతవరకు వెళ్ళా యంటే మంత్రిగారి అనుచరులు కొంతమంది భూమిశిస్తు కట్టరు. తహసిల్దారును అడిగితే

'వారినేమి చేయమంటారు' అంటున్నారు. కావాలంటే గ్రామాల పేర్లు చెబుతాను. చిన్నమదూరు, గూడూరు మొదలైనవి. నా నియోజకవర్గమునకు సంబంధించిన విషయాలే నేను చెబుతున్నాను. రామచంద్రారెడ్డిగారి అనుచరులు భూమిశిస్తు కట్టని పరిస్థితి మా తాలూకాలో వచ్చిందని సవినయంగా మనవిజేస్తున్నాను. ఇంక పాకాల చెరువు విషయమున్నది. చెన్నారెడ్డిగారు అక్కడకువచ్చినప్పుడు తహసిల్దారు, కలెక్టరుతో మాట్లాడి వారికి నీళ్ళు యివ్వమన్నారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఆర్డరుకూడా యిచ్చారు. 300 ఎకరాలకు యివ్వమన్నారు. 1500 ఎకరాలు అక్కడ సాగు అవుతున్నది, యింక అదనంగా 300 ఎకరాలు నీళ్ళు కావాలన్నమాట. అందుకు P.W.D. వారు నీళ్ళు వున్నవని వ్రాశారు. గత సంవత్సరాలలోను ఆ చెరువులో లేదన్న నీళ్ళు ఈ సంవత్సరం వున్నాయి. మంత్రిగారు జోక్యం కల్పించుకోవడం వల్ల రావలసిన చోట ఆ నీళ్ళురాలేదు. దానివలన మా జిల్లాలో ధర్మసాగరం అనేచోట పరిస్థితి పోలీసు ఫైరింగ్ జరగడంవరకు వచ్చింది. ఒక చెరువులో ఒకే తూముక్రింద కొంతమందికియిచ్చి కొంత మందికి యివ్వరు. పోలీసు ఫైరింగ్ నిన్ననే జరిగింది. ప్రాణనష్టమేమీ లేదు, ఒకరికిమాత్రం గాయాలు తగిలాయి. మరొక చిన్న విషయం. మా జిల్లాలో రామచంద్రారెడ్డిగారు తప్ప మరొక మంత్రి పర్యటించడానికి వీలులేదు. ఎవరైనా ప్రోగ్రాం వేసుకుంటే అది వెంటనే కాన్సిల్ చేయడం జరుగుతుంది.

గతంలో సంజీవయ్యగారి ప్రభుత్వంలోకూడా ఇదే విధంగా జరిగింది. కె. వి. రంగారెడ్డిగారు పశ్చిమ గోదావరి జిల్లాకు పర్యటనకు పెడితే వారిని వెనక్కు రావలసినదని టెలిగ్రాం యివ్వడం జరిగింది. అదే పద్ధతి యిప్పుడుకూడ అవలంబించడం జరుగుతున్నది. దీనికి కారణం ఆ మంత్రివర్గంలోను, యీ మంత్రివర్గంలోను వీరు మంత్రిగా వుండడమే నేను అనుకుంటున్నాను. ఈ మంత్రిగారి అనుమతిపొంది తక్కిన మంత్రులు పర్యటనకు బయలుదేరవలయునంటే మాత్రం అది చాల విచారకరమైన విషయం. జిల్లా పరిపాలనలో వీరి జోక్యంలేకుండా చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారికి మనవి జేస్తున్నాను. సంజీవరెడ్డిగారి ప్రభుత్వమంటే నాకు అభిమానం వుంది. సంజీవరెడ్డిగారంటే నాకు అభిమానం ఉంది, ఇటువంటి జిల్లా పరిపాలనలో జోక్యాన్ని మాత్రం ఆపవలసిందిగా మరొకసారి వారిని కోరుతున్నాను.

శ్రీ కె. కాంతయ్య(పాలేర్): అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకువస్తాను. రైతులు అధిక పన్నులతో మొదట చాలా ఆందోళన పడినప్పటికి రెండవసారి సవరించినప్పుడు కొంతవరకు తృప్తిపడ్డారు. ఈనాడు రైతులకు సౌకర్యాలు చాలా ఎక్కువగా వున్నాయి. రైతులు తమ పంట పొలాలను రణరంగాలుగా భావించి, ఎరువులు, విత్తనాలు మొదలైన వాటిని ముందుగుండు

సామాన్యంగా భావించి ఉత్పత్తిని అధికం చేయమంటున్నారు. బాగానే వున్నది. కాని, వారికి సౌకర్యాలు చాలా తక్కువగా వున్నాయి. చిన్న నీటివనరులు ఎక్కువగా పెంపొందించాలి. ఎరువులు, విత్తనాలు, తక్కావీఋణాలు, సబ్సిడీలు మొదలైన సౌకర్యాలు సకాలంలో అందాలి. అప్పుడే అధికోత్పత్తి సాధించడానికి వీలుంటుంది. కనుక యీ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సకాలంలో వీటిని అందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రాజెక్టు ఏరియాస్‌లోకూడ కొన్ని ఇబ్బందులున్నాయి. మామూలు చెరువులక్రింద పంట భూములలో పండేపంటకంటే ప్రాజెక్టుక్రింద భూము లలో తక్కువ పంటపండుతుంది. శిస్తు మాత్రం చాలా ఎక్కువగా వేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు ప్రాజెక్టుక్రిందనున్న కొన్ని గ్రామాలను నేను ఈ మధ్య వెళ్ళి చూచాను.

అక్కడి రైతులుచాలా ఆందోళన వెలిబుచ్చారు. పైసంపల్లి, ఆరెగూడెం, ఆచెర్ల గూడెం, భైరవానిపల్లె యీ మొదలైన గ్రామాలు నేను చూశాను. అక్కడ ఏటా పంటలు పోయి చాలా బాధపడు తున్నారు. అక్కడ నీటి సౌకర్యాన్ని హెచ్చుచేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణాలో బలవణా యీనందార్లకు యింతవరకు పట్టాలు రాలేదు. వారికి పట్టాలుయిస్తే వెట్టిచాకిరీ తప్పుతుందని మనవిచేస్తున్నాను. వెట్టిచాకిరీ పోయిందని అంటున్నారు. కాని, పోలేదు, గ్రామాధికారులు హరిజనులచేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నారు. ఒకొక్కసారి పురుషులు లేకపోతే స్త్రీలతోకూడా వెట్టిచేయించు కుంటున్నారు. ఆంధ్రలో యినాములపై పట్టాలు యిచ్చిన తరువాత యిదిపోయినది. తెలంగాణాలోకూడా దానిని పోగొట్టడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. వేతనాలు యిచ్చి వెట్టిచేయించుకోవడంలో అర్థంవుంటుంది. వేతనాలు ఏమిలేకుండా వెట్టిచేయించుకోవడం మాత్రం చాలా అన్యాయం. ఇంకా, జాగీరు భూములు, అగ్ర హారాలలోకూడా రైతులకు పట్టాలు యివ్వలేదని తెలుస్తున్నది. కొత్తగూడెం వెళ్ళి నప్పుడు అక్కడి రైతులు ఈ విషయం చెప్పారు. ఆ విషయాన్నికూడా యోచించి అక్కడి రైతులకు పట్టాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. మధిర తాలూకాలోని బెందుకూరు గ్రామంలో రామలింగేశ్వరస్వామి భూమి 500 ఎకరాలువుంది. పూర్వం నుండి అర్చకులు అనుభవిస్తున్నారు. వారినుండి యీ మధ్య ప్రభుత్వం స్వాధీనపరచు కున్నది. సమిష్టి వ్యవసాయం చేసుకునే నిమిత్తం బెందుకూరు గ్రామ రైతులకు దానిని యివ్వవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మనం స్వరాజ్యంలో వున్నామో లేక యింకా ఇంగ్లీషువారి రాజ్యంలో వున్నామోనని నాకు ఒక అనుమానం కలుగుతున్నది.

ఎందుచేతనంటే— మా జిల్లా కలెక్టరుగారి ఆఫీసు ముద్ర యింకా క్రౌను ముద్రతోనే వుంది. ఇదెప్పటిదో పాతదికాదు. 16-11-1962 న జిల్లా పరిషత్తు మీటింగుకు రమ్మని కలెక్టరు ఆఫీసు ముద్రతో నాకు ఒక కాగితం పంపించారు. ఇది అధ్యక్షులవారు చూడవలెనని కోరుతున్నారు. అధ్యక్షుల ద్వారా మంత్రికి అందజేస్తున్నా.

ఇంకా crown ముద్రవుంది అంటే మన ప్రభుత్వాన్ని ఇంకా ఆ spirit తో maintain చేస్తున్నట్లు అర్థమవు తోంది.

పరిపాలనలో జిల్లాలో డిప్యూటీకలెక్టర్లు మున్నగువారిని తగ్గించడం అవసరం అనుకొంటాను. రెవిన్యూ బోర్డు వున్నది. అందులోని మెంబర్సు ప్రజల క్షేమంకంటే తమ క్షేమానికే తమ అధికారాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. ఉదాహరణకు ఒక బాధ్యత గల్గిన రెవిన్యూ బోర్డు మెంబరు ఆయన బంధువుల పొలాలు బంధువుల పేర transfer కావాలని వుద్దేశం వుంటే అవి చేయకపోతే అక్కడకు ఏ డిప్యూటీ కలెక్టరు వెళ్ళినా transfer చేయడం తప్ప allow చేయలేదు. పేరు చెప్పాలంటేకూడ నేను సంసిద్ధంగా వున్నాను. అనుమానంలేదు. దీనికి ప్రభుత్వం జవాబుదారి తీసుకొంటుందా, లేక లాలోచీ అవుతుందా? ఇంతవరకు లాలోచీ కాలేదని నా నమ్మకం. బాధ్యత వహించి ఎంక్వయిరీ చెయకపోతే ప్రభుత్వం కూడా లాలోచీ అవుతోందని చెప్పవలసి వుంటుంది. విశాఖపట్నంలో తీసుకున్న యిండ్లస్థలాలు

Mr. Deputy Speaker : I am forwarding this paper to the hon. Minister. He will make enquiry and then report to the House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: నా కంతకంటే ఏమికావాలి? మీరు satisfy అయ్యారు కదా!

Mr. Deputy Speaker : It looks like that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రెవిన్యూ బోర్డు మెంబరును Irrigation Development Committee కి బాధ్యులుగా వేస్తె తూర్పు గోదావరి జిల్లాలో క్రొత్తగా ప్రాజెక్టులు వచ్చే భూములకు water allotment ఎట్లా చేయాలనేది ఆలోచించడంలో ఆయన వేయి ఎకరాల పొలంవున్న ప్రాంతానికి ప్రాధాన్యత యిచ్చి తక్కువ వాటికివ్వడానికి divert చేశారు. ఇది ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తుందా లేదా

అని అడుగుతున్నాను. Direct charges పెట్టవలసి వచ్చినందుకు చాలా దిగులుగా వుంది.

ప్రభుత్వ అధికార్లు యిళ్ళస్థలాలు కొనుక్కోడానికి, అమ్మడానికి ప్రభుత్వం పర్మిషన్ కావాలి. అల్లిపురం అనే గ్రామం ఉంది. అది విశాఖపట్నం మునిసిపాలిటీలో కలిసిపోయింది. అది taken over estate, అందులోవున్న స్థలాలు వారు కొనుక్కొని యితరులకు అమ్మారు. తక్కినవాటిని బంధువులచేత అమ్మిస్తే యిక్కడ ఆయనే అమ్మారు. రిజిస్ట్రేషను నంబర్సు, తేదీలతోసహా వున్న కాగితం తమకు అందజేస్తాను.

(ఆ కాగితమును డిప్యూటీ స్పీకరుగారికి పంపించిరి. వీటిమీద ప్రభుత్వం విచారణ చేస్తుందా? అధికారంలో వున్న పెద్దలు, డిప్యూటీ కలెక్టరు పోలేదు. కలెక్టరు మీద Defence Fund లో అల్లకల్లోలం చేశాడని రిపోర్టు పెట్టితే ఎంక్వయిరీలో ఏమి అడిగారంటే నేను యీ మనిషిని చేయమన్న పని నీవు చేస్తావా, తయారు చేసినా రిపోర్టును shelve చేస్తావా, నా దగ్గరున్న రిపోర్టు నకలు యివ్వను. నీవు ఏమీ చేయవద్దు అంటే ఆయన భయపడి మానుకున్నాడు. మొత్తంమీద కాగితం రాలేదు. Direct charges ప్రభుత్వం ముందు పెట్టుతున్నాను. ఎంక్వయిరీ చేయకపోతే రెవెన్యూ అడ్మినిస్ట్రేషను పూర్వం జాగీర్దారీ రాజ్యంలో వుంటే యిప్పుడు అధికార్ల చేతుల్లో నడుస్తోందని చెప్పవలసి వుంటుంది.

పన్నులు పెంచామన్నారు. వీటికి గ్రామాలలో డిమాండ్సు యిచ్చేవారు లేరు. రెవిన్యూ బోర్డుకు రోజూ ఒక కాగితం వస్తుంది. ఇదివరకు calculate చేసింది తప్పు. యింకొకటిcalculate చేయవలసిందని కాగితాలు వస్తుంటాయి. డిమాండు ఇవ్వమంటే ఇవ్వడంలేదు. శిస్తు కట్టుతారా కట్టరా అది కట్టకపోతే attach చేస్తామంటారు. ఎవరికి చెప్పాలో అర్థం కాదు. రామచంద్రారెడ్డిగారు రెవిన్యూమంత్రిగారు చాలామార్లు పత్రికలలో ప్రకటించారు. అందుకు వారికి అభినందనలు చెప్పుచున్నాను. కాని, వారు వేసిన ఆర్డర్లు పత్రికలలో చదువుకోడానికి తప్ప ఆఫీసరులు అమలు చేయడంలేదు. ఎవ్వరూ వినేవారు లేరు. మూగ, అంధ వ్యవహారంగా వుంది సుమతీ శతకంలో పద్యంలా మంత్రిగారు చెప్పేది బాగానే వుంటుంది. కాని క్రింద ఆఫీసర్సులో వినేవారు లేరు. ఇందుకు నేను ప్రభుత్వాన్ని ఆపాదించదలచుకోలేదు. ప్రభుత్వంకూడా బాధ్యత వహించవలసి వుంటుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదఅమిరం గ్రామంలో కరణం, మునసబులు డబ్బంతా మింగారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టరు రిపోర్టు చేశాడు. అందులో డిప్యూటి కలెక్టరు భాగస్థుడయ్యాడు. కలెక్టరు వెళ్ళాడు. ఆయన కూతురు పెళ్ళికి 500 రూపాయలు

యిచ్చారు. రిపోర్టు అంగబెట్టి. ఆ జిల్లా వదలిపెట్టి వచ్చేశాడు. దానిని విచారించమంటే— అక్కడ పని చేసినతని యిల్లు తగులబెట్టించారు. దానికి మొత్తం Officials అంతా బలం. ఇదెక్కడ న్యాయం? ఇట్లా అయితే అడ్మినిస్ట్రేషన్ నడుస్తుందా? పెదఅమిరం రికార్డ్సు వున్నాయి. రికార్డు లేకపోతే దిక్కూ మొక్కూ వుండదు. దీనిని subside చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు విచారణ చేసి చర్య తీసుకుంటారా లేదా అని అడుగుతున్నాను. Specific case చెప్పమన్నారు. ఇప్పుడు శ్రీ వంకా సత్యనారాయణగారు చెప్పారు. ఇరగవరం కేసు ఇంకా విచారణ చేస్తున్నామన్నారు త్వరగా చేయాలని కోరుతున్నారు.

బంజర్ల సమస్య రావణాసురుని కాష్టంలా వుంటోంది. పేదప్రజానీకం యిస్తారేమోనని చూస్తోంది, ఎందువల్ల యీవేళ పరిష్కారం చేయరు? భూములు యివ్వం అంటే చచ్చినట్లు ఆశ వదులుకుంటా. "Man lives with hope; but he can die without hope". చితాచింతా ద్వయోర్మధ్యే, చింత నామగరీయసే అని మనిషి శరీరంతో చచ్చిపోతాడు. చింతతో అయితే బ్రతికివుండగానే చచ్చిపోతాడు. మన ప్రభుత్వంలో బ్రతికి వుండగానే చావడం అవుతోంది. అగ్రికల్చరల్ లేబర్‌కు చాల కష్టాలున్నాయి. Minimum wages అమలు చేయాలని ఆ మధ్య ఆర్డర్లిచ్చారు. లేబర్ మంత్రిగా వుండగా రామచంద్రారెడ్డిగారే ఆ ఆర్డరు యిచ్చారు. అమలు విషయం వచ్చేసరికి రెవిన్యూ డిపార్టుమెంటుకు వచ్చారు. చాల సంతోషించాం. రెవిన్యూ డిపార్టుమెంటు యీ కాగితాలు ముట్టుకోదు. Minimum Wages Act అమలు జరిపే బాధ్యత రెవిన్యూ డిపార్టుమెంటుకు యిచ్చారు కనుక ఆ బాధ్యతకూడా వారే తీసుకోవాలి. Estate lands మీద case పెట్టుతున్నారు. రెవిన్యూ విచారణ జరుగుతోంది, దీనికి దిక్కూ మొక్కూ లేదు. తెలంగాణా ఏరియాలో భూములకు ఇదివరకు యిచ్చి హక్కులు పోయే పరిస్థితి మొన్న హైకోర్టు జడ్జిమెంటుతో వచ్చింది. తగాదా ఎప్పుడు వచ్చినా ధనంతోగాని, స్త్రీతోగాని వస్తే అవి పరిష్కారం అవుతాయి గాని భూమితో వచ్చిన తగాదా చావుతోగాని పరిష్కారం గాదు. Riotings జరుగుతాయి. రక్షించుకోవలసిన అవసరం వుంది. ఆక్టు అమలు జరగడంలో వ్యాఖ్యానంలో పొరపాటు వచ్చింది. వెంటనే అమలు చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను. Officials చేస్తున్న దురంతాలవల్ల ప్రమాదం వస్తోంది. రెవిన్యూ మంత్రిగారు మేము చెప్పేవి శ్రద్ధగావింటారు కుడుం చూపితేనే సంతోషం, పెడితే యింకెంత సంతోషం ! ఈవేళ reforms ఏమీ రాలేదు. వచ్చినవి అమలు జరగడంలేదు. నేను ఎక్కువ time తీసుకోదలచుకోలేదు. మీకు thanks.

శ్రీ ఎమ్. వి. రాఘవరావు : (ప్రత్తిపాడు) అధ్యక్షా, రివెన్యూశాఖ మంత్రిగారు రివెన్యూ డిమాండును ప్రతిపాదిస్తూ అగ్ని బాధితులకు ఇది వరలో ఇంటికి రు. 30

లు ఇచ్చే సహాయాన్ని ఇపుడు రు. 50 లకు పెంచినట్లు చెప్పినందుకు అభినందిస్తున్నాను. ఇది వరలో సర్వే, సెటిల్మెంటు వారు గ్రామాలలోని భూముల తరాలు నిర్ణయించే టపుడు చాలా అన్యాయాలు జరిగాయి. తూర్పు గోదావరి జిల్లాలో ఏలేరు అనకట్టు ఉన్నది. అది ఒక కొండ కాలువ. దాని క్రింద ఉన్న భూములకు నీట వనరులు కల్పించుటకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదు. ఆయినప్పటికి రెండు పంటలు పండే డెల్టా గ్రామాల మాదిరిగానే ఈ గ్రామాలను సెటిల్మెంటు వారు లెక్కలలో చూపించారు. అందువల్ల ఈ నాడు ఏలేరు ఆయకట్టు క్రింద భూములకు చాలా గ్రామాలలో ఎకరం ఒక్కంటికి రు. 41-4-0 పన్ను చెల్లించుకోవలసి వస్తోంది. డెల్టా ప్రాంతాలలో ప్రభుత్వం చేసిన సౌకర్యాలు వేరు, ఇక్కడ ప్రభుత్వం ఏ విధమైన సౌకర్యాలు చేయకుండానే రు. 41—4—0 లు పన్ను వసూలు చేస్తున్నారంటే చాలా అన్యాయం. రివెన్యూ మంత్రిగారు ఏలేరు ఆయకట్టు క్రింద ఉన్న గ్రామాలను ఒక పర్యాయం పర్యటన చేసి రెండు పంటలు పండె గ్రామాలు ఆయకట్టు క్రింద ఉన్నాయో, లేదో పరిశీలించాలని న్యాయం కలుగచేయాలని కోరుతున్నాను. ఏలేరు క్రింద double crop wet land అనే పద్ధతికి అన్వయించే లాగు ఒక్క గ్రామంలో భూములు కూడా లేవని మంటూ పదంగా చెప్పగలను, చెరుకు పంట, వరి పంట రెండు పంటలే అక్కడ పండిస్తున్నారు. చెరుకు, వరి అనేవి ఒక పంట క్రిందనే లెక్కకు వస్తాయి కాని రెండు పంటల క్రింద రావు. గోదావరి కాలువల క్రింద నున్న double crop land లో సాళవా, దాళవా అని రెండు పంటలు పండిస్తున్నారు. అక్కడ విధించే పన్నులనే ఏలేరు క్రింద కూడా విధించి అన్యాయం కలుగచేసారు కనుక మంత్రిగారు విచారించి న్యాయం కలుగ చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో వెల్దుర్తి. దొంతమూరు. ఆర్. తిమ్మాపురం, సిరిపురం, పొన్నంగి. గ్రామాలలో వుండే రైతాంగం నీటికి కడగా వున్న గ్రామాలకు హెచ్చు పన్నులు, నీటికి ముందుగా వున్న గ్రామాలలో తక్కువ పన్నులు వేయడం వల్ల అన్యాయం జరిగిందని పెటిషన్లు పంపు కున్నారు. దానిపై మంత్రిగారు ఇన్క్వయిరీ చేస్తున్నారు. తొందరలో రిపోర్టు తెప్పించి ఆ గ్రామాలకు న్యాయం కలుగ జేయాలని కోరుతున్నాను. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా గ్రామాధికారులకు జీతాలు పెంచే అవకాశం లేదని చెబుతున్నారు. అత్యవసర పరిస్థితులలో గ్రామాధికారుల సహాయం ప్రభుత్వానికి ఎక్కువగా కావాలి, వారి జీతాల విషయంలో కూడా డబ్బు కేటాయించి ఉపకారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) : అధ్యక్షా ! రెవెన్యూ డిమాండును ప్రవేశపెడుతూ మంత్రిగారు అందచేసిన వివరణలోని విషయాలు చాలావరకు అమలులో మాత్రం సక్రమంగా సాగడంలేదని తెలియచేస్తున్నాను. భూమి శిస్తు హెచ్చింపు చట్టం అమలు జరపడంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాటిని ప్రభుత్వ దృష్టికి

మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. మూడు, నాలుగు categories క్రింద వచ్చే వాటి శిస్తు హెచ్చింపు జరపించడంలో జరిగే వ్యవహారాలు చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయి. నాలుగవ సెక్షన్ క్రింద బుగ్గలు, spring channels, cross-bunding క్రింద పండించుకొనే వాటికి మినహాయింపు చేస్తూ చట్టంలో వుంటే జిల్లాల్లో కలెక్టర్లు వాటికి వేరే విధంగా వ్యాఖ్యానాలు చేస్తూ నాలుగవ సెక్షన్ క్రిందనే అదనపు భూమి శిస్తు ఏర్పాటు చేసి వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తేవడంతో నోటిఫికేషన్ చేయకపోయినప్పటికి గ్రామాధికారులు శిస్తులను నాలుగవ సెక్షన్ క్రిందనే వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అది సక్రమమైనది కాదని ప్రభుత్వానికి తెలియ చేసినాము. నాలుగవ సెక్షన్ క్రింద కలెక్టరు ప్రకటన గెజెట్‌లో ప్రకటించక ముందే శిస్తులు వసూలు చేయడానికి పూనుకోవడం క్రమమైనది కాదని ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. ఆ విషయం ఇంకా పరిశీలనలో ఉంది. రెవెన్యూ బోర్డు నుంచి ఇంకా మాకు వివరాలు రావలసి ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నారు. కాని వసూళ్ళు జరిపించడానికి మాత్రం కలెక్టర్లు పూనుకుంటున్నారు. దాని విషయంలో ప్రభుత్వం నిర్ణయంచేసే వరకు ఆ విధంగా వసూలు చేయడం క్రమంకాదు కాబట్టి నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తుంగభద్ర ప్రాజెక్టు క్రింద irrigable dry గా localize చేసిన భూములు చాలా వరకు ఆయకట్టు డెవలప్ కాకుండా వున్న స్థలాలు చాలా ఉన్నాయి. నల్ల భూములు రేగటి భూములు కావడం వల్ల వాటిని irrigable dry గా assess చేయడం వల్ల రెండవ కారు పంటకు నీరు ఇవ్వడం వల్ల హెచ్చుగా salinity పెరిగిందని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ప్రభుత్వం పరిశీలనకై వ్యవసాయ research institute కు పంపారు. దానిలోపల హెచ్చుగా salinity ఉందని తెలినది. నల్ల భూములలో హెచ్చుగా ఉన్న salinity ని తగ్గించడానికి సంపూర్ణంగా తరిగా ఏర్పాటు చేసి నీరు కొట్టడం ద్వారా వీలుపడుతుంది కాని irrigable dry గా ఆయకట్టులో చేర్చి దానిలో నుంచి salinity తీసివేయడానికి వీలులేని పరిస్థితులు కలిగిస్తూ పన్నులు హెచ్చుగా వసూలు చేయడమే కాకుండా దానిపై ఈ సంవత్సరం betterment levy వసూలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది. దానివల్ల చాలా బాధపడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడింది. దాని ద్వారా ఏర్పడే క్లిష్ట పరిస్థితులను ప్రభుత్వం పరిశీలించి irrigable dry గా వుండే రేగడి పొలాలను salinity హెచ్చుగా వుండే వాటిని irrigable dry ఆయకట్టునుంచి తొలగించడానికి ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను. రెవెన్యూ పరిపాలన ఏ విధంగా సాగుతుందో ఈ ప్రక్కనుంచి చాలా మంది మిత్రులు చెప్పారు. గ్రామాధికారుల గురించి వచ్చిన ఉన్నీతన్ రిపోర్టులోని సిఫార్సులను కొన్నింటిని ప్రభుత్వం అంగీకరించినా అమలు చేయ

దంలో కొంతవరకు అవాంతర పరిస్థితి కారణంగా వాయిదా వేసామని చెప్పారు. కమిటీ రిపోర్టు ఏమిటో దానిలోపల ఉండే సిఫార్సులు ఏమిటో వాటిని ప్రభుత్వం ఎంత వరకు అంగీకరించినదో ఆ విషయాలను 2½ సంవత్సరాలు దాటినప్పటికీ బయటపెట్టక పోవడం చాల విచారకరమైన విషయం. పైగా గ్రామోద్యోగులకు యిప్పుడు యిచ్చే జీతం కాక వారికి యిచ్చే తాత్కాలిక వేతన సహాయం చాల తక్కువ. అడిషనల్ అసెస్మెంటు ద్వారా వారు వ్రాయవలసిన లెక్కలు హెచ్చు చేస్తున్నాం. పని చేయించుకోవడం దినదినానికి పెంచుతున్నాం గాని సహాయం చాల తక్కువగా ఉందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. భూసంస్కరణలలో ముఖ్యమైనది ceiling Act. ఇది 1961 సంవత్సరంలో అమలులోకి వచ్చినప్పటికీ యింతవరకు విచారణలు తీర్మానించక పోవడం వల్ల మిగులు భూమి ప్రభుత్వం చేతికి రాగలిగినది నికరంగా లెక్కలు లేకపోవడంవల్ల వారివారి బంధువుల పేర, భార్యల పేరిట మైనరు పిల్లల పేరిట వ్రాసుకొన్న డాక్యుమెంట్ల ద్వారా ఈ చట్టం వల్ల భూమి లేని ప్రజానీకానికి లాభంలేదు. అది ఈ నాటికి అమలు జరుపక పోవడం విచారకరమైన విషయమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రామయ్య చౌదరి (నందిపాడ్) : అధ్యక్షా ! ఏ పోర్టుఫోలియోలో అయినా ప్రజా ప్రతినిధులనతో సమస్యలనుచర్చించిపరిశీలన చేసే దృక్పథంఅలవరచుకొన్నప్పుడు అవి సులభముగా పరిష్కారము కాగలవు. ఆ విధంగా ప్రజలకు మేలు జరగగలదని ఆశిస్తున్నాను. ఈ రోజు రెవెన్యూ డిమాండుపైన అనేక మంది సభ్యులు అనేక అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఎక్కువ మంది లంచాల గురించి అడ్మినిస్ట్రేషన్‌లో malpractices గురించి ప్రస్తావించారు. మన రెవెన్యూ మంత్రిగారు వింటారు చర్చిస్తారు గాని ఆలోచించరు, చేయడానికి ప్రయత్నం చేయరని నా ఉద్దేశ్యం. స్వర్గీయ కళా వెంకటరావుగారు ఒక సంగతి చెప్పారు. రెవెన్యూ శాఖలో ఎవరు మంత్రిగా వచ్చినప్పటికీ మాకు చెవులున్నాయి గాని వినం; హృదయం ఉందిగాని ఆలోచించం అన్నారు. రామచంద్రారెడ్డిగారు వింటారు. అన్నీ బాగానే ఉన్నాయి. సమస్యలను పరిష్కారం చేయడంలో కూడా చొరవ తీసుకొని ఆలోచిస్తే బాగుంటుందేమో అనుకుంటాను. బంజరు భూముల విషయం చాల ప్రమాదానికి దారితీస్తున్నది. కారణం భూములు స్వాధీనం చేసుకొనడానికి ఆటంకం లేదని శాశ్వతంగా వారికే ఇస్తామని చెప్పడానికి వీలులేదని ఒక క్లాజు చేర్చినందు వల్ల చెప్పకుండానే ఇష్టంవచ్చినట్లు లంచాలు తీసుకోండని ఆఫీసర్లకు చెప్పడం అవుతుంది. అంతేగాని ఎవరో అన్నారని అనుకోవడం పొరపాటు. నా నియోజక వర్గంలోనే గత సంవత్సరం బంజరు భూములు సాగుబడి చేసుకోండని హరిజనులకు పర్మిషను యిచ్చారు. ఒక ఎకరానికి నూరు, నూటయాభై రూపాయలు ఖర్చుపెట్టి చదును చేసి సాగుబడి చేసుకొన్నారు. ఆ గ్రామంలో రైతులకు హరిజనులకు వచ్చిన తగాదాలను బట్టి గ్రామస్థులందరూ పది

వేల రూాయలు వసూలు చేసుకొని క్రింద అధికార్లను కట్టుకున్నందువల్ల పైకి రిపోర్టు మాత్రం ఈ భూములను వారికి యివ్వడానికి లేదనే పరిస్థితి తేలబోతోంది నేను రెవెన్యూ మంత్రిగారిని ఒకటి అర్థిస్తున్నాను. మిలిటరీ జవాన్లకు యివ్వాలనే కారణం చేత నిలిపేశారు కనుక సాగుబడి చేసుకొనే భూమిని వారికే ఉండనీయండి. ఎవరైనా జవాన్లు అప్లికేషను పెట్టేవరకు వారికే ఉండనిచ్చేటట్లు క్లాజు పెట్టండని మనవి చేస్తున్నాను. రెవెన్యూ బోర్డులో పని ఎలా జరుగుతున్నదని నా అనుభవంలో ఒక ఉదాహరణను ప్రభుత్వ దృష్టికి తెచ్చి విరమిస్తాను. నా నియోజకవర్గంలో తూర్పు ఎర్రబల్లి అనే గ్రామం ఉన్నది. అది 1947 సంవత్సరం తరువాత జమీందారీ ఏరియాలో సాల్వెన్సీ సర్టిఫికేటుకోసం జమీందారు దగ్గర నుంచి rough కాగితం మీద పట్టా పొందాడు. హక్కుగాని అనుభవంగాని శిస్తుకట్టిన పరిస్థితిగాని లేదు. వ్యాపారం దివాళాతీసి insolvency అయినది, ఇన్ని ఎకరాలు భూమి ఉందని కోర్టులో చెప్పాడు. వేలం వేయడం జరిగింది. మోపాడు ప్రాజెక్టు 100 ఎకరాలు 2½ లక్షల రూపాయలు ఖరీదు భూమి అది. ఆ రోజున పదువేల రూపాయలకు ముగ్గురు భూస్వాములు కొనడం జరిగింది. కోర్టు ద్వారా స్వాధీనంగాని, రిజిస్ట్రేషను గాని హక్కుగాని అనుభవంగాని అడంగల్ లో పేరు నమోదుగాని ఎక్కడా లేదు. అటువంటి పరిస్థితులలో ఈ రోజు రెవెన్యూ అధికారులు కొన్ని సర్వే సెటిల్మెంటు జరిగి సర్వే డిపార్టుమెంటు, ఎస్టేటు అబాలిషన్ ఆక్టు తరువాత ఒక పోరంబోకును పట్టాకు యివ్వాలంటే కలెక్టరు ఆమోదం ఉండాలి, అది లేదు కనుక వీలులేదని రెవెన్యూ బోర్డుకి పంపించారు. నేను అక్టోబరు 16వ తేదీన రెవెన్యూ బోర్డుకి వెళ్ళి బాధ్యతాయుతమైన సెక్రటరీని కలిసికొన్నాను. రైతులచేత పిటిషను పెట్టించండి. enquiryకి వచ్చినపుడు రైతులను పిలిపించండి. ఆక్షేపణలు వింటానని స్వయముగా చెప్పారు. రైతుకి జాబు వ్రాశాను. శ్రీ ఒసిరెడ్డి గంగిరెడ్డి అనే రైతు 10-11-62వ తేదీన రెవెన్యూ బోర్డుకి అర్జీపంపించారు. అయినప్పటికీ విచారణ జరగలేదు. డిసెంబరు 14వ తేదీన నేను మరల సెక్రటరీని కలుసుకొని "ఏమయ్యా ఎర్రబల్లి సంగతి ఏమయినది" అని అడినప్పుడు "నాకు తెలియదు. రికార్డు గ్విన్ గారి దగ్గర ఉంటుంది" అన్నారు. ఎంత మోసము గదా! 12—12—62 న తేదీన ఆర్డర్సు పాసయినవి గాని 14వ తేదీన కలుసుకుంటే ఆర్డర్సు పాసు కాలేదు. గ్విన్ గారిని చూడమంటారు. 14వ తేదీన గ్విన్ గారిని చూశాను. ఆయన అనేక పైల్సుతో చేవ్రాలు పెట్టి ఉంటారు. "వస్తే చూస్తాను. తప్పక సహాయం చేస్తాను" అన్నారు. కాని రైతులు అర్జీపెట్టుకొంటే దానికి జవాబు సెక్రటరీ ఈ విధముగా ఇచ్చారు.

"The petitioners are informed that orders were already passed by the Board of Revenue on the matter in the Board order".

అని 12—12—62వ తేదీన ఆర్డర్సు పాసయితే 10—11—62వ తేదీన రైతులు అర్జీపెట్టారు. ఒక నెల టైమున్నప్పటికీ రైతులకు భోగట్టా లేకుండా మెంబరుగా నేను వెళ్ళి అడిగినప్పటికీ తెలియని పరిస్థితులలో బోర్డు అసిస్టెంటు సెక్రటరీ దగా చేశారు. అధ్వాన్నా, పరిపాలనా విధానం ఈ విధముగా జరుగుతోంది. తరువాత నేను enquiry చేస్తే పట్టాకు యివ్వవచ్చునన్నారు. రెవెన్యూ మంత్రిగారు దగ్గర పెట్టారు. స్టే ఆర్డరు కూడా యిచ్చారు. అది వేరే విషయం. వారిదయ అట్లా ఉంటే నిజానిజాలు చూస్తారు. Enquiry చేశాను. పట్టాకు యివ్వవచ్చునన్నారు. రైతులను పిలిచి ఎలావచ్చింది ఏలా చేసుకున్నారని అడిగితె ఏమీ రాలేదు. ఆరువేల రూపాయలు ఖర్చుయినదని చెప్పారు. అది [illegible]సం అనుకుంటారో ఏమనుకుంటారో నాకు తెలియదు. 14వ తేదీని కలుపుకుంటే 12వ తేదీన ఆర్డర్సు పాసయినప్పటికీ మెంబరుగారిని చూడమని చెప్పారు. 10—11—62 వ తేదీన పిటిషను పెట్టుకుంటె 12—12—62 వ తేదీన ఆర్డర్సు పాసయితే ఆర్డర్సు పాసు కాలేదని తిరిగి పంపించారు. ఇది జరిగే పరిపాలనా విధానం. అందుకని రెవెన్యూ మంత్రిగారు సక్రమంగా పునరాలోచించి పరిపాలనలో ఒక పద్ధతిని పెంచి ఎవరైనా సరే రైతులు రిప్రజెంటేషన్సు పెట్టుకున్నప్పుడు ఆర్డర్సు ఏమయినా జరగనియు గాక సక్రమమైన పద్ధతిలో ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

Sri G. C. Venkanna: "In the early transplantation season, the onset of South-West Monsoon delayed and as a result adverse seasonal conditions prevailed in certain Districts, i.e., Rayalaseema Districts, Nellore, Visakhapatnam and Mahboobnagar Districts. But very heavy rains occured in the 2nd half of September and October, 1962 changing the entire situation. The threatened adverse seasonal conditions abated and the crops in all the districts thrived well." నవంబరు, డిసెంబరు నెలలలో వచ్చిన వర్షము లవల్ల అనంతపురం జిల్లాలో కొర్ర, పత్తి పంటలు దెబ్బ తిన్నవి. 3వ పేజీలో collections గురించి చెపుతూ రెండు నెలల లోపల 3 కోట్ల, 86 లక్షలు రైతుల నుంచి వసూలు చేసినట్లు చెప్పారు.

(Mr Speaker in the Chair)

ఒక వైపున కరువు ప్రాంతము అని చెపుతూ రెండవ వైపున ఇలా వసూలు చేయడము ఎంత న్యాయమో ఆలోచించాలి. Sales tax, Excise duty, కోట్ల రూపాయలు బాకీ పడి వున్నవని ఖాటీరి వసూలు చేయతమ్ము ద్వారా కొత్త ఆదా

యము జమ అవుతుందని బ్రహ్మానందరెడ్డి గారు తమ ఉపన్యాసములో చెప్పారు. లక్షల రూపాయలు ఇవ్వవలసిన వ్యాపారస్థులను విడిచి పెట్టి రైతుల నుంచి నిర్బంధ ముగా వసూలు చేయడము న్యాయము కాదు. ఇక మెట్ట ప్రాంతాలలోని భూములకు additional tax వేశారు. ఈ భూములకు నీటి వనరులు fertilizers ఇచ్చి, develop చేసి అదనపు పన్ను వసూలు చేస్తే అర్థము వుంటుంది, అనంతపురం జిల్లాలో ఎకరానికి రెండు అణాలు రేటు వున్న భూమి ముక్కాలు భాగము వుంది, ఏమీ అభివృద్ధి చేయకుండానే రెండు అణాల నుంచి అర్థ రూపాయకు, అర్థరూపాయ నుంచి రూపాయకు పెంచడము జరిగినది. చవిటి నేలలకు concession ఇస్తాము అని చెప్పారు. అనంతపురం జిల్లాలోని భూములు, కొండలు, గుట్టలు, చెట్లతోను నిండి వున్నవి 50 ఎకరాలు భూమికి పట్టా వుండే 20 ఎకరాలు కూడ సాగుకు లాయకీగా వుండదు. అటువంటి భూములకు కొంత concession ఇచ్చే ప్రయత్నము చేయాలి. రాష్ట్ర ప్రభుత్వము ఏమీ అభివృద్ధి పరచలేదు. కేంద్రము pilot project schemes ని ప్రవేశపెడతాము అని చెపుతున్నది. 2 సంవత్సరముల నుంచి చెపు తున్నది. వెంటనే ఈ స్కీమును ప్రవేశపెట్టి కరువు ప్రాంతాలకు సహాయము చేయా లని మనవి చేస్తున్నాను. శాశ్వత కరువు నివారణకు ప్రతి సంవత్సరము బడ్జెటులో కొన్ని కోట్లు కేటాయించి ఆ ప్రాంతములో ఖర్చు చేయాలని కోరుతున్నాను. well subsidy schemes క్రింద బావులు త్రవ్వుకొనడం జరిగినది. Remunerative కాక పోతే ఈ scheme రాదని 5 Horse power engines పెట్లుకొనే దానికి బదులు 10 Horse power engines ను పెట్టుకొన్నారు. ఇప్పుడు minimum charges ని విపరీతముగా పెంచారు. కరువు ప్రాంతాలలో ఈ minimum charges అనేది తీసివేయాలని కోరుతున్నాను. 8వ పేజీలో ఆకస్మి కముగా కొట్టాలు, ఇళ్ళు తగులబడితే రు. 30/—లు ఇవ్వబడుతాయని చెప్పారు. తినే దానికి తిండి కట్టుకొనే దానికి బట్ట కలుగ చేయాలని చెప్పారు. అవి కలుగ జేసిన పరిస్థితులు లేవు. అనంతపురం జిల్లాలోని ఎగువపల్లి గ్రామములోని 60 కొట్టాలలో 40, 50 కొట్టాలు కాలిపోయినట్లు నాకు ఉత్తరం వచ్చినది. తినడానికి తిండి కూడ లేకుండా కాలి పోయిందట. వారికి రు. 30/—లు ఇవ్వడమే కాక తిండి, బట్ట కూడ ఇవ్వాలని కోరుతున్నాను. 13 వ పేజీలో రెడ్డి, కరణాలను గురించి చెపుతూ ఈ emergency లో వాటిని గురించి ఆలోచించ వీలు పడదు అని చెప్పారు. చాల కాలము నుంచి వున్న సమస్య. ప్రతి గ్రామానికి ఇద్దరు అధికారులు వుంటారు. వారసత్వము హక్కు తొలగిస్తే వారికి సౌకర్యాలు కలుగ చేయవలసి వుంటుంది. ఏ ఆఫీసరు గ్రామానికి పోయినప్పటికి రెడ్డి, కరణాలనే పిలుస్తారు. వారికి జీతాలు చాల తక్కువ. ఆ కారణము చేత లంచగొండులుగా తయారయ్యారు కాబట్టి ఈ కరువు కాలములో వారి విషయాన్ని postpone చేయకుండా పరిష్క-

రించాలని మనవి చేస్తున్నాను. Emergency కాలములో landless poor కి భూములు ఇవ్వడానికి వీలులేదని అన్నారు. జవానులకు భూములు ఇవ్వాలని అంటున్నాము. అర్జీలు పెట్టుకొని 4, 5 సంవత్సరాలయినా పట్టాలు రావు. లంచాలు ఇచ్చిన వారికి పట్టాలు వచ్చినవి. లంచాలు ఇవ్వని కారణము చేత తీర్పులయి పట్టాలు ఇవ్వక పెండింగులో పెట్టి వుంచారు. 2, 3 సంవత్సరాల నుంచి విచారణ అయివుండి పోయిన వాటిని consider చేయాలని నా మనవి. కొత్త applications ని consider చేయాలని చెప్పడము లేదు. ఈ emergency పోవడముతో landless poor అందరు సమానముగా చూపబడుతారు అని అంటున్నారు. Political sufferers చాల మంది అర్జీలు పెట్టుకొని వున్నట్లు తెలుస్తున్నది. Emergency ని తొలగించిన తరువాత కూడ జవానులకే preference ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, నిన్నటినుంచి రెవెన్యూ డిమాండుమీద జరుగుతున్న చర్చలలో చాలామంది పాల్గొన్నారు. అనేక సూచనలు వచ్చినవి. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్‌లో అనేక లోపాలున్నవని, లంచగొండి తనము విపరీతముగా పెరిగి పోయినదని, రైతులు పెట్టుకొన్న దరఖాస్తులను విచారణ చేయడములేదని అనేక విమర్శలు వచ్చినవి. 1954-55 నుంచి 1960-61 వరకు చూసినట్లయితే 48% ఆదాయం పెరిగినది. 1963-64లో అదనపు శిస్తువల్ల ఎంత ఆదాయము వస్తుంది అనే అంచనాలు ప్రభుత్వము దగ్గరలేవు అని చెప్పారు. మా అంచనాల ప్రకారము ఈ సంవత్సరాంతానికి 100% కన్న ఎక్కువ పెరిగే అవకాశము వుంది. ఈ ఆదాయాన్ని అంతా తీసుకొని వెళ్ళి administration పైన ఖర్చు పెడుతున్నట్లు శ్రీ నల్లనాటి విశ్వానాథంగారు, ఇతర మిత్రులు చెప్పారు.

కాబట్టి ఈ విషయాలన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఆదాయాన్నంతా తీసుకు వెళ్ళి administrative sideలో ఖర్చు చేసుకోవటంవల్ల లాభంలేదని మనవి చేస్తున్నాను. నిన్న చాలామంది మిత్రులు మాట్లాడుతూ తెలంగాణాలో ముఖ్యమైన సమస్య ఒకటి ఉత్పన్నమైనదని, దీనిని రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారు విచారిస్తామన్నారు కాని యింకా ఎలాంటి చర్య తీసుకోలేదని మనవిచేశారు. There are no two opinions about that. ట్రెజరి బెంచీలవారు, అపోజిషన్ వారుకూడ ఆ విషయాన్ని నొక్కి చెప్పటం జరిగింది. తెలంగాణా కౌలుదారి చట్టంలో 47,48 సెక్షనులో భూమి అమ్మడం, కొనటం జరిగినప్పుడు పర్మిషన్ కావాలని వుంది. 1950వ సంవత్సరం జూన్ 10వ తేదీనుండి చట్టం అమలులోనికి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు లెక్కలు తీసికొంటే కొన్ని వేలమంది రైతులు, కొన్ని లక్షల ఎకరాలను ఎలాంటి సర్టిఫికేట్స్, పర్మిషన్స్ లేకుండా అమ్మకాలు సాగించారు. దానిపై 1958వ సంవత్సరంలో ఆందోళన రాగా కళా వెంకటరావుగారు మంత్రిగా వున్నప్పుడు ఈ

విషయం వారిదృష్టికి తీసుకురాగా వారు record of rightsను amendment రూపంలో తీసుకువచ్చారు కాని Planning Commission వారు ఇది కేవలం భూస్వాములు తమ భూములను సేవింగ్నుండి రక్షించుకొనటానికి వేసిన తతంగమని అభ్యంతరం పెట్టటంవల్ల ఆ సమస్య సంప్రదింపులలోనే వుండిపోయింది. ఇంతవరకు ఏమీ జరగలేదు. ఈ మధ్యనే హైకోర్టులో ఒక తీర్పువచ్చింది. ఆ తీర్పు ప్రకారం అమ్మినవారి పర్మిషన్ లేకుండా కొన్నవారి స్వాధీనంలో వున్నట్లయితే వారు అక్రమిత కౌలుదార్లుగా వుంటారు కాబట్టి వారిని 95వ సెక్షన్ ప్రకారం బేదఖలు చేయటానికి అనేక విధాల అవకాశాలు వున్నాయి, కొన్నవారికి పర్మిషన్లేదు కాబట్టి మేముకొన్నా మనటానికి వీలులేదు. Registration Act ప్రకారం, Stamp Act ప్రకారం ఆ ప్రస్తావేజులు చెల్లవు కాబట్టి ఆ ఖబ్జా అక్రమింపబడినదని 95వ సెక్షన్క్రింద నిరూపింపబడుతున్నది. ఇటువంటి దావాలు ఎన్నో డిప్యూటీ కలెక్టర్ ఎదుట వున్నాయి. వాటిని వెంటనే పరిష్కరించాలని మనవిచేస్తున్నాను. Integrated Tenancy Billలో ఈ భాగాన్ని amend చేస్తు delete చేయటానికి ప్రొవిజన్ ఏర్పాటు చేసుకొన్నాము కాబట్టి అదివుంచితే ప్రమాదంవుంది కాబట్టి వాటికి retrospective effect ఇచ్చి అమలుచేయాలి. తెలంగాణా Tenancy Act వచ్చినా చాలా మంది రక్షిత కౌలుదార్లు అరక్షిత కౌలుదార్లుగా వున్నారు. Integrated బిల్లు వస్తుందన్న ఉద్దేశంతో ఆ actలో ఇవ్వబడిన కొన్ని హక్కులు కొంత కాలంవరకు ఆపుచేయటం జరిగింది. అదెంత కాలంలో వస్తుందో తెలియదు. దీనిని ప్రయోగాత్మకంగా ఖమ్మం జిల్లాలో ములుగులో ప్రవేశపెట్టి 38E ప్రకారం మొత్తం రక్షిత కౌలుదార్లను భూఖామందులుగ చేయటం జరిగింది. వారినుండి ప్రభుత్వమే డబ్బురాబట్టి జమీందారులకు నష్టపరిహారంగా ఇవ్వటం జరిగింది. ఇప్పుడా integrated బిల్లువల్ల అది ఆగిపోయింది. మంత్రిగారు ఒక ప్రశ్నకిచ్చిన జవాబువల్ల 3,18,608 ప్రొటెక్టెడ్ టెంనెట్స్, వారిక్రింద 21,18,518 ఎకరాల భూమి వున్నట్లు తెలిసింది. Unprotected tenants 1,34,350 నుండి వుండగా వారిక్రింద 8,58,211 ఎకరాల భూమి వుంది. వీరిని భూఖామందులుగ చేయలేదు. వారుకూడా భూఖామందులు కావటానికి అవకాశం వున్నా Integrated Bill వస్తుందనే ఉద్దేశంతో వారిని అలా చేయటం జరగలేదు. అందువల్ల వారికి కోపరేటివ్ లోన్స్, నబ్సిడి లోన్స్ దొరకటం లేదు. ఒక్క Land Improvement Act క్రింద మాత్రమే వారికి అప్పులు దొరికే అవకాశం వుంది. వారినికూడా భూస్వాములుగ ప్రకటిస్తే ఇతర పట్టాదారులు పొందుతున్న సౌకర్యాలు పొందటానికి అవకాశం వుంటుంది. ములుగులో చేసిన విధంగా అందరికి సెక్షన్ 38E వర్తింపచేయాలి. Tenancy Actలో Revenue Divisional officersకు తహసిల్దారుకు, రెవెన్యూ కోర్టులకు కొన్ని అధికారాలు ఇవ్వటం జరిగింది. ఆ కోర్టులలో న్యాయంగా తీర్పులు రావటంలేదు.

వచ్చినా చాలా ఆలస్యంగా వస్తున్నాయి. చాలా Pendingలో వున్నాయి. సెక్షన్ 38 క్రింద 12,928 cases pending లో వున్నట్లు లెక్కలు ఇచ్చారు. ఆంధ్ర టెనన్సియాక్టు క్రింద ఎన్ని pendingలో వున్నాయో administrative reportలో లెక్కలు ఇచ్చారు. Vol II Pase 37లో ఆ వివరాలు వున్నాయి. ఇప్పటివరకు 3,047 కేసులు డిస్పోజ్ కాలేదు—18,861 pendingలో వున్నాయి అవి 1950నుండి అలా Pending వున్నాయంటే Revenue courts ఏలా పని చేస్తున్నాయో తెలుస్తుంది. దీనికో amendment తీసుకువచ్చి పనిలేకుండా వున్న కోర్టులకు పనికల్పించవలసి వుంది. నిన్న రాఘవులుగారు మాట్లాడుతూ రెవెన్యూ కోర్టులకే ఈ అధికారం వుంటే బాగుంటుందని, ఆలస్యం అయినకొద్దీ వీరిలో సద్భావాలు కలుగటానికి అవకాశాలు వుంటాయని చెప్పారు.

ఆ కోర్టులలో శక్తి సామర్థ్యాలులేని వారికి, ఆర్థికంగా బలంలేని వారికి పోట్లాడ లేని వారికి అన్యాయాలు కల్గుతాయి కనుక ఈ విషయాలన్నీ ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అదనపు శిస్తు బిల్లులు రెండు opposition ఎన్ని చెప్పినా వినకుండా హడావుడిగా తీసుకు వచ్చారు. మూడోసారి కొంత కన్సెషన్ ఇస్తూ తీసుకు వచ్చారు. దానిక్రింద ఎంతమందికి, ఎన్ని ఎకరాలు లాభం కల్గిందో వివరాలు ఇవ్వలేదు. వారిచ్చిన లెక్కలు చూస్తుంటే లాభంకంటే దుష్ఫలితాలు ఎక్కువగా కలిగేటట్లు వున్నాయి. ఇర్రిగేషన్ సోర్సెస్‌లో కేటగిరి I క్రింద 30,73,954 ఎకరాలు, కేటగిరి II క్రింద 2,94,337 ఎకరాలు, కేటగిరి III క్రింద 23,26,894 ఎకరాలు, కేటగిరి IV క్రింద 9,77,931 ఎకరాలుగా చూపించారు. 1వ కేటగిరి Iలో మూడు రకాలుగా 2వ కేటగిరి రెండు రకాలుగా చూపారు. ఇక కేటగిరి IIIలో చూస్తే total areaలో అదిసగం వుంది. దానిలో ఇదివరకు 9 రూపాయలనుండి 15 రూపాయలు వుంటే ఒక్క రూపాయి కన్సెషన్ ఇచ్చారు. ఒక్క రూపాయి కన్సెషన్ యిచ్చి ఏదో బ్రహ్మాండంగా యిచ్చినట్లు చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. మొదటి తరమూ, రెండవ తరమూ అనే విభేదము లేకుండా మెట్టపల్లానికి ఒకే రేటు వేశారు. 9 రూపాయలనుండి 14 రూపాయల వరకు minimum, maximum అనే విచక్షణ లేకుండా maximum ఏ వసూలు చేస్తున్న ఉదంతాలు ఎన్నో మా దృష్టికి వచ్చినవి. నేను వెళ్ళి తిరిగి యిప్పించడం జరిగింది. ఈ అదనపు శిస్తు భారమే కాక కో ఆపరేటివ్ కలతున్ను, తక్కావీ కలతున్ను, N. D. F. కలతున్ను అన్నీ ఒకే సంవత్సరం, ఒకేసారి రావడంవల్ల రైతాంగంమీద మోయలేని బరువుపడింది. వీటన్నింటిగురించి మంత్రిగారు విచారించి తగిన సవరణలు తీసుకురావాలని కోరుతు న్నాను. వ్యవసాయ కార్మికుల-గురించి కాన్ఫరెన్స్ చేసి కొంత రిలీఫ్ యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వింటున్నాము.

అలాగే వరంగల్ తాలూకాలో అనేక ప్రాజెకాల్వల సమస్యలు వున్నవి. వాటిని గురించికూడా విచారించి తగిన రిలీఫ్ యివ్వాలని కోరుతున్నాను. అనేక మంది గౌ॥ సభ్యులు బంజరుభూముల పంపకంగురించి మాట్లాడారు. జవాన్లకు భూములు యివ్వాలనుకుంటే ఉన్న బంజర్లో కొంత వారికి కేటాయించి మిగతా భూమిని పంపకం చేయడం ఉచితం అంతేకాని జవాన్లకు భూములు యిచ్చేంతవరకూ మొత్తం భూమిని అట్టేపెట్టడం సమంజసంకాదని మనవిచేస్తున్నాను. ప్రస్తుతం 7 లక్షల ఎకరాల బంజరు వున్నట్లు చెబుతున్నారు. కాని 1958లో లాండు ఎసైన్‌మెంటు రూల్సు సందర్భంలో మాట్లాడుతూ కళా వెంకట్రావుగారు తెలంగాణాలో 30 లక్షల ఎకరాలూ, ఆంధ్రలో 12 లక్షల ఎకరాలు ఉన్నట్లు చెప్పారు. 1961-62 రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్ లెక్కల ప్రకారం 10 లక్షల ఎకరాల భూమిని పంచినట్లు చెబుతున్నారు. 1962-63 అడ్మినిస్ట్రేషన్ రిపోర్టుచూస్తే 10 వేలనుండి 20 వేల ఎకరాలు అదనంగా పంపకం చేసినట్లు తెలుస్తోంది.

కాబట్టి ఇప్పుడు 20 లక్షల ఎకరాలు తేడావస్తున్నది. ఈలోపల భూమిని పంపకం చేశారా? ఒకవేళ చేస్తే తెలంగాణాలో చేశారా? ఆంధ్రలో చేశారా? ఎప్పుడు చేశారు? ఈ వివరాలు అన్నింటిని తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. జవాన్లకు Un-occupied భూమిని యిస్తారా? లేక Pendingలో ఉన్న దరఖాస్తుల మాటఏమిటి? ఆ భూములు మీరు యిచ్చిన నోట్ క్రింద వస్తాయా? కృష్ణా బారేజీ క్రింది భూములకు exemptions యిచ్చారు. circular 14 క్రింద వచ్చే వాటికి apply కాదన్నారు. ఈ విషయాలు అన్నింటినీ కాస్త వివరంగా చెబితే బాగుంటుంది. 1958లో కళా వెంకట్రావుగారు ఒక్క సంవత్సరంలో పంపకం అంతా పూర్తిచేస్తామని చెప్పారు. 1961లో సంజీవయ్యగారు జనరల్ ఎన్నికలకు ముందే పూర్తిచేస్తామని చెప్పారు. మీరు వచ్చి ఆ పంపకాన్ని ఆపుచేశారు. ఇది ఈ విధంగా ఆలస్యంచేస్తూ పోతున్నందువల్ల లంచగొండితనం ప్రబలిపోతున్నది. నర్సంపేట తాలూకాలో కోయవారికి Unoccupied lands మీద 1954 లోనే పట్టాలు యివ్వడం జరిగింది. కాని ఇంతవరకూ పోజిషన్ యివ్వడం జరుగలేదు. కాని యిప్పుడు Forest Department వారు ఆ భూములను స్వాధీనం చేసుకుంటాము అంటున్నారు. ఇది చాలా అన్యాయం. ఇలాంటి వారందరికీ వెంటనే పట్టాలుయిచ్చి భూములను స్వాధీనం చెయ్యాలని ఆనాడు మీరు రెవెన్యూ మంత్రిగారిని కోరారు. అదృష్ట వశాత్తూ యిప్పుడు మీరే రెవెన్యూ మంత్రిగా వచ్చారు కాబట్టి మీ అభిప్రాయాలను అమలులో పెట్టుటకు ప్రయత్నం చేయ్యాలని కోరుతున్నాను. ఇక తైబందీ సమస్యలు ఎన్నో వున్నాయి. కనీసం నెలముందు ఫలానాపరియా తైబంది చేస్తున్నామని గజెట్‌లో ప్రకటించడమూ, తహశీల్‌లోనూ గ్రామ చావిడీలలోనూ ప్రకటించడం జరగాలి. అలా చేయకుండా తీరా నారు పోసుకున్న తరువాత తైబంది చేయడంవల్ల ఎన్నో గంద్రగోళ పరిస్థితులకు దారితీస్తున్నది.

కాబట్టి తైబందీ చేయవలసిన భూముల statement ను కనీసం ఒక నెల రోజులు ముందుగానే ప్రకటించాలి. తరువాత చెరువు క్రింద వర్షాకాలం సేద్యం కాని భూములకు ఈ సంవత్సరం వేసంగిలో నీరు యివ్వడం జరిగింది. కాలువలలో సిల్టు బాగా చేరినందువల్ల పూడి పోయినవి. ఇలాంటి పరిస్థితులలో 11 వందల ఎకరాలకు నీరు యివ్వాలని మొదట నిశ్చయించినప్పటికీ అధికారుల మీద ఒత్తిడి తీసుకు రావడం వల్ల అది క్రమేణా 15 వందలకు పెరిగింది. అందువల్ల క్రితం వర్షాకాలంలో తైబందీ చేసిన భూములకు యిప్పుడు నీరు అందకుండా పోయే ప్రమాదం వాటిల్లింది. ఈ విషయాలన్నింటినీ మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. కాస్రాపాణి, కాలం 13 లో పేర్లు నమోదు కాని వారికి అప్పులు లభించడం లేదు. 1954 లో కాస్రా పాణీలో వున్న ఎన్ట్రీలు ఈ నాటికీ ఏ మాత్రమూ మార్పు కాలేదు. ఇటువంటి భూములు లక్షల కొలదీ వున్నవి. తండ్రీ తాతల నాటి నుండీ వున్న పట్టాలకు తప్ప మిగతా భూముల మీద అప్పులు లభించడం లేదు. నిన్న మల్లిఖార్జునరావుగారు చెప్పినట్లు Land Revenue Act లోని Section 67 (A) క్రింద తెలంగాణా ప్రాంతంలో చాలా మంది షిక్మీదార్లు వున్నారు. బోలెడు బంజరు భూములు వున్నవి. చాలా కాలం నుండీ ఆ బంజర్లను వారలు దున్నుకుంటూ వున్నారు. వారికి షిక్మీదారీ సర్టిఫికెట్లు కూడా యివ్వడం జరిగింది. కాని చట్టము తెలియకనో లేక ఖర్చులు భరించలేకనో వెనుకటి మునాఫాలు చెల్లించుకుంటూ వస్తున్నారు. భూమి పన్నుకూ, రెంటుకూ మధ్య తేడాకు 8 నుంచి 10 రేట్ల వరకు చెల్లించితే వారికి పట్టాలు అవుతవి.

ప్రభుత్వం వాటిని అమలు చేయ వచ్చును. జిల్లాలలో ఉన్న R. D. os కు. B. D. os కు అధికారాలు యిచ్చి suo-motto గా within six months or one year action must be taken అని చెప్పితే బాగా వుంటుంది. లేక పోతె rectified date లోగానే tenants అంతా కామందులు అవుతారని సవరణ రూపకంగానో లేక అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు రూపకంగానో మార్పులు తీసుకొని రావడం చాలా అవసరం అని భావిస్తున్నాను. ఆ రకంగా చేస్తే వీరందరికి plan period లోగా అప్పులు subsidy లు దొరకడానికి అవకాశం వుంటుంది. లేని ఎడల యీ రైతులు co-operative Society దగ్గరకు పోయే సరికి పట్టాదారు సంతకం లేనిదే అంగీకరింపబడదని త్రిప్పగొట్టుమన్నారు. ఈ సంగతిని విచారింప జేయాలని మనవి చేస్తున్నాను. ఇక G.P.C. 107 వ సెక్షను. 145 వ సెక్షనుల క్రింద విచారణలు చేయడానికి R. D. O లకు విస్తృత అధికారాలు యిచ్చారు. 107 వ సెక్షన్ చాలా దుర్వినియోగ పరచబడు తున్నదని చెప్పడానికి ఎన్నో సంఘటనలు ఉన్నాయి. జనాన్ని తీసుకుపోయి యీ 107 వ సెక్షన్ క్రింద చార్జ్ చేస్తున్నారు. యీ రిడింగులకు ఏ ఆఫీసులకు పోవడానికి అవకాశం లేకుండా వున్నది. ఏ Land cess collections లోనో లేక small savings collection లోనో

engage అయివుండి వారికివ్వబడిన యీ judicial అధికారాల ననుసరించి యీ 107 వ సెక్షను క్రింద charge చేసినవి విని విచారించక పోవడము జరుగుతున్నది. 3-4 సంవత్సరాలుగా కొన్ని కేసులు పడి ఉన్నాయి. ఇంతవరకు అవి పరిష్కారం కాలేదు. ఇక 145 వ section వుంది. దీనిని చాలా indiscriminate గా ఉపయోగిస్తున్నారు. Breach of peace వస్తుందని చెప్పి pressure తీసుకొని రావడము lands ను స్వాధీనం చేసుకోవడము జరుగుతున్నది. యీ రెండు sections ఉపయోగించి ఒక party పై pressure తీసుకొని రావడం మరొక పార్టికి మేలు చేయడం జరుగుతోంది. ఆ విధంగా lands ను తీసుకొని యితరులకు యిచ్చిన ఉదాహరణలు చాలా వున్నాయి. యీ విషయంపై నేను ఒక question ను కూడ పంపితె దానిపై సరైన information చేయాల్సిందని return చేశారు. అక్కడ ఆంధ్ర ప్రాంతంలో ఏ విధంగా ఉందో తెలియదు గాని యిక్కడ మాత్రం 107, 145 వ సెక్షన్ల క్రింద First Class Magistrates విచారణ చేసేవారు. అప్పుడు ఏదో ఒక ఆరు మాసాలకైనా dispose off అవుతూ వుండేవి. యిప్పుడు యీ R. D. Os కు 3 తాలూకాలు వుండడం వల్ల ఆ తాలూకాలు వెంట 15 రోజుల కొకసారి యీ cases hearing కోసం పోవడం అక్కడ hearing సరిగా జరగక పోవడం జరుగుతోంది. కాబట్టి యీ పరిస్థితిని వెంటనే సవరించవలసి నదిగా కోరుతున్నాను. అంతే కాకుండా యీ political sufferers ను గురించి కూడా చెప్పడం జరిగింది. ఒక ప్రశ్నకు సమాధానంగా 2707 political sufferers వున్నారని చెప్పారు మనిషి ఒక్కంటికి 10 ఎకరాలు యిస్తే షుమారు 20 వేల ఎకరాలు అయినా కావాలి. unoccupied lands వుంటే భూములు తేలి వారికి యివ్వ వచ్చును గాని occupation లో వున్న భూముల నుండి తొలగించడం జరుగుతోంది, నాకు 3 రోజులు క్రిందనే ఒక విషయం తెలిసింది. మా ప్రాంతంలో కోయలు చాలా కాలంగా యీ lands ను occupy చేసుకొని దున్నుకొని బ్రతుకుతున్నారు. అట్టి భూములను యీ political sufferers grant చేయించుకొని కొంత మందిని వెంబడి తీసుకొని వారిని (కోయలను) బలవంతంగా వెళ్ళగొట్టడం జరుగుతున్నది. Even Standing Crops ను చెడగొట్టి నిర్బంధంగా వెళ్ళగొట్టుతున్నారు. నరసంపేట తాలూకాలలో అశోక్ నగర్ అనే గ్రామం వుంది. అక్కడంతా tribals. యీ brutal areas లో వున్న lands tribals కే యివ్వాలని G, O. కూడా వుంది, గాని అక్కడి ఒక కార్యకర్తను పోలీసు స్టేషనుకు తీసుకొని పోయి తన్నడం జరిగింది. యిట్టి దురన్యాయాలు యిక ముందు జరగకుండా చూడాలని కోరుతున్నాను, Political Sufferers కు భూములు యివ్వదలచు కొంటే unoccupied lands కు యివ్వ వచ్చును. అదయినా వారిలో Landless sufferes కు యివ్వ వచ్చును. అంతేగాని ఉన్న వారిని తరిమి కొట్ట వద్దని నేను మనవి చేస్తున్నాను. తరువాత famine relief

ను గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. ముఖ్యంగా రాయలసీమలోని అనంతపురం జిల్లాలో క్షామ నివారణ పథకాల క్రింద pilot schemes పెట్టుతున్నామన్నారు. నిన్నటి చర్చలను బట్టి చూస్తె అసలు యీ pilot project లు వచ్చేటట్లు లేవు. యీ క్షామ నివారణకు ఏదో శాశ్వత మార్గం ఆలోచించాలి. పన్నులు వేసి వసూలు చేయక పోతే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటుంది. కాబట్టి యితర మార్గాలు ఆలోచించాలి. అక్కడి రైతుల ఆర్థిక పరిస్థితులు బాగుపరచే వరకు తక్కావీ ఋణాల collections, co-operative farms collections ఆపవచ్చును. నిన్న ఒక సభ్యుడు మాట్లాడుతూ జమీందార్ల compensations గురించి చెప్పారు. ఇప్పుడు ఒక వైపు emergency అని ప్రకటనలు చేస్తూ రెండవ వైపున వారికి చాలా ధనం compensation క్రింద యివ్వడం సమంజసంగా లేదు. మనము వేసుకొన్న plan expenditure ను తగ్గించుకొంటున్నాం. అటువంటప్పుడు యీ జమిందారులకు యివ్వవలసిన compensation ను 10 సంవత్సరముల పాటు తాత్కాలికంగా ఆపుచేయవచ్చును. మొన్ననే కేంద్ర బడ్జటును ప్రవేశ పెట్టడం జరిగింది. అందులో compulsory savings scheme లో ఒక క్రొత్త పథకం ప్రవేశ పెట్టబోతున్నట్లు వ్రాశారు. ఒక Agriculturist 1959-60 లో ఎంత శిస్తు చెల్లించాడో అందులో సగం మొత్తం యీ compulsory scheme క్రింద కట్టవలసివుంటుందని ఆ బడ్జెటులో వ్రాశి వుంది. ఇదెంతవరకు సమంజసంగా వుంటుందని ఆలోచించుకోవాలి. యీ జమీందార్లకు యిచ్చే నష్టపరిహారాన్ని యీ compulsory savings scheme కేంద్ర జమ కట్టేందా ? లేక డిఫెన్సు బాండ్ల రూపాన యివ్వరాదా ? ఆ విధంగా ఒక 5 లేక 10 సంవత్సరముల వరకు వాయిదా వేస్తె బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడే శ్రీ నారాయణ రెడ్డిగారు యీ toteenham system ను గురించి చెప్పుతూ దానిని Roteen-ham system అని వాడుకలో అంటారని కూడా చెప్పారు. రైతులు యిచ్చే కాగితాలు జాడా తెలియడమే చాలా కష్టము. వాటి కోసం 2 సంవత్సరాల క్రిందట enquiry officer ను పెట్టారు. వారి దగ్గరకు పోతే 13 రోజుల తరువాత రండి 15 రోజుల తరువాత రండి చెప్పుతాం అని త్రిప్పడమే జరిగింది. తరువాత అని సరిగా పని చేయలేదని ఎత్తివేయడం జరిగింది. అందుచేత యింతవరకు ఏ political reader నో వెంట తీసుకొని ఆ కాగితాలు ఏమైనాయో తెలుసుకోవడం జరుగుతోంది. వారు ఆ ఆఫీసర్ల దగ్గరకుపోతే Justice జరుగుతుందనే నమ్మకం లేదు. యీ అరిష్టనంతా అరికట్టడానికి మనం ఒక పద్ధతిని కనిపెట్టకపోతే రైతాంగం పరిస్థితి ఏం కావాలి ? అంతే కాకుండా యీ Revenue officers సరిగా కాగితాలు చూడక పోవడం వారికివ్వబడిన judicial powers క్రింద కేసులు విచారించక పోవడం యిరకా administration లో జరుగుతున్న red

tapism చూస్తుంటే యీ తహసిల్దార్లు R. D. os, B. D. o నిజంగా ఎందుకు వున్నారనిపిస్తుంది, నిన్ననే కొంత మంది సభ్యులు సూచనలు చేశారు. యీ R. D. os posts abolish చేయాలని చెప్పారు. యీ land acquisition taxes కొన్ని సంవత్సరాలు నుంచి పడి వున్నాయి. యీ మధ్యనే ఒక petition సందర్భంలో 10-15 సంవత్సరాల నుంచి పడివున్న కేసు ఒకటి తెలిసింది. నల్లగొండ తాలూకా బొప్పారం గ్రామం compensative సమస్య వుంది. వారు పోయి చెప్పుకున్నారు. వారంతా భూములు వదులు కొన్నారు. యింతవరకు వాళ్ళకు compensation ఇవ్వడం జరుగలేదు. అటువంటి land acquisition cases ఎన్నో మూల పడి ఉన్నాయి. యీ lands ను survey settlement చేసి 3 సంవత్సరాల క్రిందనే areas ను announce చేయడం జరిగినది. దాని ప్రకారం జమాబందీలు చేస్తున్నారు. పాత area 2 ఎకరాలు వుంటే యిప్పుడు 8 ఎకరాలు, ఆ విధంగా చాలా గందరగోళంగా వుంది. దానికి 2 సంవత్సరాలు గడువు అని Land Revenue Act లో వుంది, గాని తరువాత యిది technical error అని అన్నారు. యీ Land Revenue Act లో ఉన్న లోపాలను తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ రెవిన్యూ డిమాండ్సు చర్చలపై దాదాపు 38 మంది గౌరవ సభ్యులు వివరంగా మాట్లాడారు. ఈ మాట్లాడిన సందర్భంలో మంచి స్థాయిని పూర్తిగా maintain చేస్తూ నిర్మాణాత్మక సూచనలు కూడ చాలవరకు చేశారు. అక్కడక్కడ కొన్ని విమర్శలు చేయాలనే ఉద్దేశ్యంతో చేసినట్లుగా కనబడుతోంది. ఏ విధంగానైనా సరే ఈ నిర్మాణాత్మక సూచనలను మనస్సులో పెట్టుకొని రైతులకు యిబ్బందులు కలుగకుండా చేయడానికిగాను ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా Additional assessment వచ్చిన తరువాత దానిలో ఉండే 'ఏనామలీస్‌ను' ఏ విధంగా సవరించాలో కూడా సూచనలు చేశారు. కేవలం అదే కాదు. బంజరు పంపిణీ గురించి recent ban వల్ల కొన్ని చిక్కులు వచ్చాయని చెప్పారు. అంతేకాక విలేజి ఆఫీసర్సుకు తాత్కాలికంగా యిస్తున్న relief చాలదని హెచ్చు చేయాలని కొంతమంది సూచనలు చేశారు. అన్నిటికంటే ముఖ్యంగా Revenue Departmentలో 'కరప్షన్' కూడా ఉందని దానిని తొలగించడానికి ప్రయత్నాలు జరగాలని కొందరు చెప్పారు.

"కరప్షన్"ను తొలగించడానికి ప్రయత్నాలు త్వరితంగా చేయాలని అది ఉంటే ఎంతవరకు ఉంది అన్న విషయం మనం ఆలోచించాలి. ప్రభుత్వం ఈ అవినీతిని తొలగించడానికి ప్రయత్నం చేస్తోంది. కార్యాలయాలలో జాప్యం తొలగించడానికి ప్రయత్నం చేస్తోందా లేదా అని ఒక మాట సమీక్షచేసుకోవలసిన అవసరం ఉంది. నాలో

ఒకమాటు ఆర్థిక శాఖామాత్యులు Finance Department కొన్ని సందర్భములలో un-pleasant జాబుచేయవలసి ఉంటుంది అన్నారు. Ways and means position అసంతృప్తిగా ఉంటే negative చేయవలసిన అవసరం కొన్ని సందర్భాలలో కలుగుతుంది అన్నారు. అదే విధంగా రెవిన్యూ డిపార్టుమెంటు కొన్ని అసంతృప్తికరమైన వాటిని చేయవలసి ఉంటుంది. ఎవరు ఉండ నివ్వండి—ఏదైనా ఒక ఫైలు సంతకానికి వచ్చినప్పుడు dispute ఎటువంటిదైనా ఏ ఒక్కరికో తప్ప యిద్దరికి 'ఎగ్రీవ్‌డ్‌గా' ఉండదు. అందులో 50% 'ఎగ్రీవ్‌డ్'గా ఉండనే ఉంటుంది. క్రిందనుంచి వచ్చే రిపోర్టులనుబట్టి ఉంటుంది ప్రతి వ్యక్తి తాను తెచ్చినటువంటి case సక్రమంగా ఉందని భావించడం మానవ సహజం. ఆ వ్యక్తి caseలో వ్యతిరేకంగా తీర్పు చెప్పడంవల్ల కొంత అనుమానం ఆ వ్యక్తికి కలుగుతూ ఉంటుంది. రెవిన్యూ యినస్పెక్టర్, Village officerల దగ్గరనుంచి వచ్చిన reports ను బట్టి తీర్పు యివ్వగా అన్యాయం జరిగిందని అనుకుంటే అనుకోవచ్చు. ఒక actual report వచ్చినప్పుడు ఏ విధంగా case పరిష్కారం చేయాలనేది ఆ factual report మీద ఆధారపడి ఉంటుంది. శ్రీ రామయ్య చౌదరిగారు ఒక విషయం చెప్పారు. శ్రీ కళా వెంకట్రావుగారు ఉన్నప్పుడుకూడా అదే విధంగా అన్నారని చెప్పారు. "మాకు చెవులు ఉన్నాయిగానీ మేము వినము" అన్నారు. కానీ మాకు తెలిసినంత వరకు అక్కడక్కడ వ్యతిరేకంగా ఆర్డర్సు వేస్తునే ఉంటారని చెప్పనే చెప్పారు. నిన్ననే గౌరవనీయులైన శ్రీ విశ్వనాథంగారు Political Sufferers విషయం చెప్పడం జరిగింది. మాకు చెవులు ఉన్నాయి మీరు వింటూనే ఉన్నారు. హృదయంతో పరిశీలన చేస్తున్నారు. కానీ, వచ్చిన ఆర్డర్సు అప్పుడప్పుడు వ్యతిరేకంగా వస్తున్నాయి అన్నారు. చెవులు ఉన్నప్పటికీ, హృదయం ఉన్నప్పటికి Statutory rulesను ignore చేసి ఆర్డర్సు యిస్తే కోర్టులో question చేసే అధికారం ఉందనే దానిని గౌరవ సభ్యులు దీర్ఘంగా ఆలోచనచేస్తే ఈ నిర్ణయానికి రారని మనవిచేస్తున్నాను. అయితే, ఇటువంటి యిబ్బందులు లేకపోలేదు. ఈ యిబ్బందులు ఉన్నప్పటికీ, అక్కడక్కడ కొన్ని cases జరుగవా అంటే జరుగవచ్చును. డిపార్టుమెంటులో corruption ఉంది అంటున్నారు. అక్కడక్కడ ఉండే ఉండవచ్చు అని మనవిచేస్తున్నాను. ఈ Corruption విషయం క్రొత్త సమస్య ఏమీ కాదు. చాలా కాలంగా వస్తూనే ఉంది. ఏ విధంగా దీనిని నిర్మూలించాలి అని ఆలోచనలు జరుగుతున్నాయి. కానీ పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పే పరిస్థితులలో మాత్రం ఎవ్వరుకూడా లేరు. అధికారులు కానీ, ఏ స్థాయిలో పనిచేసే వారుగానీ, corruptionను తగ్గించడానికి తప్పకుండా ప్రయత్నం చేయవలసిందే. Specific case ఇచ్చినప్పుడు శీఘ్రంగా చర్య గైకొన బడగలదని చెపుతున్నాను. Specific case యిచ్చినప్పటికి జాప్యం జరుగటంలేదని

కాదు, జరుగుతోంది, శ్రీ గోపాలకృష్ణయ్యగారు సెలవిచ్చిన దాన్ని శ్రీ వంకా సత్యనారాయణగారు సెలవిచ్చిన దాన్ని "ఎన్క్వయిరీ" చేసి తొందరగా పంపమని, 15 రోజులలో చర్య గైకొనబడాలని Specificగా ఉత్తర్వులు చేయడంకూడా జరిగింది. అప్పుడే 110 కేజీలు రిపోర్టు వచ్చింది action మాత్రం తీసుకోలేదు. కేవలం ప్రభుత్వాన్ని తృప్తిపరచేందుకు రిపోర్ట్సు పంపించడం కాదు అని ఈ మధ్యనే ఘాటుగా వ్రాసి పంపడం జరిగింది. ప్రతి case పై specificగా ఏమి action తీసుకున్నారని లేనిచో ఎందుకు తీసుకోలేదని అడగటం కూడా జరిగిందని మరొకసారి స్పష్టం చేస్తున్నాను, కేవలం క్రింది స్థాయిలోనేగాక పై స్థాయిలోకూడా ఎవరు అవినీతికి పాల్పడినా (అధికారాన్ని దుర్వినియోగించుకొని) వారినికూడా వదిలేదిలేదు. ఎవరిపై ఏ case వచ్చినప్పటికి తప్పకుండా విచారణ జరుగుతుందని శ్రీ గోపాలకృష్ణయ్యగారికి మనవిచేస్తున్నాను. కానీ, case వచ్చినప్పుడు విపులంగా పరిశీలించవలసి ఉంటుంది. కేవలం hearsayను బట్టి decision తీసుకోడానికి అవకాశం లేదు. Corruption విషయాలు పరిశీలించడానికిగాను Anti-Corruption Bureau (Department)ను ప్రత్యేకంగా పెట్టారు. చాలా వర్కు Gazetted officers, Lower level officers గాని దీని trapలో పడటం, శిక్షింపబడటం కూడా జరిగింది. కేవలం oral evidence పైన మనం నిర్ణయానికి వచ్చి, ఆ విధంగా తీసిన దాన్ని మరల కోర్టులోకి వెళ్ళిన తరువాత కోర్టువారు మనం తీసుకున్నా decision అన్యాయమని మనం మరల Re-instate చేయబడిన సందర్భాలు కూడా లేకపోలేదు. కనుక ప్రభుత్వం తీసుకున్న చర్యపై కోర్టుకు వెళ్ళినప్పుడు caseను establish చేసుకునేందుకు, defend చేసుకునేందుకు మనవద్ద తగిన సమాచారం ఉన్నదా లేదా అనే ప్రాక్టికల్ యిబ్బందులు ఎన్నో ఉన్నాయనేది మీ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. అంటే corruptionను అట్లాగే ఉంచాలనే ఉద్దేశ్యం కాదు. ఏ విధంగా తగ్గించాలని, ఏ విధంగా చర్య తీసుకోవాలని ఆలోచించాలి.

కార్యాలయాలలో జాప్యంలేకుండా ఏ విధంగా కార్యక్రమం కొనసాగించాలో ఆలోచించాలి. రైతులయొక్క యిబ్బందులు తీర్చడానికి ప్రభుత్వం ఉంది కానీ, పెత్తనం చేయడానికి కాదు. పూర్వం కలెక్టర్లు పెత్తనం చేయడానికి ఉన్నారని చెప్పుకునేవారు. కలెక్టరుగానీ మరి ఏ ఆఫీసరుగాని ప్రజల సంక్షేమాన్ని చూడడానికి సేవ చేయడానికేగాక పెత్తనం చెలాయించడానికి అధికారులు ఉన్నారని ఆ విధంగా అనుకోడానికి అవసరం లేదు. శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఒక Circular చూపించి దానిపై Crown ముద్రకూడా ఉందని అన్నారు. అది పూర్తిగా కనుపించడంలేదు. దాని పూర్తిగా పరిశీలన చేయిస్తానని మనవిచేస్తున్నాను. ముద్ర కొట్టింది ఎక్కడో, ఈ ముద్ర ఎక్కడనుంచి వచ్చిందోకూడా specificగా కనుపించడం లేదు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : అది Collector office ముద్రే. అది కాదని challenge చేయండి. అందుకు నేను తయారు ఔతాను. కాని ముద్రేనని స్పీకర్ గారు కూడా చెప్పారు. ఈ విషయాన్ని యింకో చోటుకు మాత్రం పోనియ్యం. అది 'ఔనో' కాదో Speaker గార్ని చెప్పనియ్యండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఔనో కాదో పరిశీలన చేయిస్తాం. విచారణ చేస్తాం.

వావిలాల గోపాలకృష్ణయ్య : ఔను కాదు అనే question లేదండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Crown ముద్ర వుంటే తప్పకుండా తీసివేయ వలసిందే. దానిని సవరిస్తాం అని మనవిచేస్తున్నాను. Crown ముద్రలు వేసి పరిపాలన చేయండి అని ఆదేశాలు యివ్వడం జరుగలేదు. అటువంటిది జరిగితే అది పొరపాటున జరిగిందో లేక ప్రథమంగా వున్నదో యింతవరకు మా దృష్టికిరాలేదు. మా దృష్టిలోకి వచ్చివున్నట్లయితే ఎప్పుడో దానిని సవరించి వుండేవాళ్ళం. విశ్వేశ్వ రావుగారు land revenue demands పై ముఖ్యంగా collections విషయం చెప్పారు. రెండోనెల్లో 5 లక్షల 39 వేలు వత్తిడిచేస్తె చేసి వసూలుచేసి వుండవచ్చు అని చెప్పారు. అది చాలాసార్లు చర్చలలో వచ్చింది. బకాయీలు చాలా పేరుకుని వున్నాయి. అందుచే ప్రభుత్వంయొక్క ways and means position చాలా చెడిపోయిందిగనుకనే special drive తీసుకోవడం దానిలో గౌరవసభ్యులు, రైతులు సహకరించడం జరిగింది. ఇకముందు బకాయీలు అనే పదం వీలున్నంతవరకు రాకుండాచేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఏ సంవత్సరం అయితే రైతులకు loans యిస్తారో ఆ సంవత్సరం అయినతరువాత సకాలంలో సక్రమంగా loans యివ్వకపోయినట్లయితే over drafting Government of India నుంచి reminders వస్తున్నట్లయితే ప్రభుత్వ యంత్రాంగం కొనసాగడానికి చాలా చిక్కులు యేర్పడతాయి. అంతేకాకుండా developmental కార్యక్రమాలు చాలా దెబ్బతింటాయి. కనుక ఆ విధంగా వసూలుచేయటం జరిగింది. ఈ మొత్తం వసూళ్ళలో 1, 2 stray cases వచ్చినాయి. పేద ప్రజానీకం నుంచి వసూలు చేస్తున్నారు, పెద్దవాళ్ళనుంచి వసూలుచేయడంలేదు అని చెప్పారు. అది వాస్తవం కాదు. ఎక్కడో వాస్తవం ఉంటే వుండవచ్చు. నేను ప్రతి జిల్లానుంచి, తాలూకా నుంచి, పేదవాళ్ళవద్దనుంచి వసూలు చేస్తున్నారో లేక పెద్దవాళ్ళవద్దనుంచి వసూళ్ళు చేస్తున్నారో reports తెప్పించి చూచినాను. కొన్ని చోట్ల పెద్దవాళ్ళనుంచి వసూలు చేయడంలేదని నా దృష్టికి వచ్చినప్పుడు specific orders collectors కు

యివ్వడం జరిగింది. Collectors conference లో కూడా ఆ విధంగా చెప్పడం జరిగింది.

ఇంకో విషయం మన వెంకన్నగారు శెలవిచ్చారు. ఈ బకాయీలు అయితే రైతులవద్దనుంచి వసూలు చేస్తున్నారుగాని, excise, sales tax బకాయిలు ఆ విధంగా వసూలుచేయడం జరగడంలేదని చెప్పారు. అదికూడా కొంతవరకు వాస్తవమే. దీనిగురించి నిన్న సాయంత్రం ఒక సమావేశం జరిగింది. అందులో ఆర్థికమంత్రి గారుకూడా వున్నారు. రైతులకు యేదైనా యిచ్చినట్లయితే బకాయీలు వసూలు ఈవేళ కాకపోతే రేపైనా చేయడానికి వీలు వుందిగాని, excise, sales tax arrears వసూళ్ళకు అట్టి అవకాశం లేదని వారు అన్నారు. ఆ విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా వసూలుచేయడానికి ప్రయత్నంచేస్తుంది. అని వారికి మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా recent High Court judgment ను అనుసరించి కొన్ని యిబ్బందులు వస్తున్నాయని చాలామంది తెలంగాణా సభ్యులు శెలవిచ్చారు. ఈ యిబ్బందులను నేను పూర్తిగా అర్థంచేసుకున్నాను. అయితే దీనిలో చిక్కులుకూడా వున్నాయి. కేంద్రప్రభుత్వ ఆమోదం దానిలో కావలసివుంటుందిఅని నేను వారికి మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వానికి ఈ విషయమై ఒకసారి ఢిల్లీ వెళ్ళి ఈ సమావేశంలోనే యే విధంగా పరిష్కరించాలో ప్రయత్నంచేస్తాను అని చెప్పడం జరిగిందికనుకనే వారికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

ఈ Revenue Department కు Raffle Collections, N. D. F. Collections, Small Savings Collections మాత్రమేగాని వేరే పనిలేదా అని ఎవరో గౌరవసభ్యులు అడిగారు, ఇతర కార్యక్రమాలతోపాటు ఈ కార్యక్రమం కూడా ఎవరో ఒకరు చూడవలసి వుంటుంది. N. D. F. Collections ఒక్క Revenue Departmentగాదు, పంచాయితీసమితులుకూడా వసూలుచేస్తున్నాయి. నిన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ పంచాయితీసమితులు ఉత్సాహంతోటి, ప్రోత్సాహంతోటి పనిచేస్తున్నాయని. కనుక నేను అదిఅంతా చెప్పవలసిన పనిలేదు. Land Revenue Collections తో పాటు N. D. F. Collections కూడా యితర కార్యక్రమాలతోబాటు Revenue Department వసూలు చేయడం జరుగుతున్నది. ఇందులో జిల్లా పరిషత్తులు వచ్చినాయి, పంచాయితీసమితులు, non-official organisation కూడా వచ్చాయి. ఇవి అన్ని revenue అధికారులను కొంత తీసివేసి అనధికారులకు వప్పచెప్పాలనే ఉద్దేశ్యంతో అధికార వికేంద్రీకరణతో ఈ సంస్థలు అన్నీ సృష్టించబడ్డాయి. కాబట్టి కొన్ని కార్యక్రమాలు, అధికారాలు ఈ non-official body కి వప్పచెప్పడం జరిగిందికనుకను ఆ కార్య

క్రమాల్లో కొంతభారం Revenue Department కు తగ్గింది. అరుట్ల రామచంద్రా రెడ్డిగారు ఈ collections పూర్తిగా సమితులకు అప్పచెబితే ఖర్చు తగ్గిపోదా అని సెలవుయిచ్చినట్లు వుంది. అయితే ఆ కాలం వచ్చినప్పుడు, ఆ వ్యవధి వచ్చినప్పుడు ఆ విధంగా ఆలోచన చేసుకోవచ్చు. ఆ విధంగా చూచినట్లయితే lower level లో village officers ను తీసివేసి village committees కు వప్పచెప్పాలి.

నిర్ణీతకాలం వచ్చిందని ఏదో haphazard గా ఒక decision తీసుకోవడం బాగుండదు. ఒక్కసారిగా మూల స్థంభాలుగావున్న village officers ను తీసివేసి తలక్రిందులు చేసినట్లయితే administrative చిక్కులు చాలా వస్తాయిగనుక వాటిని జాగ్రత్తగా పరిశీలనచేసి ఎప్పుడు ఏవిధంగా చేసుకోవాలో ఆ విధంగాచేస్తే బాగుంటుంది. ప్రజలకు హెచ్చుగా సౌకర్యం ఏవిధంగా కలుగుతోందో వారు ఆలోచన చేయాలి అని మనవి అయితే మైసూరు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో Supreme Court Judgment వచ్చినతరువాత village officers ను salary మీద యేర్పాటు చేస్తారు అని అనుకుంటున్నాను. పూర్వపు administration బాగున్నట్లు అక్కడక్కడ మైసూరుప్రాంత సభ్యులు చెప్పారు.

అయితే మనం దీనిని అనుభవంలో వుంచుకుని village level మార్చినట్లయితే చిక్కులు, యిబ్బందులు ఏవిధంగా వస్తాయో దీర్ఘంగా ఆలోచన చేసిన తరువాతనే ఈ మార్పు చేసుకుంటే బాగుంటుంది. Social Welfare కార్యక్రమాలను transfer చేసినప్పుడు గౌరవసభ్యులనుంచి ఇది అంతా ఒక department గా వుంటే బాగుండును పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఎందుకు యిచ్చారు అని వినపడుతున్నది. కనుక యివి అన్నీ యిచ్చినతరువాత మరల వెనుకకు తీసుకోవడం బాగుండదు. కనీసం ఏది యేర్పాటుచేసుకున్నా 4, 5 సంవత్సరాలపాటు చేసుకుంటే దానిలోని లోపాలు review చేసుకుంటే బాగుంటుంది. ఒక decision తీసుకున్న తరువాత వెంటనే వెనక్కుపోవాలంటే దానిలోవుండే యిబ్బందులు, కాలయాపన, జాప్యం, కష్టాలు చాలావుంటాయిగనుక ఆలోచించినతరువాతనే ఒక decision తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. Land assignment విషయం చాలామంది సభ్యులు చెప్పారు. అత్యవసర పరిస్థితి వచ్చిందని ఈ ban పెట్టడం జరిగింది. బంజరుభూములను demobilised solders కు తప్పకుండా ఈయ వలసిందని చాలామంది ఏకాభిప్రాయంగా చెబుతున్నారు. కాని పేదప్రజానీకానికి అన్యాయం జరుగుతుంది అని కొంతమంది చెబుతున్నారు. కాని ప్రభుత్వఉద్దేశ్యం అది కాదు. వాళ్ళను శేదఖలు ఎక్కడా చేయలేదు. శేదఖలు వున్నాయని చెప్పినట్లయితే తప్పక చర్యలు తీసుకోబడుతుంది.

Objectionable areas ఎక్కడైనా ఉన్నట్లయితే, మరి వాళ్ళయొక్క కబ్జాలలో ఉన్నట్లయితే, penalties వేస్తున్నారుగాని, un-objectionble areas లో penalties వేసే ప్రశ్న ఉత్పన్నం కాదు అని మనవిచేస్తున్నాను. Demobilised soldiers కు వేరే కొన్ని areas ప్రత్యేకించడం అనే సూచన చేశారు. అది బాగానే ఉన్నది. కాని దాంట్లో యిబ్బందులుకూడా ఉన్నాయి. ఆ problem యొక్క magnitude ఎంత ఉంటుంది, ఎంతమంది demobilised soldiers ఉన్నారు, ఎక్కడో అనంతపురంలో ఉండే demobilised soldiersకు ఇక్కడ హైదరాబాదు district లో ఇస్తామంటే, వారు ఇక్కడ ఉంటారా, మామూలుగా ఎవరుగాని తమ స్వస్థానములో ఉండాలని కోరుతారుకదా అని ఈ విషయాలన్నీ ఆలోచించి, ఈ విధంగా పెట్టడం జరిగింది. గౌరవసభ్యులు అన్నట్లుగా నాగార్జునసాగర్ దగ్గరో, కృష్ణాబ్యారేజ్ క్రిందనో unoccupied lands యిస్తే బాగా ఉంటుందిగాని, స్వాభావికంగా ఎవరికైన తమ స్వస్థానానికి పోవాలనే కోరిక యుంటుంది. ఇన్ని సంవత్సరాలు సైన్యంలో పనిచేశాను, కనీసం నా after life నయినా నా స్వస్థానంలో గడపాలి అనేటటువంటి కోరిక స్వాభావికంగా ఎవరికైన ఉంటుందికనుక ఎంతమంది soldiers ఉన్నారు, ఎక్కడ ఎంతమంది demobilised soldiers వస్తారు, వారిని ఏ విధంగా rehabilitate చేయవలసి యుంటుంది, ఎక్కడెక్కడ భూమి వాళ్ళు కావాలంటున్నారు, ఈ విషయాలన్ని చూడవలసి యుంటుంది. వాళ్ళ యిష్టానికి వ్యతిరేకంగా ఎక్కడో యిస్తే, వాళ్ళు అది అమ్ముకోవడం జరుగుతుంది. శాశ్వతంగా వారు ఆ భూమిపైన సేద్యంచేసుకొనే అవకాశం ఉండదు. వీటన్నింటిని ఆలోచించుకొనే వారి యిష్టానుసారముగా చేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యముతో ఈ విధంగా చేయడం జరిగింది. అంతేగాని పేదప్రజానీకాన్ని బేదఖలు చేయాలని ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యంకాదు. వీలు ఉన్నంతవరకు శివాయిజమీందార్ల స్వాధీనంలో ఉన్న భూమిని వారికే ఇవ్వడం జరుగుతుంది. ఎక్కడో వీలులేనిచోట్ల ఆ విధంగా చేయడం జరుగుతుందిగాని, ప్రత్యేకంగా శివాయిజమాదార్లను బేదఖలుచేసి వారి భూములను demobilised soldiers కు యివ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వమునకు లేదని మనవిచేస్తున్నాను. తరువాత విశ్వేశ్వరరావుగారు land ceiling విషయమై చెప్పారు. ఇదివరకు ఖమ్మంమెట్టు, ములుగు తాలూకాలలో ఉన్నదానిని బట్టి అంటున్నారు. Act లో Section 5(1) ప్రకారంగా declarations అన్నీ పట్టాదారులు యివ్వాలని ఉన్నది. వాళ్లు ఆ విధంగా యివ్వనప్పుడు ప్రభుత్వము వాళ్ళకు నోటీసులు Section 5(2) ప్రకారంగా యివ్వాలని ఆ విధంగా ఏర్పాటు ఉన్నది. ఆ declarations అన్నిటికి ఆ కాలవ్యవధి దాటిపోయింది. వాళ్ళకు నోటీసులు యివ్వడం జరిగింది. నా దగ్గరఉన్న సమాచారాన్ని బట్టి, ఈ విధంగా family holdings సీలింగుకంటె హెచ్చుగా ఉన్న surplus భూమి 17 వేల ఎకరాలు ఉన్నట్లు తేలింది. ఇంకా కొన్ని విచారణలు జరుగుతున్నాయి. చాలవరకు

కేసులు dispose of అయినాయి. అక్కడక్కడ కొంతభూమి surplus గా ఉన్నట్లు ఉన్నది. కేవలం అంతేకాదు. అసలు ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము భూమి కొందరి చేతుల్లో concentrate అయి ఉండకూడదని. దానిని అనుసరించే, ఈ automatic legislation ఎంతవరకు జరిగిందనే విషయము గౌరవసభ్యులు మరచిపోతున్నారు. ఈ సీలింగు పెట్టిన తరువాత అసలు భూమి ఏమీ రాలేదని వారు అంటున్నారు. వచ్చిందని మేము అంటున్నాము. కాకపోతే, ఎంత వస్తుందని అనుకొన్నామో, అంత రాలేదని అనుకొన్నప్పటికీ, ఈ automatic legislation సామాన్యంగా జరిగింది, భూమి అంతా కొందరి చేతులలోనే concentrate కాకుండా, దానిని విభజించి, వేరువేరు వ్యవసాయ కమతాలుగా ఏర్పాటుచేసుకొని అధికాహారోత్పత్తి కలిగేటటువంటి అవకాశాలు కలిగినాయా లేదా అని ఆలోచించినప్పుడు ఈ automatic legislation సక్రమంగా జరిగిందనే నిర్ణయానికి రాక తప్పదు. ముఖ్యంగా ఈ వరదలవల్ల ఈ కరువువల్ల కలిగిన పరిస్థితుల విషయంగురించి ఇదివరకు note లోనే వివరంగా మనవిచేశాను. ఏ యే జిల్లాలలో ఎంతెంత కేటాయింపుచేశారు. దింట్లో వాటికి తాత్కాలికమైన relief ఏ విధంగా ఇవ్వడం జరిగింది. Drought conditions ఉన్నప్పుడు, relief works ఏ విధంగా provide చేయడం జరిగింది అనేది చూడవలసియున్నది. ముఖ్యంగా అనంతపురంజిల్లాకు, విశాఖపట్నంజిల్లాకు కొంతప్రాముఖ్యత యిచ్చినమాట నిజమే. అయితే గుంటూరు వారు, తూర్పుగోదావరి జిల్లావారు, శ్రీకాకుళం జిల్లావారు మా జిల్లాలపేర్లు కన్పడడమేలేదని చెప్పారు. గుంటూరుజిల్లాలోకూడా వరదలు వచ్చినమాట నిజమే. రెవిన్యూ బోర్డు మెంబరు, M. T. రాజుగారు ఆ ప్రాంతానికి వెళ్ళి చూచిరావలసిందని చెప్పడం జరిగింది. వారుకూడా ఆ ప్రాంతానికి వెళ్ళి చూచివచ్చారు. ఆ జిల్లా మంత్రులు వెంకట్రామయ్యగారుకూడా తమ opinion చెప్పడం జరిగింది. నేను అప్పుడు అస్వస్థతగా ఉండడంవలన రెవిన్యూబోర్డు మెంబరును పంపడము జరిగింది. వాళ్లుచూచి వచ్చి చెప్పినదాన్నిబట్టి, వరదలువచ్చినమాట వాస్తవమే, కాని అవి మరల recede అయిన తరువాత. కొంత, పూర్తిగా destruction అనేది జరగలేదు. కొంత damage అక్కడక్కడ crops కు జరిగివుంటే జరిగివుండవచ్చునని తెలిసింది. అజ్మాయిషీనిబట్టి చూసుకొన్నట్లయితే పూర్తి damage జరగలేదు. అవి scale లోగానే ఉన్నాయి. కనుక వాటికి relief యివ్వనవసరం లేకపోవచ్చు అని తెలిసింది. బాపట్లతాలూకాగురించి కలెక్టరు ఈమధ్య రిపోర్టు పంపించారు; అక్కడ remission యివ్వడం అవసరం అని. అది రెవిన్యూబోర్డుకు వచ్చింది. అది ప్రభుత్వానికి వచ్చినప్పుడు దానిపైన తగినచర్య తీసుకోబడుతుందని నేను మనవిచేస్తున్నాను. అయితే, వరదలు రాగానే తాత్కాలికంగా కొంతనష్టం జరగడం, తరువాత పైరులు కోలుకోవడము జరిగింది. కాని అజ్మాయిషీ చేసినప్పుడు, ఆ స్థాయిలో ఉంటే కలెక్టరు రిపోర్టు

పంపిస్తాడు. కలెక్టరు రిపోర్టు లేకుండా మనమే నేరుగా ఇక్కడ decision తీసుకోడానికి అవకాశం ఉండదు. కలెక్టరుకు specific instructions ఇవ్వడం జరిగింది. వాళ్ళ discreationary grants కూడా ఇవ్వడం జరిగింది. అందులో normal grants సాధారణంగా యిచ్చేటటువంటివి ఉన్నాయి. ఇళ్లుకూలిపోయిన, కాలిపోయినదానికి relief గా 30 రూపాయలనుంచి 50 రూపాయలు చేయడం జరిగింది. అది సరిగా అమలుజరగడంలేదని లచ్చన్నగారు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా విషయంగురించి నేను ఆ కలెక్టరుతో మాట్లాడినాను. ఆ G. O. యొక్క spirit ఏమిటి అని దాని అర్థము సరిగా చెప్పి, ఆ విధంగా సహాయంచేయడానికి ప్రయత్నం చేస్తాను. నిన్ననే నేను వారితో telephone లో కూడా మాట్లాడడం జరిగింది. విశాఖపట్నంలో వరదలు వచ్చినప్పుడు, కేవలం ప్రభుత్వము యిచ్చేటటువంటి relief మాత్రమేకాదు వారికి అందినది, వేరే non-official organisations చాలా శ్రద్ధతీసుకొని, ఇళ్ళు కూలిపోయినవాళ్ళకు చాలాసహాయం చేసినారు. ఎక్కడెక్కడైతే కాలవలు, breaches జరిగినాయో, ఆ ప్రాంతాలకు నేను, ఇతర అధికారులు పోయిచూడడం జరిగింది. కనుక ప్రత్యేకంగా, గుంటూరు, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాలను neglect చేయాలని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం కాదు. తరువాత normal allotments ఎక్కడైతే ఉన్నాయో, అక్కడ అప్పుడప్పుడు అవి ఉపయోగించుకుంటూ ఉంటారు. దీంట్లో అటువంటి normal grants నమోదుచేయలేదు.

తరువాత లంక భూస్వాములవిషయంలో one-third auction చేయడం సరియైనదికాదని విశ్వేశ్వర్రావుగారు చెప్పారు. ఈ విషయంగురించి చాలాసార్లు తర్జనభర్జనలు జరిగినతరువాతనే నూరు ఎకరాలపైన ఉన్నట్లయితే, అందులో one-third auction చేయాలని ఇదివరకు నిర్ణయం గైకొన్నారు. దానిని ఇప్పుడు మార్చవలసిన అవసరంలేదని నేను మనవిచేస్తున్నాను. తరువాత intregration of rules విషయం ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచిస్తున్నది. Land Revenue Codification, Land Codification ఇవి Law Commission కు refer చేసినారు. వాళ్లు రిపోర్టు యిచ్చినారు. Board వాళ్ళుకూడా ఆలోచించి ప్రభుత్వానికి పంపిస్తూనే ప్రభుత్వముకూడా ఆలోచిస్తుంది. చాలా సంవత్సరాలుగా ఇవి piece meal గా మనము legislation చేసుకొంటున్నాము. కాని ఇకముందు ఈ రెండు codifications జరిగినప్పుడు, మన remission rules మొదలైనవి integrate చేయడానికి ప్రయత్నంచేస్తాము. Land codification గాని, land revenue codification గాని, ఈ రెండింటిలో ఉండే వ్యత్యాసాలు గురించి, collections dates లోను ప్రతిప్రాంతములో వేరువేరు dates ఉన్నాయని గౌరవసభ్యులు చెప్పుతూ కొన్ని సూచనలు చేశారు. వాటన్నింటిని సమన్వయం

చేసుకోడానికి ఈ Law Commission report మనము జాగ్రత్తగా పరిశీలించి decide చేసుకున్నట్లయితే, ఈ ఉభయప్రాంతాలలోని laws ను మనం సమన్వయం చేయడానికి ఉంటుంది. గౌరవసభ్యులు విశ్వనాధంగారు political sufferers విషయంగురించి చెప్పారు. ఇదివరకే దానికి సమాధానం చెప్పాను, దానికి targets పెట్టాము. ఆ targets లోపల apply చేసుకున్నవాళ్ళకు ఏదైనా చేయడానికి వీలవుతుంది. ఆ target date లో application లేనట్లయితే, flood gates open చేసినట్లవుతుంది. వారు చెప్పిన సందర్భంలో వారు political sufferer కావచ్చు, వారికి relief రాలేదని నాకు చాలా బాధకలుగుతున్నదికూడా. అతనికి relief యిస్తే బాగుంటుంది. కాని 30—4—49 లోగా దరఖాస్తు పెట్టుకొని ఉండవలెనని చెప్పబడింది. దానికి ఆ date పెట్టినారు. దానికి ఒక advisory committee కూడా ఏర్పాటుచేసి అప్పుడప్పుడు ఆ rules కూడా ఏర్పాటు చేసుకొన్నాము. ఇప్పుడుగనుక ఆ rules కు భిన్నంగా చేయాలంటే, చిక్కులు వస్తాయి. ఒకరికి చేసినట్లయితే, దానిని precedent గా తీసుకొని political sufferers అయినవాళ్ళు, కానివాళ్ళు చాలామంది applications పెడతారు ఇదివరకే కొంతమంది political sufferers కానివాళ్ళు దొంగ certificates తెచ్చి దరఖాస్తు పెట్టుకొన్నవాళ్ళకు, అవి cancel చేయడంకూడా జరిగింది. దాదాపు 14 ఏళ్ళు దాటిపోయిన తరువాత ఇప్పుడు అతని ప్రశ్న ఉత్పన్నం కాదు అంటే, ఈ సమస్యలన్నీ ఒక్కుమ్మడిగా వస్తాయిగనుక అటువంటి విషయాలలో ప్రత్యేకంగా చేయడం సమంజసంగా ఉంటుందా అనే విషయం వారే ఆలోచన చేసుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : Please don't read newspapers in the House.

Sri Pillalamarri Venkateswarlu: Please place it on the Table.

Sri N. Ramachandra Reddy: There is no time and if the Chair allows me I will give the figures. Or if the hon. Member desires I will give the figures afterwards.

Mr. Speaker : Till 1 O'clock you can go ahead.

Sri Pillalamarri Venkateswarlu: May I request the hon. Minister to place those figures on the Table of the House, Sir ?

Sri N. Ramachandra Reddy: So many cut motions have been moved and I will send replies to all the cut motions if I am not able to give a reply here.

Mr. Speaker: That is all right.

Sri Pillalamarri Venkateswarlu: All the hon. Members cannot get information on all the cut motions.

Sri N. Ramachandra Reddy: Then, I will give Member another option. He can come to me and I will give the figures.

Sri Vavilala Gopalakrishnayya: We are thankful to the hon. Minister for the replies he is sending. He is the only Minister that is giving replies.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ప్రభుత్వం అధిక పన్నులద్వారా వసూలు చేస్తున్న డబ్బు అంతా ప్రజలకొరకు ఉపయోగించటంలేదని, ప్రభుత్వ పరిపాలనాశాఖలపై ఖర్చు పెట్టబడుతున్నదని విశ్వనాధంగారు సెలవిచ్చారు. అది వాస్తవం కాదనిమనవి చేస్తున్నాను. ప్రభుత్వ శాఖలపై ఖర్చు పదిశాతము తప్పనిసరిగా తగ్గించాలని ప్రభుత్వము స్పష్టంగా ఉత్తరువు లివ్వటం జరిగింది. అయితే ఈ అంకెలలో కొంత హెచ్చు కనుపించవచ్చును. పేకమిటీ సిఫార్సుల ననుసరించి ఉద్యోగస్థుల పేస్కేల్సు డివిజన్ వల్ల యీ అంకెలలో కొంత హెచ్చు కనుపించవచ్చును. గౌరవ సభ్యులే చిన్నఉద్యోగస్థుల జీతాలు పెంచమంటారు. విలేజ్ ఆఫీసర్స్‌కు ఇచ్చిన ఇంటీరమ్ రిలీఫ్ చాలా తక్కువగా ఉంది అని గౌరవసభ్యులే చెబుతున్నారు. విలేజ్ ఆఫీసర్స్‌కు ఇంటెరిమ్ రిలీఫ్ ఇవ్వటానికి 82 లక్షలు ఖర్చుపెట్టాము. ప్రభుత్వం పరిపాలనశాఖలపై ఖర్చు తగ్గించి, అభివృద్ధి కార్యక్రమాలపై హెచ్చు డబ్బు ఖర్చుపెట్టటానికి ప్రయత్నం చేస్తున్నదని మనవి చేస్తున్నాను. జమిందార్లకు, జాగీర్దారకు ఇచ్చే నష్టపరిహారం యీ అత్యవసర పరిస్థితిలో కొంతకాలం ఆపకూడదా అని కొందరన్నారు. అందరి జాగీర్దార్ల పరిస్థితి బాగాలేదు, ఒక పూటకు తిండి ఉండి, ఒకపూటకు తిండిలేని జాగీర్దార్లు ఉన్నారు. వారికి నష్టపరిహారం ఇవ్వకపోతే రేపే చచ్చిపోయే పరిస్థితి ఉంది. వారు ప్రతిరోజు నాకు కొత్త అర్జీలు ఇస్తూనే ఉన్నారు. వారి పరిస్థితి చూస్తే నా హృదయానికి బాధ కలుగుతున్నది. వారు వేరే వృత్తులుకూడ చేసుకోలేకుండా ఉన్నారు. మన మిచ్చే నష్టపరిహారం తప్ప, వేరే ఆధారంలేనివారు ఉన్నారు. వారికిచ్చే నష్టపరిహారం ఆపివేస్తే రేపే చచ్చిపోతారు. వారికి బాండ్స్ ఇవ్వకూడదా అన్నారు. బాండ్స్ కావాలనే వారు ఆరుగురు వచ్చారు. ఈ ఆరుగురి

కోసం ప్రత్యేకంగా బాండ్స్ అచ్చువేసి ఇచ్చినందువల్ల ఎక్కువ వ్యయప్రయాస తప్ప, మనకు కలిసివచ్చేది తక్కువ. వారి సంఖ్య ఎక్కువ ఉంటే, మనం అచ్చువేసి, వారికి బాండ్స్ ఇవ్వవచ్చు. కాని బాండ్స్ కావాలనేవారు ఆరుగురు మాత్రమే ఉన్నారు. మనం ఎవరి ఆస్థి అయినా తీసుకొంటే, వారికి నష్టపరిహారం ఇవ్వాలని రాజ్యాంగ చట్టంలో పొందుపర్చుకొన్నాము. స్టాట్యుటరీగా మనం వారికి నష్టపరిహారం కమిట్ అయినాము. వారికి నష్టపరిహారం ఇవ్వకుండా ఆస్థి తీసుకోటానికి అవకాశంలేదు. జమిందారీ ఎబాలిషన్, ఎస్టేట్స్ ఎబాలిషన్, జాగీర్దారీ ఎబాలిషన్ తర్వాత ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చింది ? అంతకన్నా ఎక్కువ వాళ్ళకు మనం ప్రతిఫలం ఇస్తున్నామా అన్నది—దానికి సంబంధించిన అంకెలుకూడ తెప్పించాను, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని కౌలుదార్లరక్షణకు సంబంధించి ఒక ఇంటిగ్రేటెడ్ టెనన్సీ బిల్లుజాయింట్ సెలక్ట్ కమిటీవారి పరిశీలనలో ఉంది. తక్కావిలోన్స్ ఎంకంబరెన్స్ సర్టిఫికేట్స్ లేకుండా ఇచ్చే ఏర్పాటు చేయాలని దామోదర రెడ్డిగారుచెప్పారు. ఇస్తె బాగానేఉంటుంది కాని—తిరిగి వసూలు చేసేటప్పుడు "మేము అప్పులే తీసుకోలేదని" వారంటే ఇబ్బంది వస్తుంది. ఎంకంబరెన్స్ సర్టిఫికెట్ అవసరము, మనం పకడ్బందీగా ఉంటే, తిరిగి వారినుండి లోన్స్ రికవర్ చేసుకోటానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను. ఎంకంబరెన్స్ సర్టిఫికేట్ కు ఫీజు వసూలుచేయకూడదన్నారు. ఈ ఫీజ్ వసూలుచేయకపోతే ప్రభుత్వంలో యీ కార్యక్రమమంతా ఎట్లా కొనసాగుతుంది ? బలవత్‌దారీ ఇనామ్స్ గురించి ఇద్దరు ముగ్గురు సభ్యులు చెప్పారు. అది పరిశీలనలో ఉంది. రెండుప్రాంతాల చట్టాలు ఇంటిగ్రేట్ చేయాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉన్నది. ఆంధ్రప్రాంతంలో చాలాభాగం ఇది అమలులో ఉన్నది. అది తెలంగాణా ప్రాంతానికి తొందరగా వర్తింపజేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని మనవి చేస్తున్నాను. వెంకటస్వామిగారు ప్రగడ కోటయ్యగారి తమ్ముళ్లకు ఏవో భూములు ఎసైన్ చేశామని చెప్పారు. ఆ భూముల నుంచి ఎవిక్ట్ చేయబడినవారు పెద్ద జమిందార్లు అని రిపోర్టు ఉన్నది. అయినా, అది యింకా పూర్తిగా విచారణ చేయవలసిన అవసరము ఉన్నది. ఆ భూమి పెద్ద పెద్ద జమిందార్ల స్వాధీనంలో ఉంటే వారిని ఎవిక్ట్ చేసి వీరికి కొంతవరకు ఇచ్చారు. పూర్తిగా ఇవ్వలేదు. అది ఇంకా విచారణలో ఉంది. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయంలో డిలే లేకుండా, తొందరగా ఇచ్చేదానికి ప్రభుత్వం ఇదివరకే ఉత్తరువు జారీచేసిందని మనవి చేస్తున్నాను.— టేకెన్ ఓవర్ విలేజెస్‌లో సెటిల్ మెంటు డిఫెక్ట్స్ గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. టేకెన్ ఓవర్ విలేజెస్‌లో ఎసెస్ మెంట్ ఎక్కడ ఎక్కువ ఉన్నదో వాటిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉంది. ఎక్కడైనా అబ్జక్షన్స్ ఉంటే, దరఖాస్తులు పెట్టుకోవాలని ఇదివరకే చెప్పాను. "రాంగ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ నేమ్స్"

ఉన్నట్లయితే అది సర్వే సెటిల్‌మెంట్ ఉద్యోగస్తులతో సంబంధం లేకుండానే వాటిని రెక్టిఫై చేయటానికి ఇదివరకే కలెక్టర్ చాలావరకు చర్యలు తీసుకొన్నారు. రాంగ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ నేమ్స్—చాలావరకు ఇదివరకే సవరించబడ్డాయి. మిగతా డిఫెక్ట్సుకు కొంత గడువులోపల అప్లికేషన్స్ పెట్టుకోవాలని చెప్పటం జరిగింది. ఎవరైనా అప్లికేషన్స్ పెట్టుకొంటే, వాటినిగురించి చర్యలు గైకొనబడతాయి. ఎసెస్‌మెంటు విషయంలోకూడ టైమ్ లిమిట్ పెట్టి అర్జీలు ఇవ్వమన్నారు. మనం వారిని దరఖాస్తులు పెట్టుకోమంటే—"దరఖాస్తులు పెట్టుకోవటం ఎందుకు? దరఖాస్తులు అక్కరలేకుండా ప్రభుత్వం దగ్గర ఉన్న లెక్కల ప్రకారం సవరిస్తే సరిపోతుందికదా" అని మిత్రులు గోవిందరావుగారు చెప్పారు. ఇవన్నీ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఎక్కడైతే టేకెన్ ఓవర్ విలేజెస్‌లో శిస్తులు తక్కువ ఉన్నవో, వాటినికూడ రైత్వారీ గ్రామాలలోని శిస్తులకు తీసుకురమ్మని గౌరవ సభ్యులు సూచిస్తే బాగుండేది. హెచ్చుగా ఉన్నచోట్ల రైత్వారీ లెవెల్‌కు తీసుకురండి అంటున్నారు. బాగానే ఉంది. కాని కొన్ని జిల్లాలలో టేకెన్ ఓవర్ విలేజెస్‌లో రైత్వారీ భూములలోని శిస్తుకంటే తక్కువ భూమిశిస్తు లున్నవి.

వాటినికూడ ఈ స్థాయికి తీసుకురండి. మేము కూడ సహకరిస్తాము అని విశ్వేశ్వరరావుగారో ఎవరో చెపితే బాగా ఉంటుంది. వారి జిల్లాకు సంబంధించినవి ఉన్నాయి తక్కువగా ఉన్నవి, ఎక్కువగా ఉన్నవి రెండింటిని సమన్వయం చేసుకొని ఒక level లోకి తీసుకువచ్చే ప్రయత్నంచేస్తే బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను. Additional Assessment Act అమలులోకి వచ్చిన తరువాత అక్కడక్కడ కొన్ని anomalies ఉన్నాయి. ఎక్కడైతే సేత్వారీ నమోదు చేయబడిందో అక్కడే సేత్వారీలో ఉండే దానిననుసరించి కలెక్టర్లు అమలు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వ్రైే కాలవలయొక్క definition స్పష్టంగా ఉన్నది. సేత్వారీ చూచినట్లయితే సత్తినాళ ఉన్నది. దాని difinition వేరే Section ప్రకారంగా వస్తుంది. దానికి దీనికి చాల వ్యత్యాసం ఉన్నది. కనుక ఎక్కడెక్కడి anomalies ఉన్నాయో అవి శాసన సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే సవరించుకోవచ్చు. ఈ నిజామాబాద్ జిల్లాకు సంబంధించి కొన్ని దృష్టిలోకి తీసుకు వచ్చారు. వెంటనే దానిని చర్చించి Chief Engineerను నిజామాబాద్ ప్రాంతానికి పంపించాము. వాటిని కొంతవరకు సవరించినారు. నిజామ్‌సాగర్ ప్రాజెక్టు area ఆయకట్టు అని ఉన్నది. నిజామ్ సాగర్ ప్రాజెక్టునుంచి ఎన్నడూ నీళ్ళు తీసుకున్న పాపాన పోలేదు. ఆ విధంగా సేత్వారీలో ఉన్నది కనుక వాళ్ళకు ఆ rates పైనే మొదలు వేయడం జరిగింది.

దానిని సవరించడానికి చర్యలు యిదివరకే తీసికోబడ్డాయి. నల్లగొండ ప్రాంతంలో శాసన సభ్యులు వారివారి జిల్లాలకు సంబంధించి ప్రభుత్వం దృష్టిలోకి

తీసుకువచ్చారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి నంతవరకు, ఎక్కడెక్కడ యిటువంటి cases ఉన్నాయో అవన్నీ March 5వ తేదీలోగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని యిదివరకే ఉత్తరువులు జారీ చేయబడినాయి. ఒకటి, రెండు రోజులలో అవన్నీ వచ్చిన తరువాత సవరించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. నేను ఈ మధ్యన కరీంనగర్ పర్యటనకు వెళ్ళినప్పుడు చాలమంది చెప్పారు. ఆ శాసన సభ్యులు చాల మంది నిన్న చర్చలలోకూడ చెప్పినారు ఇవన్నీ కొంతవరకు చర్చించడం జరిగింది. ఇవ్వాళ మూడు గంటలకు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులయొక్క సమావేశం ఏర్పాటు చేసినాము. ఆ జిల్లా కలెక్టరు Chief Engineer మొదలైన వారంతా ఆ చర్చలలో పాల్గొంటున్నారు. Anomalies ఏమైన ఉన్నట్లయితే వాటిని తీసివేయడం జరుగుతుంది. అదే విధంగా వరంగల్ జిల్లాకుకూడ ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యులు యివ్వాళ దృష్టిలోకి తీసుకువచ్చారు. East Godavari జిల్లానుంచికూడ ఆ విధంగానే చెపుతున్నారు. మూడు రోజులక్రితం శర్మగారు కొంతమంది మిత్రులు కర్నూలు జిల్లాలోకూడ యిటువంటి సమస్యలు కొన్ని ఉన్నాయని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినారు. ఈ anomaliesను తొలగించాలంటే ఏ విధంగా చేయాలి అని ప్రభుత్వం చర్చించి, anamolies ఉన్నట్లయితే వాటిని తీసివేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను. Joint Pattas abolition విషయం చాలమంది చెప్పినారు. నేను noteలో కూడ మనవిచేస్తున్నాను. Joint Pattas abolish చేయాలనే ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం. Fees కట్టి ఎవరైతే Joint Pattas divide కావాలని అంటారో వారికి చేయడానికి అవకాశం ఉన్నది. కాని అంత శ్రద్ధ కొంతమంది తీసుకున్నట్లు కనబడడంలేదు. తాత్కాలికంగా దానిని తొలగించడానికి పట్టేదార్ను pass book introduce చేసినట్లయితే ఎవరికి ఎంత విస్తీర్ణం భూమి ఉన్నదనే విషయం దానితో నమోదు చేసుకోడానికి అవకాశం ఉంటుందనే దృష్టితో ఆంధ్ర ప్రాంతంలో పట్టేదారుల pass books introduce చేయమని చాలరోజుల క్రితమే ఉత్తరువులు జారీ చేయబడినాయి గాని అమలులోకి రాలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు దానిని అమలులోకి తీసుకురానందుకు చాల విచారకరము. నేను ఈ మధ్యనే వ్రాసి పంపించినాను. పట్టాదారులను pass book ఈయవలసినదని రెండు సంవత్సరాలైనా 11 జిల్లాలలోను 6 జిల్లాలలోనే distribute చేసినాము, యింకా పూర్తికాలేదు అని రావడం బాగాలేదు అని గట్టిగా చర్య తీసుకున్నాము. తెలంగాణా ప్రాంతంలో పాహణీబహిన్ అని ఉన్నది. పాహణీ బహిన్‌నుకూడ replace చేసి ఉభయ ప్రాంతాలలో, రెంటింటిని సమన్వయంచేసి pattadars pass book ఏర్పాటుచేస్తే బాగుంటుందని, ఒకవేళ printing pressలో జాప్యం జరిగినట్లయితే collectorsకు అధికారం యిచ్చి, వారే print చేసి రైతులందరికి యివ్వడం జరగాలి అని చెప్పాము. లచ్చన్నగారు కొంచెం

పొరపాటు పడ్డట్లు ఉన్నారు. Pattadars pass book introduce చేస్తే రసీదులు ఉండవని వారు అనుకొన్నట్లు కనబడ్డది. రసీదులు ఉంటాయి. pattadars pass book కూడ ఉంటుంది అని నేను వారికి స్పష్టం చేస్తున్నాను. ఇవన్నీ ఉత్తరువులు జారీ చేస్తున్నారుగాని అక్కడ దానిని అమలు జరిపే నాధుడే లేడు అని చెపుతున్నారు. కలెక్టర్లందరికి మరలచెప్పినాము. ఇటువంటి cases మీరు tours లో వెళ్ళినప్పుడు జాగ్రత్తగా చూచి వాళ్ళను suspend చేయవలసింది. ఏమాత్రం mercy చూపెట్టడానికి అవకాశం లేదు అని వాళ్ళకు చెప్పడం జరిగింది. Revenue administration బాగుపడాలంటే ఎంత డబ్బు అయితే రైతు దగ్గరనుంచి వసూలు చేస్తామో, అంత డబ్బుకు రశీదు సక్రమంగా యిచ్చినట్లయితే 100కి 80 వంతులు బాగుపడుతుందని నేను అనుకొంటున్నాను. తాత్కాలికమైన రశీదులు, చేతి రశీదులు యిచ్చి, వాటి entries మనదగ్గర duplicate copies లేనప్పుడు ఈ యిబ్బందులన్నీ వస్తాయి. ఎంత యివ్వవలెను. ఎంత తీసుకోవలెననేది స్పష్టంగా లేదు. కనుక ఈ అవకతవకలన్నీ వస్తున్నాయి. ఒకవేళ హెచ్చుగా వసూలు చేసినాడు అనుకోండి రశీదు ఉన్నట్లయితే ఎప్పుడో దానిని refund చేయించుకోడానికి, investigate చేయించుకోడానికి అవకాశం ఉంటుంది. కనుక ఆ విధంగా గట్టిగా చర్యలు గైకొనబడుతున్నాయి, రశీదు యిచ్చినట్లయితే మాది ఏదో పోతుందని అక్కడక్కడ యివ్వకుండా ప్రయత్నం చేసే Village Officers ఉంటే ఉండవచ్చు. మొత్తం ఒక్కసారే బాగుపడాలంటే యిది అయ్యేటట్లు లేదు. ఈ కిస్తులో కాకున్నా వచ్చే కిస్తులో అయినా ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని, కలెక్టర్సును మళ్ళీ ఒకసారి సమావేశానికి పిలిచి R.D.Os.. తాహసిల్దార్లకు ఖచ్చితంగా చెప్పి ఎక్కడెక్కడైతే ఈ receipts యివ్వరో అక్కడివాళ్ళందరిని suspend చేసో లేకపోతే remove చేసో ఈవిధంగా చేయించాలని కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం యివ్వబడింది. వాటిని అమలు జరపడం లేదు అని గౌరవ సభ్యులు చెపుతున్నారు. మరల ఒకసారి ఆ విధంగా ఆదేశాలు యిచ్చి, యింకా కఠినమైన చర్యలు తీసుకొని కనికరం చూపెట్టకుండా మళ్ళీ ఉద్యోగాలలో చేరకుండా reconsideration కు కూడా అవకాశం లేకుండా చేయాలని చెప్పడం జరుగుతోంది. నేను గౌరవ సభ్యులతోటి పూర్తిగా ఏకీభవిస్తున్నాను. Printed receipts యిచ్చి, అన్ని details సక్రమంగా అందులో చూపించినట్లయితే ముందు ముందు corruption కు గాని, రైతులవద్ద నుంచి హెచ్చుగా తీసుకోడానికిగాని ఎటువంటి అవకాశం లేకుండా పోతుంది. చాలవరకు యివన్నీ సరిచేయబడతాయని మనవి చేస్తున్నాను.

Flood victims, Fire victims విషయం కొంతవరకు నేను మనవి చేసినాను. 30 రూపాయలు సరిపోదు ఎక్కువ చేయాలని గత సమావేశాలలో గౌరవ సభ్యులు తెలవిస్తే దానిననుసరించి 50 రూపాయలు చేశాము. ఆ విధంగా యిదివరకే

orders యివ్వబడ్డాయి. గౌరవ సభ్యులు విశ్వనాథంగారు note లో రూ. 16.50 కోట్లు అని చూపెట్టినారు. budgetలో 17.88 ఉన్నది. వ్యత్యాసం కనబడుతున్నదని చెప్పారు. వేరే items ఉన్నాయి. ఆ items అన్నీ కలిపి ఉన్న పద్దుకు వారు తీసుకున్నారు. కేవలం land revenue miscellaneous వరకే మేము note లో చూపెట్టడం జరిగింది. దానిలో fisheries, యింకా వేరే income అదంతా చేరిస్తే రూ. 17.88 కోట్లు ఉన్నది. నేను యిచ్చిన note లో కేవలం land revenue and miscellaneous అనేది వివరంగా ఉన్నది. అందుచేత ఆ వ్యత్యాసం కనబడుతున్నది. కావలసివస్తే budget పుస్తకంలో అది నేను వారికి చూపెడతాను. నాథమునిరెడ్డిగారు మాట్లాడుతూ ఆ తాలూకాలో పూర్తిగా కరువు వచ్చిందని చెప్పారు. పూర్తిగా తాలూకా అంతా వచ్చినట్లయితే, కలెక్టరుగారి రిపోర్టు వచ్చినట్లయితే సానుభూతితో పరిశీలనచేయడం జరుగుతుందని యిదివరకే చెప్పాను. కొన్ని ప్రాంతాలలో dry lands పై హెచ్చుగా assessment ఉన్నది. తెలంగాణాలో మెదక్ జిల్లాలో తదితర జిల్లాలో అక్కడక్కడ జాగీర్ villagesలో dry landsకు wet landsకు కూడ ప్రక్కన ఉన్న ఖాల్సా villages లో ఉండే assessment లేకుండా చాల హెచ్చుగా ఉన్నదనిఅన్నారు. వాటిని పరిశీలనచేయించి ఖాల్సా villages యొక్క parity maintain చేయించడానికి ప్రయత్నం జరుగుతున్నది. అదేవిధంగా కొల్లాపూర్ తాలూకాలో, వనపర్తితాలూకాలో తదితర తాలూకాలలో ఉన్నదని రంగదాస్ గారు తదితర సభ్యులు చెప్పినారు. దానిని కూడ పరిశీలన చేయించాను. సున్నాయి కూడ అయింది. సున్నాయి అంటే ఆంధ్ర ప్రాంతం మిత్రులకు తెలియకపోవచ్చు. సున్నాయి అంటే వినిపించడం. కొల్లాపూర్ తాలూకాలో వినిపించారు. రెండు categories ఉన్నాయి. 19 villages ఈ విధంగా వినిపించడం జరిగింది. వాటిని యిక్కడ ఉండే rates కు తగ్గించి దానిపై additional assessment వేయడం జరుగుతుంది. 7–9–63 నాటికి అది అమలులోకి వస్తుంది మిగతా 46 villages వినిపించిన తరువాత, Financial year ననుసరించి 7–7–63 నాటికి అమలులోకి వస్తుంది. కనుక వాటిపై యిప్పుడే చేయడానికి అవకాశం లేదు. తాత్కాలికంగా executive orders తో వాటిని ఏదైనా సవరించడానికి అవకాశం ఉన్నదేమో ఆలోచన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రామారావుగారు 'మనుషులకంటె పశువులు మేలు' అన్నారు. ⅓ భూమి అడవులక్రింద వుంది అన్నారు. మన రాష్ట్రంలోవున్న అడవినంతా కొట్టివేయడం మంచిదనే వారి వుద్దేశం అయితే వర్షాలులేక మొత్తం రాష్ట్రమంతా అనంతపురం లాగానే తయారవుతుందని మనవి చేస్తున్నాను. అనంతపురంకు సంబంధించిన వివరాలు చదువుతూ పోయినాను. అక్కడ యిదివరకు చాలా అడవి వుండేదిట. అప్పుడు వర్షపాతం చాలా వుండేది. రైల్వే లైన్సుకొరకు ఆ చెట్లన్నీ కొట్టేసి బొగ్గు చేసేశారు. అప్పటినుంచే క్రమేణా వర్షపాతం

తగ్గిపోయింది. అయిదారు సంవత్సరాలు వరుసగా కరువు వస్తున్నది. ఈ దేశమంతా
అనంతపురం మాదిరిగా మారికోవాలని వారి వుద్దేశమేమో తెలియదు. ఇప్పటికే మనం
1/3 భాగం అడవి లేదే అని అనుకుంటున్నాం. ఇంక భూములు పంపిణీ విషయమున్నది.
వీలైనంతవరకు పేదవారికే యివ్వవలయునని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కార్య
క్రమం ఆ విధంగానే జరుగుతున్నది. సీలింగు పెట్టడంకూడా అందుకేనని ప్రత్యేకంగా
నేను గౌరవ సభ్యులకు చెప్పవలసిన అవసరం లేదు. అందులో 71% హరిజనులకు
యివ్వవలయునని ప్రెఫరెన్సు యివ్వడం జరుగుతున్నది. అధికోత్పత్తిని దృష్టిలో పెట్టు
కుని భూమినంతా వ్యవసాయంపై కేంద్రీకరించవలయునని ప్రయత్నం చేస్తున్నాం.
ఈనాడు భూమిపై ఎక్కువ వత్తిడి వుంది. ఇతర పరిశ్రమలు కూడా ఎక్కువగా వచ్చి
నట్లయితే యీ వత్తిడి కొంతవరకు తగ్గుతుందని మనవి చేస్తున్నాను. చాలామంది
గౌరవ సభ్యులు మాట్లాడారు. మల్లిఖార్జునరావుగారు మాట్లాడారు. నాగభూషణరావు
గారు కందికుంట విషయం చెప్పారు. మంత్రిగారు అప్పుడు యిక్కడనే వున్నారు. వారు
ఆ విషయాన్ని చూస్తారు. వాసుదేవరావుగారు లింగగిరి ఎస్టేటువిషయం చెప్పారు.
ప్రభుత్వం దానిని గూర్చి ఆలోచిస్తున్నది. ఆదినారాయణరావుగారు, పాపారావుగారు
మాట్లాడారు. Taken over villages లోని చెరువుల మరమ్మతు గూర్చి
చెప్పారు. వాటిని మరమ్మతు చేయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రస్తుతం
పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తులయొక్క maintenance క్రింద వున్నాయి
కాబట్టి వాటిక్రిందనే రిపేర్సు చేయిస్తే బాగుంటుందనుకొంటాను.

ఇంకా కొన్ని ఎనామలీస్ గూర్చి చెప్పారు, వంశధార క్రింద అడిషనల్ అసెస్
మెంటు విషయంలో అక్కడక్కడ ఎనామలీస్ వున్నవని చెప్పారు. విశ్వనాథంగారు
ఏలేరు రిజర్వాయరు విషయం చెప్పారు. దానిని పరిశీలించిన తరువాత అనామలీస్
వుంటే సరిదిద్దడంజరుగుతుందని మనవిచేస్తున్నాను. రాఘవులుగారు డ్రైనేజ్ ప్రాబ్లెమ్సు
గూర్చి చెప్పారు. ఇది చాలా రోజులుగా సమస్యగానే వుంటున్నది. కోట్లకొలది రూపా
యలు దీనికొరకు ఖర్చు పెట్టడంకూడ జరుగుతూనే వున్నది, ఎఱ్ఱకాల్వ వరదల వలన
రైతులు చాలా నష్టపడుతున్నారనే విషయం దృష్టిలోవుంది. ఇదివరకు రెండుకోట్ల
రూపాయల వరకు ఖర్చు పెట్టారు. ధనాభావం వలన ప్రస్తుతం యీ కార్యక్రమం
చేపట్టలేకపోవడం జరుగుతున్నది. మిగతావాటి విషయంలో హెచ్చుగానే కృషి జరుగు
తున్నది. సుబ్బారావుగారు మాట్లాడుతూ జమాబందీ సక్రమంగా జరిగితే బకాయీలు
వుండవు అన్నారు. బకాయీలు లేకుండా చేయవలసిందే. రాఘవులుగారుకూడా
చెప్పారు. బహుశః బలరామిరెడ్డిగారు దానికి సమాధానం యిస్తారు. క్రాప్ అండ్
క్యాటిల్ యిన్సూరెన్స్‌కు సంబంధించి ఒక కమిటీ వేసినట్లు నేను కూడ విన్నాను. క్రాప్
యిన్సూరెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి వారు పంపించారు. క్యాటిల్ యిన్సూ

రెన్యు విషయం మాత్రం యింకా వారు ఆలోచిస్తున్నారనుకుంటాను. ఆ డిమాండు వచ్చినప్పుడు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే దానికి వారు సమాధానం యిస్తారని మనవి చేస్తున్నాను. రంగదాసుగారు మాట్లాడారు, క్షామపీడిత ప్రాంతాలలో పర్యటించి రిలీఫ్ యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. కొన్ని చోట్ల వర్షాలు పడడంవలన యీ చర్యలు తీసుకోవలసిన అవసరం లేకపోయిందని మనవి చేస్తున్నాను. వర్షం రావడం వలన పంటల పరిస్థితి మెరుగయింది. కలెక్టర్సు నుండి పరిస్థితి మెరుగు అయినట్లుగా రిపోర్ట్సు వచ్చాయి. అందువలన యీ కార్యక్రమం కాస్త ఆపడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడారు. అచ్చన్నగారు, రంగారెడ్డిగారు అడిషనల్ అసెస్‌మెంటుగూర్చి చెప్పారు. దీనిలో వచ్చే అనామలిస్‌ను సవరించడానికి ప్రయత్నం జరుగుతున్నది. నారాయణరెడ్డిగారు స్పెసిఫిక్‌గా ఏమిచెప్పారో తెలియలేదు. గోవిందరావుగారు ఇసుక మేటల విషయంచెప్పారు. బుల్‌డోజర్స్ వాటి స్పేర్‌పార్ట్స్ విషయం. ఇవన్ని వ్యవసాయ పద్దు క్రింద ఆ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారు జవాబు చెబుతారు. సమయం చాలా తక్కువగా వున్నది కాబట్టి క్లుప్తంగా సమాధానం చెప్పటానికి ప్రయత్నిస్తాను. యతిరాజరావుగారు మాట్లాడారు. గ్రామాధికారులకు స్టేషనరీ విషయం చెప్పారు. దీనిలో పూర్వపుపద్ధతి తీసివేశారు. 'రెవిన్యూ మంత్రిగారి జోక్యం' అంటున్నారు. ఇది ఒక పాట అయిపోయింది. సుబ్బారెడ్డిగారు ప్రోగ్రామ్ వేసుకుంటే కాన్సిల్ చేయించామని చెప్పారు జోక్యం కల్పించుకోవడం వారివైపునుండి జరుగుతున్నదో, మనవైపునుండి జరుగుతున్నదో మరొకసారి ఆలోచించుకొనవలసిందిగా కోరుతున్నాను కాంగ్రెసు వారు కాంగ్రెసువారుగాను, కమ్యూనిస్టులు కమ్యూనిస్టులుగానే వ్యవహరిస్తే మంచిది. బయటవున్నవారు కాంగ్రెసులో జోక్యం కల్పించుకొనడానికిప్రయత్నిస్తూ ఉండడంవల్లనే యిటువంటి చిక్కులువస్తున్నవి. దీనిని వారువిరమించుకుంటే మంచిదని చెబుతున్నాను. ఏదో విమర్శ చేయాలని చేయడం మంచిదికాదు. వాస్తవమైన విషయాలు ఎప్పటికైనా బయటికిరాక తప్పదని మనవి చేస్తున్నాను. నీటి పంపకం విషయం చెప్పారు. దానికి వెంకటేశ్వరరావుగారే ఒక రకంగా సమాధానం చెప్పారు. దానిని మీరు గ్రహించలేదనుకుంటాను. ఒకరు మొదటి పంటకు నీళ్ళు యివ్వలేదని, మరొకరు రెండవ పంటకు నీళ్ళు యివ్వలేదని అంటున్నారు. ఏది నిజమో తేల్చిన తరువాత దీన్ని ఆలోచించవచ్చు. అక్కడ బాగా నీరు వున్నదని వారే అన్నారు. నర్సంపేట కాల్వ రిమోడలింగ్ అనేదేమీలేదు. దానిక్రింద మొదటి పైరుకు నీరు యిచ్చిన వాడికే రెండవ పైరుకుకూడా యివ్వవలయునా, మొదటి పైరుకు అందని వారికి కనీసం రెండవ పైరుకైనా నీరు యివ్వవలయునా, ఏది న్యాయమో పరిశీలించడం అవసరమని మనవిచేస్తున్నాను. క్రిందవున్నవారికి పైర్లు ఎండిపోయే పరిస్థితి వున్నది. వారివిషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చారు కాబట్టి నేనీ విషయాలు చెప్పవలసి వస్తున్నది.

Mr. Speaker : (To Sri K. V. Narayana Reddy) Please sit down. (To members of the Opposition benches who have stood up simultaneously)- If all of you stand up at one time, none of you can say anything. I will call one after another. Let us observe some order. Strictly speaking the Minister has to reply to some points which he considers important. He is not bound to reply to all the points raised during the course of discussion. The Ministers try to reply to certain points which they consider important; I think that is the correct procedure. If all of you get up one after another and if you expect the Minister to reply, I think it is impossible. If you raise some points which you think to be important and if I consider that they are really important points to which the Minister has not replied, then I may ask the Minister to reply. Don't think that I am trying to hold a brief for the members on the Government side. మంత్రిగారు కూడ అన్నిటికీసమాధానం చెప్పాలంటే సాధ్యంకాదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి. గౌరవ సభ్యులు అనవసరంగా ఉద్రేకపడితే ప్రయోజనం లేదు. నారాయణరెడ్డిగారి ధోరణి అర్థం కాలేదన్నట్లుగా వారు చెప్పారు. స్పెసిఫిక్‌గా నా దృష్టికి తెండి అన్నారు. అందులో అఫెన్సివ్‌గా నాకేమీ కనబడలేదు. మనం ఒక ఆర్డరు అబ్జర్వ్ చేయాలని చెబుతున్నాను.

Sri N. Ramachandra Reddy : About 38 members have participated in the debate; the same points were repeated; there was no necessity to reply to all the points as the Hon. Speaker has rightly remarked. If there are any important points I will try to answer and place the available information before the House.

శ్రీ పి. శేషావతారం : అధ్యక్షా, పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా తహశీలు ఆఫీసుముద్ర యింకా జార్జిరాజుగారి కిరీటంతో వుంది. నర్సాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసుముద్ర యీనాటికీ జార్జిరాజు ముద్రలోనే చలామణి అవుతోంది. వీటిని ప్రత్యేకంగా పరిశీలించవలసిందని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : హైకోర్టులో యీమధ్య వచ్చిన తీర్పు ఫలితంగా కొన్ని దుష్ఫలితాలు ఏర్పడినాయని గౌరవ సభ్యులు తమ దృష్టికి తెచ్చారని మంత్రిగారన్నారు. ఆ తీర్పు ఫలితంగా తెలంగాణాలో వుండే 9 జిల్లాలో 20,30 లక్షల ఎకరముల నుంచి రైతులు బేదఖలు అయే ప్రమాదం వున్నదని మంత్రిగారు గుర్తించారు. పూర్వం శ్రీ కళా వెంకటరావుగారున్నప్పుడు వేలిడేషన్ బిల్లు ప్రవేశపెట్టారు. చర్చ జరిగింది, రీజినల్ కమటీకూడ చర్చించింది. కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలనుంచి దానిని పెండింగులోనే వుంచింది. ఇప్పుడు కాబినెట్ లెవెల్లో 98 వ సెక్షను సస్పెండు చేస్తూ— సావధానంగా ఆలోచించాలని కోరుతున్నాము.

Sri N. Ramachandra Reddy: I have understood the magnitude of the problem. I have already stated that there are some statutory difficulties and the Government of India also comes into the picture. I may say that I will even go to Delhi during this session and see that it is rectified because there are so many difficulties.

శ్రీ కె. గోవిందరావు : ఇనాం అసెస్మెంటు విషయంలో ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులకు టైము మంజూరు చేశాము, దరఖాస్తు చేసుకోకపోతే ఏమి చేస్తాము అనే పద్ధతిలో చెప్పారు. మేము అనేకసార్లు అకౌంట్స్ వున్నాయి, సర్వేయిడ్ ఎక్సటెంట్స్ వున్నాయి, హైరేట్స్ ఆఫ్ అసెస్మెంట్స్ ఒకవైపు వుండగా మరొకవైపు సెటిల్మెంటు రేట్సు వున్నాయి. ప్రతి రెవిన్యూ ఆఫీసులోకూడ వివరాలు పూర్తిగా వున్నప్పుడు అప్లికేషనులు కాల్ ఫర్ చేయడం ఎందుకు అని చెప్పాము. వారు అప్లికేషనులు పెట్టాలంటే అన్ని జిల్లాలనుంచి వేలమంది పెట్టవలసివుంటుంది. ప్రభుత్వం పత్రికలలో ప్రకటన చేసింది. పత్రికలు ఎవరూ చదువుకోరు, బీట్ ఆఫ్ టాం టాం ద్వారా తెలియజేయడం లేదు. ఏ తహసిల్దారుకూడ సుయోమోటో ఎంక్వయిరి చేసే పరిస్థితి లేదు. లిటరసీ తక్కువగా వున్న జిల్లాలవారు అప్లికేషను పెట్టుకోకపోతే ఏవిధమైన రిలీఫ్ లేకుండా చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి లేదనుకుంటాను. ఒకవేళ ఇన్సిస్ట్ చేయదలచుకుంటే 6 నెలల టైము అయినా యివ్వాలని కోరుతున్నాను, ఇందుకు ప్రభుత్వానికి నయాపైస కూడ ఖర్చులేదు.

Sri N. Ramachandra Reddy: I have answered the point in detail; Sri Visweswar Rao has also answered that point

Sri Visweswar Rao and other members of Krishna District also know that in so many places the rates are lower than the adjoining ryotwari areas. That is why if the Goverment decides to take action in all the areas, they will try to rectify these defects wherever they are: వారుతెచ్చారు కనుక స్పష్టం చేయదలచుకున్నాను. వరంగల్ పట్టణంలో అంతాకూడ ధర్మసాగరం ద్వారానే మంచినీరు సరఫరా కావాలి. అందులో నీరు ఎక్కువగా పడిందన్నారు. అయితే యిస్తే బాగుంటుందేమో అనుకున్నాము. మిత్రులు వెంకటరామయ్యగారితో కూడ వర్షం హెచ్చుగా వచ్చింది, నీరిస్తే ఏమిపోతుందంటే నీరు కాదు, మా వారుఅక్కడకుపోతేదెబ్బలు కొట్టడానికి ప్రయత్నంచేస్తున్నారు; రాళ్లు రువ్వినారు అన్నారు. అధికాహారోత్పత్తికోసం అట్లా చెప్పానుగాని ఏ అడ్మినిస్ట్రేటివ్ యాక్షన్ అయినా తీసుకోండి, కాలవలుపగలగొట్టి నీరు తీసుకొనేపరిస్థితి మాత్రం బాగుండదు, సేద్యానికి నీరిస్తే వరంగల్లు పట్టణానికి నీరు లేకుండాపోతుంది కాబట్టి యిష్టంవచ్చిన చర్య తీసుకోమని చెప్పాను. అధికారంచేతిలోకి తీసుకోవాలని ప్రయత్నంచేస్తే ఫైరింగ్ జరిగిందట. వరంగల్ జిల్లాలో ఎక్కడ కాకి వాలినా రామచంద్రా రెడ్డికి సంబంధం వుంది అంటే యిది వాస్తవమా ? నేను వారికి ఒక సూచన యిచ్చాను. మీరు మీ వ్యవహారాలు చూచుకోండి, మా వ్యవహారాల్లో తక్కువ జోక్యం చేసుకొంటే మంచిదని చెప్పాను. ఉపన్యాసాలిచ్చిన గౌరవసభ్యులందరి పేర్లు నేను చెప్పలేను. కాలవ్యవధి లేదు కాబట్టి క్షమించాలి. అక్విజిషన్‌లో జాప్యం అయిందని చెప్పారు కలెక్టర్సుకు టెలిఫోన్ చేసి, స్పెషల్ మెసెంజర్స్‌ను పంపించి కట్ మోషన్స్‌కు అన్నిటికి సమాధానాలు తెప్పించాను. ఇప్పుడవన్నీ చెప్పే వ్యవధిలేదు, సమాధానాలు వ్రాసి పంపించడం జరుగుతుంది. రెవిన్యూ అడ్మినిస్ట్రేషనులో వున్న లోపాలు—కరప్షను, జాప్యం—సవరించడానికి, తప్పుచేసిన వారిపై కఠినచర్య తీసుకోడానికి ప్రయత్నం జరుగుతుంది. గౌరవసభ్యులు చేసిన సూచనలు—చెవులు, హృదయం, రూల్సు—యీ మూడింటిని సమన్వయపరచి తప్పకుండా సానుభూతితో ప్రయత్నం చేస్తాము. కట్ మోషన్స్ కన్నిటికీ జవాబు యివ్వబడుతుంది కనుక వాటిని ఉపసంహరించుకొని డిమాండును బలపరిస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి ; మంత్రిగారు నారాయణరెడ్డిగారు కూడ ఏదో చెప్పారు అన్నారు. మరి వారు చెప్పినది కూడ గంటసేపు ఏమిచెప్పారో నాకూ అర్థం కాలేదు..................

శ్రీ తెన్నేటి విశ్వనాధం :. చివరి భాగంలో మాట్లాడింది మాకు సరిగా అర్థం కాలేదు. నానియోజకవర్గంలో వారు మీటింగ్ arrange చేయడం ఎందుకు అన్నారు.

వారు raise చేశారు. మాలాంటివారికి ఇబ్బందిగా ఉంటుంది. ఎప్పుడైనా మంత్రిగారిని పిలుస్తాము ; ఆహ్వానిస్తాము. మరొక మినిస్టరు ఎందుకు సంబంధం, మీరు వెళ్లకూడదు అంటే ఇబ్బంది అవుతుంది. ఇదివరకు జరిగింది కాబట్టి మనవి చేస్తున్నాను. ఒక కాన్ఫరెన్సును నేను, రివెన్యూ మినిస్టరుగారు వస్తున్నట్లుగా వేసి నోటీసులు issue చేశారు. మినిస్టరుగారు రాలేదు. ఏమి రాలేదంటే ఆ జిల్లా మినిస్టరుగారు వచ్చి నా ఏరియాలో మరొకరు మీటింగు organise చేస్తే మీరు వెళ్ళడం న్యాయం కాదంటే వారు మాని వేయవలసి వచ్చింది. అటువంటివి జరుగకుండా ఉంటే మంచిది, ఒకవేళ జరిగినా మాకు తెలియకుండా ఉంచితే మంచిది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇవేమీ పట్టాభిషేకాలు కావు. నా ఉద్దేశం అది కాదు ; ఇవి అందరికి సంబంధించినవే. ప్రత్యేకంగా politics తెచ్చి చెబుతున్నారు. ఎవరి నియోజక వర్గంలో వారు పెట్టుకోవచ్చు. ప్రత్యేకంగా జోక్యం కల్పించుకుంటేనే చిక్కులు వస్తూంటాయి. ఇవేమీ పట్టాభిషేకాలు కావు. ఈవేళ ఉన్నవారు రేపు ఉండక పోవచ్చు ; రేపు ఉన్నవారు ఎల్లుండి ఉండకపోవచ్చు. చూస్తూనే ఉన్నాము. వస్తూ ఉన్నారు ; పోతూ ఉన్నారు. ప్రత్యేకమైనదేమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న : మంత్రిగారు ఇది ముఖ్యం కాదనుకున్నారేమో నాకు తెలియదు. డిమాండు నోటీసు లేకుండానే అదనపు భూమశిస్తు ఇస్తారా, జప్తుచేయాలా అనే వత్తిడిపట్ల ప్రభుత్వం ఏదైనా స్పష్టమైన instructions ఇస్తారా ? రైతులు తమ భూమిపై ఎంత చెల్లించవలసి ఉంటుందో డిమాండునోటీసు ఇవ్వాలని స్థానికజిల్లా, తాలూకా అధికారులకు ప్రభుత్వం ప్రత్యేకంగా సలహా ఇవ్వాలని చెప్పాము. దానిపై ఏమీ మంత్రిగారు చెప్పలేదు. వరదలవల్ల చాలా నష్టంకలిగి ప్రత్యేకమైక సహాయం అవసరమైన సందర్భంలోనే రివెన్యూ బోర్డునుంచి కలెక్టరునుంచి ఏమి రిపోర్టులు వచ్చాయో చెప్పారు. వీటినిబట్టి శ్రీకాకుళం జిల్లాలో వరదలవల్ల కలిగిన నష్టానికి ప్రభుత్వంనుంచి ప్రత్యేక సహాయంవచ్చే పరిస్థితి లేదని జిల్లా అధికారులు ఉదాసీనత వహించారని స్పష్టమవుతున్నది. నష్టం బాగుగా జరిగింది కనుక పునః పరిశీలన చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : డిమాండు నోటీసు విషయమై చూస్తాము. పట్టాదారుల పాస్ బుక్ introduce అయితే ఈ చిక్కు పోతుంది అనుకుంటాను. ఈ విషయం ఆలోచన చేస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : రాఫిల్ టికెట్లు కూడా నిర్బంధంగా అమ్మిస్తున్నారని కృష్ణా జిల్లా కలెక్టరు బి. డి. వోలకు వ్రాసిన ఉత్తరాన్ని తమ దృష్టికి

తెచ్చాము. దాని విషయం ప్రస్తావించలేదు. ఇప్పటినుంచైనా ఆపు చేయిస్తారా ? దానిపై సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఆంధ్ర ప్రదేశ స్థాయికి తగ్గట్లు ఇక్కడ ఒక స్టేడియం కడుతున్నాము. అందుకు ఒక రాఫిల్ ఏర్పాటు చేశాము, రాఫీలు టికెట్లు కూడా అమ్మవలసిందని జనరల్‌గా వ్రాసాము. ఉదార స్వభావులు ఇస్తున్నారు. District associations అన్నీ ఇక్కడి association తో affiliate అయినవే. ఇక్కడ sports మొదలైనవి జరుగుతూంటాయి, వారూ వచ్చి పాల్గొంటూంటారు. విశాఖపట్నం లో కూడా ఒక స్టేడియం కట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో కొంత భాగం ఇవ్వాలని కూడా ఆలోచన ఉంది. ఈ విధంగా వ్రాసి పంపామే కాని అంతకంటె ఏమిలేదు.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

తెలంగాణా గ్రామాలందు గ్రామాధికారులు పన్నులు వసూలు చేస్తున్న సందర్భమున రూపాయకు అణానుండి రెండు అణాలు సాదర్ ఖర్చుల పేరుతో వసూలు చేస్తున్న పద్ధతిని ప్రభుత్వం ఆపుచేయునందుకు చర్చించుటగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

గ్రామాలందుగల చెరువు, కుంటల మరమ్మతుకు ప్రభుత్వం పూనుకోక తరిభూములకు నూటికి నూరు రూపాయల పన్ను హెచ్చించి వసూలుకు పూనుకున్నందువల్ల యేర్పడిన విషాదకర పరిస్థితులను చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by R. 100/-

దీర్ఘ కాలమునుండి వ్యవసాయము చేస్తున్న ప్రభుత్వ భూములనుండి ఇంతవరకు 10 లక్షల ఎకరాలు మాత్రావదానలపై ఇచ్చిన ఇంకా 15,20 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను వరంగావించినందులకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

అదనపు శిస్తు చట్టంలో 3,4 క్యాటగిరీస్‌లో తరా లేక అనెవారి నిర్ణయించ నందుకుగాను వస్తున్న దుష్ఫలితాలను చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

గత 4, 5 సంవత్సరముల నుండి రైతాంగము పేరుతో పెరుకొని వస్తున్న సర్‌చార్జస్‌ను పన్నును ఇన్‌స్టాలుమెంట్సు నిర్ణయించి వసూలు గావించే బదులు 1963-64 సంవత్సరము అరంభములో ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని వినియోగించి వసూలు గావించుచున్నందులకుగాను చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

ప్రభుత్వం యీ మధ్య హెచ్చించిన భూమిశిస్తు చట్టములో బీద, సాద అని భేధము దృష్టియందుంచుకోక భూస్వాముల, ధనిక, బీద రైతాంగముపై తరికి నూటికి నూరు పాళ్లు హెచ్చించుట, బుష్కిభూములపై నూటికి 75 పర్సెంటు హెచ్చించిన ఫలితంగా యేర్పడిన దుష్ఫలితాల గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by R. 100/-

The cut motion was negatived.

(Ayes. 53 ; Noes. 107 ; Neutrals : nil)

A pole was demanded and the House divided.

Mr. Speaker : The question is.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా జిల్లాలందు హారిజనులు ఇండ్లస్థలాన్ని కేటాయించుటకు ప్రభుత్వానికి పెట్టుకొనిన దరఖాస్తులపై. ప్రభుత్వం దీర్ఘకాలం గడచినప్పటికి యేలాంటి చర్య తీసుకోనందుకు విచారాన్ని తెలియజేయుటకు ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు గాను.

The cut motions was negatived.

(Ayes. 53 ; Noes. 107 ; Neutrals : nil)

A pole was demanded and the House divided.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

దీర్ఘ కాలమునుండి భూమిలేని బీద రైతుల, వ్యవసాయ కూలీల స్వాధీనములో గల ప్రభుత్వ భూములను వారి పేర పట్టాలు గావించుటకు ప్రభుత్వం పూనుకోనందుకు దానివల్ల యేర్పడిన దుష్ఫలితాలను చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

దీర్ఘ కాలమునుండి వ్యవసాయ కూలీలు, బీద రైతులు కాస్తు చేస్తున్న బంజరు భూములనుండి వారిని తొలగించుటకు ప్రభుత్వం ఆజ్ఞలు గావించుటకు పూనుకొని· ఆ భూములనే రాజకీయ బాధితులకు అంటకట్టుటకు ప్రభుత్వం పూనుకొన్నందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

చాలా కాలంనుండి ప్రభుత్వ భూములు కాస్తు చేస్తున్న వ్యవసాయ కూలీల, బీద రైతులపైన రెండింతల నుండి 10 ఇంతల వరకు పెనాల్టీలు విధించుచున్నందువల్ల వస్తున్న చెడు ఫలితాల గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

గ్రామాధికారుల వారసత్వ హక్కును ప్రభుత్వం నేటివరకు రద్దుపరచనందుకు ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

గ్రామాధికారుల వేతనాలను హెచ్చించని ప్రభుత్వ విధానం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

తెలంగాణాలోని సేతు సిందలకు, నరటిలకు ఏనెల జీతం ఆనెల ఇవ్వని ప్రభుత్వ విధానాలను చర్చించుటకు.

To reduee the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

తెలంగాణాలోని ప్రాంతాలందు పట్టా భూములందు చాలాకాలం క్రిందనే నిర్మించుకోబడిన ఇండ్లస్థలాన్ని పట్టానుండి ఖాంజు చేసి గ్రామ కంఠములో చేర్చనందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

ఇంతవరకే రైతాంగముపై మోయరాని పన్నుల భారము వున్నప్పటికి ప్రభుత్వం రైతాంగముపై అదనంగా 6,7 కోట్ల అదనపు పన్ను విధించుటవల్ల యేర్పడిన దుష్ఫలితాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకుగాను.

· To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

భువనగిరి తాలూకాలోని తుర్లపల్లి నాన్ బ్లాకులోని పారుపెల్లి గ్రామ హరిజనులు ఇండ్ల స్థలముపై దరఖాస్తు పెట్టుకోగ నేటివరకు ఇండ్ల స్థలము కేటాయించనందుకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

భువనగిరి తాలూకాలోని ఆలేరులో 4,5 సంవత్సరాల క్రింద ప్రభుత్వం భూమిని సేకరించి నేటివరకు ఆ భూమిని హరిజనులకు పంపకం గావించనందుకుగాను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

భువనగిరి తాలూకాలోని బేగంపేట గ్రామ రైతులు కాయ కష్టములతో పత్రికాల్వ నీరుతో పంటలు పండించుచున్నప్పటికీ గ్రామాధికారుల తప్పుడు రిపోర్టులపై ప్రభుత్వం పత్రికాల్వ పన్ను వసూలు గావించేబదులు అదనంగ పన్నులు వసూలు గావించుచున్నందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

దినాలు గడచినకొలది లంచగొండితనం బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతంను అరికట్టుటకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసికోనందుకు చర్చించుట గురించి.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

ఆయా గ్రామాలందుగల ప్రభుత్వ భూములను, ఫల వృక్షాలను, చెరువులో తట్టులను, చెరువులను, చెరువులందుగల చేపలను ఆయా పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించనందుకు ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

నాగార్జునసాగర్ ఆయకట్టు క్రిందికి వచ్చే ప్రభుత్వ భూములను చాల కాలంనుండి కాస్తుచేస్తున్న భూములను వారిపేర పట్టాలు గావించవద్దని ప్రభుత్వం అజ్ఞలు గావించిన ఫలితంగా వచ్చిన పరిస్థితులను చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

ప్రతి సంవత్సరం ప్రభుత్వం గ్రామపంచాయతీలకు, సమితులకు, జిల్లాపరిషత్తులకు జనాభాను బట్టి ఒక్కొక్క మనిషికి 31 నయాపైసలకు బదులు 50 నయాపైసలు ఇవ్వనందుకు చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

రైతుకు కావాల్సి వున్న వ్యవసాయ పరికరాల ధరలు పెరుగుచున్నప్పటికి ప్రభుత్వం వాటిపై కంట్రోలు ధర నిర్ణయించి వాటిని ప్రభుత్వం సప్లయి చేయుటకు పూనుకోనందుకు ప్రభుత్వ విధానాన్ని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం కనీసం వేతనం నిర్ణయించి దాదాపు రెండు సంవత్సరాలైనప్పటికి ప్రభుత్వం కనీస వేతనాలను రాష్ట్రమందు అమలులో పెట్టుటకు పూనుకోనందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

కరీంనగరం జిల్లాలో గల పర్రె కాల్వలకి వరి పొలాలకు ఎకరానికి 7 రూపాయల బదులు ఎకరానికి 14 రూపాయలు అదనపు పన్నుల చట్టము క్రింద వసూలు గావించుటకు

పూనుకోవటం వల్ల వేనకువేల రైతాంగానికి కలుగనున్న బాధలను గురించి చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

భూముల క్రయవిక్రయాదులు ప్రభుత్వ అనుమతి లేకయే జరిగిన వాటిని ప్రభుత్వం ఆ క్రయవిక్రయాదులను చట్ట సమ్మతముగా గుర్తించుటకు చాలా కాలం క్రింద నిత్తు బిల్లు తెచ్చి ఇంతవరకు చట్ట రూపము ఇవ్వనందుకు రైతాంగానికి కలుగుచున్న యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenne by Rs. 100/-

For levying heavy penalties against hut-dwellers and box-stall owners even after removing all the encroachments over the road-margins in Visakhapatnam District.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

For making forcible collection of Land Revenue and arrears in flood affected areas in Visakhapatnam district.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

To discuss the importance of Land reforms scheme and implementation thereof.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

To discuss collection of Land additional assessment taxes and irregularities of collection of above land taxes.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

To urge upon the Government to bring in reforms to improve the efficiency of Revenue administration to suit the present day needs.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

To discuss the desirability of providing facilities to the cultivators in respect of payment of Land Revenue.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

కృష్ణా బ్యారేజి బంజర్లను సాగుదార్లకు నామినల్ మార్కెటు రేటుకు 1963 సంవత్సరం చివరిలోగా పంచి పట్టాలివ్వడానికి తగిన శ్రద్ధ యిష్టము కనవరచని ప్రభుత్వ విధానాలు చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

సమగ్రమైన భూసంస్కరణ చట్టము లేమివల్ల, పేద వ్యవసాయ కార్మికులకు, రైతులకు, కౌలుదార్లకు, శివాయజదార్లు, ఎలాంటి లాభము కలుగ చేయలేకపోవు చున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

చెరకు పండించు ప్రాంతముల అభివృద్ధి కొరకు విధించబడిన సుగర్ కేన్ సెస్ పూర్తిగా ఆ వుద్దేశ్యము కొరకు ఖర్చు చేయక, జనరల్ రెవిన్యూలో కలిపివేసిన కారణమున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

1962, అక్టోబరులో వరదలు కారణంగా, పంట పొలాలలో చేయబడిన యిసుక మేటలు తీసుకొనుటకు, అవుసరమయిన అప్పులు మంజూరు చేయని కారణమున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

1962 అక్టోబరు వరదల కారణంగా, పంట భూములలో యిసుక మేటలు వేసినా, అవి తొలగించి భూములు పంట యోగ్యములగా తయారుచేయుటకు యింత వరకు బుల్‌డోజర్లు సరఫరా చేయనందుకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

విశాఖజిల్లా కొండకర్ల సరస్సు వద్ద 'అవముక' భూములు గత వంద సంవత్సరాలకు పైగా సాగుచేయుచున్న రైతులను, సరస్సునకు గాని, సరస్సులో నీటి నిల్వకుగాని మరియే యితర నష్టములు లేకపోయినను, మొదటి నుంచి మెట్టు రేటు, నీటి తీర్వా వసూలు చేస్తున్నప్పటికీ, ఆ రైతులను భూముల నుండి తొలగించుటకు ఒత్తిడి చేయుచున్న కారణమున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

విశాఖజిలా యెలమంచిలి తాలూకా, కొండకర్ల ఫీర్కాలో సోమవరం, సీమలాపల్లి గ్రామాల రైతులు 60 సంవత్సరాలకు పైగా సాగుచేయుచున్న బంజరు భూములు అక్కడకు మూడు మైళ్ళ దూరంలో వున్న యెలమంచిలి నివాసిక రాజకీయ బాధితుని పేర పట్టాలిచ్చినందుకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

ఎన్నిసారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా. విశాఖపట్నం జిల్లాలోని కొన్ని గ్రామాలలో యిప్పటికీ, రెవిన్యూ వసూళ్ళకు, అచ్చు రశీదు లివ్వని కారణమున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

రాష్ట్రంలో ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాలో యీనాం భూముల తప్పుడు విస్తీర్ణము సర్వే అయిన తరువాత వసూలు చేసిన అదనపు భూమి శిస్తు సర్వే విస్తీర్ణమునను సరించి, రైతుకు మురరా యివ్వవలసిన డబ్బు మురరా యివ్వని కారణమున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

To urge on Government to file a revision before the Director of survey and settlements as against the orders of S. O. Nellore, who has granted S. No. 2 measuring 311-20 cents to the big land lords of Jeelapatur Village, Kalahasti Taluk, Chittoor District as the land is required for the public of the Village.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

రాష్ట్రం మొత్తంపై యీ సంవత్సరం పంటలు పూర్తిగా కొంతభాగం 50 శాతం కొంతభాగం పాడైపోయి ఉత్పత్తి దెబ్బతిన్నప్పటికీ రైతులకు రెమిషన్ యిచ్చుటలో ప్రభుత్వం విఫలత చెందినందులకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

తణుకు తాలూకా చింతలపూడి బ్లాకులో బి. డి. ఒ ఉపాధ్యాయులవద్ద అదనంగా నేషనల్ సేవింగ్సుకొరకు డబ్బువసూలు చేసి ప్రభుత్వానికి కట్టనందులకు ఉపాధ్యాయులను విచ్చలవిడిగా బదిలీచేసిన పరిస్థితి ప్రభుత్వం నివారించనందున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

తణుకు తాలూకా నెగ్గెపూడి గ్రామకరణం రైతులనుండి అధిక శిస్తులు వసూలు చేసిన సంఘటనను గ్రామస్తులంతా ప్రభుత్వందృష్టికి తెచ్చినా నేటికీ చర్య గైకొననందులకు

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకా బల్లిపాడు హరిజనులు కట్టుకున్న ఇండ్లకు, ఇంటిపన్ను, భూమిపన్ను రెండూ వసూలు చేయుచున్నందున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం గ్రామమున్నబు, గ్రామశలాది జీతము అపహరించిన సందర్భమున, గ్రామస్థులు ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినను పటిం చర్య తీసుకోనందున.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకాలోని నాగవరం ముఠా (మంగారెడ్డిగూడెం ఫిర్కా) లో గల కోయలు, రెడ్లు మొదలైన కొండజాతులు రైతులను జపించడారీ బకాయిపన్ను పసూలు కోయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం, పరిసరగ్రామాలలో, గోదావరి వరదల వలన పడిపోయిన ఇళ్ళకు, పాడైన పంటలకు నష్టపరిహారము యివ్వనందున

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

చింతలపాలెం, విజయపురి, నెల్లికల్లు గ్రామాల్లోని (బాలనుర్తి రెవిన్యూ ఫిర్కా) సేద్యానికి రైతు భూములను 3 సంవత్సరాలనుండి సేద్యం చేస్తున్నప్పటికీ పట్టాలివ్వక పోవటంగురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

For not granting Old Age Pensions to the 3 applicants from Parchur village, Bapatla taluk, Guntur district.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

For the negligence of the Government in not sanctioning adequate Land Revenue remission for the flood-stricken areas in Bapatla taluk, Guntur district.

To reduce the allorment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

For collecting the Land Revenue in full even for the lands that are given Land Revenue remission in Kakumanu Firka of Bapatla taluk, Guntur district.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

For not asigning the Banjar land to Sri Katta Mark of Narasapalem village, Bapatla taluk, Guntur district, since more than a decade.

To reduce the allotment of Rs. 91,93,000 for Land Revenue by Rs. 100/-

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాత పట్నం) : అధ్యక్షా, వ్యవసాయ బడ్జెటు డిమాండుపై బలరామరెడ్డిగారు యిచ్చిన ప్రకటన చాలా విషయాలతో కూడుకొనియున్నది. వారికి నా అభినందనలు తెలియ జేస్తున్నాను. ఈనాడు దేశంలో గల వ్యవసాయ పరిశ్రమను అభివృద్ధి చేసి పంటలు ఉత్పత్తి అధికం చేయడానికి ప్రభుత్వాలు ఎన్నో నిర్మాణాత్మకమైన పనులు చేస్తున్నప్పటికి నిజంగా యీనాటి వ్యవసాయదారులు రోజు రోజుకు క్షీణించి పోతున్నారంటే మనం ఎక్కువగా ఆలోచించవలసిన అవసరము గలదు. ప్రభుత్వాలు కూడా దీర్ఘంగా ఆలోచించుకోవలసిన అవసరము కలదు. ఉత్పత్తి అధికం చేయాలనే విషయంలో ఇటు ప్రభుత్వానికి అటు రైతాంగానికి మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. గాని రైతాంగం ఇంత చేస్తున్నప్పటికి ఎందుచేత అభివృద్ధి పొందలేక పోతున్నదనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయలేదేమో అనే అనుమానం కలుగుతోంది. నేను దీనికి ఒక ఉదాహరణం చెప్పుతాను. శ్రీ సంజీవరెడ్డిగారు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నప్పుడు ఒక ప్రకటన చేశారు. అదేమంటే నేను రైతుగా ఒక సాధారణ వ్యక్తిగా అప్పు గురించి application పెట్టుకుంటే ఆరుమాసాలు దాకా నాకు మంజూరు కాలేదు కదా ఇక సామాన్య రైతాంగంయొక్క పరిస్థితి ఏమిటి అన్నారు. ఈ విషయం చాలా తీవ్రం అయినది. మన రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. ఈ వేళ రైతుల పరిస్థితి ఏమిటి ? వారికి వ్యవసాయం కిట్టుబాటు అవుతున్నదా ? లేదా అనే విషయం మనం విచారించాల్సి వుంది. కేవలం దేశభక్తిచేతనో లేక పంట అధికం పండించి దేశానికి సేవచేయాలనే ఉద్దేశ్యంతోనో వాళ్లు వ్యవసాయం చేస్తున్నారు గాని కిట్టుబాటు అవుతోందని మాత్రం కాదు వాళ్ళ పరిస్థితి యీనాడు చూస్తే చాలా బాధ కలుగుతుంది. వ్యవసాయం కిట్టుబాటు కాక ఏ కిల్లీబడ్డీయో పెట్టుకొని పట్టణాలకు వలసపోదాము నే స్థితిలో ఉన్నారు. ఇటువంటి నిరుత్సాహం రైతాంగంలో కలుగడము దేశానికి శ్రేయస్కరం కాదని మనవి చేస్తున్నాను. వాళ్ళకు కావలసిన credit సంగతి పరిశీలించుదాము. వాళ్ళకు కావలసిన credit ఎంత ? అది సక్రమంగా వాళ్ళకు ముట్టుతోందా లేదా ? అన్న విషయం పరిశీలించితే లేదనే చెప్పాల్సివుంటుంది.

ఈ విషయంపై ఎన్నో కమిటీలు మనం వేశాము రిపోర్టులు యిచ్చాం. ఆ రిపోర్టులు ప్రకారము చూస్తే ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లాలకు మొత్తం 90 కోట్ల రూపాయలు short term credit కావాలని ప్రభుత్వము ప్రకటించింది. కాని, యీ పద్దు క్రింద మనం కేటాయించిన మొత్తం చాలా స్వల్పము. మనం యిచ్చే యీ మొత్తం రైతాంగంలో ఏ 10% కో అందుతున్నది. మిగతా 90% రైతాంగం money lenders దగ్గరకు పోయి హెచ్చు వడ్డీలకు అప్పులు తెచ్చుకోవడం నానా బాధలు పడి ఎరువులు కొనడం జరుగుతున్నది. ఆ money lenders కూడా యిదే సమయమని రైతాంగం యొక్క రక్తాన్ని పీల్చి తాగుచున్నారనే విషయం యదార్థము. రైతు తాను పండించే పంటలో హెచ్చు భాగం తాను తెచ్చిన అప్పుకు వడ్డీ క్రిందే పోస్తున్నాడనే విషయం మనం గుర్తుంచుకోవాలి. రైతు తాను కష్టపడి పండించినపంటకు సవ్యమయిన రాబడి వచ్చేటట్లు చూడకుండా రైతు దేశానికి వెన్నెముక రైతే దేశమని కబుర్లు ఎన్ని చెప్పినా ప్రయోజనం ఉండదు. రైతు దేశాన్ని రక్షిస్తున్నాడని చెప్పినందువల్ల లాభం వుండదు. నానాట రైతు పరిస్థితి క్షీణించి పట్టణాలకు పోదామని ఆలోచిస్తున్నాడు. ఏ సినమాహాలు వద్దనో gate keeper గా పని చేద్దామని అనుకుంటున్నాడు. ఇది దేశానికి శ్రేయస్కరము కాదు. దేశానికి అన్యాయంచేసిన వారము అవుతాం. అందుచేత వ్యవసాయశాఖ మాత్యులను మంత్రి వర్గాన్ని రైతులయొక్క పరిస్థితులను పరిశీలించి ఒక సమగ్ర నివేదిక సమర్పించుటకుగాను ఒక Commissionను ఏర్పాటు చేయాలని నేను కోరుచున్నాను. ఆ నివేదికలో సూచించిన మేరకు వారి సమస్యలు పరిష్కారానికి మనము మార్గాలను ఆలోచించ వచ్చును. ఇక మన రాష్ట్రంలో Industries అభివృద్ధి కాలేదని చాలా మంది చెప్పడం జరుగుతున్నది. మన రాష్ట్రమునకు ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక బోర్డుకూడా ఏర్పాటు చేసుకున్నారు. దేశానికి వెన్నెముకవంటి రైతు పరిస్థితి క్షీణిస్తుంటే అతని పరిస్థితిని పరిశీలించడానికి వేయని బోర్డులను యీ పరిశ్రమలకు వేయడము ఎందుకో అర్థంకావడం లేదు. ఇంతకుముందు నారాయణస్వామి కమిటీ ఒక దానిని వేశారు. ఆ కమిటీ నివేదిక ప్రకారము అవిభక్త మద్రాసు రాష్ట్రంలోని రైతాంగానికి 2 వందల నుంచి 3 వందల కోట్ల రూపాయలు వరకు అప్పులున్నాయని తెలుస్తుంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని యీనాడు చాలా మంది చెప్పుతున్నారు. నేను ముఖ్యంగా యీ సందర్భంలో ఒకటి మనవిచేయ దలచుకున్నాను. రైతు యీ రోజున దేశము దేశక్షేమంకోసం మహత్తరమైన త్యాగాలు చేస్తున్నాడు. స్వరాజ్య సంపాదన విషయంలోనే కాదు. నిన్న మొన్న మన రాష్ట్రంలో 3.5 కోట్ల రూపాయలు War Fund కావాలంటే రైతాంగం సంతోషపూర్వకంగా యిచ్చింది, అప్పుచేసో లేక తాను కష్టపడి సంపాదించుకున్న దానినుండో ఏదో ఒక విధంగా War Fund కుయిచ్చారు. ధనవంతులు ముందుకు వచ్చి యివ్వ

లేదని మన సంజీవరెడ్డిగారే చెప్పారు. నేను papers లో ఎక్కడో చూశాను ఒక వ్యాపార సంస్థ ప్రెసిడెంటు ముఖ్యమంత్రిగారు తమ సంస్థకు అగౌరవము కలిగించి మాట్లాడారని వారు ప్రకటించారు యుద్ధం వచ్చిన, కంట్రోల్సు వచ్చినా యీనాడు లాభం పొందుతుండేది యీ ధనవంతులు కారా? అని నేను అడుగుతున్నాను. మంచి అంతా వీళ్ళే అనుభవిస్తున్నారు. అందుచేత రైతాంగాన్ని ఉద్ధరిస్తామని చెప్పేకంటే ఒక కమీషన్‌ను తొందరగా ఏర్పాటుచేసి వారి కష్టసుఖాలను విచారించి రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఎంతైన వున్నది. మా శ్రీకాకుళం జిల్లా సంగతి చెప్పుతాను. అక్కడి రైతాంగానికి ఎరువులు సకాలంలో అందక నానా యిబ్బందులు పడినారు. ప్రక్కన రైతు తనవద్దవున్న బంగారం తాకట్టుపెట్టి ఎరువుకొని పంటకువేస్తే ఒక రైతు తాను ఎరువు కొనలేక చాలా బాధపడుతాడు. మనం యిచ్చే యీ credit సౌకర్యాలు కల్పిస్తున్నాం. నూటికి 30 మంది వ్యాపారస్తుల వద్దకుపోయి అప్పులు తెచ్చుకుంటున్నారు. వారేమి బాగుపడుతారు? మా పొరుగున ఉన్న గంజాం జిల్లాలో standing crop మీద అక్కడి ప్రభుత్వం అప్పు యిస్తోంది. ఒక్కొక్క రైతుకు కొన్నేల రూపాయలవరకు అప్పుగా యిస్తున్నారు. మన Co-operatives యొక్క ఎంతవరకు యిస్తున్నాయి? అందుచేత మనం యిచ్చేదానిని హెచ్చుచేసి Co-operatives ద్వారా రైతులకు అటువంటి సౌకర్యాలను కలుగజేయాలని Reserve Bankను కోరాలి. యీనాటి అత్యవసర పరిస్థితివల్ల gold control పెట్టారు. చాలా మంచిపని చేశారు. యీ gold control మూలకంగా దేశం బాగుపడు తుందని నేను ఎప్పుడో నమ్మాను. అయితే యీ controls యొక్క ప్రభావం రైతాంగంపై ఏ విధంగా ఉందో చూచి రైతుకు యిబ్బందిలేకుండా తగు కట్టుదిట్టాలు చేయాలి. పెద్దపెద్ద ధనవంతులు నగలు రూపాకంగానో లేక భూమిలోనే బంగారం దాచుకుంటారు. బంగారం దాయకూడదు అంటే ఒక్క నెలలోపల ఆ బంగారం వస్తురూపం ధరిస్తుంది. గాని సామాన్య రైతాంగంవద్ద నున్నకొద్దిపాటి వస్తు రూపంలో ఉన్న బంగారంకూడా తన అలంకారంకోసం లేదు. పంటలు టైములో ఏ ఎరువులు కొనడానికో లేక యింకేదైనా వ్యవసాయ ఖర్చులకో ఆ బంగారం వస్తువు తాకట్టు పెట్టడానికి ఉపయోగిస్తుంది. రైతు పండిస్తున్న ధాన్యానికి ధరరాదు. పన్నులు కట్టుదామంటే డబ్బు వుండదు. ఇప్పుడు యీ controls మూలాన ఆ బంగారం వస్తువులు తాకట్టు పెట్టడానికికూడా అవకాశం లేదు. మా శ్రీకాకుళం జిల్లాలో రైతు ధాన్యాన్ని 28 రూ.చొ. మిల్లు వాళ్ళదగ్గరపోసి 100 రూపాయలు అప్పు కావాలని కోరేదుస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితిలో మనకు Heavy industries లేవని బాధపడటంలో అర్థంలేదు. నేను శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పినదానితో ఏకీభవిస్తాను. పంజాబు రాష్ట్రం చిన్నచిన్న agricultural and allied industries పైనే అభివృద్ధి పొందింది. మనం మన Agricultural industriesను అభివృద్ధి చేసుకోలేనప్పుడు యీ Heavy industriesను గురించి తలచడంలో అర్థం లేదు.

రైతుకు వ్యవసాయానికి పనికివచ్చే పరికరాలు చేయించుకోడానికి యినుము కావాలంటే Blakmarket లో కొంటున్నారు. గాని ఏదైనా యితర రాష్ట్రాలకు ధాన్యము కావాలంటే రైతు కొట్టునుండి 19 రూ. లేక 20 రూ.లు యిచ్చి తీసుకొని పోతారు. యీ యుద్ధ కాలంలో వ్యవసాయంయొక్క ప్రాముఖ్యత ఎంతైనా వుంది. మన బడ్జెటులోని తక్కువ విషయాలుకు ప్రాధాన్యం యిచ్చేకంటే వాటిని కోత పెట్టయినాసరే వ్యవసాయ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి మార్గాలను అన్వేషించాలని వ్యవసాయ పరిశ్రమను ముందుకు తీసుకుపోవాలని నేను హృదయ పూర్వకంగా కోరుతున్నాను.

Crop insurance భారత దేశంలో చాలా ముఖ్యం. పంటలకు తెగుళ్ళు పట్టాయి. ప్రతి జిల్లాలోనుపొలంమీద చూస్తే 14.16 బస్తాలు పోతాయి అనుకున్నవి, తీరా కళ్ళంలో చూస్తే, 8.7 బస్తాలు మాత్రమే పోతున్నాయి అందుచేత రైతులు చాలా నిరుత్సాహ పడుతున్నారు. పర్లాలు లేవు. మైనర్ యిరిగేషన్ తీసుకోండి. యీనాముల విషయం తీసుకోండి. 10 ఏళ్ళనుంచి ప్రభుత్వం యినాములనే స్వాధీన పరుచుకుంటోంది. అట్టి భూములమీద శిస్తులు కట్టించుకుంటున్నారు, అక్కడ ఉండే చెరువులు repair చేయండి అంటే technical objections ఉన్నాయి అన్నారు. ఈ defect అంతా అక్కడఉంది. మాకు రైతు సంస్థపై అభిమానంఉంది. మంత్రివర్గంపై అభిమానం ఉంది. శాసన సభలో 100కి 30,70 మంది ఉండికూడా ఏమీ చేయలేక పోయారు అంటే దీనికి కారణం ఏమిటి? ఉద్యోగులు ఏమైనా నాటకాలు ఆడుతున్నారా? Industrialists ఏమైనా తతంగాలు చేస్తున్నారా? కళ్ళుమూసుకొని గమనించమంటే సంవత్సరానికి 3 కోట్ల బడ్జెట్టు తీసుకుంటూ రైతాంగాన్ని ముందుకు తీసుకొని పోవాలని, దేశాభివృద్ధి చేద్దామని అనుకోవటం చాలా పొరపాటు. అందుచేత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసి రైతు యొక్క కష్టసుఖాలను పరిశీలించి ఎందుకు వారి స్థితిగతులను అభివృద్ధి చేసుకోలేక పోతున్నారో తెలుసుకోవాలి. ఆనకట్టలు కట్టుకోడానికి ఈ రోజున వీలులేక పోవచ్చు. శ్రీకాకుళంలో పది, పన్నెండు నదులు ఉన్నాయి. వాటిమీద 'పంపింగ్ స్కీమ్' ప్రభుత్వమే స్థాపించుకోవచ్చు. ఈ పంపింగ్ స్కీమ్ ఏర్పడితే 2,3వేల ఎకరాలకు నీటి సదుపాయం కల్పించే అవకాశాలు ఉన్నాయి. నదులు ఉన్నాయి. మంచి నూతులు త్రవ్వించుకోవచ్చు. పంపింగ్ స్కీమ్ విషయమై Agricultural Department వారికి వ్యవసాయాభివృద్ధి గురించి సలహా యిస్తున్నారు. ఎవరెవరు దరఖాస్తులు పెట్టుకున్నారో వారివారికి Agricultural Department వారే ఏ కంపెనీ వద్దనోకొని అందరికి supply చేయాలి. అట్లా కాక, ఎవరి యిష్టం వచ్చిన కంపెనీదగ్గర వాళ్ళు కొనుక్కోవచ్చునని వాళ్ళకే విడిచి పెడితే సరియైన మెషినరీ వారికి అందదు. దీన్ని బాగుచేసుకునే శక్తి సామర్థ్యాలు రైతుదగ్గర లేవు. అందువల్ల Agricultural Department వారు యిందుకు

పూనుకోవాలి. ట్రాక్టర్సు విషయం తీసుకోండి. ట్రాక్టర్సు కొనుకునేందుకు రైతులకు అప్పులు యివ్వాలి. రైతులు అంటే వ్యాపారం చేస్తున్నవారు కాదు. ముఖ్యంగా వ్యవసాయంమీద ఆధారపడిన వారికి మాత్రమే యివ్వాలి. ఈ విషయాలన్నిటిమీద ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్): అధ్యక్షా, శ్రీ బలరామిరెడ్డిగారు 'డిమాండ్సు'పై ప్రకటన చేశారు. చాలా బాగున్నాయి. యిందులో వ్యవసాయశాఖ కార్యకలాపాల గురించి, విద్యా వ్యవహారాల గురించి, పరిశోధనా వ్యవహారాలు మొదలైన వాటిని గురించి చెప్పారు. అవి కొత్త విషయాలు ఏమీ కావు. పది సంవత్సరాలనుంచి చూస్తున్నాము. కానీ, రైతులపై పన్నుల భారంపడింది దీనికి ధరల స్థిరీకరణ లేకపోవడమే కారణము. మార్కెటింగు డిపార్టుమెంటు ఒకటి ఉంది. Reguleted Markets, తెలంగాణాలోను, ఆంధ్రలోను ఉన్నాయి. వాటి నన్నింటిని క్రోడీకరించి ఒక Act చేద్దామని వారు ఆలోచించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాలు చాలా అవసరమని శ్రీ ఎస్. కె. పాటిల్ గారు, శ్రీ నందాగారుకూడా చాలా ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనలో వ్యవసాయ మంత్రి గారుకూడా కనీస ధరనిర్ణయిస్తే బాగుంటుందని చెప్పారు, నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు కూడా ఆయన చెప్పారు. వారు చాలా కృషిచేస్తున్నారు, అందుకు అభినందిస్తున్నాను.

P. L. 48 క్రింద అమెరికానుంచి 600 కోట్ల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకునేందుకు agreement ఒకటి జరిగింది. ఒక సంవత్సరం అనగా 1964తో అయిపోతుంది. నేడు intensive cultivation, package scheme కావాలి అంటున్నారు. వీటిని Districts కి కూడా extend చేయాలి. 1929-31 లో Depression వచ్చింది. అప్పుడు ధాన్యం విలువ లేకుండా పోయింది. మొత్తం ధాన్యం అమ్మినా కూడా శిస్తు కట్టడానికి కూడా కష్టమై పోయింది. అమెరికాలో డిఫ్లేషన్ పరిస్థితులువుంటే భారత దేశంలో ఇన్‌ఫ్లేషన్ ఉంది. మనకు పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి. Intensive cultivation జరుగుతోంది. అభివృద్ధి పథకాలు అమలు జరగాలి. ధరల స్థిరీకరణ చాలా అవసరం.

ఈ సంవత్సరం పంటలు నవంబరు, డిశంబరు వర్షాలవలన సరిగా పండ లేదు. ధర కూడా సరిగా లేకుండా పోయింది. Gold Control వల్ల వాళ్ళకు credit లేకుండా పోయింది. Second crop కు investment పెడదామంటే డబ్బు లేని పరిస్థితులు యేర్పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సంప్రతింపులు జరిపి ధరల స్థిరీకరణ చేయడం మనకు చాలా అవసరమై వుంది. వ్యవసాయ రాష్ట్రం కాబట్టి,

అధిక ఆహారోత్పత్తి కాక వాణిజ్య పంటలు కూడా పెరగాలని మనం ఆశిస్తున్నాం. పరిశ్రమల ముడి పదార్థముల కొరకు కొన్ని targets పెట్టి Districts ను కొన్ని areas గా విభజించి వాటిల్లో ఏ పంటలు పండించాలో Govt. వ్యవసాయ శాఖ ఆలోచించి కొన్ని పథకాలు వేసి, పంటలకు కనీస ధర నిర్ణయించి ఆ purchase price కు గవర్నమెంటు కొనుక్కుంటే బాగుంటుంది. ప్రభుత్వం rice ధర నిర్ణయించింది అంటున్నారు అది producer కు గాను, consumer కు గాను ఏ విధంగానూ లాభం లేకపోతున్నది. వారికి లాభం లేకపోగా, middle man, miller లాభం పొందితే మాత్రం రైతు బాగు పడడు. కనుక జాగ్రత్తగా కొన్ని పథకాలు తయారుచేసి ఎక్కడ ఏమి ఉత్పత్తి చేయాలి అని concentration గా చేస్తే బాగుంటుంది అని సూచన చేస్తున్నాను.

మన లక్ష్మణదాసు గారు, రామచంద్రారెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. నేను వారు చెప్పిన వాట్లో కొన్నింటితోనూ, మంత్రిగారితోను ఏకీభవిస్తున్నాను. తరువాత Indian Council of Agricultural Research వారి సహకారంతో crop cattle insurance చేద్దాం అని యింతకు పూర్వం కూడా హామీ యిచ్చారు. పంజాబులో కూడా దానిని అమలులో పెట్టారు. ఇక్కడ కూడా అట్లా చేస్తే బాగుంటుంది అని నేను ఆశిస్తున్నాను. సకాలంలో ఎరువుల పంపిణీ జరగాలి. కొద్ది కాలం క్రితం ఒక ప్రకటన చూచాను. Government of India వారు ఒక పెద్ద corporation వేస్తారన్నారు. దాదాపు 300 కోట్ల రూపాయల పెట్టుబడితో మంత్రిగారు ఆ విషయంలో వివరాలు వుంటే తెలుపవలసిందని కోరుతున్నాను. తరువాత Agricultural University Bill ను ఒక దానిని తీసుకువచ్చారు. ఇది వరకు Joint Select Committee కు దానిని refer చేసారు 1956-57 నుంచి కూడా ఈ బిల్లు pass చేసుకున్నా గాని యింతవరకు అమలులోకి-వస్తున్నది అనుకొండి-దానిని త్వరలో తీసుకు వస్తారని ఆశిస్తూ, శెలవు తీసుకొంటున్నాను

శ్రీ జి. రామస్వామి రెడ్డి : (పెదకూరపాడు) అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి మత్స్య పరిశ్రమలకు, పశువులకు, అడవులకు, వ్యవసాయానికి సంబంధించినటువంటి పద్దును ఆమోదిస్తూ వారిని అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలో అదనంగా రైతాంగానికి సంబంధించినంత వరకు యిబ్బందులు కలిగించే పన్నులు లేనందుకు సంతోషం. అయితే కేంద్ర ప్రభుత్వ Budget లో తీసుకున్న నిర్ణయాలు రైతాంగానికి చాలా నష్టకరంగా వున్నాయి. ముఖ్యంగా మిత్రులు లక్ష్మణదాసు గారు చెప్పినట్లు ఈ Gold control ordinary రైతుల యొక్క ఆర్థిక వ్యవస్థలో ఎంతో మార్పు తీసుకవచ్చే ప్రమాదం వుంది. రైతాంగం వద్ద వుండే

బంగారం హామీగా పెట్టుకుని ఒక మూల ధనంగా security deposit గా వారు ఆపద సమయంలో, విపత్కర పరిస్థితుల్లో, వ్యక్తుల వద్దగాని, bank ల వద్ద గాని పెట్టుకొని వ్యవసాయ కార్యక్రమాలను వారు కొనసాగించుకుంటారు. ఇప్పుడు ఈ నిబంధనల ప్రకారం యిటువంటి అవకాశం లేకుండా పోయి, credit facilities ప్రభుత్వం కలుగచేయనటువంటి తీవ్ర పరిస్థితులను ఎదుర్కొనే ప్రమాదం రైతాంగానికి వుంది. ఈ దృష్ట్యా మనం ప్రత్యేకంగా లోగడలోనే రైతుకు credit Society ద్వారా large term loans కానీయండి, agricultural loans కానీయండి కొంత అధికంగా అందించేటటువంటి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవలసి వుంది. అంతే కాదు కేంద్ర ప్రభుత్వం వారు పెద్ద పెద్ద పరిశ్రమలు విలాస వస్తువుల మీద అదనపు పన్ను వేయడాన్ని ఎవరూ కాదు అనరు, సర్వ సామాన్యంగా రైతాంగానికి ఉపయోగంచే Kerosene, డీసిల్ ఆయిల్, tractors, గ్రామాలనుంచి పట్టణాలకు పంట ధాన్యాలు, చెందవేయడానికి ఉపయోగపడే లారీల మీద పన్నులు విధించితే రైతుకు చాలా కష్టం అవుతుంది. కనీసం రైతులకు ఉపయోగించే వ్యవసాయ కార్యకలాపాలను ఉపయోగించే వాటి మీద పన్నులు వేయడం వినహాయించ వలసిందని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిందని మీ ద్వారా కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ నిజంగా భారతదేశానికి అంతటికి తిండి పెట్టే రాష్ట్రం. అందుచే ఆంధ్రప్రదేశ్ లోని రైతాంగాన్ని మనం ప్రోత్సహించాలి. అయితే మిత్రులు లక్ష్మణదాసుగారు చెప్పినట్లు, 10 ఎకరాలు వున్న రైతు పరిస్థితి కూడా ఈ నాడు బస్తీలలో వున్న చిన్న చిన్న వారికి కూడా భాగ్యాన్ని అనుభవించలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకంగా ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది అనే అనుమానం లేకపోలేదు. ఈ నాడు పరిస్థితులు రైతాంగానికి అనుకూలంగా లేవు. మనం స్వయం సహాయక స్వయం ఉత్పాదక సమాజాన్ని స్థాపించి కోవాలి అన్నారు వ్యవసాయ శాఖామాత్యులు రైతుకు సకాలంలో ఎరువులు గాని, విత్తనాలు గాని, వ్యవసాయ పరికరాలు గాని మనం సరఫరా చేస్తేనే దానిని సాధించుకోగలం. యినుము, ఉక్కు విషయంలో గత 3,4 సంవత్సరాలలో ఉన్నటువంటి యిబ్బందులు చాలా వరకు తొలగిపోయినాయి. స్వేచ్ఛగా ప్రతిచోటు ఈ నాడు control rate కు దొరుకుతున్న మాట వాస్తవం. కాని ప్రత్యేకంగా line sheets విషయంలో ముఖ్యంగా విదేశ మారకం సంపాదించే Guntur జిల్లాకు Barns కట్టుకొనడానికి దొరకడం లేదు. Black market లో తెచ్చుకొని యిబ్బంది పడుతున్నారు. ఈ విషయం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. అంతేకాదు. గత Budget సమావేశంలో పంటల, పశువుల భీమా పథకం అమలు పరచుకోవాలని మనం చర్చించుకోవడం జరిగింది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఆ సందర్భంగా ఒక నిపుణుల committee ని వేయడం వారు కేంద్రం వారితో సమాలోచనలు జరపడం ఈ పరిస్థితులలో

వున్నాం. దీని విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

అంతేకాదు. ఇటీవల రాష్ట్రములో రాదాపు అన్ని పైర్లకు, మెట్ట, మాగాణి, వాణిజ్యము, అన్ని పైర్లకు తెగుళ్లు సర్వ సాధారణంగా వచ్చి ఉత్పత్తి తగ్గిపోయింది. వర్షాలు ఎక్కువగా రావడం వల్ల, లేక chemical manures విపరీతంగా ఉపయోగించడంవల్ల పైర్లలో తప్పనిసరిగా తెగళ్లు వస్తాయి. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికినీ, దీనిని నివారించడానికి సాధ్యం కాకుండా ఉన్నది. అందువలన, ఈ విషయాన్ని బాగా పరిశీలన చేయించి, ఒక survey చేయించి ఈ తెగుళ్ళకు కారణాలు ఏమిటో తెలుసుకొని, దాని నివారణకు ప్రభుత్వము పూర్తి శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా మన దేశంలో కావలసిన పత్తిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోడానికి బదులు, మనమే ఈ పత్తిని పండించుకోవాలి. Cotton growers co-operative societies ప్రతి జిల్లాలోను స్థాపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం, ప్రతి జిల్లాలో దానికి ప్రయత్నాలు జరగడం, మాగాణి ప్రాంతాలలో కూడా కొంత మేలురకపు విత్తనాలు తీసుకువచ్చి అధికంగా ఉత్పత్తిని చేయడానికి తీసుకొనిన చర్యలు చాలా సంతోషకరంగా ఉన్నాయి. తరువాత ఎరువుల పంపకం విషయంలో గుంటూరు జిల్లాలోను, మిగతా జిల్లాలోను district marketing co-operative societies ద్వారా వీటిని సరఫరా చేస్తునాన్నారు ఈ విషయంలో ఒక గ్రామానికి ఇంకో గ్రామానికి తేడాలు వస్తున్నాయి. district marketing co-operative societies, village societies కూడా అప్పులు ఇచ్చి, వారికి సకాలంలో ఎరువులు సరఫరా అయ్యేటట్లు చూడాలి. ఇది పశ్చిమ గోదావరి జిల్లాలో సక్రమంగా జరుగుతున్నదని తెలుస్తున్నది. ఆ పద్ధతిని ప్రతి జిల్లాలో కూడా అనుసరించవలసిందిగా అన్ని సొసైటీలకు ప్రభుత్వము ఆకీదులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. తరువాత compulsory savings deposits కొరకు ధనిక వర్గాలనుంచి ఎక్కువ రాబట్టితే మాకేమీ అభ్యంతరం లేదు. రైతాంగంమీద ఇంత భారము వేస్తే వారికి చాలా కష్టముగా ఉంటుంది. 1960 సంవత్సరంలోను, 59 లోను కట్టినటువంటి శిస్తులలో సగము భాగము compulsory savings చేయాలనే నియమము ఎంత విపరీతమైన పరిస్థితులకు దారి తీస్తుంది. అది రైతుకు వర్తించకుండా ప్రభుత్వము తగిన చర్య తీసుకోవాలి. తరువాత, మన ఆంధ్రదేశములో 600 మైళ్ళు విశాలమైన కోస్తా ప్రాంతము ఉన్నది. అందువలన మనము మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేసుకొని special fisheries corporation ఒక దానిని ఏర్పాటు చేసుకొని దానిని export చేయడం ద్వారా foreign exchange సంపాదించుకోడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి సంబంధించినటువంటి డిపార్టుమెంటు కూడా ఎంతో కృషి చేస్తున్నది. దానికి సరియైనటువంటి, సక్రమమైనటువంటి survey

చేయించి సత్వర చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మూడు సంవత్సరాల క్రితము, బడ్జెట్ ప్రసంగంలో కేరళలో కర్రలు ఎగుమతిచేసి ఎక్కువ foreign Dollars సంపాదిస్తున్నారని ఆ విధంగా మన ప్రభుత్వంవారు కూడా ప్రయత్నం చేయాలని చెప్పితే అప్పుడు ఏదో ప్రయత్నం కూడా జరిగింది. మరి ఇప్పుడు ఈ పరిస్థితులలో ముఖ్యంగా ఈ మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆ దేవిధంగా కృష్ణా, గోదావరి నదుల ప్రాంతములో ఎంతవరకు ఈ మత్స్య పరిశ్రమ ఉన్నదనే విషయం గురించి ఒక కమిటీని వేసి survey చేయించి, అక్కడ కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

*శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు): అధ్యక్షా, ఈ దినము వ్యవసాయ డిమాండును చర్చిస్తున్నాను. భారతదేశంలో వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో, ఈ ఖర్చుల పద్దులలో మనము వ్యవసాయానికి సంబంధించిన డిమాండుకు అంత ప్రాధాన్యత ఇవ్వడం చాలా ఉచితంగా ఉన్నది, మనయొక్క జాతీయ ఆదాయాన్ని గాని లేకపోతే రక్షణనుగాని దృష్టిలో పెట్టుకొని ఆలోచించినట్లయితే ఎక్కువ భాగము వ్యవసాయము నుంచి వస్తున్నది. అందుచేతనే ఈ వ్యవసాయానికి అన్ని రకాలైన సహకారము, అన్ని రకాలైన మద్దతులు ఇచ్చి ఎక్కువగా పంటలు పండించి దేశములో ఆహార కొరత తీర్చాలనే సత్సంకల్పంతో మన plans రూపొందించబడుతున్నవి. భారతదేశం మొత్తం మీద ఏడు రాష్ట్రాలలో package schemes ప్రారంభించారు. మన రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ package seheme 1960-61 నుంచి క్రమానుగతంగా, నెమ్మదిగా, నెమ్మదిగా వృద్ధి చెందుతున్నది, దీనికోసమై భూసారానికిగాని లేక కొన్ని చక్కటి విధానాలకుగాని fertilizers మొదలగువాటికి కాస్త ధారాళంగా ఖర్చు పెడుతూనే ఉన్నారు. ఆ ప్రాంతాలకు పోయి మనం చూచినట్లయితే, అక్కడ పంటలు ఎకరాకు 700 పౌన్లకు ఆపైన అదనంగా పండుతున్నట్లు కల్పిస్తున్నది. అది సంతోషించదగిన విషయం. అయితే మనము పడుతున్న శ్రమ, ఇస్తున్న అప్పులు, తీసుకొనే చర్య వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, ఈ 700 పౌన్లు అదనంగా పండినది సరిపోతుందా లేదా అనేదాన్ని గురించి ప్రత్యేకంగా శాస్త్రజ్ఞులు అనేక లెక్కలు కట్టి సరిపోయిందని అన్నారు. ఇది ఎక్కువగా సంతోషించదగిన విషయము. దీనిని ఇతర ప్రాంతాలకు విస్తరింప జేయాలి. ఈ పథకము ఇతర ప్రాంతాలకు వర్తింపజేయాలని మరొక పది జిల్లాలకు ఈ package పథకము కొన్ని కొన్ని రూపములలో మార్పు చేసి extend చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం దానిని extend చేసినట్లయితే, అదికూడా సంతోషించదగిన విషయం. మొత్తమీద ఈ package పథకము, as a

whole చూచినప్పుడు, బాగా అభివృద్ధి పొందుతున్నది అనేది స్పష్టమవుతుంది. నిజంగా ఇది రైతుల పాలిటగాని, ప్రభుత్వపాలిట గాని ఒక glaxo baby అని చెప్పక తప్పదు. అయితే glaxo ను ఇచ్చి, మనం babyని ఎంత బాగా పెంచినప్పటికి కొన్ని కొన్ని ఇబ్బందులు, లేక కాస్త రోగము baby కి రావడానికి ఏవిధంగా అవకాశము ఉంటుందో అదేవిధముగా ఈ పథకానికి కూడా కొన్ని ఇబ్బందులు కలగడానికి అవకాశం ఉంటుంది. Babyకి glaxo ఇచ్చినట్లే పుష్టికరమైన ఆహారము package పథకానికి ఇస్తున్నాము. గ్లాస్కు బేబీకి ఆ నాజల్ లో ఏదైనా అడ్డు ఒకటి ఏర్పడి అది సాఫీగా వెళ్ళకపోయినట్లయితే ఎంత ఇబ్బందిగా ఉంటుందో, అదేవిధంగా ఈpackage స్కీము క్రింద ఉన్న రైతులు, వ్యవసాయదారులు కొన్ని కొన్ని యిబ్బందులు పడడానికి అవకాశం ఏర్పడుతూ ఉంటుంది. ముఖ్యంగా ఆ ఇబ్బంది ఏమిటి అన్నట్లయితే ఈ మురుగు పోయే సౌకర్యాలు తగినంత లేకపోవడమే. ఈ మధ్య పశ్చిమ గోదావరిలో ఎక్కడ నష్టం కలిగిందంటే ఈ పైర్లకు స్టెంబోరర్ లేక ఇతర జబ్బులకంటె కూడ ఈ మురుగువల్ల చాలా damage జరిగింది. మురుగు పోయేదానికి ఒక పథకంగాని లేక ఏవైనా మార్గాలు గాని ఇంతకంటె ఎక్కువ శ్రద్ధతీసుకొని చేసినట్లయితే చాలా వరకు నష్టము తగ్గిపోతుంది. పంట అధికంగా చేయటానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఇది దృష్టిలో పెట్టుకొని, ఈ ఇబ్బంది వచ్చే ప్రాంతాలలో దానికొరకు తగు చర్యలు తీసుకోవలసియుంటుంది. నర్సాపురం ప్రాంతములో అందులోను ఆచంట, భీమవరం ప్రాంతాలలో చాలానష్టంసంభవించింది. అంతేకాకుండా తణుకుతాలూకాలో అలమూరు, ఇరగవరం నెలమూరు ప్రాంతాలలోను గూడెము తాలూకాల్లో మార్టెంపల్లి, గంగవరం, నందమూరు ఈ గ్రామాలలో మురుగుపోయే సౌకర్యం లేకపోవడం వల్ల ఎక్కువ నష్టపడడం జరిగింది. అందువల్ల ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించినట్లయితే ఈ package పథకములో మనం ఆశిస్తున్న అభ్యాన్ని కాస్తా ఉన్నత స్థాయిలోకి తీసుకుపోవడానికి అవకాశం ఉంటుంది. తరువాత అప్పుల విషయంలో మరొక ఇబ్బంది ఉన్నది. మొత్తంమీద All India పరపతి సంఘ నివేదిక చూచినట్లయితే 3 per cent మాత్రమే ఈ co-operative societies అప్పులు ఇస్తున్నాయని మిగతా భాగము రైతులు ఎక్కువ వడ్డీలపై ఏ షావుకార్ల వద్దనో తెచ్చుకొని అనేక ఇబ్బందులు పడుతున్నారని స్పష్టమవుతుంది. అందువల్ల, ఈ అప్పులు ఇచ్చే విషయంలో చాలా ఉదారంగా ఉండవలసిన అవసరం ఉన్నది. ఈ package పథకం క్రింద మాత్రం ఇదివరకు వ్యవసాయదారునకు అప్పుఇవ్వడం కద్దు. దాంట్లో ఈ package scheme normal అనే పేరుతో అప్పులు కూడా ఇస్తూఉండేవారు కాని ఎప్పుడైతే package పథకము అన్ని ప్రాంతాలకు విస్తరింపబడిందో. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ సంవత్సరం అంటె 1963-64 కల్లా జిల్లా అంతా వ్యాపించి ఉన్నది. అప్పుడు ఈ అప్పుల ఇబ్బంది వస్తున్నదన్నమాట. ఈ package scheme

normal అనేది అమలులో లేకుండా పోవడంవల్ల ఇదివరకు అక్కడ అప్పులు పొందుతున్నటువంటి వారికి ఆ అవకాశం లేకుండాపోయింది. అందువల్ల ఉత్తరోత్తర ఈ వ్యవసాయపు పనులకు డబ్బు సంపాదించడానికి అవకాశం లేకుండా ఉన్నది. అందుచేత ఈ ఆటంకము తొలగించవలసియున్నది. రూరల్ బ్యాంక్సులో, ప్రయిమరీ కో-ఆపరేటివ్ సొసైటీలలో బకాయిలు పడినవారు చాలామంది ఉన్నారు. తణుకుతాలూకా పెనుమంట్రగ్రామ విశాల పరపతిసంఘంలో 80 వేల రూపాయల బకాయిలు ఉన్నవి. ఇందులో 20 వేల రూపాయలు వ్యవసాయేతరులు ఇవ్వాలి. మిగతా డబ్బు అంతా వ్యవసాయదారులు ఇవ్వాలి. నర్సాపురంతాలూకా జిన్నూర్ సహకార పరపతి సంఘంలో 16 వేల రూపాయల బాకీలున్నవి. ఉండి సహకారపరపతి సంఘంలో లక్షరూపాయలు బకాయిలు ఉన్నవి ఈ బకాయిలు చెల్లించలేకపోవటానికి కారణము, వాళ్ళకు అప్పు మరొకవిధంగా పుట్టే మార్గము లేకపోవటమే. ఇదివరకు సంవత్సరానికి ఒకసారి అప్పు తీర్చాల్సివచ్చేది. ఇప్పుడు ఆరునెలలకొకసారి అప్పు చెల్లించవలసి రావటంచేత వారు అప్పు సకాలంలో కట్టలేకుండా ఉన్నారు. దీనికి గోల్డ్ కంట్రోల్ ఆర్డర్ కూడ ఒక కారణము. రాయలసీమలో ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క నూతిని ఏర్పాటుచేస్తామని ఇదివరకు చెప్పారు. ఇప్పుడు ఆ పథకము ఎక్కడ ఉన్నదో తెలియదు. ఆ ప్రాంతంలో నుయ్యి త్రవ్వటానికి రెండువేల రూపాయలదాకా ఖర్చవుతుంది. దానికితగ్గ ఆస్తి విలువ లెక్కవేస్తే, పది ఎకరాలు ఉన్న ఆసామికిగాని బావి ఏర్పడే అవకాశం లేదు. ఈ డిపార్టుమెంటుకు సంబంధించి కొంతమంది పనివారు, ప్యూన్సు, అటెండర్సులాంటివారు ఉన్నారు. వారిని చీటికి మాటికి చిన్నచిన్న కారణములచేత ఇతరచోట్లకు ట్రాన్స్‌ఫర్ చేయకూడదు. ఇక్కడ ముగ్గురిని రాజేంద్రనగర్ నుండి కరీంనగర్ కు ట్రాన్స్‌ఫర్ చేయటం జరిగింది. అది ప్రభుత్వందృష్టికి తేవటం జరిగింది. స్టాఫ్ కౌన్సిల్ లో చర్చించటం జరిగింది. అయినా అవేవీ ఖాతరుచేయకుండా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇలా జరగకుండా మంత్రిగారు శ్రద్ధతీసుకోవాలి. మాస్టర్ ఎగ్రికల్చర్ ఫారమ్‌లో పర్మినెంటుగా పనిచేసే లేబరర్స్ ఉన్నారు. వారికి ఆదివారం సెలవులేదు; పండగసెలవులు లేవు. కేజువల్ లీవు లేదు. వారికా సౌకర్యాలన్నీ ప్రభుత్వం కల్పించవలసిందిగా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ విజయరంగారావు (మెట్‌పల్లి) : అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్‌ను నేను బలపరుస్తున్నాను. మనము రెండు ప్రణాళికలను వ్యవసాయ ప్రణాళికలుగా రూపొందించుకొన్నాము. మూడవప్రణాళికలో కొన్ని పరిశ్రమలకు ఎక్కువస్థానము ఇచ్చినప్పటికి, ఇదికూడ వ్యవసాయ ప్రణాళికగానే రూపొందించుకొన్నాము. ఈ పన్నెండు సంవత్సరాల ప్రభుత్వ కృషివల్ల, ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ పాలసీవల్ల దేశంలో ఆహారపరిస్థితి కొంత బాగుపడిందని

చెప్పటంలో సందేహంలేదు. ప్రతి సంవత్సరం రైతులు కొత్తపద్ధతులు అవలంబించి ఎక్కువపంట తీస్తున్నారు. మంచి విత్తనాలు వాడి, కొత్త పరికరాలు వాడి, ఎరువులు వాడి, యీ నాడు రైతులు హెచ్చుపంట పండిస్తున్నారు. దేశంలో ఆహారపరిస్థితి కొంత మెరుగైనప్పటికీ, రైతువిషయంగురించి ప్రభుత్వం అంత బాగా ఆలోచించటం లేదని చెప్పకతప్పదు. ఇవాళ మార్కెట్‌లో వ్యవసాయ పంటలధరలు విపరీతంగా తగ్గి, రైతుల పరిస్థితి భీభత్సంగా ఉంది. పంట హెచ్చు వస్తున్నప్పటికీ, అందుకు పెట్టె ఖర్చుకూడ రైతుకు ఎక్కువవుతున్నది. రైతుకు సాగుబడి ఖర్చు ఎక్కువవుతున్నది. అందువల్ల పంట ఎక్కువపండినా, రైతు తన కుటుంబాన్ని పోషించుకోవటం కష్టంగా ఉంది. ఆహార ధాన్యాలకు రేటు నిర్ణయించే అధికారబృందంపై పట్టణ ప్రజల, వ్యవసాయేతరుల ప్రభావం ఎక్కువ ఉంటుంది. నేటి జనాభాలో 100 కి 80 మంది వ్యవసాయదారులైనప్పటికి, వారు మన దేశానికి వెన్నెముకవంటివారైనప్పటికీ, ఆహారధాన్యం ధరలు నిర్ణయించే అధికారబృందంపై వ్యవసాయేతరుల ప్రభావం ఎక్కువ ఉన్నది. వ్యవసాయదారులకు తగిన ప్రతిఫలం లేకుండా ఉంది. ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటుద్వారా, సమితులలోని ఎగ్రికల్చరల్ ఎక్‌స్టెన్షన్ అఫీసర్స్‌ద్వారా రైతులు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంచేయటం నేర్చుకొన్నారు. ట్రాక్టర్స్ మొదలైనవాటికి పెద్దపరిశ్రమలు స్థాపించబడవలసి ఉన్నప్పటికీ, పిడర్స్, డస్టర్స్ మొదలైనవి కుటీరపరిశ్రమలద్వారా మన గ్రామాలలో తయారుచేసుకోవచ్చును. ఇప్పుడు మనం వాటిని పట్టణాలకువెళ్ళి ఖరీదుచేసుకోవలసి వస్తోంది. అవి తీసుకువచ్చిన నెలరోజులకే పాడైపోవటం, వాటిని బాగుచేసుకొనే పద్ధతులుకూడ తెలియక తిరిగి పట్టణానికి తీసుకుపోవటంవల్ల, అవి సకాలంలో రైతులకు ఉపయోగపడకుండా ఉన్నవి. అవి రైతులకు సరైన సమయంలో అందకపోవటంవల్ల వ్యవసాయం దెబ్బతింటున్నది. కాబట్టి మన ప్రభుత్వం ప్రతిజిల్లాలో పెడుతున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో యీ వ్యవసాయ పరికరాలు తయారుచేయించటానికి, వ్యవసాయపరికరాలు రిపేర్ చేయించటానికి ప్రయత్నం చేయించాలి ; అని కోరుతున్నాను. ప్రభుత్వం పంట మిల్లర్స్ ద్వారా ఖరీదు చేస్తున్నారు. ప్రభుత్వం మణుగుకు 15న్నర రూపాయలు యిస్తామని పత్రికలలో ప్రకటించింది. కాని అది అమలులోకి రాలేదు. రైతులు తమ అవసరాల కోసం షావుకారు ఇంటిముందు వారంరోజులు కూర్చుని చాలా హీనధరకు పంట అమ్ముకోవటం జరిగింది. వచ్చే సంవత్సరం వ్యవసాయానికి పెట్టుబడి రైతుదగ్గర ఉన్నదా ? — అన్న పరిస్థితి ఏర్పడింది. మొన్న నవంబరు డిసెంబరునెలలలోని అధిక వర్షాలవల్ల రైతులు దెబ్బతిన్నారు. అక్కడక్కడ మన జిల్లాలలో వ్యవసాయ మార్కెట్స్ స్థాపించబడునని చెప్పారు. అవి తెలంగాణాలో పది, పన్నెండు సంవత్సరాలనుండి పనిచేస్తున్నవి. ఇప్పుడున్న పద్ధతిప్రకారం "వ్యవసాయ ప్రతినిధులని" మెజారిటీ సభ్యులను ప్రభుత్వమే నామినేట్‌చేస్తుంది. 4 సభ్యులను మార్కెట్‌లో

ఉన్న వ్యాపారస్తులు ఎన్నుకొని పంపుతారు. వ్యాపారస్తులు వ్యవసాయ ప్రతినిధులుగా తమకు అనుకూలురునే ప్రభుత్వముచేత నామినేట్ చేయించుకొంటున్నారు. అందువల్ల రైతుల ధాన్యానికి మార్కెట్ సరిగా జరగక, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వపక్షాన మోడల్‌ఫారమ్స్, సీడ్‌ఫారమ్స్ ఏర్పాటు చేయబడుతున్నవి. ప్రభుత్వం వాటిలో అన్ని పంటలు పండిస్తున్నది. ఎంత పెట్టుబడి పెడితే ఎంత పంట పండుతుందో ప్రభుత్వానికి తెలిసే ఉండాలి. ప్రభుత్వం వట్టి రైతులాగా చదువురానిది కాదు. ప్రభుత్వంలో ఎగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. వ్యవసాయంకొరకు ప్రభుత్వం డబ్బుకొరకు ఏ షావుకారుదగ్గరకు పోనక్కరలేదు. ప్రభుత్వానికి డబ్బుఉన్నది. నీటిసౌకర్యాలు ఉన్నవి. అయినా వారు సీడుఫారమ్స్‌లో ఏ విధంగా పంట పండించగలుగుతున్నారు ?

నీళ్ళుసౌకర్యం యింకా అన్నివిధాల సౌకర్యాలు ఉండి, వాళ్ళు బాగా పంట పండించడానికి ప్రయత్నంచేస్తే అప్పుడు ఎంత పెట్టుబడి అవసరం ఉన్నది ఎంత నష్టం వస్తున్నదని లెక్కతీసి ప్రభుత్వం rate నిర్ణయం easy గా చేయవచ్చు. ఇప్పుడు అట్లే జరుగుచున్నదా ? లేదు. ప్రభుత్వం ఎంత పెట్టుబడి పెడుతున్నదో దానికి గిట్టుబాటు ఎంత వున్నదో ఆ లెక్క రైతుకు యిచ్చినట్లయితే రైతు సంతోషంగా ఎంతైన అధికంగా పండించడానికి సంసిద్ధంగా వున్నాడు. రైతుల త్యాగం తమకు తెలియనిది కాదు. N. D. F. collections లో 4 కోట్ల రూపాయల డబ్బు ఆంధ్ర ప్రదేశ్‌లో వసూలుఅయినది అంటే, అదంతా పట్టణవాసులు ధనికులు యిచ్చినదికాదు. రైతులు యిచ్చారు. సామాన్యప్రజలు యిచ్చారు. పట్టణవాసులు, విద్యావంతులు అనుకొనేవాళ్ళు ప్రభుత్వంపైన ప్రభావంచూపి వ్యవసాయ ధరలు పడగొట్టడగ, మణుగుకు రూపాయి నాలుగు అణాలు ఎక్కువైనంతమాత్రాన strikes అనే సంఘటనశక్తిని ఉపయోగించుకొని రైతులకు ఎంతో నష్టపరుస్తున్నారనికూడ చెప్పవలసి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిక్కడ పండించిన ధాన్యమును తక్కువధరకు యితరదేశాలకు పంపిస్తున్నది అంటే దానివల్ల ఆంధ్రప్రదేశ్ ఒకరకంగా దెబ్బతింటుం దనే విషయం నేను మీదృష్టికి తేదలచుకున్నాను. ఈ విషయాలను ప్రభుత్వం గమనించి వ్యవసాయదారులకు తగిన సహకారం లభింపచేయాలని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) : అధ్యక్షా, మీ అనుమతితో వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన demand పై కొన్ని సూచనలు చేయాలి అనుకొంటు న్నాను. మన రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానమైన వృత్తి. వ్యవసాయం సరిగా సాగించి ఎక్కువగా పండించాలంటే నీరు చాల అవసరం. వ్యవసాయంతో పాటు minor irrigation, electricity ఈ రెండు డిపార్టుమెంటులకు co-opera-

tion, co-ordination అన్ని సమయాలలో ఉండాలని నేను సూచించుచున్నాను. రాయలసీమకు పెద్దపెద్ద ప్రాజెక్టులు లేవు. రాయలసీమ వ్యవసాయకంగాకూడ చాల వెనుకబడిన ప్రాంతం. ఆ జిల్లాలలో వ్యవసాయాన్ని అభివృద్ధి చెందించి ఉత్పత్తి ఎక్కువగా చేయాలంటే minor irrigation schemes కు ప్రభుత్వం త్వరితంగా శ్రద్ధతో పనిచేసిననాడే వ్యవసాయం పెంపొందుతుందని నేను ఉద్దేశ్యపడుతున్నాను. 10, 15 సంవత్సరాలుగా అనేక చెరువులు, supply channels మరమ్మత్తులు కాకుండా, అసలు చెరువులు నిండకుండా అనేక విధాలుగా యిబ్బందిపడుతున్న విషయం మీ అనుమతితో ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. శాశ్వతంగా ఉండే అటువంటి చెరువులను repair చేయకంవల్ల, supply channels ను repair చేయడంవల్లనే వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. అనవసరంగా luxuries schemes పైన ఖర్చుపెట్టకుండా మంత్రివర్గంవారు పోయినప్పుడు ప్రతిఒక్కటి ప్రత్యక్షంగాచూచి minor irrigation schemes అన్ని 4 సంవత్సరాలలోపల repair చేయించి రాయలసీమకు తోడ్పడాల్సిందని నేను ప్రార్థనాపూర్వకంగా తెలియజేస్తున్నాను ఈ సంవత్సరంలోపలనే చిత్తూరులోని జానకారుపల్లి చెరువు, కట్టమంచి చెరువు, తాటిమాకులపల్లి చెరువుగురించి ప్రశ్నలు వేసినాము. మంత్రులతో చెప్పినాము. అనేక అర్జీలుకూడ పెట్టుకున్నారు ఈ సంవత్సరంలో ఒక్క supply channel కూడ repair చేయలేదుగాని ఆ మూడు చెరువులక్రింద అదనపుశిస్తు ప్రభుత్వం వసూలు చేస్తున్నది. అంటే నిజంగా యిది దారుణమని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రైతుకు కావలసినవి ఎరువులు, విత్తనాలు green manure. ఇవి సులభమార్గంలో సలీసుగా అందేటట్లు చూడాలి. లక్ష్మణదాస్ గారు కాంగ్రెస్ తరఫున ఉన్నప్పటికి వారు మాతో అన్నివిధాల ఏకీభవించారు అనుకుంటాను. వారు మార్కెటింగ్ కమిటి President గా ఉంటున్నారు. Marketing Committee President గా ఉండికూడ ఎరువులు సరఫరా సరిగా కావడంలేదు అని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదని స్పష్టంగా చెప్పారు కాబట్టి ప్రభుత్వంవారు దానిని గుర్తించి బ్లాక్ లెవెల్ లోనేమి, పంచాయతి లెవెల్ లోనేమి ఎరువులు సరఫరాచేయించే దానికి చూడాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తితోపాటు oil engines, pump-sets, tractors, bull-dozers supply చేయడానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నించి ప్రత్యక్షంగా ప్రతిఒక్క సమస్యలోకూడ ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వంలోఉండే నిర్లక్ష్యాన్ని పోగొట్టుకొని ఈ 5 సంవత్సరాలకాలం Secretariat లో కూర్చుని జిల్లాలవారిగా, ఏ యే జిల్లాలో ఏ యే అవసరాలు ఉన్నాయని పరిశీలించి, ప్రత్యక్షంగా పోయిచూచి, ఆ సమస్యలను తమ సమస్యలుగా గుర్తించి తీర్చడానికి మనస్ఫూర్తిగా ప్రయత్నించిననాడే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, యింకా ఎక్కువ శ్రద్ధవహించాలని నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. పంచదార ఫ్యాక్టరీలు చెరుకు అమ్మిన రైతులకు బాకీలుపెట్టడం జరుగుతున్నది. రైతుకు

మంచి ధర యిప్పించడమే కాకుండా ఫ్యాక్టరీలతరఫున బాకీలు పెట్టకుండా సరకులు తీసుకున్న తక్షణం వారికి డబ్బు అందజేసేందుకుకూడ ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. నేనుకూడ agricultural research ఉండాలని కోరుతున్నాను. లక్షల రూపాయలు agricultural research కి మన రాష్ట్రంలో ఖర్చు పెడు తున్నారు. ఇన్ని విధాలుగా research జరుగుతోందిగదా, దీనికి సరైన economic returns రైతులపట్ల కలుగుతున్నవా అని దీర్ఘంగా ఆలోచించి, ఈ agricultural research ని యింకా gear up చేసి, ఇంకా ఎంతో ప్రోత్సాహం యిచ్చి చురుకుతనంగా పనిచేయాలని కోరుతున్నాను. Seed farms. ఇది ఒక farce గా తయారైంది. Seed farms introduce చేశారు. రైతుల అభివృద్ధికొరకే ఈ schemes అన్నీ పెడుతున్నామని చెప్పడంమాత్రం జరుగుతోంది గాని కార్యరూపంగా ఫలితంమాత్రం చేకూర్చలేదు. Seed farms వల్ల ఎచ్చట చూసినా నిష్ఫలితమే కాకుండా రాష్ట్రానికి ప్రభుత్వానికి ఎంతో నష్టం జరుగుతున్న విషయం అందరకు తెలుసు. దీనికి సంబంధించి ఒక విషయం నేను చెప్పక తప్పదు. Seed farms manage చేసేవారు ఉద్యోగస్తులుగా ఉంటున్నారు. Agriculture Graduates అయి వుండవచ్చు. చదువుతోనే సేద్యం సాగదు. దానితో పాటు అనుభవం ఉండాలి. అనుభవంతో పాటు శ్రద్ధ, అక్కర ఉండిననాడే పొలంలో కొద్దో గొప్పో పైరుచేయడానికి ఫలితం సంపాదించడానికి సాధ్యం అవుతుందనే విషయం గుర్తించి, దానికి తగ్గ మనుష్యులను నియమించి seed farms లో తగిన ఫలితం తెప్పించడానికి శ్రద్ధవహిస్తారని నేను అనుకుంటున్నాను. Poultry farms ఉండాల్సిందేగాని యిటువంటి luxurious schemes కు ఒక సమయం ఉన్నది. దేశం అన్నివిధాల అభివృద్ధిచెంది ప్రతిఒక్కరికి ఉండడానికి యిల్లు, కట్టుకోడానికి బట్ట, తినడానికి తిండి ఈ మూడు జరిగిపోయిననాడు యిటువంటి luxurious schemes పెట్టవచ్చు. ముందు ముఖ్యమైన ఈ అవసరాలను తీర్చి తరువాత luxurious schemes ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Australia దేశంనుంచి అనేక లక్షలు one day old chickens ను import చేయడం జరిగింది. అనేక లక్షలు ఖర్చు పెట్టారు. ఎంతో foreign exchange waste చేయడం జరిగింది కాని ఆ one day old chickens బొంబాయిరేవుకు చేరేలోపల సగం చనిపోయినాయి. తరువాత Bombay port లో department వారు delivery తీసుకొనేలోపల మిగతా సగంకూడ చనిపోవడం జరిగింది. దీనివల్ల ప్రజానీకానికి ఎంత నష్టదాయకమో ఆలోచించమని కోరుతున్నాను.

ఒక గౌరవసభ్యుడు : ఏ authority పైన చనిపోయినాయని చెప్పు తున్నారు ?

శ్రీ సి. డి. నాయుడు : పోయిన సంవత్సరం administration report లో ఈ విషయం print చేయబడి ఉన్నది. దానిని చదువుకోవాలని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వం చిత్తూరుజిల్లాలో హైడ్రో గ్రాఫిక్ సర్వేజరిపించి, కమ్యూనిటీ వెల్స్ ఏర్పాటుచేసి శాశ్వత సహాయాన్ని రైతులకు అందజేయవలసిందిగా కోరుతున్నాను. అటవీశాఖకు సంబంధించి ఆ సూత్రంతో నేను ఏకీభవిస్తాను. మూడువంతులు అడవులుండాలి, మూడువంతులు నీరు వుండాలి, మూడువంతులు నేల వుండాలి అనే సూత్రంతో నేను ఏకీభవిస్తాను. అడవులను తప్పకుండా అభివృద్ధి చేసుకోవాలి. అయితే గ్రేజింగ్, గ్రీన్ మెన్యూరుకు సంబంధించి పేదవారిపై కేసులు పెట్టి కోర్టుకు యీడుస్తున్నారు. శాండల్ వుడ్ దొంగతనంగా లారీలలో వేసుకుపోతున్నారనే విషయం ప్రభుత్వానికి కూడా తెలుసు. ఇటువంటివాటిని అరికట్టడానికి మాత్రం ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోలేకపోతున్నదిగాని, పేదవారిని మాత్రం పట్టుకుని శిక్షించడం ఏవిధంగా న్యాయమో యోచించవలసిందిగా కోరుతున్నాను. ట్రాన్స్‌పోర్టు రూల్సుకు సంబంధించి కూడా రైతులు చాలా యిబ్బందిపడుతున్నారు. తన పట్టా భూమిలోని ఒక చెట్టును కొట్టుకుని దానిని యింటికి తీసుకు వెళ్ళడానికి యీ రూల్సు పర్మిట్ చేయడంలేదు. ఆవిధంగా చేస్తే అతను నేరం చేసినవాడు అవుతున్నాడు. దీనిని సవరించవలసినదిగా కోరుతున్నాను.

నిజానికి ఫిషరీస్ డిపార్టుమెంటు కూడా ఒక దండగమారి డిపార్టుమెంటుగా నేను అనుకుంటున్నాను, ఎక్కడ చూసినా పిట్సు త్రవ్వడం, నీళ్లు పోయడం, అందులో చేపల్ని వేయడం జరుగుతున్నది. ఇది చాలా ఆర్టిఫిషియల్‌గా కనబడుతున్నది. ఇటువంటి luxurious schemes యిప్పుడు అవసరంలేదు. 10, 12 ఏళ్ళ తరువాత వీటిని చూసుకొనవచ్చును. వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేసి, సహాయం చేస్తున్న విధంగానే ఫిషర్‌మెన్‌కు కూడా కో-ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేసి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. చెరువులు వేలంవేసే పద్ధతిలో కూడా ప్రభుత్వం టాంటాం వేసి చేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు వెటరినరీ అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్సు యొక్క అవసరం చాలా ఎక్కువగా వున్నది. S. S. L. C. pass అయిన తరువాతనే వారికి యీ కాలేజీలలో ప్రవేశము యివ్వవచ్చును. క్రాప్ అండ్ కాటిల్ యిన్సూరెన్సు స్కీమును నేను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. వ్యవసాయశాఖలో పనిచేస్తున్న చిన్న వుద్యోగుల సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయవలసి వుంది, యింక్రిమెంట్సు నిలిచిపోకుండా తగు చర్యలు తీసుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వెంకట్రావు (పొన్నూరు): అధ్యక్షా, గౌరవనీయులు బలరామిరెడ్డి గారు ప్రవేశపెట్టిన వ్యవసాయ పశుపోషణ మత్స్యపారిశ్రామిక అటవీశాఖ పద్దులను బలపరుస్తున్నాను. వ్యవసాయపద్దుపై మిత్రు లనేకమంది అనేక విషయాలు చెప్పారు. ఈ సందర్భంలో నేను కూడా కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావలయు ననుకుంటున్నాను.

ఆంధ్రప్రదేశంలో వ్యవసాయపరిశ్రమ తరువాత చేనేతపరిశ్రమ వంటిది మత్స్య పరిశ్రమ. ఈ పారిశ్రామికులు ప్రపంచానికి సంబంధం లేకుండా వారు ఎంతో వెనుకబడి వున్నారు. వారు ఎంతో శ్రమకు ఓర్చి మన మాంసాహారాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వారికి అండగా లేకపోవడంవలన యీ వృత్తిలో వారు ఎన్నో యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇంతవరకు వారి అభివృద్ధి కొరకు ఎక్కువ కార్యక్రమాలేవీ తీసుకోనడం జరగలేదు. మూడవ ప్రణాళికలో మన ప్రభుత్వం ఒక బృహత్తర పథకాన్ని తయారు జేసినారు. ఈ పథకం రమారమి మూడు తాలూకాల లోని మత్స్యపారిశ్రామికులకు సంబంధించినట్టిది. ఈ మూడు తాలూకాలలో దాదాపు 84 గ్రామలలో మత్స్యపారిశ్రామికులకు యీ పరిశ్రమ జీవనాధారముగా ఉన్నది. ఈ 84 గ్రామాలలో 17290 మంది దీనిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇంతకు ముందు వీరికొరకు 34 కో-ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేయడం జరిగింది. కాని అవసరమైనంత సహాయాన్ని పొందకపోవడంచేత అవి అట్లాగే ఉన్నాయి. ఆ తరువాతనే 56 లక్షల రూపాయలతో అయిదు సంవత్సరాలలో ఖర్చుపెట్టడానికిగాను యీ బృహత్తర పథకాన్ని రూపొందించారు. ఈ 56 లక్షలలో ఒక లక్షరూపాయలు వ్యక్తిగతంగా అయితేనేమి, సంఘాలనుండి అయితేనేమి సేకరించినది 5 లక్షలు మన ప్రభుత్వం అప్పుగా, తక్కిన 50 లక్షలు కేంద్రప్రభుత్వం యిచ్చేట్లుగా ఏర్పాటు చేయడమైనది. ఈనాడు వారు పట్టిన చేపలు తీసుకురావడానికి సరియైన రహదారివసతి లేదు. చుట్టూ సముద్రం ఉండడంవలన వారికి త్రాగడానికి మంచినీరు దొరకదు. సకాలంలో వారికి సరియైన వస్తువులు అందడంలేదు. ఇవన్నీ గుర్తించి సాంఘికంగాను, ఆర్థికంగాను వారిని అభివృద్ధిచేసే నిమిత్తం కోనసీమప్రాంతంలో యీ బృహత్తర పథకం అమలుజరప నిశ్చ యించడమైనది. ఈ పథకాన్ని సక్రమంగా అమలుజరిపే విషయంలో తగు శ్రద్ధ గైకొనవలసిందిగాను, 5 లక్షలు షేర్ కాపిటల్‌లో ఏమాత్రం తగ్గకుండా చూడ వలసిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

ఈ స్కీమును అమలు చేయడానికి ఒక అసిస్టెంటు డైరెక్టరును వేసినట్లయితే వారు విపులంగా అందరికీ అర్థమయ్యేటట్లు సక్రమంగా నడుపుతారని ఆశిస్తున్నాను. మదరాసు సైడుకు చేపలను ట్రెయినులో పంపించాలంటే చిక్కుగా వుంది. బ్రతికివుండక పాడైపోతుంది కనుక మంచుతో కూడిన వాహనాలు ఏర్పాటుచేసినట్లయితే మదరాసు

ప్రాంతానికి పంపి వారు ఆర్థికలాభం పొందడానికి సహాయపడుతుంది. పశుపోషణ విషయంలో మంచిజాతి పశువుల నభివృద్ధిచేయుటకు ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్ సెంటర్స్‌లో చేసే కార్యక్రమ ఫలితాలు చక్కగా వుంటున్నట్లు కనిపిస్తున్నది. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషనుకు సెమెన్ బాంక్స్ అవసరం. అవి హైదరాబాదువంటి రెండు మూడుచోట్ల మాత్రమే వున్నాయి. అవి ప్రతిగ్రామానికి అందుబాటులో లేక సెమెన్ అందించలేకపోవడంవల్ల యిబ్బంది కలుగుతోంది. అందువల్ల, ప్రతిజిల్లాకు కనిసం ఒక సెమెన్ బాంక్ ఏర్పడేటట్లు మంత్రిగారు చూడవలసిందని మనవిచేస్తున్నాను. గ్రామంలో ఆబోతును పోషించేదానికయ్యే ఖర్చుకంటె సెమెన్ బాంక్స్ ఏర్పాటు చేసినట్లయితే తక్కువ ఖర్చు అవుతుంది. ప్రభుత్వానికి ఆదాచేసుకోడానికి చాల వీలుంటుంది. పశుపోషణ డైరెక్టరుగారితో కన్సల్ట్ చేసినప్పుడు వారు కూడ యీ విషయం చెప్పారు. అన్ని గ్రామాలకు కూడలిగా వున్న ప్రాంతాలలో సెమెన్ బాంక్స్ పెట్టి పశువుల నభివృద్ధి చేయడానికి తోడ్పడాలని మంత్రిగారిని కోరుతూ, యీ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదా లర్పిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సింగయ్య (అమ్మనబ్రోలు) : అధ్యక్షా, మనది వ్యవసాయ దేశం. రెండు ప్రణాళికలు అమలుచేశాము. మూడవ ప్రణాళికలో కొంతదూరం పురోగమించాము. సరైన వనర్లు, పెట్టుబడులు లేనందువల్ల పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి వీలులేక, నూటికి 80 మందిని వ్యవసాయంలోనే వుంచుకొని, వ్యాపార పంటల నభివృద్ధి చేసుకొని ముందుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా వుంది. చాల గురుతర బాధ్యతతో వ్యవసాయం సాగించడానికి ఏర్పాటుచేస్తేనే ఇది సాధ్యమవుతుంది. మనం ప్రణాళికలలో చాల కోట్లరూపాయలు ఖర్చుచేశాము. అయితే, వ్యవసాయరంగంలో వ్యవసాయదారుల స్థితిగతు లేమిటి, ఆర్థికంగా ఎంతవరకు పుంజుకున్నాడు అనేది చూడాలి. ఉత్సాహవంతంగా పనిచేయకపోతే రైతు బాగుపడడనే విషయం మన కందరకూ తెలిసినదే. వ్యవసాయాని కడ్డంకులుగా వున్నవి ఏమిటి, రైతులను యిబ్బంది పరుస్తున్న విషయాలేమిటి అని పరిశీలిస్తే కొన్ని ఉన్నాయి. ఎరువుల సమస్య ప్రధానంగా ఉన్నది. మార్కెటు ఒడుదుడుకులు సమస్యగా ఉన్నది. వడ్డీలు రైతును కృంగదీస్తున్నవి. అతివృష్టి, అనావృష్టి వచ్చి, ఒక్కొక్కసారి పండించిన పంట కూడ నష్టపడ్డం జరుగుతోంది. పంటలు ఒక్కొక్క సంవత్సరం దెబ్బతింటున్నాయి. రైతును వీటికి గురికాకుండా రక్షించే పద్ధతులు ఆలోచించకపోతే, ప్రణాళికా ఫలితాలు వారికి అందించకపోతే, మనం ఎన్ని ప్రణాళికలు వేసినా, సినిమాల ద్వారా ప్రచారం చేసినా, పాడిపంటల ద్వారా ప్రచారం చేసినా రైతు మాత్రం హర్షించడు. రైతుకు బాధ తీరని జాడ్యంలా ఉంటోందనేది గమనించాలి. పంటలు ఎక్కువ పండించాలి. ఆహారధాన్యాలు, వ్యాపార పంటలు—మిర్చి, పత్తి, చెరకు—ఎక్కువగా పండించాలి అంటే మంచి ఎరువులు కావాలి.

రసాయనిక ఎరువులు—అమోనియా సల్ఫేటు ఉన్నది. పొగాకు, మిర్చి పంటలు వేసిన వారికి బాగా అవసరం. వారు ఉపయోగించగలుగుతారు. ఆ అమోనియం సల్ఫేటు కంట్రోలు ధర 40 రూపాయలు అయితే 60-70-90 రూపాయలు పెట్టినా మార్కెటులో దొరకని పరిస్థితి వుంది. ఎరువులు బ్లాకుమార్కెటులో కొనడంవల్ల రైతు చాల నష్టపోతున్నాడు. సక్రమంగా వ్యవసాయం చేయలేకపోతున్నాడు. చీడపురుగుపట్టి పంటలు పెద్దెత్తున దెబ్బతింటున్నాయి. తెల్లకంకి వచ్చి వరిపంట సగానికిసగం పోయింది. సభ్యులు చాలమంది యీ విషయం చెప్పారు. ప్రభుత్వం కూడ అంగీకరించింది. విమానం ద్వారా మందులు చల్లించాము. ఇంకా ముందుగా చల్లి ఉంటే యింకా కొంత రిలీఫ్ వచ్చివుండేది. మెట్టప్రాంతాలలో పొగాకు, జొన్న, మిర్చి మున్నగు పంటలకు కూడ జబ్బులు వస్తున్నాయి. జొన్నపంటకు నక్కతెగులు, తాటాకుతెగులు వస్తున్నాయి. ఆ జబ్బులు చాల తొందరగా వ్యాపిస్తాయి. వ్యవసాయశాఖవారితో సంప్రదిస్తే వారు ఏదో ఒక మందు చెప్పడం, తగ్గితే తగ్గడం లేకపోతే ఆ పైరు నశించిపోవడం జరుగుతోంది. వరిపంటకు తెగులువస్తే పంటపోయినా గడ్డి దక్కుతుంది. జొన్నవిషయంలో పశుగ్రాసానికి కూడ పనిచేయకుండా ఆకంతా ఎండిపోతుంది. మిర్చికి ఎన్నిరకాల మందులు వాడినా కాయంతా రాలిపోయి నష్టపడడం జరుగుతోంది. ఫలాని రోగానికి ఫలానమందు వాడాలని చెప్పి, అవి వాడితే ఆ రోగాలు నివారింపబడే పరిస్థితి ఇంతవరకు లేదు. పొగాకుపంటకు పేనుబంక అనే తెగులు వస్తుంది. ఒక మందు చెప్పారు. అది వాడినా నివారణ కాలేదు. తరువాత గుడ్డలుపెట్టి ఆకుకు క్రిందా పైన కట్టి చేస్తేనేగాని కుదరు లేదు. సరైన రిసెర్చి ద్వారా మంచి మందులిచ్చి పంటకు వచ్చే జబ్బులను నివారించకపోతే వ్యవసాయం లాభసాటిగా వుండదని మనవిచేస్తున్నాను. పరపతి సౌకర్యాలు గురించి ఆలోచించినపుడు రైతు విపరీతమైన వడ్డీరేట్లకు గురి అవుతున్నాడు. ఈ సంవత్సరం నవంబరు, డిశంబరులలో కురిసిన విపరీతమైన వర్షాలవల్ల నారుమళ్లు పోయాయి. మారుమూల ప్రాంతాలకు వెళ్ళి రైతు తెచ్చుకోవలసి వచ్చింది. డబ్బు లేదు, పరిసర ప్రాంతాలలో నారు లేదు. ఈనాడు 15, 20 రూపాయల వరకు వడ్డీరేటు గ్రామాలలో ఉన్నదంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ఇటువంటి పరిస్థితులను తగ్గించాలంటే విరివిగా పరపతి సౌకర్యాలను రైతాంగానికి కలిగించాలని అప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. సీతయ్య గుప్త (బేగం బజారు) : అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ మాట్లాడదలను కున్నాను. చాలా మంది మిత్రులు ఎన్నో విషయాలు చెప్పారు. ఆహారోత్పత్తి ఇంకా సరిపడనందున 6 వేల టన్నులు రష్యానుంచి తెచ్చుకునే ఒడంబడిక చేసుకున్నామని చెప్పారు. స్వరాజ్యం రాకముందు మనం బర్మా మొదలైన ప్రాంతాల నుండి ఎన్నో కోట్ల రూపాయల ఆహారం ఇక్కడకు వచ్చేది. ఇది అందరికి తెలిసిన విషయమే. ఒకటి, రెండు

ప్రణాళికలలో ఆహారోత్పత్తి గురించి ఎంత ప్రయత్నం జరిగిందో మనకు తెలుసు, ఉత్పత్తితో బాటే ప్రజలు కూడా ఎలా పెరుగుతూ వచ్చారో మనకు తెలుసు. ఇది అంతా మనం చూస్తే విమర్శ చేసే అవకాశమే చిక్కదు. ఈ నాడు కూడా ఆరు కోట్ల రూపాయలు ఆహారం తెస్తున్నామంటే, ఈ అభివృద్ధి కార్యక్రమాలే అమలు జరుగకపోతే ఆరు కోట్లు కాదు, 60 కోట్లు వరకు కూడా తెచ్చుకోవలసి ఉండేదేమో. రైతులకు ఎన్ని సౌకర్యాలు చేసినా తప్పులేదు, చేయవలసే ఉన్నది, వారికి బావులకు డబ్బు ఇస్తున్నారు, తక్కావీ loans ఇస్తున్నారు. ఎడ్లు కొనడానికి డబ్బు ఇస్తున్నారు ఎరువులకు డబ్బు ఇస్తున్నారు, ఎన్నో సబ్సిడీలిస్తున్నారు ఇపుడే కొంత మంది సెలవిచ్చినట్లు, పంటలు వచ్చే సమయంలో ధరలు తక్కువగా ఉండడం వల్ల తక్కువ ధరలకే మార్కెటుకు తెచ్చి అమ్ముకోవలసి వస్తుంది. అందుకే ప్రభుత్వం warehousing corporation ను ఏర్పాటు చేసినది. ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీములు అమలు చేయడానికి ప్రజా ప్రతినిధులమైన మనపై గట్టి బాధ్యత ఉన్నది. శక్తి వంచన లేకుండా ప్రతి సంవత్సరం వ్యవసాయ దారులపై ఖర్చు చేస్తున్నామనేది వాస్తవమైన విషయం. ఖర్చు పెట్ట వలసిందే. ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టవలెను. ఒక సభ్యుడు ఇప్పుడే చెప్పినాడు, 1961—62 లో 4 లక్షల టన్నులు target వుంటే ఎక్కువ చేసినది 3 లక్షల 50 వేల టన్నులు మాత్రమే అని చెప్పారు. దాని క్రిందనే 1962—63 కు 4 లక్షల టన్నులు target వుంటే 4 లక్షల 45 వేల టన్నుల అభివృద్ధి అయినదనే విషయం మాత్రం వారు చెప్పలేదు. ఇవన్నీ మనం ఆలోచిస్తే ప్రభుత్వం ఎన్నో విధాల పాటుపడుతోందని అర్థం అవుతుంది. ప్రజా ప్రతినిధులు ప్రతి సంవత్సరం చేస్తున్న సూచనలను దృష్టిలో పెట్టుకొని క్రమేణా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మాకు సమర్పించిన రెండు, మూడు పుస్తకాలలోను ఎన్నో విషయాలు చెప్పారు. అందుకు మన వ్యవసాయ మంత్రి బలరామి రెడ్డి గారికి నా ధన్యవాదాలు. చాలా చక్కగా ఎన్ని విధాలుగా ఏఏ పనులు జరుగుతున్నాయో చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను మనం ప్రశంశించడం కూడా చేయాలి. ఏదైనా పని చేసినపుడు కొంత ప్రశంసిస్తేనే ఎవరికైనా ఉత్సాహం కలుగుతుంది. ఏమిలేదు, అంతా వట్టిది, దండుగ, కోట్లు వృధా అంటే చాల నిరుత్సాహంగా వుంటుంది, ఇంతకు చేసే ఆఫీసర్లు కూడా మన వాళ్ళే. అల్లుడో, మామో, తమ్ముడో అవుతాడు. వ్యవసాయ దారులకు అన్ని సౌకర్యాలు నిజంగా కలుగచేయ వలసిందే, హైదరాబాదు, సికిందరాబాదు, చంద్రాయణ గుట్ట Agricultural Marketing Committeeకి నేను చేర్మెన్‌గా ఉంటున్నాను. 1955 లోని స్కేళ్ళ ప్రకారం అక్కడ వుండే మార్కెటింగ్ అసిస్టెంటుకు రు. 100 లు, రు. 200 లు స్కేలు ఉండె. సీనియర్ మార్కెటింగ్ సూపరింటెన్‌డెంటు అనే ఆయనకు రు. 150 లు రు. 275 లు స్కేలు ఉండేది, అదే స్కేలు 1958 లో మార్చబడ్డది. మార్కెటింగ్ అసిస్టెంటుకు రు. 150 లు నుంచి రు. 300 లు వరకు చేయబడ్డది, తిరిగి 1961 లో దానినే రు. 200 లు రు. 400 లకు

మార్చినారు. సీనియర్ మార్కెటింగ్ సూపరిన్‌టెండెంటుకు మాత్రం రు. 180 లు రు. 375 చేసినారు. రు. 200—400 లు ఉన్న మార్కెటింగ్ అసిస్టెంట్లు ఆంధ్ర ప్రాంతంలో వున్నారు. ఇక్కడ మాత్రం లేరు, హెడ్‌క్వార్టర్సులో ఉన్నారు. మొత్తం తెలంగాణాలో మాత్రం సీనియర్ మార్కెటింగ్ సూపరిన్టెండెంట్లు ఎక్కువగా ఉన్నారు. వారికి రు. 189—375 లు స్కేలు మాత్రమే ఉంది. 1955 లోని స్కేల్సు చూస్తే మార్కెటింగ్ అసిస్టెంటుకు రు. 100—200 లు వుంటే సీనియర్ మార్కెటింగ్ సూపరింటెండెంటుకు రు. 150—275 లు వుండేది. అంటే దానికంటె ఎక్కువ ఉన్నది. 1955 లో మాదిరిగా వారికి మార్కెటింగ్ అసిస్టెంటుల కంటే ఎక్కువ లేకపోయినా సమానంగానైనా ఉండేటట్లు చూడాలి. అసిస్టెంటు మార్కెటింగ్ ఆఫీసరు అని పోస్టు ఉన్నది. దానికి ప్రమోషన్ మార్కెటింగ్ అసిస్టెంటుకు ఎక్కుతుంది. అది కూడా ఆలోచించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఎంతో అనుభవం ఉన్న సీనియర్ మార్కెటింగ్ సూపరింటెండెంట్లు ఉండగా డైరక్టు రేటు నుంచి చేయడం న్యాయం కాదు. అసిస్టెంటు మార్కెటింగ్ సూపరింటెండెంట్లు అని తెలంగాణా అంతా రు. 110—180 లపై ఉన్నారు, వారిని తీసుకోకుండా డైరెక్టుగా తీసుకొంటున్నారు. ఇవన్నీ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను, Grapes విషయంలో హైదరాబాదు, సికిందరాబాదు పరిసరాల్లో చాలా వరకు అభివృద్ధి జరుగుతోంది. అది చాలా లాభకరమైన పంట, రాయలసీమలోను తెలంగాణాలోను పంటలు లేక, వర్షాలు చాలా తక్కువ. వరి పంట పండించ లేరు, కొందరు ఆంధ్ర మిత్రులు అక్కడ atmosphere వేరు. land సరిఅయినది లేదని అన్నారు. ఈ విషయం research చేసి ఆంధ్ర ప్రదేశ్ అంతటా ప్రయత్నం చేయవలసి ఉన్నది. క్రిందటి సంవత్సరం ఎంతో సరుకు foreign కు export అయినట్లు తెలుస్తోంది. ఇది foreign exchange కి కూడా తోడ్పడుతుంది. అరటి పళ్ళ విషయంలో 60 వేల టన్నులు తీసుకోటానికి రష్యాతో ఈ మధ్యనే ఒడంబడిక అయినది. ఆ ప్రకారం grapes కు కూడా ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఇందుకు ఎక్కువ రుణాలు ఇచ్చే పద్ధతి ఆలోచిస్తే బాగుంటుంది. ఎకరానికి 20 వేల రూపాయలు మూడు సంవత్సరాలు ఖర్చు అవుతుంది. మూడు సంవత్సరాల తరువాత అంత ఖర్చు కాదు. ప్రతి సంవత్సరం ఖర్చు తగ్గుతుంది. ఆ ప్రకారం చేస్తారని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం) : అధ్యక్షా, ఒక చిన్న లోకోక్తి చెప్పి నా ఉపన్యాసాన్ని ప్రారంభిస్తాను, 'కృషితో నాస్తి దుర్భిక్షం, జపతో నాస్తి పాతకం' అన్నారు. జపంచేస్తే పాతకం నాశనం అవుతుందని నాశనం అయినట్లు కనిపిస్తున్నది. నూటికి 70 మంది వ్యవసాయం చేస్తే దానితోమాత్రం దుర్భిక్షం నాశనం కావడంలేదు. దానికి కారణం ఏమిటి? గవర్నమెంటా? డిపార్టుమెంటా? రైతులా? రైతుల ప్రతినిధులా? అది విచారణ చేయవలసి ఉన్నది. ఇతర దేశాలకంటె మన

దేశంలో per acre ఉత్పత్తి తక్కువనేది చాల సిగ్గుతో తల వంచుకోవలసి వస్తున్నది. మంత్రిగారు, డిపార్టుమెంటువారు, ప్రజా ప్రతినిధులు అందరికి తలవంపులు కలిగించె సమస్య. అమెరికన్‌లు ఎకరానికి ఒక టన్ను పంట పండిస్తున్నారంటే మనం నాలుగు ఎకరాలకు ఒక టన్ను మాత్రం పండిస్తున్నాము. మన భూమి మంచిది, సారవంతమైనది కూడాను. దేశానికి లక్ష్మి బంగారం కాదు. సారవంతమైన భూమే మన లక్ష్మి. సారవంతమైన భూమి కావాలంటే వేయి సంవత్సరాల లోపల సారవంతమైన భూమి తయారవుతుంది. మంచిగా వాడకపోతే 50 సంవత్సరాలలోపల భూసారం నష్టం అయిపోయి రాయలసీమ, తెలంగాణా భూముల మాదిరిగా సారహీన మవుతాయి. భూసార సంరక్షణకు కృషి జరుగుచున్నది. అతి స్వల్పమైన కృషి, ఎక్కువ కష్టించి అధికారులతో సహకరించి భూసారాన్ని రక్షించితే దేశంలో నిజమైన లక్ష్మి తాండవిస్తుంది. విత్తనాల క్షేత్రాలవల్ల నష్టాలు వస్తున్నాయంటారు. అవి కేవలం అనుభవం లేని మాటలు. చెరకు విత్తనానికి ఎకరానికి రెండు వేల రూపాయలు ఖర్చు పెడతాను. ఫ్యాక్టరి సప్లయి చెరుకు ఎకరానికి రూ. 1000 మాత్రమే ఖర్చుచేస్తాము. మనవ్యవసాయ director గారు ఎక్కువ ఖర్చుతో కూడిన విత్తనములు తయారు చేస్తే నాకు అభ్యంతరం ఉండదు. This is the best seed; this is the tested seed; this can be compared with any seed in the world; అని అన్నచో నేను వారిని అభినందించగలను. విత్తనం చెడిపోతే చెట్టు మంచిగ రాదు. విత్తనం గురించి మంచి శ్రద్ధతీసుకోవాలి. పాతకాలంలో ఎరువులు black market అవుతున్నాయని ఉపన్యాసంలు జరిగేవి, ఇప్పుడు ఎరువులు పుష్కలంగా ఉన్నాయి. కరీంనగరంలో వేయి టన్నుల రసాయనిక ఎరువులు కావలెనని కోరగా, ఒకవారం రోజులలో సప్లయి చేసినారు, ఈ సంవత్సరం నాలుగు లక్షల టన్నుల ఎరువు సప్లయి అయినాది. మనకు కావలసిన ఎరువులు 8 లక్షల టన్నులు, మన పల్లంభూమి 80 లక్షల ఎకరాలు ఉంది. పది ఎకరాలకు ఒక టన్ను చొప్పున రసాయనిక ఎరువులు కావాలి. సగము భూమికి ఎరువు వేస్తున్నాం, సగం భూమికి ఎరువు వేయడం లేదు అని నిర్ధారణ అయినది. No body should go without food; అని కోరితే no land should go without manure అని మనం అర్థం చేసుకోవాలి. ప్రణాళిక ముఖ్య లక్ష్యం ప్రతి నీరుపారిన భూమికి ఎరువులు సరఫరా చేయగలిగితే అప్పుడు ఎకరానికి ఒక టన్ను చొప్పున ఆంధ్రప్రదేశ్‌లో 2 కోట్ల 20 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయగలుగుతాము. It will be about one-fourth of India's total food production. పైన పేర్కొన్న విధగముగా ఉత్పత్తి పెంచే కార్యక్రమం ఆరంభం చేయాలి. రైతులు ఎరువులు వాడడం లేదంటే వాని ప్రాముఖ్యం వారికి తెలువక కాదు. కరీంనగర్‌లో ఒక మూలగ్రామంలో hybrid maize పైరు చాల బాగుగా ఉండగా చూచి ఆ రైతును పలకరించేగా అతడు ఈ పైరుకు Ammonium Sulphate మరియు super phosphate వాడినానుఅన్నాడు

రైతు "అమ్మోనియా వేసిన తరువాత సూపర్ ఫాస్ఫేటు ఎందుకు" అని అడిగాను. "సూపర్ ఫాస్ఫేటు వేస్తె విత్తులు దొడ్డుగా అవుతాయి, నీకు తెలియదా" అన్నాడు రైతు. ఇంత మార్పు రైతులలో వచ్చినది. ఇది శుభసూచకం. ఎరువులు గోదాంల నిండా ఉన్నాయి, రైతులలో ఎరువులు కొనే స్థితి లేకుండా పోయినాది. ప్రభుత్వం యిచ్చే అప్పులు అతి స్వల్పం. వ్యవహారము చేయువారికి సొత్తుపైన నూటికి 70 రూ.ల అప్పు యిస్తారు, అదేవిధముగా పదివేల రూపాయలు ఉత్పత్తిచేసే రైతుకి కనీసం 5 వేల రూపాయలు బ్యాంకునుంచి అప్పు యిస్తె అనుకున్న మేరకు పంట అభివద్ధి కాగలదు. మన ముఖ్యమంత్రిగారు S. K. Patil గారితో ఎకరానికి రెండు సంచులు అదనంగా పండిస్తామని చెప్పారు. కొద్దిపాటి సర్దుబాటుతో ఎకరానికి 10 సంచులు అధికంగా ఉత్పత్తి చేయవచ్చును, నిజామాబాదులో ఈ సంవత్సరం పంట అభివృద్ధి 150% ఇది గర్వించదగిన విషయం. దానికి కారణం ఏమంటే శ్రీ బలరామరెడ్డిగారు మే నెలలో నిజామాబాదు పర్యటనకు రాగా వారిని చక్కెర ఫాక్టరీనుంచి 8 లక్షల రూపాయలు బోనసు బాపతు యిప్పించుమని కోరితిమి. తొందరగా payment చేయించారు. చక్కెర ఫాక్టరీనుంచి ఇంకా 16 లక్షలు బోనసు రావలసి ఉంది. దయచేసి తొందరగ యిప్పించే ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్‌కు కావలసిన ధాన్యం పండిస్తామని హామీ యిస్తున్నాను.

(*Mr. Speaker in the Chair*)

ఇంతవరకు ఆహార ధాన్యాల ధరలు నిర్ణయం కాలేదు. గుమాస్తాకు ఎంత జీతమో తెలుసును, కూలివానికెంత జీతమో తెలుసును, శాసన సభ్యునికి 150 రూపాయలని మంత్రిగారికి వేయిరూపాయలని తెలుసును. రైతుకి ఎంత ఆదాయం రానున్నదో తెలియదు, చెరకు పెట్టకముందే ధర నిర్ణయించినట్లు, తక్కిన పంటలకు ధర నిర్ణయిస్తే అధికాహారోత్పత్తి జరుగుతుంది. కోళ్ళు, కోడిగ్రుడ్లు విలాస వస్తువులు అన్నారు. ప్రతి దినం తినేవే. ఇంగ్లండులో దినానికి ఒకరు ఒక కోడిగ్రుడ్లు చొప్పున 5 కోట్ల కోడిగ్రుడ్లు వాడుతారు. ఒక గ్రుడ్డు తక్కువయితే పిల్లవానికి ఒక గ్రుడ్లు తగ్గుతుంది. హిమాలయాల్లో 16 వేల అడుగుల ఎత్తున యుద్ధం చేయాలంటే వప్పుతిని చేయగలుగుతామా? కోళ్లు కావాలి, గ్రుడ్లుకావాలి. కూరగాయల ఉత్పత్తి అధికం కావాలి. మనకు మనిషికి రోజుకు 4 అవున్సుల ఆకుకూరలు, 3 అవున్సుల గడ్డలు, 4 అవున్సుల యితర కూరలు కావాలని లెక్కలున్నాయి. మనకు పదికోట్ల టన్నుల కాయకూరలు కావాలి. దానికి గాను ఒకకోటి డెబ్బది లక్షల టన్నులు ఉత్పత్తి అవుతూఉంటే ప్రతి ఒక్కనికి 1.5 ounces మాత్రమే లభ్యమవుతాయి. అడవుల గురించి చెప్పదలచుకొన్నాను. అడవులు ధ్వంసం అయిపోతున్నవి. ఈ సంవత్సరం 70లక్షల ఆదాయం తక్కువ వచ్చింది. దానికి కారణం యిప్పటి ప్రభుత్వం కాదు. ఇప్పటి Chief Conservator కాదు. It is a very bad legacy. అడవులను రక్షించాలి, Abolition of

Civil Suplies Department. ఈ department తో ఏమీ లాభంలేదు. బాకీలను write off చేసి ఏదేని ఉత్పత్తి కార్యక్రమాలలో నిమగ్నులం కావాలి. దేశం బాగుపడుతుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ వి. శ్రీరామమూర్తి (విజయనగరం) : ఈ రోజు మంత్రిగారు మాట్లాడుతూ అ ప్రసంగంలో ముందుగా చెప్పిన ఆశయం చాల చక్కనిది, ఉదారమైనది, ఉన్నత మైనది, ప్రశంసనీయ మైనది. అది ఎంతవరకు సాధించుకోగలం. Achievements ఏమిటని ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవలసిన అవసరముంది ఈరకంగా ఆలోచించే టప్పుడు మనం కొంతవరకు అవసరమైతే జరిగిన అభివృద్ధిని పునః పరిశీలన చేస్తే తప్ప, జోరుగా ముందుకుపోవడం కష్టం. అందుచేత కొన్ని వివరాలు తమముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాను.

మొదటిప్రణాళికా కాలములో అధికముగా పంట పండించాలని కోరుతున్నాము. రెండు రెట్లు కావాలని నిర్ణయము తీసుకొన్నాము. దీనికి 2 మార్గాలున్నవి. సాగులో ఉన్న భూమియొక్క విస్తీర్ణాన్ని పెంచడము జరగాలి. మొదటి ప్రణాళికా కాలములో సుమారు 41 లక్షలు ఎకరాలు అదనముగా total cropped area గా వస్తే రెండవ ప్రణాళికా కాలములో 29 లక్షల ఎకరాలు మాత్రమే total cultivate area గా రావడం తటస్థించినది, రెండవ ప్రణాళికకు వచ్చేటప్పటికి అనుకొన్న ఫలితాన్ని సాధించలేకపోయారు. Tempo of progress తగ్గిపోయినదని చెప్పకో వలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. Productivity పెరిగినదని ఉత్సాహముగా చెప్పుకోవడానికి పరిస్థితులున్నవి. దానికోసముచేసే పరిశ్రమ, కృషి చాల తీవ్రముగా ఉన్నది అని చెప్పడములో ఏమీ సందేహము లేదు. దీనికోసము ఉద్యోగస్తులు,ప్రజా ప్రతినిధులు, మంత్రివర్గము చాల తీవ్రముగా కృషి చేసినమాట నిజము. కొన్ని సందర్భాలలో బాగా పెరిగినవి. ఉదాహరణకు rice, జవార్, బాజరా, రాగి, ఇవి చాలవరకు పెరిగినమాట నిజము. కాని చాల తగ్గిపోయినవి ఉన్నది. ఆ అంకెలు మనవి చేస్తాను. బెంగాలు గ్రాము్ప చూసుకొంటే 1958-59 లో 281 పౌనులుంటే 1959-60 లో 233 పౌనులకి తగ్గిపోయినది. అదేరకము maize తీసుకొంటే 1955-56 లో 536 పౌనులుంటే 1959-60 లో 482 పౌనులకు తగ్గిపోయినది. రెడ్ గ్రామ్ 143 నుంచి 222 పౌనులకి తగ్గినది. బ్లాక్ గ్రామ్ 216 నుంచి 204 కి తగ్గినది. టొబాకో 744 నుంచి 691 కి తగ్గినది. wheat 246 నుంచి 195 కి తగ్గినది. దీనికి కారణమేమిటని విమర్శ చేయాలి. కొంతవరకు పరిశీలన చేయాలి, చేయకపోతే ప్రయోజనము లేదు. పునః పరిశీలన చేసినపుడే మరింత progress సాధించగలుగుతాము అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము అందచేసిన లెక్కల ప్రకారము చూస్తే food production సంవత్సరము సంవత్సరానికి తగ్గుతూ ఉన్నది. 1958-59 లో 66.47 లక్షల టన్నులు

ఉత్పత్తి అయినది. 1959–60 లో 66.58 లక్షల టన్నులు ఉత్పత్తి అయినది. కాస్త పెరిగినది. 1960–61 లో 63.30 లక్షల టన్నులు కొంచెము తగ్గినది. 1961–62 లో 60.34 లక్షల టన్నులు మాత్రమే. 1962–63 లో 62.63 టన్నులు ఈ రకముగా ప్రతి సంవత్సరము పండుతున్న పంట తగ్గిపోతున్నది అని నా వద్దవున్న అంకెలనుబట్టి తెలుస్తున్నది. ఇది విపరీతమైన పరిస్థితి. Productivity పెరిగినదని అనుకొంటున్నాము. సాగులోఉన్న భూమి విస్తీర్ణము పెరిగినదని అనుకొంటున్నాము. దీనికి కారణమేమిటో తెలియని పరిస్థితి ఏర్పడితే ముందుకు పోవడానికి అవరోధము ఏర్పడుతుంది. కాబట్టి దానిని గురించి పరిశీలించవలసిన అవసరము ఉన్నదని మనవి చేస్తున్నాను. 1958–59 లో 164.07 పాయింట్లు index ఉంది. 1959–60 లో 161.03 ఉంది. 1960–61 లో 160.02 ఉంది. 1961–62 లో 156.04 ఉంది. 1958–59లో index unmber 164.07 వుంటే 1960–61లో 156.94 వుంది. ఈ రకముగా తగ్గుతున్నట్లు తెలుస్తున్నది. Oil seeds తీసుకొంటే 104.06 నుంచి 50.02కి తగ్గినది. Fibres తీసుకొంటే 104.06 నుంచి 50.02 కి తగ్గినది. Miscellaneous Commodities చూసుకొంటే 126.9 పాయింట్సు నుంచి 122.05కి తగ్గినది. ఈ రకముగా Productivity index తగ్గుతూ వున్నదని మనవి చేస్తున్నాను. Non-food-Production మరీ ఘోరముగా వుంది. వేరుసెనగ 1955–56లో 10.70 లక్షల టన్నులు వుంటే 1960–61లో 4.83 లక్షల టన్నులకు తగ్గినది. జింజిలీ 0.52 నుంచి 0.35కి తగ్గినది. Castor 0.62 నుంచి 0.38కి తగ్గినది. టొబాకో 1.31 నుంచి 1.16కి తగ్గినది. చిల్లీస్ 1.15 నుంచి 0.83 Production of non-food crops చాల తగ్గిపోయినట్లు కన్పిస్తున్నది. కాబట్టి వీటిని పరిశీలన చేసేదానికి ఒక పథకము వేసుకోవాలని మనవి చేస్తున్నాను. 26.77 లక్షల టన్నుల food productionని మూడవ ప్రణాళికలో అదనముగా సాధించాలని అనుకొన్నాము. 1961–62 లోను, 62–63 లోను సాధించిన productionను చూసుకొన్నప్పుడు మిగిలిన 4 సంవత్సరాలలో మిగిలిన target సాధించుకో గలుగుతామా అని అనిపిస్తున్నది. 1961–62లో 4 లక్షల టన్నులు మాత్రమే అదనముగా సాధించినట్లు తెలుస్తున్నది. 1962–63:లో 2.38 లక్షల టన్నులు సాధించడము జరిగితే వచ్చే 4 సంవత్సరాలలో 20 లక్షల టన్నులు produce చేయవలసి వుంటుంది. అది చాల కష్టమైన పరిస్థితిగా కన్పిస్తున్నది. ఇక మనము చేసిన ఖర్చు చూసుకోవాలి [ఖర్చుకూడ క్రమేణా తగ్గుతూ వున్నది. 1961–62లో 16.39 కోట్లు వుంటే 1962–63లో 13.47 కోట్లకు తగ్గినది. 1963–64లో 13.03కి తగ్గినది. ఈ రకముగా ఖర్చు తగ్గుతున్నపుడు అనుకొన్న ఫలితాలు సాధించలేక పోతున్నాము అనే భయము కలుగుతున్నది. ఈ రెండింటికి మధ్య సామ్యాన్ని ఎట్లా నిలబెట్టుకో గలుగుతాము అని ఆలోచన చేసుకోవాలి. రెండవ ప్రణాళిక కాలములో

కూడ తగ్గినది. ఇది ఏ ఫలితాలకు దారితీసినది మనవి చేయదలచుకొన్నాను. రెండవ ప్రణాళిక కాలములో Agricultural Production క్రింద Original Provision 200.74 లక్షలు Revised estimates 95.09 లక్షలు ఆఖరికి చేసిన ఖర్చు 91 లక్షలు మాత్రమే. Original Provision లోని సగముకన్న తగ్గినది. Soil Conservationకి Original Provision 44.63 లక్షలు Revised Provision 26.81. చాల తగ్గించడము జరిగినది. అదికూడ ఖర్చు చేయలేక రు. 22.69 లక్షలు ఖర్చు చేసుకొన్నాము. Fisheries చూసుకొన్నపుడు Original Provision రు. 35.50 Revised Provision రు. 18.81 లక్షలు చాల తగ్గింది. 13.09 ఖర్చు చేయగలిగాము. Original Provision లోని మూడవ వంతుకూడ ఖర్చుచేయలేని పరిస్థితి ఏర్పడినది. దీనివల్లకల్గిన దుష్ఫలితాలు ఆలోచన చేసుకోవాలి. అమలు చేయాలనుకొన్న స్కీములను అమలు చేయలేక పోయినారు. Agriculture Programmes చూస్తే 81 schemesని drop చేసుకొన్నాము. 220.84 లక్షలు ఖర్చుచేయడం మానివేశాము. 41 Agricultural Production schemesను drop చేసుకొన్నాము. దానివల్ల 89.59 లక్షలు ఖర్చు చేయలేదు. Milk Supply schemes తీసుకొంటే మొత్తము 7 schemesకి 3 drop చేసుకొనడము జరిగినది. దాని ఖర్చు రు. 80.15 లక్షలు ఈ రకముగా తగ్గించుకొన్నపుడు రు. 13.04 లక్షలు ఒక పద్దుక్రింద రు. 19.37 లక్షలు ఇంకొక పద్దుక్రింద మొత్తము రు. 32 లక్షలు ఖర్చు చేశాము. Soil Conservationకి Original Provision రు. 113 లక్షలు Revised Provision రు: 76 లక్షలు ఖర్చు చేసినది 63 లక్షలు మాత్రమే. కాంటూర్ బండింగ్ విషయములో 32,000 ఎకరాలకు వర్తిస్తుంది అని అనుకొంటే 22,000 ఎకరాలవరకు చేరుకోగలిగాము. రెండవ ప్రణాళికలో 440 seed farmsకి 380 మాత్రమే కట్టించడము జరిగింది. Supply of tractors 370 అయితే 192కి మాత్రమే apply చేయడము జరిగింది. 148 shortfall వుంది. Power sprays చూసుకొన్నపుడు 340కి 110 మాత్రమే చేయగలిగాము. ఫెర్టిలైజర్సు రు. 16.10 లక్షల టన్నులు supply చేద్దాము అని అనుకొంటే 14.84 లక్షల టన్నులు మాత్రమే supply చేయగలిగాము. ప్రశ్నోత్తరాల సమయములో ఈ రు. 13.47 లక్షల నుంచి 13.03 లక్షలకు ఎందుకు తగ్గించారు అని కారణము అడిగాము. కొన్ని స్కీములు ముందు అనుకొన్నవి తయారు కాలేదు కాబట్టి drop చేసుకోవలసి వచ్చినదని చెప్పారు. వ్యవసాయ అభివృద్ధికి మరియు researchకి 1960–61లో రు. 62.09 లక్షలు ఖర్చుచేస్తే 1963–64లో 16.74 లక్షలకు తగ్గించుకొనడము జరిగినది. రైతులకు ఋణ సౌకర్యాలు కల్పిస్తాము అని నిర్ణయము తీసుకొన్నాము. గత సంవత్సరము 6.97 కోట్లు ఋణముగా ఇద్దాము అని అనుకొంటే ఇప్పుడు 6.07 కోట్లు ఇవ్వడానికి

సిద్ధపడుతున్నాము. మైనరు ఇర్రిగేషన్‌కి గత సంవత్సరము రు. 4.07 కోట్లు ఇస్తే ఇప్పుడు 4.17 కోట్లు ఇస్తున్నాము. అందువల్ల రైతులకు అందచేయ వలసిన సౌకర్యాలు అప్పులు తగ్గినవి. మైనరు ఇర్రిగేషన్‌కి సంబంధించి ఏ మాత్రము తగ్గించ డానికి వీలులేని పద్ధతిలో ముందుకు పోవాలని, అభివృద్ధి సాధించాలని కోరు తున్నాను.

ఈ రకంగా చూసుకొనప్పుడు ఇంకా రెండు ముఖ్యమైన అంశాలగురించి మనవి చేస్తాను. ధరవరల విషయంలోకూడా మనం శ్రద్ధతీసుకొని పరిశీలించవలసి వుంది. ఆ రకంగా చూసుకొంటే ధరవరలు చాలావరకు పెరుగుతున్నాయి. రైతుకు నష్టం, మధ్యతరగతి ప్రజలకు లాభంగా లేదు. లాభం ఎవరికో మనం ఊహించుకోవటం సులువే. స్టేట్ యాన్యువల్ ఏవరేజ్ ప్రైస్ చూసుకొంటే రెండవ ప్రణాళికా పిరియడ్‌లో ప్యాడి ఫస్ట్‌సార్ట్ 1955—56వ సంవత్సరంలో 10.14 వుంటే 1960–61లో 15.38 అయింది. అంటే 51.6 పర్సెంటు పెరిగింది. సెకండ్ సార్ట్ 67.2 పర్సెంటు పెరిగింది. జవ్వార్ 65.7 పర్సెంటు పెరిగింది. రాగి 94.8 పర్సెంటు పెరిగింది. బజ్రా 69.7 పర్సెంటు పెరిగింది. రెడ్ గ్రామ్ 53.1 పర్సెంటు పెరిగింది. గ్రౌండ్‌నట్ 94.7 పర్సెంటు పెరిగింది. జంజలి 85.7 పర్సెంటు పెరిగింది. కాటన్ 100.3 పర్సెంటు పెరిగింది. హోల్ సేల్ ప్రైస్ ఇండస్ట్రి ఈ రకంగా విపరీతంగా పెరుగుతున్నదని ఈ అంకెలవల్ల స్పష్టం అవుతున్నది. కన్స్యూమర్ ప్రైస్ ఇండస్ట్రి తీసుకొంటే అదికూడా అదే చరిత్రను చెప్పటం జరుగుతున్నది. హైదరా బాదులో 1955-56వ సంవత్సరంలో 53 వుంటే 61-62లో 212 అయింది. నిజామాబాదులో 1955-56లో 160 వుంటే 1961-62కు 233 అయింది. వరంగల్లులో 1955-56లో 160 వుంటే 1961-62లో 231 అయింది. వైజాగ్‌లో 1955-56లో 338 వుంటే 1961-62కు 468 అయింది. ఏలూరులో 401 నుండి 548కి పెరిగింది. ఈ రకంగా రూరల్ ప్రైస్ ఇండెక్స్ తీసుకొన్నా జనవరి 1962లో 687 వుంటే జనవరి 1963కి 706 అయింది. అడివరంలో 582 నుండి 610కి పెరిగింది. ఆల్మూరులో 493 నుండి 523కు పెరిగింది. మాధవరంలో 564 నుండి 650 పెరిగింది. మూడు రంగాలలో మూడు రకాలుగా చూసుకొన్నప్పటికీ చాలా విపరీతంగా పెరుగుతున్న పరిస్థితి మనకు కనిపిస్తుంది. దీనివల్ల రైతుకు గిట్టుబాటు ధరలులేవని ఒకప్రక్క బాధపడుతుంటే రెండో ప్రక్క ధరలు పెరుగు తున్నాయనే భయం కలుగుతున్నప్పుడు, ఈ మధ్యవున్న ప్రధాన కారణాలను పరిశీలించి ఆ లోటును తీర్చటానికి కావలసిన కృషి చేయవలసిన అవసరముంది. ముందు మాట్లాడిన మిత్రులు చెప్పినట్లు రైతు తాను అమ్మకంచేస్తున్న రోజుల్లో ధరల స్థాయి తగ్గి రైతు చేయిదాటిన తరువాత అది పెద్దపెద్ద పెట్టుబడి దారులవద్ద, మిల్లు యజమా నులవద్ద నిల్వవున్న తరువాత ధరలు పెరుగుతున్నవి. వచ్చేలాభం వాళ్ళేతింటున్నారు,

మధ్యవున్న మనిషికి, రైతుకు లాభంలేదు. ఈ రకమైన పరిస్థితి లేనిస్థితి కలిగించాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మినిమమ్ గ్యారెంటి ప్రైసెస్ వారికి ఇవ్వడం. ధరలు విపరీతంగా పెరగకుండా అదుపులో పెట్టే చర్యలను మరికొంచెం పెంచి కట్టుదిట్టంగా వుండాలని నేను వారిని కోరుతున్నాను. క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి ముందు మాట్లాడిన మిత్రులు చెప్పారు. దాని గురించి మంత్రిగారు మాట్లాడుతూ దానిగురించి శ్రద్ధ తీసుకొంటామనే విశ్వాసం మా కందరకూ కల్గించటం జరిగింది. కాని అంత కంటే వివరంగా దీనిలో ఏమీ చెప్పలేదు. పని జరిగిన తరువాత చెపుతామని అనుకొన్నారేమో ననుకొంటున్నాను. ఏమైనప్పటికీ దాని వివరాలు అందచేస్తే బాగుంటుందని, అది అవసరమని విజ్ఞప్తిచేస్తున్నాను.

అదే విధంగా ఎగ్రికల్చర్ యూనివర్శిటీ చాలా ముఖ్యమైన విషయం. దాని గురించి చాల పట్టుదలతో, దీక్షతో, తమకుగల ఉత్సాహంలో మంత్రిగారు దానిని సాధిస్తారనే విశ్వాసం అందరికీ కల్గింది. ఆ రకంగా చట్టంచేయటానికి కావలసిన ప్రయత్నం చేయటం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ అది మూలపడుతుందనే భయం కలగటం, దానిగురించి మంత్రిగారు ఒక ప్రకటన చేయటంజరిగింది. ఎందుకు మూల పడుతుందో, మూల పడకుండా ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకొంటున్నదో లేదో ఏ చర్యలు తీసుకొంటున్నదో మంత్రిగారు తెల్పితే బాగుంటుంది. సుమారు 6 సంవత్సరాలనుండి ఆంధ్ర ప్రజలు దీనికోసం ఎదురు చూస్తున్నారు. దీనిగురించి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిగురించి అన్ని రాష్ట్రాలకంటే మనం ముందుకు తీసుకువెళ్ళటం జరిగింది. ఇటువంటి యూనివర్శిటీలను పెట్టటానికి కేంద్రం నిర్ణయించుకొన్నదని, ప్రతి ఒక్కదానికి ఒక కోటి రూపాయలు కేటాయించినట్లు, ఆ మొత్తం కేంద్రందగ్గర వున్నట్లు ఎస్. కె. పాటిల్ గారు ఒక ప్రకటన చేయటం జరిగింది. అందువల్ల దానికి కావలసిన పథకం మనం పూర్తిచేసుకొన్న తరువాత అమలు చేయటానికి కావలసిన అవకాశం కేంద్రం ఇవ్వకపోతే మనం యింకా హెచ్చు పట్టుదలతో ప్రయత్నంచేసి దానిని సాధించగల శక్తి మంత్రిగారికి లభించాలని అనుకొంటున్నాను. తప్పకుండా అది ఫలవంతం అవుతుందని నా ఆశ. ఇంతేకాదు, చెప్పవలసిన విషయం ఇంకొటి వుంది. ఫెర్టిలైజర్స్‌గురించి మొన్న పత్రికలలో పడిన ప్రకటనలుచూస్తే రాష్ట్రానికి ఇచ్చిన కోటా చాలావరకు తగ్గిపోయింది. ఇనుము కాని, సెమెంటు కాని, ఎంతవరకు కట్ చేస్తారో మనకు తెలియకుండా వుంది. ఎంతవరకు కట్ అయినదో కూడా మంత్రిగారు మాకు అందజేయలేదు. మంత్రిగారు దానిని తీవ్రంగా పరిశీలించాలని కోరుతున్నాను. ఇంతవరకు జరిగిన చరిత్రచూస్తే మన అవసరాలకు వారు ఇచ్చిన సప్లయికి మధ్య ఏ రకమైన పొందికా సంబంధమూలేని పరిస్థితి వుంది. దేశం మొత్తంమీద కన్స్యూమ్ అయ్యే సల్ఫేటులో 1960-61 సంవత్సరంలో మన డిమాండు 3,23,000 టన్నులు అయినప్పుడు వారు మనకు ఎలాట్ చేసింది 2,26,000

టన్నులు మాత్రమే. ఆ ఎలాట్ చేసిందికూడా రాలేదు. లక్షా అరవైఎనిమిది వేల టన్నులు మాత్రమే వచ్చింది. అదే విధంగా 1962-63లో 4 లక్షల టన్నులు అడిగాము. ఎంతవరకు వచ్చిందో ఆ అంకెలు నావద్ద లేవు. ఇనుము, స్టీల్ పద్ధతి కూడా అదే విధంగా వుంది. 1960-61 లో 20654 టన్నులు కావాలనుకొంటే 2,003 టన్నులు వచ్చినట్లుంది. మనకువున్న అవసరాలను నూటికి అయిదు వంతులు మించి వారు తీరుస్తున్నట్లు కనిపించటంలేదు. కాబట్టి ఇది చాలా తీవ్రమైన, ఆందోళనకరమైన పరిస్థితి కాబట్టి దీనిగురించి ప్రజలకు, శాసనసభ్యులకు తెలియజేయటమేగాక కొంచెం తీవ్రంగా కృషిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక విశాఖపట్టణం డైరిఫారమ్ గురించి ఒకటి రెండు విషయాలు మనవి చేస్తాను. అది చాల అవసరమైనది, విచిత్రమైనది. అక్కడఉన్న పశువులసంఖ్య పెరిగింది. పాలివ్వని పశువుల సంఖ్య తగ్గిపోయింది. కాని టోటల్ మిల్క్ ఈల్డ్ మాత్రం పెరగలేదు. సరికదా ఇదివరకంటె తగ్గింది. పశువుల సంఖ్య పెరిగి, పాలివ్వని వయస్సుదాటిన పశువుల సంఖ్య తగ్గినప్పుడు ఈల్డ్ పెరగకుండా ఎందుకు ఉంటుందో నాకు అర్థం కావడం లేదు. 12.51 ఎల్. బి. నుండి 10.49 ఎల్. బి. (పౌ) లకు తగ్గింది. ఫాడర్ ప్రొడక్షన్ పెడుతున్నాము. భూమి విస్తీర్ణము పెరిగింది. వాటికోసం చేసిన ప్రయత్నం పెరిగింది కాని యాక్ట్యువల్ ఫాడర్ మాత్రం తక్కువగా ఉంది. 3.72 లక్షల నుండి 3.12 లక్షలకు తగ్గింది. ఒక ప్రక్క పశువుల సంఖ్య, భూవిస్తీర్ణము పెరిగితే అదేవిధముగా కృషి పెరిగినా ఈల్డ్ మాత్రం తక్కువ కావటానికి కారణం ఏమిటో పరిశీలించాలని కోరుతున్నాను. ఆఖరుకు ఒక విషయం చెప్పి సెలవు తీసుకొంటాను. సివిల్ సప్లయిస్ డిపార్ట్ మెంట్ గురించి పూర్వపు హైదరాబాదు ప్రభుత్వము స్టేట్ స్కీమ్స్ ఫర్ గవర్న మెంట్ ట్రేడింగ్ (state schemes for Government trading) అని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సందర్భంలో 7 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం సంభవించింది. దానిని పూర్తి చేయటానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మొన్న ఎక్కౌంటెంట్ జనరల్ ఇచ్చిన రిపోర్టులో ఆ విషయాలు స్పష్టంగా వున్నాయి. దానికి సంబంధించి 112 కేసులు ఉన్నాయి. ఎక్కౌంట్ ఆఫ్ మిల్లర్స్ ఎట్ టు బి ఫైనలైజ్డ్ (account of millers yet to be finalised) అన్నారు. ఆనాటి నుండి ఈనాటివరకు ఫైనలైజ్ కాలేదంటే అది సరియైన విధానం కాదు. దానిలో 27.8 లక్షల రూపాయల కాస్ట్ మొత్తం ఇన్‌వాల్వ్ అయివుంది. దానిలో 42 క్లయిమ్స్ డిపార్టుమెంటు (హావ్ టు బి డిటర్‌మిన్డ్) have to be determined అన్నారు. 47 కేసెస్ ఎక్కౌంట్స్ ఆఫ్ అన్‌డర్ వెరిఫికేషన్ accounts of under verification అన్నారు. దాని తాలూకూ ఖరీదు 12 లక్షల 23 వేలు. 83 కేసులకు స్టె ఆర్డర్స్ ఇచ్చారు. మొత్తం వసూలు చేయాలని నిర్ణయించి కూడా స్టె ఆర్డర్ ఇచ్చారు. దానిలో 13 లక్షల 19 వేలు ఇన్వాల్వ్ అయివుంది. ఏనాటినుండో ప్రైవేట్ ఓనర్స్ నుండి

మిల్ ఓనర్స్‌నుండి రావలసిఉన్న బకాయిల విషయంలో తప్పక మంత్రిగారు ప్రయత్నం చేస్తారనే నమ్మకముతో నేను ఈ విషయాలను ఇక్కడ ప్లేస్ చేయడం జరుగుతున్నది. ఇప్పుడు నేను చెప్పిన మాటలు జరుగుతున్న కృషిని, నాకు ఉన్న సంతృప్తిని తగ్గించి చెప్పటం కాదు. జరుగుతున్న కృషి విశాలమైనది. చాలా తీవ్రమైనది, పొగడదగినదని నాకు తెలుసు. కేవలం హెచ్చుగా మరికొంత తీవ్రంగా పని చేయటానికి వీలైన పరిస్థితి ఉంటుందని కొన్ని సూచనలు చేశాను ఇంతవరకు జరుగుతున్న కృషికి నా తాలూకూ ధన్యవాదాలు చెబుతున్నాను. మంత్రిగారికిఉన్న పట్టుదలతో, దీక్షతో ఈ కార్యక్రమా లను ద్విగుణీకృతంగా చేసి మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి మనం సాధించవలసిన ప్రొడక్షన్‌ను సాధిస్తామన్న విశ్వాసాన్ని,నమ్మకాన్ని ప్రకటిస్తూ సెలవుతీసుకొంటున్నాను. నమస్కారం.

శ్రీ సి. కోటేశ్వరరావు (పెదకాకాని) : అధ్యక్షా ! చాలామంది గౌరవ సభ్యులు ఈ వ్యవసాయ పద్దుమీద మరియు ఫిషరీసు, అటవీ, పశుసంపద వగైరాల మీద చాలా అమూల్యమైన సలహాలు యిచ్చారు. మంత్రిగారి ప్రసంగాన్ని పైపైన పరిశీలించినచో వారు యిచ్చిన శీర్షికలు, వివరణలు ఎంతో చక్కగానూ, ఆంధ్ర దేశాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేస్తారా అని అనిపిస్తోంది. కాని ఒక్కొక్క విషయాన్ని వివరాలలోకి వెళ్ళి లోతుపాతులను పరిశీలిస్తే అ పైపైన కనిపించే తళుకులూ, బెళుకులూ అదృశ్యమైపోవడమేగాక చాలా అన్యాయంగానూ అనర్థంగానూ కూడా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ దరి నుంచి ఆ దరి వరకూ చదువుకుంటూ పోతే మంత్రాలు వల్లించినట్లుగా చాలా చక్కగా వుంటుంది. కొంత వెనుదిరిగి చూస్తే ఆ మంత్రాలు మరచిపోతాను గాని తుంపర్లు మాత్రం కనపడతాయి. ఆ విధంగా వ్యవసాయ పద్దుగాని ఇతర పద్దులుగాని వివరాలను పరిశీలించిచే వాటికి కేటాయించిన మొత్తాలను చూస్తే అవి చాలా అన్యాయంగా వున్నాయని అభిప్రాయపడవలసి వస్తుంది. గౌరవ సభ్యులు లుకలాపు లక్ష్మణదాసుగారూ, వాటిం శ్రీరామమూర్తిగారూ చెప్పినట్లు అసలు ఈ వ్యవసాయ శాఖ మన గ్రామీణ ఆర్థిక జీవితాన్ని స్పష్టంగా అర్థం చేసు చేసుకున్నట్లు లేదు. గ్రామీణ ఆర్థిక జీవితాన్ని చక్కదిద్దటానికి మార్పు తీసుకరావడానికి సంఘంలో వస్తున్న పరిణామాలను గ్రాహ్యము చేసుకుంటున్నదా లేదా అనే అనుమానం ఎవరికైనా కలుగుతుంది. కారణం గతం నుంచి వస్తున్న ఒక రోకటి పాట లాగా ఉన్నదే తప్ప నూతనంగా వస్తున్న వ్యవసాయ, ఆర్థిక మార్పులను గమనించి ఒక కార్యక్రమాన్ని సిద్ధపరుస్తున్నట్లు కనిపించదు. భారత దేశం వ్యవసాయిక దేశము అన్నారు. అందులో ఆంధ్ర దేశము ధాన్యాగారమని అంటున్నారు. నిజమే ఈ ధాన్యాగారమైన ఆంధ్ర దేశంలో 6 కోట్ల 30 లక్షల విస్తీర్ణం ఉన్నది. ఇందులో సాగుకు ఉపయోగించు భూమి 4 కోట్ల 40 లక్షల ఎకరాలు, అందులో సాగవుతున్న భూమి 2 కోట్ల 80 లక్షల ఎకరాలు. అందులోనూ నీటి వసతులు కలిగి సాగవుతున్న

భూమి 70 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నది. ఇందులో ఉత్పత్తి అవుతున్న ఫలసాయం లెక్కల గురించి మిత్రులు చెప్పారు కనుక నేను మరల ఆ వివరాలలోకి వెళ్ళదలచుకోలేదు. అయితే ఈనాడు దాని పరిస్థితులు ఏమిటి ? దేశంలో మనకు కావలసినంత నదీజల సంపద ఉన్నది. సారవంతమైన భూములు ఉన్నవి. మంచి పశు సంపద ఉన్నది. అధిక పంటలను పండించడానికి ఎప్పుడు అవకాశం యిస్తారా అని ఎదురు చూసే రైతాంగం ఉన్నది, ఈ విధంగా యిన్ని అవకాశాలు వుండి కూడా జరుగుతున్నది ఏమిటి ? ప్రస్తుతం నీటి వనర్లుగల 78 లక్షల ఎకరాలు పోగా యింకా దాదాపు 180 లక్షల ఎకరాలలో నీటి పారుదల సౌకర్యాలు కల్పిస్తే అదనపు పంటలు పండించడానికి వీలు ఉంటుంది. మనకు 150 మిలియన్ల ఎకరాల అడుగుల నీరు అందుబాటులో ఉన్నది. యిప్పుడు ఉన్న ఒప్పందాల ప్రకారం 50 మిలియన్ల ఎకరాల అడుగుల నీరు యితర రాష్ట్రాలకు యిచ్చినప్పటికీ మనకు యింకా 100 మిలియన్ల ఎకరాల అడుగుల నీరు వుంటుంది. ఈవేళ మనం కేవలం 30 మిలియన్ల ఎకరాల అడుగుల నీరును మాత్రమే వినియోగించుకొంటున్నాము. అనగా 70 మిలియన్ల ఎకరాల అడుగుల నీరును వృధా చేస్తున్నారు. మందానికి కారణం మనకు ప్రణాళికలు లేకనా ? లేక సిబ్బంది లేకనా ? అన్నీవుంటే ఎందుకు ఇలా వృధా చేస్తున్నాం. మనకు లక్ష్యం లేదా అంటే అలా అనుకోవడం పొరపాటు అవుతుంది. మనకు గొప్ప లక్ష్యాలు ఆశయాలు వున్నాయి. ఉత్పత్తి దృష్ట్యా ప్రత్యేకించి ఈ అవాంతర పరిస్థితులలో ఆ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యం వున్నది. ఆహార విషయంలో రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించిన తరువాత అధిక పంటలను స్థానిక అవసరాలు తీరిన తరువాత యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం మన ప్రధాన కర్తవ్యాలలో ఒకటి అన్నారు. అసలు మన మూల సిద్ధాంతాలు, ఆశయాల ప్రకారంగా అంగ బలాన్ని పూర్తిగా వినియోగించుకొంటూ క్రమేణా అందరికీ సమాన అవకాశాలు కల్పించుకుంటూ ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించుకుంటూ దేశంలో స్వయంసమృద్ధి, స్వయం ఉత్పాదక ఆర్థిక వ్యవస్థను నిర్మాణం చేసుకుంటూ పోవాలని మూడవ ప్రణాళిక ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలు చాలా బాగానే ఉన్నాయి. ఎంత గొప్ప లక్ష్యాలు పెట్టుకున్నప్పటికీ మనం వాటిని ఆచరణలో పెట్టలేక పోతున్నాం. ఇంత జలసంపద వుండి, భూమి వుండి జనం, సిబ్బంది వుండి మనం ఆ సంపదను వినియోగించుకోలేక పోతున్నాం. ఫలితం ఆంధ్ర ప్రదేశంలో కరువు కాటకాలు విలయతాండవం చేస్తున్నవి. వార్తా పత్రికలలో ఒక రోజు రాయలసీమలో కరువు రాకాసి విలయతాండవం చేస్తున్నదని ఆ మరుసటిరోజే కృష్ణా గోదావరి నదులు పొంగి పట్టణాలను, పశువులను మొత్తాన్ని ముంచేసిందని ప్రచురించబడుతుంది. ఈ రకమైన బాధలు ఎన్నాళ్ళు సహించాలి. ఇంత సంపద అవకాశాలు ఉండికూడా కరువు కాటకాలకు లోనుకావడం చాలా విచారంగా ఉన్నది. రెండవ ప్రణాళికను పూర్తిచేసి మూడవ ప్రణాళికలోని మూడవ సంవత్సరంలో ప్రవేశించినా మన పరిస్థితి ఎక్కడ వున్నావే అంటే గొంగళి

అంటే వేసినచోటే అన్నట్లు ఉన్నది పోనీ వ్యవసాయంలో ఏమైనా మార్పులను ప్రవేశపెట్టారా అంటే అదీ లేదు. ఇక్ష్వాకుల కాలంనాడు ఏ వ్యవసాయ పనిముట్లు నైతే ఉపయోగించారో ఈ నాటికీ ప్రజలు వాటినే ఉపయోగిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో చాలా అభివృద్ధికరమైన పనిముట్లను వాడుతున్నారు. పాత నాగలి స్థానే ట్రాక్టర్సు, ఆయిల్ యింజన్సు, విద్యుచ్ఛక్తి మొదలైన ఆధునిక యంత్రాలను వాడుతున్నారు. కాని మన ప్రభుత్వం రైతులకు సహకారాన్ని యివ్వడం లేదు. వ్యవసాయం నుండి ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదా అంటే సాలుకు 250 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని అమ్మకం చేయడం ద్వారా 20 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నదని జక్కరయ్యగారు యిచ్చిన లెక్కల వల్ల తెలుస్తున్నది. కాని మన రాష్ట్రంలో వున్న పరిస్థితులు ఏమిటి ? మన రాష్ట్రంలో 62 లక్షల టన్నుల ఆహార ధాన్యోత్పత్తి జరుగుతున్నది చిన్నవారు పెద్దవారు అనే విచక్షణ లేకుండా ఈ ధాన్యాన్ని రాష్ట్రంలోని ప్రజలకు పంచిపెడితే రోజుకు తలసరి మూడు గిద్దలే పడుతుంది. అనగా మనం రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యం మనకు 9 నెలల 12 రోజులకు మాత్రమే సరిపోతుంది. మిగతా రెండు నెలల 18 రోజులు పస్తులతో పండించవలసి వస్తున్నది అంటే అందరూ పస్తులతో వుంటున్నారా అంటే బాగా తిని అరగక అజీర్ణ మాత్రలు వాడే వారు కూడా వున్నారు; అర్థాకలితో అలమటించే వారూ వున్నారు. ఇక కమతాలు ఎలా వున్నాయయ్యా అంటే ఒక్క ఎకరములోపు కమతము గలవారు వెయ్యికి 281, మూడు ఎకరాలు గలవారు 294 మంది, అయిదు ఎకరాలు ఉన్నవారు 165 మంది, 10 ఎకరాలు ఉన్నవారు 119 మంది, 12 ఎకరాల పైనా 20 ఎకరాలు లోపు గలవారు 77 మంది ఉన్నారంటే పై వర్గాలవారు మాత్రమే సుఖంగా జీవిస్తున్నారని దిగువ వర్గం వారు నానా అవస్థలు పడుతున్నారని అర్థం అవుతుంది. వారిదగ్గరవున్న కమతాలు ముక్కలు ముక్కలుగా వున్నందువల్ల ఎన్నాళ్ళు చాకిరీ చేసినా పోయి దగ్గరకు తెద్దు చేరడం భారంగా ఉన్నది. చాలీ చాలని కమతాలు చేతికందని ఫలసాయంగా ఉన్నది వారి పరిస్థితి. నడుము నాయికట్ట నడ్డి వంగిపోయేటట్లు కృషి చేసి అదనపు పంటలు పండించాలని ప్రయత్నిస్తున్నాడు ప్రతి రైతు. కాని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం తానూ తన భార్యాబిడ్డలను పోషించుకొనుటకు మాత్రము వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా చేపట్టి వుండిరి రైతులుగాని. యీ నాడు వ్యవసాయ పద్ధతులు మారినాయి. పరియాలు (areas) మారినాయి. కేవలం మార్కెటులో ఏ పంటకు ధరవుందో, గిరాకీవుందో మార్కెటు అవసరాలు తీర్చుకుంకోసం ఆ పంటలనుమాత్రం పండించడం జరుగుతోంది. ఇటువంటి నూతన ఆర్థిక పరిస్థితి రైతుయొక్క ఆర్థికజీవనంలో వచ్చింది. ఒక ప్రాంతం ప్రత్తి పండిస్తే మరొకప్రాంతం పొగాకు, వేరొకప్రాంతం చెరుకు పండిస్తోంది. ఈ విధంగా మన ఆంధ్రరాష్ట్రం areas క్రింద విభాగింపబడి వున్నది. పొగాకు పండించే ప్రాంతంలో

జొన్నలు పండించమంటే రైతు పండించలేదు. జొన్నలువేసేచోట పొగాకువేయాలంటే పనికిరాదు. వ్యవసాయరంగంలో వచ్చిన యీ నూతన అభివృద్ధికర మార్పులను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుగుణ్యంగా మీరు మార్పులు చేశారా అని అడుగుతున్నాను. ప్రణాళికలు రూపొందించారా అని అడుగుతున్నాను. అటువంటి మార్పులకు ఆస్కారాలు ఎక్కడా కనిపించుటలేదు. రైతు నానా అవస్థలు పడి market లో నిలబడడంకోసం పండిస్తున్నాడు. ఎన్నో యిబ్బందులు పడుతున్నారు రైతులు. మనం వారికి తగిన సౌకర్యాలు కల్పించాలంటే తాను పండించే పంటకు ధర వచ్చేటట్లు చూడాలి. లేకపోతే రైతు బ్రతుకు దుర్భరం అవుతుంది. మంచి విత్తనాలు, ఎరువులు, అప్పుసౌకర్యాలు తరువాత market సౌకర్యాలు కలిగించిన నాడే రైతు పరిస్థితి మేలుగా ఉంటుంది. ఈ నాడు మంత్రిగారు యిచ్చిన note చూస్తే చాలా పసందుగా కనబడుతుంది. పరిశోధన కేంద్రాలను ఏర్పరచామన్నారు. వేలకొద్ది టన్నులు అధికోత్పత్తి అవుతున్నాయని వాటిని అందరికి పంచిపెట్టుతున్నామన్నారు. యధార్థమే. పంచిపెట్టండి. గాని యిక్కడ ఏం జరుగుచున్నది ? ఈ ఉత్పత్తి జరిగేచోట నష్టంవస్తోందని యిప్పుడే గౌరవనీయులైన శ్రీ బి. శ్రీరామమూర్తి గారు వివరంగా చదివారు. మీరు పరిశోధన కేంద్రాలుపెట్టి పరిశోధనలు చేయిస్తున్నారు. చాలా మంచిదే. శాస్త్రీయమైన విజ్ఞానం యివ్వదలచుకొన్నారు. అదీ మంచిదే. మీరు మీ farms ను 4 గోడలమధ్య పెట్టి మీ శాస్త్రపరికరాలతో ఉద్యోగస్తులు పరిశోధనలుచేస్తే బయటవున్న రైతాంగానికి ఎలా తెలుస్తుందన్న విషయం చూడాలి. మీరు యీ విధంగా కాకుండా దీనిని విస్తరింపజేయాలి. గ్రామాల వెంబడిపోయి రైతాంగాన్ని కలుసుకొని ప్రతిగ్రామంలోనూ పంచాయతీలపరంగా కొంత భూమి కేటాయించి యీ పరిశోధనలు జరిపిస్తే రైతాంగానికి తెలుస్తుంది. అయితే యిప్పుడు ఆ విధంగా లేదా అంటే చూడడానికి చాలా చక్కని బోర్డులు మాత్రం Road margins లో పరిశోధనా కేంద్రం అని వ్రాసికట్టారు. ప్రభుత్వం పరిశోధనల కుపయోగించే క్షేత్రం తనప్రక్కనవుంటే రైతు అక్కడ ఏ విధంగాచేస్తున్నదీచూసి ఆ విధానాన్ని అనుకరించి తాను సాగుచేయడానికి ప్రయత్నిస్తాడు. అంతే కాకుండా మేలురకం విత్తనాలు, సకాలంలో ఎరువులు, అప్పుల మొదలగు సౌకర్యాలు కూడా కలిగిస్తే రైతు ఉత్సాహంతో పంటపండిస్తాడు. చీడ మొదలగు వ్యాధులు వచ్చినప్పుడు ఏ యే మందులు ప్రభుత్వక్షేత్రం వారు ఏ విధంగా ఉపయోగిస్తున్నారో కూడా రైతు తెలుసుకోగలుగుతాడు. వ్యవసాయశాఖా ఉద్యోగులు తమకున్న శాస్త్రీయవిజ్ఞానాన్ని యీ విధంగా విస్తరింపజేయగలిగితే యీ పరిశోధనా కేంద్రాల ప్రయోజనం బాగా కనిపిస్తుంది. గ్రామగ్రామాన యీ విధంగా పరిశోధనా కేంద్రాలు స్థాపింపచేస్తారా అని నేను సూటిగా అడుగుతున్నాను. ఎరువులు పంపకంలో ఏవిధంగా అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నవో చాలామంది మిత్రులు చెప్పారు. వ్యవసాయరంగంలో వచ్చిన యీ నూతన పరిణామాల దృష్ట్యా మంచి ఎరువులు అనగా

శాస్త్రీయ ఎరువులను ఉపయోగించడం ఎక్కువ అయింది. పశువుల యొక్క ఎరువులు గాని లేదా పాత కాలపు compost ఎరువులుగాని వినియోగించే రోజులు పోయాయి. పశుసంపదకూడా క్రమక్రమంగా క్షీణించిపోతున్నది. పశువులనుంచి లభ్యంఅయిన ఎరువులనే కేవలం ఉపయోగిస్తామంటే చాలడంలేదు. ఇక పచ్చిఆకు ఎరువులువేయడం కొత్త అనుభవం. అటవీప్రాంతాలలోనో లేక పచ్చికబయళ్ళలోనో దొరికే తంగేడు ఆకును ఊరవేసి పచ్చిఆకు ఎరువుక్రింద తయారుచేసుకోవాలి. గనుక రసాయనిక ఎరువుల వాడకం అధికమైంది. ఈ రసాయనిక ఎరువులు చేయడానికి సత్తావున్నవాడే మార్కెటులోకి ఎగబడి విపరీతమైన రేట్లు యిచ్చి కొనివేస్తున్నాడు. తనప్రక్కనేవున్న చిన్నరైతుమాత్రం ఆ మార్కెటు ధరకు నిలువలేక చావుబ్రతుకులమధ్య పడి నలిగి పోతున్నాడు. అప్పుచేసి అయినా వారు కష్టపడిఅయినా యీ ఎరువులు కొని వేయడానికి సంసిద్ధుడు అవుతున్నారు. అటువంటి పరిస్థితులలో యీ రసాయనిక ఎరువులు ప్రభుత్వం సప్లయిచేయడానికి పూనుకోవడం చాలా ముదావహమే. రైతులకు యీ ఎరువులు marketing society ల ద్వారా పంచుతున్నారు. వాళ్ళదగ్గర ఎరువులు quota వుంటుంది, దానికి District Agriculture Officer Licence యివ్వాలి. గ్రామంలోవున్న పరపతిసంఘంద్వారా పంపకం జరుగుతుంది. ఈ ఎరువులకోసం card యిచ్చేది పంచాయతీబోర్డు ప్రెసిడెంటు. ఈ విధంగా ఎంత మందిదగ్గరకు వెళ్ళి ఎన్ని పాము మెలికలు తిరిగి కప్పదాట్లు వేస్తేనేగాని ఆ కార్డు రైతు చేతిలోనికి రాదు. సరే ఒకవేళ కార్డు దొరుకుతుంది వాటిని తీసుకొచ్చి stock చేసేది ఎవరు ? Credit society దగ్గర డబ్బు వుండదు. పోనీ అప్పుచేసి లాభం చేసుకుంటారంటే రైతు ఊరుకోడు, ప్రభుత్వం ఊరుకోదు. డబ్బులేక ఏ వ్యాపారస్థుడిదగ్గరకో పోతాడు. డబ్బు తెచ్చుకొంటాడు. Black market లో అమ్ముకుంటాడు. తమ యిష్టంవచ్చినవారికి యిస్తారు. గతంలోకంటే యీ పద్ధతి కొంత మెరుగైనా యింతకంటే మంచిపద్ధతి ఆలోచించకూడదా అని అడుగుతున్నాను. ఇప్పటికే ప్రభుత్వంవారు Dusters, Sprayers లాభంలేకుండా సగంరేటుకు యిచ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా తోడ్పడుతున్నారు. నామమాత్రం అయిన అద్దె తీసుకుంటున్నారు. పంచాయతీబోర్డులు సక్రమంగా యీ పనిని నెరవేర్చగలిగినప్పుడు ఎరువుల విషయంలోకూడా యీ విధంగా ఎందుకు చేయకూడదు ? మీరు యిచ్చే Licences Panchayat Board కు యివ్వండి. పంపకం యేర్పాట్లు చేయండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : వారిదగ్గర డబ్బు ఎక్కడనుంచి వస్తుంది ?

శ్రీ పి. కోటేశ్వరరావు : పంచాయతీబోర్డులదగ్గర డబ్బు వుందండీ.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Co-operative Society దగ్గరనే డబ్బు లేనప్పుడు పంచాయతీబోర్డుకు ఎక్కడనుంచి వస్తుంది.

శ్రీ పి. కోటేశ్వరరావు : పంచాయతీబోర్డులదగ్గర డబ్బు వుంది. అందువల్ల మీరు యీ లైసెన్సులు పంచాయతీబోర్డులకే యిస్తే వాటి ప్రెసిడెంట్లు తమ స్వంత బాధ్యతమీద తెగలిగే స్తోమత కలిగివుంటాడు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Co-operative Society కంటే బాగా పని చేస్తాడా పంచాయతీబోర్డు ప్రెసిడెంట్ ?

శ్రీ పి. కోటేశ్వరరావు : ఎందుకు చేయడు ? ఆ ప్రకారం చేసి చూడ కూడదా ? ఇందులోవున్న బాగు, యింకా యిబ్బందులు మీ దృష్టికి తేవడంకోసమే నేను యీ విధంగా చెప్పుతున్నాను. ఈ పద్ధతి అసలు ఉపయోగపడదనిగాని తప్పుఅని గాని నేను చెప్పలేదు. నేను సూచించినప్రకారం అయితే యింకా ఎక్కువ సులభతరం గాను, ఉపయోగకరంగాను ఉంటుందని నా తలంపు. ఇక పోతే రైతాంగానికి కావలసిన అప్పులసంగతి చూద్దాము. ఈ అప్పుసౌకర్యం కలుగజేయనిదే ముందుకు పోవడం కష్టము, వ్యవసాయ ఖర్చులకుగాను యింకా ఎరువులు వగైరాలు కొనడానికి స్వల్పకాలిక, దీర్ఘ కాలిక ఋణసౌకర్యాలు ప్రభుత్వం రైతుకు కలుగజేయాలి. అవసరం అనుకుంటే పరపతిసంఘాలు ఏర్పరచాలి. రైతుకు అవసరం అయిన వస్తువులు supply చేయడానికి supply సంఘాలు స్థాపించాలి. తాను ఉత్పత్తి చేసిన సరకుకు క్రయ విక్రయ సౌకర్యాలు కలుగజేయాలి. అందునిమిత్తం marketing society లు వుండాలి. అయితే యిప్పుడు యివన్నీ లేవా అంటే వున్నాయి. గాని అవి ఏవిధంగా పనిచేస్తున్నాయో పరిశీలించాలి. వాటి నిర్వహణలో లోపాలున్నా యని గ్రామాలలో చాలామంది నాతో చెప్పారు. ఈ సంఘాలలో చేరేవారితో కొన్ని లోపాలున్నాయి. ఇవి సక్రమమయిన పద్ధతులలో పనిచేయడానికి విశాల ప్రాతిపదికపై By laws మార్పుచేయడానికి క్రిందటిసారి చట్టంతీసుకొచ్చారు. ఆ చట్టం సెలెక్టు కమిటీకి పంపించారు. అందుచేత రైతాంగానికి ఎన్నెన్ని సౌకర్యాలు కలుగజేయాలో వాటిని యితోధికంగా కలుగజేయడానికి, సులభతరంగా అతనికి కావలసినవి యివ్వ డానికి అనుగుణ్యంగా మార్పులుచేసి రైతాంగానికి తోడ్పడమని నేను తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇన్ని జరిగినప్పటికి కూడా సమాజంలో ఏదో ఒకమూల యిబ్బందులు, లోటు పాటులు జరుగుతూనే ఉన్నాయి. దేశం అంతటికీ రైతు వెన్నెముకవంటి వాడు అలాంటి వెన్నెముక వంగిపోతుంది. వ్యవసాయం దేశానికి జీవనాడి. అలాంటి జీవ

నాడి మందగిస్తోంది. వ్యవసాయం రైతుకు గిట్టుబాటుగా లేదు. రైతుకు గిట్టుబాటు కావాలంటే Regulated markets కావాలి. పంటకు ఎక్కువ ధర వస్తే రైతు ఎక్కువ పంట పండిస్తాడు. కనుక ఉత్పత్తి ఎక్కువ కావాలంటే మార్కెట్సు బాగా ఉండాలి. మార్కెట్టు ధరల్లో ఒడుదుడుకులు ఉండకూడదు. Markets సక్రమమైన పద్ధతులలో నడపడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. వస్తువులకు కనీస ధరలు నిర్ణయించాలి. ఉత్పత్తిదారుని వాడుకదారులను మనస్సులో వుంచుకొని ధరలను నిర్ణయించాలి, ధరలు పెరిగితే ఉత్పత్తిదారుడు సంతోషిస్తాడు తగ్గితే విచారిస్తాడు. అదే విధంగా ధరలు తగ్గితే వినిమయదారుడు సంతోషిస్తాడు. కమీషన్ వ్యాపారస్తులకు, టోకు వ్యాపారస్తులకు సరిపడునట్లుగా ధరలను నిర్ణయించడం వల్ల రైతుకు అందువల్ల సౌకర్యం కలుగదు. ధరలు హనుమంతుని తోక వలె పెరుగుతాయి. అందరికీ అనుగుణ్యమైన పద్ధతులలో ధరలు నిర్ణయించాలి. Marketing societies ఉన్నాయా లేదా! చూడాలి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అవన్నీ కో ఆపరేటివ్ డిమాండ్ సందర్భంలో చెప్పవచ్చు.

శ్రీ పి. కోటేశ్వరరావు : వ్యవసాయదారునికి ఈ రకమైన సహకారము లేకపోయినట్లైతే రైతు దెబ్బతింటాడు. మార్కెట్సు విషయంలో పునర్ నిర్మించటం చాలా అవసరము. లేనిచో వ్యవసాయ ఆర్థిక విధానం మందగిస్తుంది. రైతు ముందుకుపోవడం సాధ్యం కాదు. ఈ సందర్భంలో గుంటూరులో ఉన్నటువంటి మార్కెటింగు సొసైటీని గురించి వివరాలు కొన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గుంటూరులో 1938 లో మార్కెటింగు సొసైటీ ఏర్పడింది. దీన్నే "యార్డు" అంటారు. రైతులు పండించిన పంటలన్నింటిని ఒకచోటకు చేరుస్తారు. వాటిని వేలంపాట ద్వారా ఎక్కువ ధర రాబట్టడానికి వీలు అవుతుంది. అందుకు రైతాంగం సంతోషించింది. కాని జరిగింది ఏమిటి. రెండు నెలలు జరిగేటప్పటికి yard ను ఎత్తివేశారు. కమీషన్ వ్యాపారస్తులు ఈ yardపై దాడి చేసినా నానా యిబ్బందులు పెట్టి మార్కెటింగు సొసైటీని ఎత్తివేసే పరిస్థితులు కల్పించారు. మేము దాన్ని నిలబెట్టడానికి ఎంతో కృషి చేశాము. అనేక యితరమైన పద్ధతులు అవలంబించి Marketing society ని దెబ్బ తీశారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : High Court కి పోతే మేము ఏమీ చెయ్యాలి. గవర్నమెంటు వారు ఏమి చెయ్యగలరు.

శ్రీ పి. కోటేశ్వరరావు : High Court నుంచి stay orders తీసుకున్నారు. కోర్టులను కంట్రోలు చేసే అధికారం ప్రభుత్వం చేతులలోనే ఉంది కదా.

ప్రభుత్వం చేసే చట్టాలను రైతాంగానికి గారంటీ యివ్వడానికి court పూనుకో కూడదా ? ఈ రకమైన పద్ధతులలో కోర్టుకు వెళ్ళినప్పుడు రైతాంగానికి న్యాయం జరిగేటట్లు చేయకూడదా ? కోపరేటివ్ పద్ధతులు ఉపయోగపడేటట్లు చేయకూడదా? చట్టాలను సవరించి ఈ రకంగా చేస్తే బాగుంటుంది అని మనవి చేస్తున్నాను.

చిన్న కాల్వలు మురుగు కాల్వలు ఉన్నాయి. అప్పుడప్పుడు పెద్ద పెద్ద వరదలు వస్తున్నాయి. వరదల వల్ల మురుగు కాల్వలు పారుతాయి. తూముల గుండా నీరు పారుతుంది. ఇప్పుడు తూములలో యిసుక మేట లేసింది. అడుగు నుంచి నీరు పోదు. అందువల్ల చుట్టుప్రక్కల ఉన్న పొలాలు మురుగు నీటితో మునిగిపోతు న్నాయి. Passages ను బాగు చేయించాలి, shutters బాగు చేయించాలని పిటిషన్ పెట్టాము. ఆందోళన కూడా చేశాము. యింతవరకు ఎట్టి చర్య తీసుకో లేదు. అప్పాపురం channel ఉన్నది. దీని క్రింద పైచెప్పిన కష్టాలు ఉన్నాయని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దీనిలో మూడు నెలల ముందు మాత్రమే నీరు ఉంచ అని చెపుతారు. 15 సంవత్సరముల నుంచి కూడా 3 నెలల పంట పండించ డానికి బదులు 5 నెలల పంట పండిస్తున్నారు. కానీ ప్రభుత్వ లెక్కలలో మూడు నెలల పంట అని ఉన్నది. దానిని అయిదు నెలల పంటగా నమోదు చేయటం యింత వరకు జరుగలేదు. అయితే ముందుగా నాట్లు వేసేటప్పుడు యింజనీరు Divisional Officer గారి దగ్గరకు వెడితె యింతవరకు 3 నెలల పంటకే నీరు యిస్తున్నాము అని చెప్పారు. దున్ని అయిదు నెలల పంటకు యివ్వడానికి వీలులేదు అన్నారు, నీరు రావటం ఆలస్యమయ్యేటటువంటి భూములకు కూడా ఆలస్యంగా నీరు అందుతోంది. వరదలు వచ్చే తరుణంలో అప్పుడు వస్తుంది. పైరు అంతా పూడిపోతుంది. ఎందుకు కొరగాని స్థితి ఏర్పడుతుంది. కనుక 3 నెలల పంటను 5 నెలల పంటగా నమోదు చేయాలి.

అత్యవసర పరిస్థితులలో ఆహార ధాన్యాలు కావాలి అంటున్నారు. ఆహార ధాన్యాలు అభివృద్ధి కావాలంటే పైన చెప్పిన పనుల వల్ల పుత్పత్తి అధికం అవుతుంది. ఇదే సందర్భంలో అటవీ డిమాండ్సు గురించి ఒక్క మాట చెబుతాను. అడవులు లేక పోవడం వల్ల వర్షాలు పడని మాట వాస్తవమే. అడవుల నుండి పొడవైన కర్రలు తీసుకపోకుండా ఆపడానికి సాధ్యం కాని పరిస్థితులు ఉన్నాయి. అంటే అటవీలో ఉద్యోగులు ఆపలేని స్థితిలో ఉన్నారన్న మాట. కొండ ప్రాంతాలలో చిట్టడవులు వున్నాయి. చిట్టడవులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ సంకల్పమే. చిట్టడవులలో సరకు చెట్లను పెంచడం మంచిదే. సరకు చెట్లు పెంచడం ద్వారా ఫల సాయాన్ని రాబట్టేందుకు వీలు వుంటుంది. పూర్వం ఏమీ ఆదాయము రాని ప్రదేశములందు సరకు చెట్లను నాటుట వలన సంవత్సరమునకు సగటున రెండు మూడు వందల రూపా

యల ఆదాయము వచ్చే పరిస్థితి ఏర్పడనది. వంట చెరకుగా కూడా ఉపయోగించుకో వచ్చును. ఆ ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి ఎక్కువ ఫల సాయం రాబట్టడానికి ఏర్పాటు చేయవలసి వున్నది. ఈ రకమైన అడవులు వుండే ప్రాంతాలలో పై శ్రద్ధలను ప్రవేశ పెడతారని ఆశిస్తున్నాను.

Fisheries విషయం వుంది. ఈ ప్రాంతం చూచినట్లయితే దాదాపు 6 వందల మైళ్ళ పొడవు గల సముద్ర తీర ప్రాంతం వుంది అన్నారు ఈ తీర ప్రాంతాలలో వుండేటటువంటి ప్రజల స్థితి ఏమిటి ? వారికి వలల దగ్గర నుంచి, ప్రయాణం చేయడానికి, చేపలు పట్టుకోడానికి కావలసిన పడవల దగ్గర నుంచి అనేక యిబ్బందులు వున్నాయి. పడవకి కట్టె కావాలంటే Director గారి వద్దకు వెళ్ళితే ఈ మూడు సంవత్సరాల క్రింద పెట్టినది అంతా ఆయిపోయింది. నీవు రాలేదు, చేయలేదు అంటున్నారు. అలా కాకుండా అదే రకమైన బూరుగు ఆ సముద్ర తీర ప్రాంతాల్లో వాడుకునడానికి, పంపించుకోడానికి వాళ్ళకు భూములు యిచ్చే తోడ్పాటు చేసినట్లయితే అక్కడ పడవలకు కావలసిన చెక్కలు తయారుచేసుకొనడానికి, కావలసినటువంటి వాహనాలు. రహదారి సౌకర్యాలు యివ్వాలి అని, వారికి, నైలాన్ నూలు మొదలైనవి యిచ్చి వారికి Society ని పెట్టి యిబ్బంది లేని పద్ధతులలో వారు దూరంగా సమాజానికి వెలగా వుండి వెనుక బడినటువంటి స్థితిలో నుంచి అభివృద్ధి కావడానికి కనుక కావలసిన పరిస్థితులలో చేపల పరిశ్రమల వారికి తోడ్పడాలని, ఆ రకంగా సహకారం చేయాలని మనవి చేస్తు ముగిస్తున్నాను.

7-00 P. M. The House then adjourned till Half-past Eight of the clock on Thursday, the 7th March, 1963.

APPENDIX

AGRICULTURE DEMAND

1963—64

Sri A. Balarami Reddy:—Speaker Sir,

I now present the Budget Demand XX for 1963-64 with a total provision of Rs. 3,91,11,000 including Agriculture and marketing.

Budget Estimates for 1963-64 provide for a gross demand of Rs. 3,83,50,600 under Revenue Account on Agriculture of which Rs. 1,83,90,000 is under Plan and Rs. 16,74,000 under XLIV—Capital Expenditnre Outside Revenue Account under Plan. The provisi on for Marketing is Rs 7,60,400.

We are entering into the third year of Third Five-Year Plan which is a commercial year of the Plan and which carries greater importance from production point of view especially in the context of the present emergency. One of the main tasks before the Nation is to achieve self-sufficiency in Agricultural Production and increase the exportable surpluses of Agricultural commodities after meeting the demands of local industries Agriculture therefore holds a paramount place in the development of National economy especially in a predominantly Agricultural state like Andhra Pradesh, where agriculture contributes a substantial share of National income.

Formulation of each Five-Year Plan affords an oportun ity both for the assessment of the past and a call for the future, and a review of the achievements of first two plans would therefore provide the necessary background for a more determined effort in the Third Plan.

During the past decade the production per acre has considerably increased on account of the drive given for increased agricultural production. For instance, the acre yield of rice has increased from 941 lb. in 1951–52 to 1,116 lb. in 1958–59. increase in acre yields in jowar has also been achieved from 308 lb. to 492 lb. and in Ragi from 629 lb. to 823 lb.

The production level of foodgrains in the State was raised from 40.10 lakh tons in 1950–51 to 60.36 lakh tons at the end of Second Plan. Though the production potential created due to implementation of various schemes by different development departments was 69.06 lakh tons, the shortfall of about 9.00 lakh tons in actual production was due to adverse seasonal conditions prevalent in the State during the last year of the Second Plan, i.e , in 1960-61 and the inadequate supplies of fertilisers.

Likewise during the First and Second Plan periods, the production of commercial crops such as Oilseeds, Sugarcane and Cotton rose from 11.11 lakh tons to 13.5 from 4.64 lakh tons to 6.23 lakh tons (in terms of Gur) and from 1.14 lakh bales to 1.5 lakh bales respectively.

Coming to Third Five-Year Plan, the Planning Commission has enunciated that "the main objective of Third Plan is to achieve self-sufficiency in foodgrains, to expand basic industries, to utilise the manpower resources to the fullest extent possible and to bring about progressively grater equality of opportunity and reduce the disparities in income and wealth thus leading the country to a self-reliant and self-generating economy". Keeping the above approach in view Andhra Pradesh has formulated the Third Plan with a target of additional production of 26.77 lakh tons of foodgrains thereby raising the total production level to 87.13 lakh tons by the end of

Third Five-Year Plan which is more than double the production level of 40.10 lakh tons during the base year 1950-51, which is the objective enunciated by the Government of India.

In addition to food production, it is envisaged to produce additional quantities of 1.18 lakh tons of sugarcane in terms of Gur; 3.58 lakh tons of oil seeds; and 85,000 bales of cotton during the Third Plan Period.

During the year 1961-62, an additional production potential of 3.55 lakh tons of foodgrains 1.23 lakh tons of oilseeds, 0.45. lakh tons of sugarcane (Gur) and 0.22 lakh bales of cotton, were created, as against the targest of 4.00 lakh tons of foodgrains 0.86 lakh tons of oilseeds; 0.24 lakh tons of sugarcane (Gur) and 0.12 lakh bales of cotton. Thus it is seen that the Production Potential created has exceeded the targets in all important crops except foodgrains wherein the slight short-fall in production is due to short supply of fertilizers. For the year 1962—63 an additional production potential of 4.6 lakh tons of foodgrains; 0.80 lakh tons oilseeds, 0.24 lakh tons of sugarcane (Gur); and 0.185 lakh bales of cotton are targetted.

During the Third Five-Year Plan, a total outlay of Rs. 11.98 crores was made besides additional funds of 1.00 crore under Minor Irrigation and Rs. 3.00 crores under Soil Conservation promised by Government of India, for this department. For the First Year of the Third Five-Year Plan, i.e., 1961—62 an expenditure of Rs. 135.04 lakhs was incurred. A Plan provision of Rs. 174.20 lakhs has been made for 1962-63 towards the Plan Programmes under Agricultural Department.

In addition to this provision on plan Schemes, there are other schemes also provided for as non-plan schemes

to make up the total demand now presented before the august house.

The activities of the Agricultural Department are broadly classified under the following heads :—

(1) Research;
(2) Education;
(3) Extension and
(4) Engineering.

The main features under each of the above categories are summarised below :—

1. RESERCH.

The research officers in Agriculture Department investigate into the problems concerned with soil crop and season, and conduct trials in the Research Stations and pass on the results of their research to the Extension Wing of the Department. Since the conditions and problems faced by the cultivators vary considerably from region in the State, it has become neccssary to establish research stations in various regions of the State to deal with the local problems. There are about 63 Research Stations, Demonstration farms and Nurseries functioning in the State. In the context of the present emergency the Ministry of Food and Agriculture, held meetings with the State officials and decided to increase the production of foodgrains and non-food crops. To achieve this objective, it was desired that the schemes implemented by the Agriculture Department with their present targets should be reviewed and that the implementation of research schemes which are not of importance in the context of immediate additional production should be postponed or they should be slowed down. In view of the above direction the various schemes under implementation by

the Department were reviewed and reoriented to meet the demands of the pres[illegible]rgency. As a result of this step, it was found possible to find savings to the extent of Rs. 22.55 lakhs and this amount has been diverted for increasing the provision nnder productive schemes like Plant Protection, Seed Farms, integrated schemes for Development of Oilseeds, Cotton etc.

The progress of research and improvement work in the various crop is sumarised below :—

1. *Rice:*—So far, 80 improved strains were released which are under cultivation in the State. The performance of the progenies of Indica and Japanica crosses has been found to be encouraging. A total number of 629 cross progenies were studied. Some of the selections have recorded fairly increased yields over the control and they also possess other desirable characters like stiff straw, non-lodging habit and response to heavy manuring. At Samalkot, a large number of crosses between MTU 3 and SLO 19 have also been made for evolving high yielding strains for dalwa season. Two cultures, viz., Nos. 272 and 299 have given increased acre yields of nearly 500–600 lb. over the control during 1959–60, and also in 1960–61, and they are found highly promising as judged from their progress.

It is proposed to establish one Central Rice Research Station at Hyderabad (Rajendranagar) four Regional Rice Research Stations at Samalkot, Anakapalli, Nellore and Rudrur and two Rice Sub-Stations at Pulla and Masulipatnam during III Plan period, as per the pattern fixed by Government of India. When they are established Rice Research Stations at Samalkot and Nellore and the Rice Section at the Sugarcane Research Station, Anakapalli will get merged with the proposed new Regional Stations. There is also a proposal to establish a Rice

Research Station at Tenali during the Third Plan, to conduct research on local problems of rice in Guntur district.

Besides the above a scheme for the evolution of improved paddy strains under lift irrigation at Utukur for Rayalaseema Area and another for evolving paddy varieties suitable for late planting conditions at Wyrah in Khammam district are under implementation. To evolve improved strnins of paddy and dry crops like jowar, research work is being carried on at Dindi in Nalgonda district.

Another important Research Scheme for the evolution of varieties suitable for early planting in the 2nd crop season in Godavari delta has also been started at Maruteru and Samlkot as a part of the Intensive Agricultural District Programme. The varieties which are at present available become highly susceptible to Stem-borer disease when planted during the month of January. Therefore planting is taken up generally during the second week of February and these varieties come to harvest during the first week of May. At the time of ripening an acute shortage of water is felt which adversely affects yields. Therefore a scheme has been initiated to evolve varieties which could be transplanted in January itself and come to harvest by the middle or end of April. If the results of the scheme prove successful, it will not only be possible to provide adequate irrigation water for the second crop but also to increase the area under second crop by about 2 lakhs of acres.

Millets and Mize:—So far 25 strains have been released under Millets and they are under cultivation in different parts of the State. A new line of improvement has been taken up in Millets by way of Production of

Hybrid seed. Research in Millets has been intensified at the Research Stations at Lam, Vijayanagaram, Peddapuram and Ongole. A scheme for the improvement of Mungari Jonna was initiated at Dronachalam during 1961-62. Besides, a co-ordinated scheme for the improvement of millets was put into operation in three centres viz., Dharmavaram, Chandragiri and Adilabad. The work on hybrid Millet seeds is in progress at the Agricultural Research Station, Lam, Gnntur district and a few promising hybrid Jonna strains yre already under observation.

2. To develop seed-cum-fertilizer drill for various crops.
3. To develop garden land tools for Vegitable cultivation.
4. To develop single Bullock implements.
5. To develop implements for deep placement of fertilizers for Tobacco and Chillies crops.
6. To conduct trials on the implements designed and fabricated ones.
7. To manufacture and supply useful implements to the cultivators.

Iron and Steel for Agriculture purposes.— Government of India have relaxed for control over the distribution of almost all the categories required for Agricultural purposes exept sheets. As per the present procedure anybody can obtain relaxed categories of Iron and Steel such as M. S. Flats for cart tyres, M. S. Squres for axles without permits.

The supply position of G. C. Sheets and other sheets has not improved. The matter was taken to the notioe of the Government of India and steps are being taken by the Laision Officer for Iron and Steel, New Delhi to improve supplies of sheets to this State. So far 2600 tons of steel has been received.

In addition to Iron and Steel, also obtains scrap iron and during 1962—63 a quanti-y of 286 tons has been received so far. The scrap iron is distributed to the Agricultural fabricators who are approved by this Department for manufacture of Agricultural Implements and the Implements so manufactured are being sold to ryots at the rates fixed by the District Agricultutal Officers.

PUBLICITY.

The main function of the publicity wing is dessimination of information of various results of Research and improved techniques of increasing Agricultural production for the benefit of the farmer. The media adopted are films sh ows, exhibitions and issue of leaflets, phamphlets, folders, b ooklets, posters, etc., written in an easy style and language of the farmer. Besides a monthly journal in Telugu called 'Padipantalu' having an average circulation of 40,000 copies is also published.

During the year 1962-63 one hundred film shows on various subjects and particularly the need to grow more vegetables in and around the twin cities of Hyderabad and Secunderabad have been arranged, in view of the National Emergency. The Department participated in All-India Level exhibitions, conducted by Sarvodaya Sammelan at Vijayawada, the Youth Congress at Tirupathi, and by the Industrial Exhibition Society at Hyderabad. This year the getup of the Departmental pavilion at Hyderabad had a special emphasis on the need of the hour i.e., "contribution of Agriculture under National Emergency" and it was adjudged as the best and awarded category I prizes for both the get up and the demonstrations. The Hon'ble Members of the House, are aware that even last year, at Second National Agricultural Fair, Madras, our State Pavilion got the first prize for which the Department of Agriculture had a notable contribution.

During the year in all 58,605 copies of leaflets, pamphlets, etc., were published both in Telugu and English on the Departmental Off-set Press, and 5,000 copies were also got printed in Government and Private Pres ses covering as many as 37 subjects of Agricultural practices, plant protection, Vegetables, fruits, etc.

A Scheme for the popularisation of the fruit products manufactured at Government Fruit Preservation Factory Anantarajupet, Cuddapah district was sanctioned for implementation during the Third Plan period with a total outlay of Rs. 1.00 lakh.

The Hon'ble Members are aware that Agriculture plays a significant role particularly during times of stress and strain like the present National Emergency, in that it provides necessary food and other requirements for the citizens as well as our fighting Jawans. As the need for equiping the Army is of paramount importance with all our existing resources, every effort has to be made to re-arrange our priorities in the plan, with a view to give the necessary importance to Agricultural production, without much extra financial commitment.

There is imperative need for increasing production of food-grains, Cotton, Oilseeds, Sugarcane and Vegetables. In view of this and in view of the fact that it may not be possible to make further allotments to achieve these objectives, the schemes that are now being implemented by the Agriculture Department have been reviewed and as a result, implementation of Research Schemes which are not of immediate importance have been either cut down or deferred for the present. Allotment under minor irrigation and Soil Conservation programmes, which have got potentialities for giving early results have also been increased to a considerable extent. I am sure that with these steps now under implementation the targets fixed for next year under Agricultural production will no doubt be achieved; and in this vital and constructive task, I seek the co-operation of the Hon'ble Members, Zilla Parishads, Panchayat Samithis and of our enterprising farmers.

Marketing:—Marketing of Agricultural commodities which are produced in very large quantities in our State is of considerable importance.

2. The Marketing Organisation which formed part of Agriculture Department before, has been constituted as an independent department from 1st February, 1962, on the pattern of the Market Department in erstwhile Hyderabad State with the Head of the Department being designated as Director of Marketing.

3. In order to ensure a competitive price and a good market for Agricultural produce regulated markets under Agricultural Market Acts have been established in the State. In the Andhra area the Market Committees offer facilities for open auction and for temporary storage of produce left unsold at the end of days transactions; and to provide such storage facilities during the Second Five-Year Plan an amount of Rs. 14.00 lakhs was sanctioned as loan to the Guntur, Srikakulam, Cuddapah and Kurnool Market Committees were given loans during the year 1960-61. During 1961-62 also a total loan of Rs. 2.04 lakhs was given to Market Committees, Vijayawada, Anakapalli, Anantapur and Chittoor. During the year 1962-63 a total amount of Rs. 1,82,000 for affording loans to various Market Committees in Andhra Area has been sanctioned. Due to prevalance of emergency conditions, necessitating reorientation of plan no amount could be provided in the Budget for 1963-64 for affording loan assistance has been deferred in 1963-64, in Andhra Area. For Market Committees in Telangana loans are given from the balance of 40 per cent Central Fund contributions of the Market Committees of erstwhile Hyderabad State allotted to Andhra Pradesh on the reorganisation of States and also from the accumulated balances of 10 per

cent Central Fund which are recovered in easy instalments. Loans of Rs. 30,000 and Rs. 20,000 were given to Market Committee, Nalgonda and Suryapet respectively for the acquisition of sites for Market yards during the Second Five-Year Plan period from the Central Pool. In 1961-62 a sum of Rs. 7,700 was provided as loans to Market Committees and in 1962–63 a sum of Rs. 79,100 has been provided in the Central Fund budget as loans to Market Committees to be repayable with interest on each instalments. Similary in the year 1963–64 a sum of Rs. 1.00 lakh will be provided in the Central Fund budget as loans to Market Committees. During the year 1962–63 seven trade centres, i.e., Kolhapur, Vemulawada, Sircilla, Asifabad, Bodhan, Chennur, Yellanudu have been notified as regulated markets in Telangana area.

4. In 1961–62 grant-in-aid to the tune of Rs. 20,938 was provided to the Market Committees in Telangana and also in 1962–63 budget, a sum of Rs. 26,902 has been provided. These grants-in-aid are sanctioned by the Director of Marketing from the balances of Central Fund to assist financially those Market Committees who cannot undertake ameliorative works from their own resources. In the year 1963–64 a sum of Rs. 75,000 will be provided in the Central Fund budget as grant-in-aid.

5. During 1961–62 a subsidy of Rs. 11,662 at the rate of Rs. 1,666 for each regulated market was offered jointly by the Government of India and State Government on 50 : 50 basis as an annual subsidy for three years successively to those markets whose annual income was less than Rs. 25,000 under the scheme for subsidy of regulated markets. A sum of Rs. 13,000 offered jointly by Government of India and State on 50 : 50 basis is

provided for the year 1962-63. Out of which the sum of Rs. 7,000 is paid to Market Committees in Andhra and Rs. 6,000 in Telangana Area during the current year. However due to emergency and paucity of finances no provision could be made for the year 1963-64.

6. Another important means of ensuring better prices to the farmer is grading of agricultural produce which means classification of commodities according to their different qualities. To facilitate grading of agricultural produce, the Central Agricultural Produce (Grading and Marketing) Act, 1937 with standard Agmark Specifications drawn up from a number of commodities like rice, jaggery, fruits, ghee, eggs, virigina tobacco, sunnhemp, etc., is in force. There are over 210 authorised packers for grading of Virginia tobbaco and 18 Ghee grading stations. In 1962-63 about 44,600 mds. of Ghee, 59 million pounds of Virigina tobacco, 2,800 mds. of Til oil 6,200 bales. (400 lb. each) of Sunnhemp and 38,500 lb. of Sandalwood oil were graded in the State. A scheme at a cost of Rs. 1.00 lakh was proposed during 1961-62 for Ghee grading and establishment of State-owned laboratories, but this could not be taken up for want of clarification regarding legal implications arising out of likely misgrading of Ghee at the State Laboratories. However, in 1962-63 a sum of Rs. 65,000 was proposed on the establishment of a State-owned laboratories. The Government have sanctioned a sum of Rs. 24,545 to establish a State-owned ghee grading laboratory at Muddanur in Cuddapah district, which will commence functioning shortly. Besides the setting up of the State-owned laboratories the Marketing Department has proposed under Third Five-Year Plan a Scheme for grading Agricultural produce under the above Central Act in respect of important primary agricultural commodities at their very assembling stage in the primary markets.

During 1961–62 a sum of Rs. 70,000 was provided for this purpose and the scheme was enforced in seven markets of Telangana Region, and for continuance of the above scheme in 7 Centres viz., Nizambad, Bhongir, Warangal, Badepalli, Zaheerabad, Khammam and Suryapet, a sum of Rs. 26,500 was sanctioned by Government during 1962–63. For the year 1963-64 only a sum of Rs. 10,000 is provided to continue the scheme in three trade centres only.

7. Most of the cultivators are not aware of the ruling market prices and very often they part with their produce in the village at considerably low prices. The ruling market prices of the lay of important commodities are being collected from 38 trade centres of Andhra and 42 of Telangana ; and prices of important trade centres are forwarded to the All-India Radio of Hyderabad and Vijayawada for broadcast of the same in their rural programme so as to apprise the farmers residing in remote villages of the market trends of their produce and thus enable them to judge for themselves when to sell their produce and when to store it with an ultimate object of gaining maximum benefit possible. This is operated under scheme known as the Integrated Scheme of Market Intelligence for the Improvement of Agricultural Marketing in India financed jointly by the State Government enforced in Second Five-Year Plan and is continued in Third Five-Year Plan. In 1961–62 a sum of Rs. 60,000 under non-plan and a sum of Rs. 1,26,000 under the plan scheme was provided. A sum of Rs. 60,800 under committed expenditure another sum of Rs. 1,08,000 as a plan amount was provided in 1962–63. Similarly for the year 1963–64 a sum of Rs. 60,100 under as non-plan item and another sum of Rs, 1,40.000 on the expansion of the scheme under Third Five-Year Plan is provided in

1963-64, budget in order to continue the scheme and to extend the same to nine more centres.

8. Members may be aware that the different Marketing Acts are in force in Andhra and Telangana regions of the State. During the year 1961-62 the Integrated Markets Bill was introduced by the Government in the State Legislature which in turn referred the same to the Joint Select Committee for report. The Joint Select Committee which received various representations from Agricultural Associations Traders' Association and individuals at different centres, they resumed their discussions on the Bill but could not conclude before the expiry of the terms of provious Legislative Assembly. Consequent to the receipt of representations from various quarters, the previous Integrated Market Bill will be recast and it will be introduced in to the next session of the Assembly. Similarly the Integrated Market Bill is also being finalised.

9. *Warehousing.*—In pursuance of the recommedations of the All-India Rural Credit Survey Committee, the Agricultural Produce(Development and Warehousing) Corporation Act was passed in 1956 to cover the entire Country except the State of Jammu and Kashmir by a network of Warehouses with a view to providing a safeguard against losses arising from detective storage and to equip the agriculturist with a convenient instrument of institutional credit in the form of Warehouse Receipt in order to save them from the clutches of the unscrupulous private money lenders. The Central Warehousing Corporation and the several State Warehousing Corporations were accordingly established under the provisions of the said Act. The Government of Andhra Pradesh constituted the Andhra Pradesh State Warehousing Corporation in August, 1958. It consists of five

directors and a managing director appointed by the Government of Andhra Pradesh. The authorised Share capital of the Corporation is 1.00 crore divided into one lakh shares of the fact value of Rs. 100 each. The Central Warehousing Corporation and the State Government only have to subscribe to the Share Capital issued by the State Warehousing Corporation from time to time on 50:50 basis. By the end of 1961-62 an amount of Rs. 21.70 lakhs was issued as share capital by this Coporation. It is proposed to issue a further share capital of Rs. 4.00 lakhs during the current financial year, i. e., 1962-63. During 1963-64 a provision of Rs. 2.58 lakhs have been made towards the share capital to be paid by the State Government.

1. The statement appended shows the progress so far achieved in (i) establishing Warehouses, (ii) construction of Warehouses, (iii) acquisition of sites, (iv) securing customs and (v) providing credit facilities. The Corporation had to face some of the initial difficulties in securing godown accommodation and custom at the Warehouse for the first nearly three years of its working. The custom secured in the current year of its working. The custom secured in the current years has, however, surpassed that secured for all the previous years put together, an account of the popularisation of the Scheme and extension of its activities. It is hoped that the losses which the Corporation had to sustain in the initial years would be made good by the financial results achieved in the current year and in the years to come, provided the tempo of custom secured during this year at the Warehouses is kept up. The recent directive of the Reserve Bank of India imposing credit control on advances against paddy and rice even through Warehouse Receipts is, however, likely to have an adverse affect on the custom at the Warehouses. The

directive of the Reserve Bank of India envisages fixation of over-all cieling limits on advances against paddy rice taking into consideration the advances issued through warehouse Receipt also during 1961-62. The credit control does not, however, apply to advances to Co-operative Marketing and Processing Societies. The restrictions would virtually deprive the agriculturists of the benefit of bank advances against their produce through the Warehouse Receipts, as the ceiling limits prescribed by the banks may be distributed by the several bank agents among their few regular clients, belonging to merchants class keeping in reserve no money for advances to agriculturists. With a view to over come the difficulties and to maintain at least the status quo of the custom secured by the Warehouses during 1961–62, the Central Warehousing Corporation and the R. B. I. and the G.O.I. have been apprised of the postion and requisted to seek certain amendments to the directive of the Reserve Bank of India to take up the issue with the Government of India and Reserve Bank of India.

STATEMENT SHOWING CUSTOM, BANK ADVANCES ETC.

		Rs.
(i)	Bank advances	2,96,42.431
		Qnts.
(ii)	Custom handled in 1962–63	4,46,500
(iii)	Highest deposits in any month has been secured in the month of January 1963	2,34,730
(iv)	Construction of godowns has been taken up at seven centres and it is likely to commence at one more centre shortly.	

(v) G. T. F. godowns were : acquired at three centres and proposals to : acquire godowns at some more centres is under conditions. .. .. ..

(vii) A pucca godowns belonging to M/s Hindupur vegetables was also acquired for storage. .. .. ..

(viii) Proceedings : for acquisition : of land at two more centres are nearing : completion and the lands may : be placed at the disposal of the corporation shortly. .. .. ..

(viii) Acquisition of sites . at the : some other centres is under active consideration.

(ix) Warehouses have : been set up so far at 39 plàces with 90 branch warehouses.

(x) It is proposed to set up 11 more warehouses during the year 1963–64.

అ ను బం ధం

వ్యవసాయమంత్రి (శ్రీ ఎ. బలరామిరెడ్డి) : అధ్యక్షా !

1963-64 సంవత్సరపు వ్యవసాయక బడ్జెటు డిమాండు XX సమర్పిస్తున్నాను. దీనిక్రింద వ్యవసాయం, మార్కెటింగులకు రూ. 3,91,11,000 ఉన్నవి.

1963-64 బడ్జెటు అంచనాలలో వ్యవసాయం అన్న పద్దు క్రింద రెవిన్యూ ఖాతాలో మూడుకోట్ల ఎనభై మూడు లక్షల యాభై వేల ఆరువందల రూపాయల మొత్తానికి కేటాయింపు ఉన్నది. దీనికిగాను ప్రణాళిక క్రింద ఒకకోటి ఎనభై మూడు లక్షల తొంభై వేల రూపాయలు, XLIV ప్రణాళిక క్రింద రెవిన్యూ ఖాతా వెలుపల పెట్టుబడి వ్యయంక్రింద పదమూరు లక్షల డెబ్బయ్ నాలుగువేల రూపాయలు కేటాయించ బడ్డాయి. మార్కెటింగు పద్దు క్రింద మొత్తం రూ. 7,60,400 ఉన్నవి.

మన మిప్పుడు మూడవ పంచవర్ష ప్రణాళిక మూడవ సంవత్సరంలో ప్రవేశిస్తున్నాం. ఇది ప్రణాళికలో వ్యాపార సంవత్సరం. ఉత్పత్తి దృష్ట్యా ప్రత్యేకించి ప్రస్తుత అవాంతర పరిస్థితిలో ఈ సంవత్సరానికి ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. వ్యవసాయోత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించి, స్థానిక పరిశ్రమల అవసరాలను తీర్చాక ఎగుమతికి మిగిలే వ్యవసాయ సరకులను అధికం చేయడం మన ప్రధాన కర్తవ్యాలలో ఒకటి. కాబట్టి జాతీయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో, ప్రత్యేకించి వ్యవసాయం మూలంగా జాతీయ ఆదాయంలో అధిక భాగాన్ని సమకూరుస్తున్న ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ రాష్ట్రంలో వ్యవసాయం అగ్రస్థానం వహిస్తున్నది. ప్రతి పంచవర్ష ప్రణాళిక రూపొందించుకొనేటప్పుడు గతాన్ని సమీక్షించుకోవడానికి, భవిష్యత్తులో లక్ష్యాలను నిర్ణయించుకోవడానికి అవకాశం లభిస్తుంది. కాబట్టి మొదటి రెండు ప్రణాళికల విజయాలను సమీక్షించుకోవడంవల్ల మూడవ ప్రణాళికలో కృతనిశ్చయులమై మరింత తీవ్రకృషి సాగించేందు కవసరమైన ప్రాతిపదిక ఏర్పడుతుంది.

గత దశాబ్దంలో, వ్యవసాయోత్పత్తిని అధికం చేసేందుకు సాగించిన కృషి మూలంగా ఎకరా ఉత్పత్తి బాగా పెరిగింది. ఉదాహరణకు ఎకరాకు వరి దిగుబడి 1951-52 లో 941 పౌన్లు కాగా 1958-59 లో 1,116 పౌన్లకు పెరిగింది. అలాగే జొన్న కూడ 308 పౌన్లనుంచి 492 పౌన్లకు, రాగి 629 పౌన్లనుంచి 823 పౌన్లకు పెరిగింది.

రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి స్థాయి 1950-51 లో 40.10 లక్షల టన్నులు ఉండగా ద్వితీయ ప్రణాళికాంతానికి 60.36 లక్షల టన్నులకు పెరిగింది. వివిధ అభివృద్ధిశాఖలు అమలు జరిపిన అనేక పథకాల మూలంగా 69.06 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తి ఏర్పడినప్పటికీ అసలు ఉత్పత్తి సుమారు 9 లక్షల టన్నులు తగ్గింది. అందుకు కారణాలు రాష్ట్రంలో ద్వితీయ ప్రణాళిక చివరి సంవత్సరమైన 1960-61 లో ప్రతికూల ఋతు పరిస్థితులు ఏర్పడి ఉండటము, ఎరువుల సరఫరా చాలకపోవడంవల్లను.

అదేవిధంగా చమురుగింజలు, చెరకు, ప్రత్తివంటి వ్యాపార పంటల ఉత్పత్తి కూడ ప్రథమ ద్వితీయ ప్రణాళికా కాలాలలో చమురుగింజలు 11.11 లక్షల టన్నుల నుంచి 13.5 లక్షల టన్నులకు, బెల్లం 4.64 లక్షల టన్నుల నుంచి 6.23 లక్షల టన్నులకు, ప్రత్తి 1.14 లక్షల బేళ్ళ నుంచి 1.5 లక్షల బేళ్ళకు పెరిగింది.

మూడవ పంచవర్ష ప్రణాళిక విషయం తీసుకుంటే, "ఆహార ధాన్యాలలో స్వయంసమృద్ధిని సాధించడం, మూలపరిశ్రమలను విస్తరించడం, అంగబలాన్ని సాధ్యమైనంత పూర్తిగా వినియోగించుకోవడం, క్రమేణా సమానావకాశాలను కల్పిస్తూ, సంపద ఆదాయాలలో వ్యత్యాసాలను తగ్గిస్తూ దేశంలో స్వయం సహాయక, స్వయం ఉత్పాదక ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడం మూడవ ప్రణాళిక ప్రధాన లక్ష్యా"లని ప్రణాళికా సంఘం నిర్వచించింది. పై లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ మూడవ ప్రణాళికను రూపొందించుకొన్నది. 26.77 లక్షల టన్నుల ఆహారధాన్యాలను అదనంగా ఉత్పత్తిచేసి ప్రణాళికాంతానికి మొత్తం ఉత్పత్తి స్థాయిని 87.13 లక్షల టన్నులకు పెంచడమే ఈ ప్రణాళిక లక్ష్యం. అప్పటికి ఉత్పత్తి స్థాయి, మూల సంవత్సరమైన 1950-51 లో ఉన్న 40.10 లక్షల టన్నుల ఉత్పత్తి స్థాయికి రెండింతలు పైబడి ఉంటుంది. భారత ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యమిదే.

ఆహారోత్పత్తికి తోడు మూడవ ప్రణాళికా కాలంలో బెల్లం రూపంలో 1.18 లక్షల టన్నుల చెరకును, 3.58 లక్షల టన్నుల నూనె విత్తనాలను, 85,000 బేళ్ళ ప్రత్తిని అదనంగా ఉత్పత్తి చేయాలని సంకల్పించబడింది.

1961-62 లో 4 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 1.86 లక్ష టన్నుల నూనె విత్తనాలు, 0.24 లక్ష టన్నుల చెరకు (బెల్లం), 0.12 లక్ష బేళ్ళ ప్రత్తి అదనంగా ఉత్పత్తి చేయాలని లక్ష్యం పెట్టుకోగా 3.55 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 1.23 లక్ష టన్నుల నూనె విత్తనాలు, 0.45 లక్ష టన్నుల చెరకు (బెల్లం), 0.22 లక్ష బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి అదనంగా సాధించడం జరిగింది. అంటే ఒక్క ఆహారధాన్యాలవిషయంలో తప్ప, మిగతా ముఖ్యపంట లన్నిటి విషయంలోను లక్ష్యాలను అధికమించడం జరిగిందన్నమాట. ఆహారధాన్యాల ఉత్పత్తి కొద్దిగా తగ్గడానికి కారణం ఎరువుల సరఫరా చాలకపోవడమే. 1962-63 లో 4.6 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 0.80 లక్ష టన్నుల నూనె విత్తనాలు, 0.24 లక్ష టన్నుల చెరకు (బెల్లం), 0.185 లక్ష బేళ్ళ ప్రత్తి అదనంగా ఉత్పత్తి చేయాలని లక్ష్యం ఏర్పాటు చేసుకొనడం జరిగింది.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 11.98 కోట్ల మొత్తం కేటాయించబడింది. దీనికి తోడు చిన్నతరహా నీటిపారుదల క్రింద ఒకకోటి రూపాయలు, భూసార సంరక్షణ క్రింద మూడుకోట్ల రూపాయలు ఈశాఖ కివ్వడానికి భారత ప్రభుత్వం హామీ యిచ్చింది. మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరమైన 1961-62 లో రూ. 135.04 లక్షల మొత్తం వ్యయం చేయబడింది, 1962-63 లో వ్యవసాయశాఖ క్రింద ప్రణాళిక కార్యక్రమాల కోసం 174.20 లక్షల మొత్తం ప్రణాళికలో కేటాయించబడింది.

ప్రణాళికా పథకాలకు కేటాయించిన ఈ మొత్తానికి తోడు కొన్ని యితర పథకాలకు కూడ కేటాయింపులు ఉన్నాయి. ఇవన్నీ ఇప్పుడు సభవారికి సమర్పించిన పద్దులో చేరి ఉన్నాయి.

వ్యవసాయశాఖ కార్యకలాపాలు స్థూలంగా ఈక్రింది తరగతుల క్రింద వర్గీకరించబడ్డాయి :—

(1) పరిశోధన (2) విద్య (3) విస్తరణ (4) ఇంజనీరుంగు ఒక్కొక్క తరగతి క్రింద ప్రధానాంశాలు దిగువ వివరించుట జరిగింది :—

1. పరిశోధన

వ్యవసాయశాఖలోని పరిశోధనాధికారులు నేలలు, పంటలు, ఋతువులకు సంబంధించిన సమస్యలను గూర్చి పశోధించి, పరిశోధనా కేంద్రాలలో ప్రయోగాలు జరిపి తమ పరిశోధనా ఫలితాలను ఈశాఖలోని విస్తరణ విభాగానికి అందజేస్తారు. రాష్ట్రంలోని వ్యవసాయదార్ల పరిస్థితులు, సమస్యలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా ఉంటాయి కనుక స్థానిక సమస్యలను పరిష్కరించే నిమిత్తం వివిధప్రాంతాలలో పరిశోధనా కేంద్రాలను స్థాపించడం అవసరమైంది. రాష్ట్రంలో సుమారు 63 పరిశోధనా కేంద్రాలు, డెమానుస్ట్రేషను క్షేత్రాలు, నర్సరీలు పనిచేస్తున్నాయి. ప్రస్తుత అవాంతర పరిస్థితిదృష్ట్యా ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖవారు రాష్ట్ర అధికార్లతో సమావేశాలు జరిపి ఆహారధాన్యాల ఉత్పత్తిని, ఆహారేతర పంటలను అధికంచేయాలని నిశ్చయించారు. ఈ లక్ష్యాన్ని సాధించే నిమిత్తం వ్యవసాయశాఖ అమలుజరుపుతున్న పథకాలను, వాటి ప్రస్తుత లక్ష్యాలను పునఃపరిశీలించాలనీ, తక్షణ అధికోత్పత్తి దృష్ట్యా అంత ముఖ్యంకాని పరిశోధనా పథకాల అమలును వాయిదా వేయాలని లేదా వాటిని నెమ్మదిగా అమలు జరపాలని కోరడం జరిగింది. ఈ ఆదేశాన్ని పురస్కరించుకొని, ఈ శాఖ అమలుజరుపుతున్న వివిధ పథకాలను పునఃపరిశీలించి, ప్రస్తుత అవాంతర పరిస్థితి అవసరాలకు తగినట్లు సవరించడం జరిగింది. ఈ చర్య ఫలితంగా రు. 22.55 లక్షల మేరకు మిగులు ఏర్పడింది. ఈ మొత్తం సస్యసంరక్షణ, విత్తనక్షేత్రాలు వంటి ఉత్పత్తి పథకాలకు నూనె విత్తనాలు, ప్రత్తి మొదలైనవాటి అభివృద్ధికి సంబంధించిన ఏకీకృత పథకాలకు మళ్లించబడింది.

వివిధపంటలకు సంబంధించిన పరిశోధనాభివృద్ధి కార్యక్రమాల ప్రగతి గూర్చి దిగువ వివరించబడింది.

1. వరి : ఇప్పటికి 80 మేలురకాల విత్తనాలు కనిపెట్టడం జరిగింది. అవన్నీ ప్రస్తుత రాష్ట్రంలో సాగుక్రింద ఉన్నాయి. ఇండియా జపాను రకాలను సంకరం చేయడంవల్ల ప్రోత్సాహకరమైన ఫలితాలు లభించాయి, మొత్తం 629 మిశ్రమ రకాలను గూర్చి పరిశోధన జరిగింది, వాటిలో కొన్నిటి మూలంగా పంట దిగుబడి బాగా అధికమైంది. మొక్క గట్టిగా ఉండడం, నీరు నిలువ ఉంచుకోకుండా ఉండడం,

భారీ ఎరువులకు తగినట్లు అధికమైన దిగుబడి నివ్వడం వంటి గుణాలు కూడ వాటికి ఉన్నాయి. దాళ్వా సీజనులు ఎక్కువ దిగుబడి నిచ్చే విత్తనాలను రూపొందించడం కోసం సామర్లకోటలో యం.టి.యు. 3, ఎస్.ఎల్.ఓ. 19 ల మధ్య ఎన్నోరకాల సంకరాలు చేయబడ్డాయి. 272, 289 నెంబర్ల రకాలు రెండూ కూడ 1959-60 లోను, 1960-61 లోను ఎకరాకు దాదాపు 500-600 పౌన్ల దాక ఎక్కువ పంట దిగుబడి నిచ్చాయి. వాటి ఫలితాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి.

భారత ప్రభుత్వ నిర్ణయానుసారం మూడవ ప్రణాళికా కాలంలో హైదరాబాదులోని (రాజేంద్రనగరు)లో ఒక కేంద్ర వరి పరిశోధనా కేంద్రం, సామర్లకోట, అనకాపల్లి, నెల్లూరు, రుద్రూరులలో నాలుగు ప్రాంతాలలో వరి పరిశోధనా కేంద్రాలు, పూళ్ళ, మచిలీపట్నాలలో రెండు ఉపకేంద్రాలు స్థాపించాలని సంకల్పించడమైంది. వాటిని స్థాపించినప్పుడు సామర్లకోట, నెల్లూరులలోగల వరి పరిశోధనా కేంద్రాలు, అనకాపల్లి చెరకు పరిశోధనా కేంద్రంలోని వరి విభాగం క్రొత్తగా ఏర్పాటు చేస్తే ప్రాంతీయ కేంద్రాలలో కలిసిపోతాయి. గుంటూరుజిల్లాలో వరికి సంబంధించిన స్థానిక సమస్యలను గూర్చి పరిశోధన సాగించే నిమిత్తం మూడవ ప్రణాళికా కాలంలో తెనాలిలో ఒక వరి పరిశోధనా కేంద్రాన్ని స్థాపించాలన్న ప్రతిపాదన కూడ ఉన్నది.

పై కార్యక్రమాలకు తోడు రాయలసీమలో తోడిపోత సాగుక్రింద మేలురకం వడ్ల రకాలను రూపొందించడానికిగాను ఊటుకూరులో ఒక పథకం, ఆలస్యంగా నాటటానికి అనువైన వడ్లరకాలను రూపొందించడానికిగాను ఖమ్మం జిల్లా వైరాలో ఒక పథకం అమలు జరుగుతున్నాయి. వడ్లు, జొన్న మొదలైన మెట్ట పంటలలో మేలురకం విత్తనాలను కనిపెట్టటం కోసం నల్గొండ జిల్లా డిండివద్ద పరిశోధన సాగుతున్నది.

గోదావరి డెల్టాలో రెండవపంట కాలంలో తొలినాట్లకు అనువైన రకాలను రూపొందించడం కోసం మరొక ముఖ్యమైన పరిశోధనా పథకం ఐ.ఏ.డి.పి. లో ఒక భాగంగా మారుటేరు, సామర్లకోటలలో ప్రారంభించబడింది. ప్రస్తుతం ఉన్న రకాలు జనవరి నెలలో నాటినప్పుడు కాండం తెగులుకు తేలిగ్గా గురౌతున్నాయి. కాబట్టి సాధారణంగా ఫిబ్రవరి నెల రెండో వారంలో నాట్లు వేయడం జరుగుతున్నది. అప్పుడవి మే నెల మొదటి వారంలో గాని కోతలకురావు. పంట కొచ్చేటప్పటికి నీరు కరువై దిగుబడి బాగా తగ్గిపోతున్నది. అందువల్ల జనవరిలోనే నాటి ఏప్రిలు నెల మధ్యలోగాని నెలాఖరుకుగాని కోతలకొచ్చే కొత్త రకాలను రూపొందించటం కోసం ఒక పథకం ప్రారంభించబడింది. ఈ పథకం విజయవంతమై సత్ఫలితాలు లభించినట్లయితే రెండవ పంటకు తగినంత నీరు సమకూర్చడమే కాక సుమారు రెండులక్షల ఎకరాలను అదనంగా రెండవపంట క్రిందకు తేవడం సాధ్యమౌతుంది.

తృణ ధాన్యాలు, మొక్క-జొన్న

ఇప్పటికి 25 రకాల తృణధాన్యాలను రూపొందించడం జరిగింది. ప్రస్తుతం అవన్నీ రాష్ట్రంలో సాగవుతున్నాయి. హైబ్రిడ్ విత్తనం ఉత్పత్తి చేయడంద్వారా తృణధాన్యాల

అభివృద్ధికోసం కృషి జరుగుతున్నది. లాం, విజయనగరం, పెద్దాపురం, ఒంగోలులలో గల పరిశోధనా కేంద్రాలలో తృణధాన్యాల పరిశోధన తీవ్రతరం చేయబడింది. ముంగారి జొన్నల అభివృద్ధికోసం ఒక పథకం 1961–62 లో ద్రోణాచలంలో ప్రారంభించబడింది. దీనికితోడు ధర్మవరం, చంద్రగిరి, ఆదిలాబాదు ఈ మూడు కేంద్రాలలో తృణధాన్యాల అభివృద్ధికోసం సమన్వయీకృత పథక మొకటి అమలు జరుగుతున్నది. గుంటూరుజిల్లా లాంలోని వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో హైబ్రిడ్ తృణధాన్య విత్తనాల పరిశోధన తీవ్రంగా సాగుతున్నది. ఆశాజనకమైన హైబ్రిడ్ జొన్న విత్తనాలు కొన్ని పరిశీలనలో ఉన్నాయికూడ.

అంబర్ పేటలోని మొక్కజొన్నల ఉత్పత్తి కేంద్రంలో, హైబ్రిడ్ విత్తనాన్ని ఉత్పత్తి చేయడంకోసం అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన అనేక రకాల ఫ్లింటు, డెంటు మొక్కజొన్నలను స్థానికరకాలతో కలిపి ప్రయోగాలు జరపబడ్డాయి. వాటిలో కొన్ని చాలా ఎక్కువ దిగుబడినిచ్చాయి. అనేకమైన హైబ్రిడ్ మొక్కజొన్న రకాలలో పక్కను హైబ్రిడ్ మక్కా అన్నది చాలా ఆశాజనకంగా ఉన్నది. దీన్ని 1961-62 లో విడుదల చేశారు. ఇది స్థానికంగాపండే పంటకు దాదాపు రెట్టింపు పంటనిస్తుంది. ఇప్పుడు హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను పెంచి వ్యవసాయదార్లకు సరఫరా చేయడం జరుగుతున్నది. ఆరువేల ఎకరాలలో ఇవి వేయబడుతున్నాయి. మూడవ ప్రణాళికాంతానికి మొక్కజొన్న పంటక్రింద ఉన్న మొత్తం విస్తీర్ణంలో నాలుగోవంతు ప్రాంతంలో ఈ విత్తనాన్ని వాడడానికొక కార్యక్రమం రూపొందించబడింది.

చెరకు :—అనకాపల్లిలోని చెరకు పరిశోధనా కేంద్రము, వుయ్యూరులోగల దాని ఉప కేంద్రము చెరుకు పరిశోధన సాగిస్తున్నాయి. రాయలసీమ జిల్లాలకుచెందిన సమస్యల పరిష్కారం చిత్తూరు జిల్లా పెరుమాళ్ళపల్లిలో 27.24 ఎకరాల ప్రాంతంలో మరొక పరిశోధన కేంద్రం ప్రారంభించబడింది.

కో 775, 975, 997 అనే మూడు క్రొత్త రకాలు విడుదలైనాయి. అవి బాగా ప్రచారంలోకి వస్తున్నాయి. వీటిలో 775 అన్నది నిజామాబాదు జిల్లాలో అడ్సాలి పంటకు బాగా అనువైనది. నీరు నిల్వ వున్నచోట్ల 975 అనుకూలంగా ఉంటుంది. ఇది మిడ్ సీజను చెరుకుగా 419 కంటె ఎక్కువ దిగుబడినిచ్చింది. 997వ రకం కోస్తా జిల్లాలలో నాణ్యమైన రసం యిస్తుందని రుజువైంది. దీనిమూలంగా చక్కెర ఫ్యాక్టరీలు మామూలుకంటె ఎక్కువ రసం తీయగలిగాయి. దీనికితోడు ఈరకం త్వరితంగా పంటకొచ్చి ఫ్యాక్టరీలలో త్వరగా గానుగకు లభిస్తుంది.

యాంత్రిక శక్తితో బోదెలు ఏర్పాటు చేసేందుకు అనువైన సాధనమొకటి రూపొందించబడింది. అది ముందుముందు బాగా ప్రచారంలోకి రాగలదు.

చెరుకు పరిశోధనకు సంబంధించిన సహాయ విధానం సవరించబడింది. పదేళ్ళనుంచీ ఉండి ఇంకా కొనసాగే పథకాలకు ఇకమీదట కేంద్ర ప్రభుత్వం నుంచిగాని, కేంద్ర చెరుకు సంఘంనుంచిగాని సహాయం లభించదు. కాని క్రొత్తగా ప్రారంభించిన పరిశోధనా పథకాలకు, అభివృద్ధి పథకాలకు భారీ సహాయం లభిస్తుంది.

ప్రత్తి:— అమెరికను ప్రత్తిని గురించి పరిశోధించే నిమిత్తం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోని నరసారావుపేటలో ఒక పథకం అమలునందున్నది. దర్శిలో ఒక ఉపకేంద్రం కూడ పనిచేస్తున్నది. ఈ ప్రాంతపు భూముల్లో పండించడానికి కనువుగావుండి 1 1/6" పొడుగు పింజె కలిగి ఉండే ప్రత్తిరకాన్ని రూపొందించేటందుకు ఈ పథకం అమలు జరుగుతున్నది. ఇప్పుడు వాడకంలోఉన్న రకమునకంటె ఉత్తమమైనది, ఎక్కువ పంట దిగుబడిని, నూలును ఇచ్చే గౌరానిరకం పొడుగు పింజె ప్రత్తి రకాన్ని పండించడానికి గాను జి. 6 ఇచ్చే ప్రత్తి అభివృద్ధి నిమిత్తం ముధోలులో ఒక కేంద్రం నెలకొల్పబడింది. వేరుశనగ, కొర్ర పైరులను వివిధ పాళ్లలో కలిపి మిశ్రమ సాగుగా ముంగారి పథకంక్రింద రూపొందించిన విత్తనాల రకాలను పరీక్షించే నిమిత్తం అదోనిలో ముంగారి మిశ్రమసాగు పథకమొకటి అమలునందున్నది. ఇటీవల 'ఆదోనికం' అను రకపు విత్తనం ప్రచారంలోకి తేబడినది. ఆంధ్రప్రదేశ్‌లోని వరి పీడు భూముల్లో పంటవేయని కాలంలో త్వరగా పండించేటందుకు అనువుగా ఉండే ప్రత్తిరకాన్ని నిర్ణయించడంకోసం త్వరగా ఎదిగే అమెరికను ప్రత్తిరకాలను గురించి ప్రయోగాత్మక పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ ప్రయోగాల ప్రధానకేంద్రం నెల్లూరులోను, ఉపకేంద్రాలు రామచంద్రాపూరు, గుడివాడలలోను ఉన్నాయి. నీటి పారుదల క్రింద పొడుగు పింజె దేశీ ప్రత్తి పండించడానికి సంబంధించిన పరిశీలనా పథకమొకటి నంద్యాలలో అమలు జరుగుతున్నది. ఎమ్మిగనూరు, రుద్రూరులలో ఉపకేంద్రాలు పనిచేస్తున్నాయి. నీటి పారుదల పరిస్థితుల క్రింద ఖారిఫ్, రాబీ ఋతువులు రెండింటిలోను పండించడానికి అనువుగా ఉండే పొడుగు పింజె దేశీ ప్రత్తిరకాలను రూపొందించేటందుకు ఈ పథకం అమలు జరుగుతున్నది. ఉత్తరాది భూములకొరకు ఎక్కువ పంటదిగుబడిని, నూలును ఇచ్చే ప్రత్తిరకాన్ని రూపొందించే నిమిత్తం "వైట్ నార్తరన్స్" ప్రత్తి అభివృద్ధికి సంబంధించిన పథకమొకటి నంద్యాలలోని వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో అమలు జరుగుతున్నది. ఇటీవల "5975 నందికం" అనే రకపు విత్తనం ప్రచారంలోకి తీసుకురాబడినది. ఇది ఎన్-14 రకముకంటె 16 శాతం ప్రత్తిని ఎక్కువగా ఇస్తుంది. దీని "మీన్‌జిన్నింగు" 32 శాతం. పింజె పొడుగు 0.94". దీని మూలంగా 36 నంబరు నూలు లభిస్తుంది. ఇంతే కాకుండా ఇది ఎన్-14 రకంకంటె రు. 11/- ల అదనపు ఆదాయం ఇస్తుంది ఎకరాకు. భూముల్లో ప్రత్తి పంటకు సంభవించే చీడలు, తెగుళ్ళను పరిశీలించేటందుకు, వాటికి నివారణోపాయాలను కనుగొనడానికిగాను నంద్యాలలో ఉన్న ప్రత్తి పెంపకం కేంద్రానికి సాంకేతిక సహాయాన్ని సమకూర్చడంకోసం ప్రత్తి చీడల నివారణ పథకమొకటి అమలు జరుగుతున్నది. కాయకుపట్టే పుర్వుల నిర్మూలనకు 'సెవిన్' మందు బాగా నుపయోగపడుతుందని, 'జాసిడ్స్' నివారణకు 'ఎండ్రిన్' 0.017/- 0.025/- కట్టుదిట్టంగా పనిచేస్తాయని పరిశీలనల మూలంగా తెలియవచ్చింది.

నూనె విత్తనాలు:— ఈ రాష్ట్రంలో ప్రస్తుతం నూనె విత్తనాల పంటలకు సంబంధించిన ఎనిమిది పరిశోధనా పథకాలు ప్రణాళిక, ప్రణాళికేతర కార్యక్రమాల క్రింద అమలు జరుగుతున్నాయి. మేలురకం వేరుశనగ, ఆముదం, నువ్వుల విత్తనాలను రూపొం

దించే నిమిత్తం కదిరిలో ఒక పరిశోధనా పథకం అమలుజరుగుతున్నది. ఎక్కువ పంట దిగుబడిని, నూనెయిచ్చే మేలురకం నూనెవిత్తనాలను రూపొందించే నిమిత్తం కరీంనగరు, ఎలమంచిలిలో ఒక పథకం నిర్వహించబడుతున్నది. వరిబీడు భూములకు తగిన వేరుశనగ రకాలను రూపొందించుటకు సంబంధించిన పథకంక్రింద, వరిబీడు భూముల్లో ఈ పంటకు బాగా అనువైన వ్యవసాయ విధానాలను, ఎరువువాడకం పద్ధతులను నిర్ణయించే ఉద్దేశంతో రెండు కేంద్రాలు—రుద్రూరులో ఒకటి, మచిలీపట్టణంలో ఒకటి—ఏర్పాటు చేయబడినాయి.

ఆముదాల ఉత్పత్తి విషయంలో రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పరీక్షించేటందుకు, ప్రదర్శించేటందుకు, ఆముదాలకు తగిలే "సెమిలూపరు" పురుగుని, వేరుశనగ పంటకు తగిలే "అఫిడ్స్"ని బయాలాజికల్ పద్ధతులద్వారా అరికట్టడానికి సంబంధించిన పథకాలు రాజేంద్రనగరులో అమలుజరుగుతున్నాయి.

పొగాకు :— ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు పంటకు సంబంధించిన 5 పథకాలు అమలు జరుగుతున్నాయి. అలంపూరులో బీడీ పొగాకుకు సంబంధించి జరిపిన ప్రయోగాత్మక పరిశీలనలవల్ల కె 20, కె 49 రకాలు యితర రకాలకన్నా ఎక్కువపంట నిస్తాయని కనుగొనబడింది. గుంటూరు వైట్ యాష్ పొగాకుకు సంబంధించిన మరో ప్రయోగాత్మక పరిశీలన పథకం వరంగల్లులో అమలునందున్నది. మొగ్గ పై కొనలు కత్తిరించడంవల్ల ఎక్కువ పంట దిగుబడి ఉంటుందని ఈ పథకం మూలంగా తెలిసింది. ఖమ్మం జిల్లాలోని బూర్గంపాడులోఉన్న వర్జీనియా పొగాకు ప్రయోగకేంద్రం 1-4-1962 నుండి పరిశోధన కేంద్రముగా మార్చబడింది. ఈ కేంద్రంలో "డెల్ క్రెస్ట్", "హిక్స్" రకాలు మేలు తరగతి పొగాకును అధికంగా ఇచ్చాయి. సిఫారసు చేసిన మేలురకం పద్ధతులను అవలంబించడంవల్ల ఎకరానికి రు. 734/-ల నికరాదాయం లభించినట్లు ప్రయోగాల సందర్భంలో కనుగొనబడింది.

కొబ్బరి:—అంబాజీపేటలోని కొబ్బరి పరిశోధనా కేంద్రంలో, ఆ ప్రాంతములోని కొబ్బరిపంటకు అవలంబించవలసిన సాగుపద్ధతులను, ఎరువు అవసరాలను గురించి ముఖ్యముగా సమన్వయీకృత వ్యవసాయ పరిశోధన జరుపబడుతున్నది. కొబ్బరి చెట్లకు తగిలే వ్యాధులను అరికట్టేందుకు తగిన పద్ధతులను రూపొందించే నిమిత్తం ఈ ప్రాంతమందలితాలూకాలలో ఈ వ్యాధులను గురించి పరిశీలన జరుపబడుతున్నది.

పరిశోధనా మండలి:— రాజేంద్రనగరులో ఉన్న స్పెషలిస్టుల సహాయంతో వివిధ వ్యవసాయ సమస్యలను గురించి తీవ్రంగా పరిశోధించే నిమిత్తం రాజేంద్రనగరులోని ప్రధాన క్షేత్రాన్ని "వ్యవసాయ పరిశోధన సంస్థ"గా మార్చడం జరిగింది. పరిశోధన కార్యకలాపాల విషయంలో సమన్వయం చేకూర్చడానికి ఫలితాలను బేరీజు వేయడానికిగాను ఈ సంస్థలో పరిశోధనామండలి నొకదానిని ఏర్పాటు చేసేటందుకు ప్రతిపాదించబడింది.

వ్యవసాయ విద్య:—రాష్ట్రంలో బాపట్ల, తిరుపతి, హైదరాబాదులలో మూడు వ్యవసాయ కళాశాల లున్నాయి. 1962–63 సంవత్సరంలో ఈ కళాశాలలకు కేటాయించిన మొత్తాలనుచూస్తే కళాశాలల నిర్వహణకు మాత్రమే ఉద్దేశించబడినవన్న విషయం తెలుస్తుంది. తగిన కేటాయింపులు లేనందువల్ల బాపట్ల, తిరుపతి వ్యవసాయ కళాశాలలకు సంబంధించిన భవన నిర్మాణ కార్యక్రమం ప్రారంభించటానికి వీలుపడలేదు. ఈ సంవత్సరం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల హాస్టలుకొరకు రు. 3.00 లక్షలు, బాపట్ల వ్యవసాయ కళాశాల భవనాల కొరకు రు. 1.33 లక్షలు మాత్రం ఖర్చుపెట్టడానికి ప్రతిపాదించబడింది.

1963—64 సంవత్సరంలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలకు భవనాల నిర్మాణ నిమిత్తం రు. 8.00 లక్షలు, పరికరాలు మొదలయినవాటి కోసం రు. 5–00 లక్షలు ఖర్చుపెట్టడానికి ప్రతిపాదింపబడింది. మిగతా రెండు కళాశాలలకు మామూలు నిర్వహణకు కేటాయింపులు చేయబడినాయి.

1962–63 నుండి బాపట్ల వ్యవసాయ కళాశాలలోను, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలోను నాలుగేళ్ళ ఏకీకృత బి. ఎస్. సి. (వ్యవసాయం) డిగ్రీ కోర్సు ప్రవేశపెట్ట బడింది. ఈ కోర్సులో చేరేవారు పి. యు. సి. లో ఉత్తీర్ణులయి ఉండాలి.

మాలీలకు, తోటపనివారికి శిక్షణ యివ్వడానికి సంబంధించిన పథకం కొనసాగించబడుతున్నది. వ్యవసాయదారుల పుత్రులకు శిక్షణ యివ్వడం కోసం ఎమ్మిగనూరులోని వ్యవసాయ పాఠశాలకూడ పనిచేస్తున్నది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం:— గత సంవత్సర మే లో సూచించినట్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపనకు సంబంధించిన పథకం సిద్ధం చేయబడింది. ఇందుకయ్యే మొత్తం ఖర్చు రూ. 206.60 లక్షలు, గత సంవత్సరం పరిశీలించిన ముసాయిదా బిల్లును విరమించి దాని స్థానంలో మరోబిల్లును రూపొందించడం జరిగింది. ఈ సంవత్సరం శాసన మండలి ఆ బిల్లును పరిశీలించి, జాయింటు సెలక్టు కమిటీవారి పరిశీలనకు పంపింది. ఈ బిల్లు త్వరలోనే ఆమోదించబడి విశ్వవిద్యాలయం స్థాపించబడుతుందని ఆశించబడుతున్నది.

3. వ్యవసాయ విస్తరణ:— వ్యవసాయ శాఖ కార్యక్రమాలలో ఇది అతి ముఖ్యమైనది కనుక పరిశోధనా ఫలితాలను వ్యవసాయదారులకు తెలియచేయడానికి కట్టుదిట్టమైన విధానం ఒకటి నెలకొల్పబడింది. విస్తరణ సిబ్బంది పంచవర్ష ప్రణాళిక పథకాలను అమలుపరచడంలోను, పంట ఉత్పత్తి ఉద్యమాలను నిర్వహించడంలోను సాధారణంగా వ్యవసాయాభివృద్ధి కార్యకలాపాలలోను నిమగ్నమై ఉన్నారు. మేలు

రకం వ్యవసాయ విధానాలను అవలంబించడంలోను, మంచి విత్తనాలు, రసాయనిక ఎరువులు, ఋణసౌకర్యాలు మొదలయినవాటిని పొందడంలోను వ్యవసాయదారులకు విస్తరణ సిబ్బంది సహాయపడతారు. పంటలకు తగిలే చీడలు, తెగుళ్ళను నివారించ డంలోకూడ వీరు వ్యవసాయదారులకు తోడ్పడుతారు.

విత్తనాల క్షేత్రాలు, మేలురకం విత్తనాల పంపిణీ కార్యక్రమం :— వ్యవసాయానికయ్యే మూలవ్యయం ఏ విధంగాను అధికంకాకుండా వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి మేలురకం విత్తనాలను ఉపయోగించడం అతి సులభము, లాభసాటి అయిన సాధనమని సర్వత్రా గుర్తించబడింది. అందువల్ల మేలురకం విత్తనాలును, ముఖ్యంగా ప్రధాన ఆహార పంటలయిన వరి, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, ప్రత్తి, నూనె విత్తనాలను చాలినంత మేరకు ఉత్పత్తి చేసి పంపిణీచేయడంపట్ల వ్యవసాయ శాఖ అధికశ్రద్ధ వహిస్తున్నది. మేలురకం విత్తనాల ఉత్పత్తి, పంపకం ముఖ్యంగా మూడుదశలలో జరుగుతుంది. (మూలవిత్తనాలు, ప్రాతిపదిక విత్తనాలు, రిజిస్టర్డు విత్తనాలు) ఎక్కువ పంట దిగుబడి నివ్వటం అన్నది మేలురకం విత్తనపు స్వాభావిక గుణం. ఇది, మొదటి రెండు దశలలోను విత్తనం ఉత్పత్తి సందర్భంలో ఎంత ఉన్నత ప్రమాణంలో వాటి స్వచ్ఛత, మొలకెత్తే శక్తి కాపాడబడ్డాయన్న విషయంపై ఆధార పడి ఉంటుంది. విత్తనాల ఉత్పత్తికి సంబంధించిన ఈ రెండు దశలు అంటే మూల విత్తనాలు ప్రాతిపదిక విత్తనాలు ఉత్పత్తిబాధ్యతను ప్రభుత్వంవారు వహించారు. ఈ విత్తనాల ఉత్పత్తికి సంబంధించిన కడపటి దశలో బాధ్యత ఎంపికచేసిన వ్యవసాయిదారులకు అంటే రిజిస్టరయిన పెంపకందార్లకు అప్పగించబడింది. ఈ దశలోకూడ ఉత్పత్తిఅయిన విత్తనాల నాణ్యతను, మొలకెత్తే శక్తిని కాపాడేటందుకుగాను ప్రభుత్వం కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరుపుతున్నది.

పరిశోధనా కేంద్రాలలో ఉత్పత్తిచేసే మూలవిత్తనాల సరఫరాను ఎడతెగకుండా నిర్వహించడమే కాకుండా ప్రాతిపదిక విత్తనాల ఉత్పత్తి నిమిత్తం రాష్ట్రమంతటా అనేకమైన విత్తనాల క్షేత్రాలను వ్యవసాయ శాఖ నిర్వహించాల్సి ఉంది. తొలిసంవత్సరాల్లో బ్లాకుకు ఒకటి చొప్పున విత్తనాల క్షేత్రాలు నెలకొల్పబడినాయి. అయితే ఖర్చులు తగ్గించి, పొదుపు సాధించేటందుకుగాను ఇప్పుడు శాశ్వత ప్రాతిపదికపై పెద్ద తరహా క్షేత్రాలు స్థాపించబడుతున్నాయి. ఈ చర్యలవల్ల ఖర్చును తగ్గించడమే కాకుండా ఈ సంస్థలు సమర్థవంతంగా పనిచేసేటందుకు వీలుగా పూర్తిగా సాంకేతిక సిబ్బంది నిర్వహణక్రింద ఈ క్షేత్రాలను ఉంచడానికి వీలుంటుంది. ఇందుకోసం కావలసిన 6,675 ఎకరాలలోను ఇప్పటికి 5,000 ఎకరాలు సేకరించటం జరిగింది. ఇందులో 3,000 ఎకరాలను పూర్తిగా అభివృద్ధిచేసి సాగుక్రిందకు తేవడం జరిగింది. 1963-64 లో ఈ పథకం క్రింద లక్ష్యాలను సాధించడానికిగాను ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనపరచుకోవడం సాధ్యం అవుతుంది. ఇంతేకాక విత్తనాల క్షేత్రాల క్రిందకు తేవలసిన మొత్తం విస్తీర్ణం (6675 ఎకరాలు) అంతా ప్రస్తుతప్రణాళిక కాలం

అంతం అయ్యేలోగా పూర్తిగా అభివృద్ధిచేసి సాగుక్రిందకు తెచ్చేటందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మేలురకం విత్తనాల వాడకం అధికోత్పత్తిని సాధించేటందుకు సులభసాధన మన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో విత్తనాల అభివృద్ధి, పంపకం కార్యక్రమం తీవ్రతరం చేయబడింది. 84,450 టన్నుల మేలురకం వరి, తృణధాన్యాలు, పప్పుధాన్యాల విత్తనాలను పంపకం చేయడానికి ఉద్దేశించబడింది. ఇందువల్ల మేలురకం విత్తనాలక్రిందకు వచ్చే భూమి వరివిషయంలో 95 శాతానికి, తృణధాన్యాల విషయంలో 34 శాతానికి, పప్పుధాన్యాల విషయంలో 25 శాతానికి పెరుగుతుంది. ఈ పంటల విషయంలో పై అంకెలు అఖిలభారత సగటు అంకెలతో రమారమి సరిపోతున్నాయి. ఈ సంవత్సరం 15,562 టన్నుల మేలురకం విత్తనాలను పంపకం చేయాలని కార్యక్రమం రూపొందించబడింది. 1963—64 లో వీటిని 17,362 టన్నులకు పెంచాలని సంకల్పించబడింది.

విత్తనాల స్టోర్లు:— త్వరితగతి మేలురకం విత్తనాలను వాడకంలోకి తేవాలంటే తగినంత మేరకు మేలురకం విత్తనాలను ఉత్పత్తిచేయడమే కాకుండా వ్యవసాయదారులకు అవి సులభంగా లభ్యమయ్యేటట్లు చూడటం ఎంతో అవసరం. ఇందుకోసం వ్యవసాయశాఖ బ్లాకు కొకటి చొప్పున విత్తనాల స్టోర్లను నిర్మిస్తున్నది. ఇంతవరకు 414 విత్తనాల స్టోర్ల నిర్మాణం జరిగింది. 31 విత్తనాల స్టోర్లు నిర్మాణంలో ఉన్నాయి. 1963—64 లో 445 విత్తనాల స్టోర్లు పనిచేస్తుంటాయి. వ్యవసాయదార్లకు దగ్గరలో విత్తనాలను అందచేయుటంలో అప్పుడు ఏ ఇబ్బందీ ఉండదు. విత్తనాలే కాకుండా క్రిమిసంహారం మందులు, రసాయనిక ఎరువులవంటి ఇతర వ్యవసాయ అవసరాలుకూడ ఈ విత్తనాల స్టోర్లలో లభ్యం చేయబడతాయి.

రసాయనిక ఎరువులు :— వ్యవసాయోత్పత్తిని అధికం చేసేటందుకు రసాయనిక ఎరువులు ఎంతో ముఖ్యం. గత పదిసంవత్సరాలుగా వ్యవసాయశాఖ చేసిన తీవ్ర ప్రయత్నాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయదారులు రసాయనిక ఎరువులు వేయడానికి బాగా అలవడ్డారు. రాష్ట్రంలో పంపకమవుతున్న ముఖ్యమైన నత్రజని ఎరువులు అమ్మోనియం సల్ఫేటు ; యూరియా ; అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు ; కాల్షియం అమ్మోనియం నైట్రేటు. ఇక భాస్వరపు ఎరువులలో సూపర్ ఫాస్ఫేటు ముఖ్యమైనది. రాష్ట్రంలో రసాయనిక ఎరువులను 800 వ్యవసాయశాఖ డిపోలు, 399 సహకార డిపోలద్వారా పంపకం చేయడం జరుగుతున్నది.

1962—63 లో 1,58,500 టన్నుల అమ్మోనియం సల్ఫేటు, 53,000 టన్నుల యూరియా, 48,000 టన్నుల అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు, 62,500 టన్నుల కాల్షియం అమ్మోనియం నైట్రేటు, అంటే మొత్తం 4,00,000

టన్నుల అమ్మోనియం సల్ఫేటు రసాయనిక ఎరువులు పంపకం చేయడానికి కార్యక్రమం రూపొందించబడింది. కాగా భారత ప్రభుత్వంవారు 4,35,400 టన్నుల అమ్మోనియం సల్ఫేటు ఎరువులను కేటాయించారు. ఇదికాకుండా ప్యాకేజి జిల్లా అయినా పశ్చిమ గోదావరిలోను, ఎఫ్. సి. వి. పొగాకు, ప్రత్తి పంటలకు పంపకం చేసే నిమిత్తం ప్రత్యేకంగా 43,806 టన్నుల అమ్మోనియం సల్ఫేటు ఎరువులను కేటాయించడం జరిగింది. ఈ విధంగా ఈ రాష్ట్రానికి కేటాయించిన అమ్మోనియం సల్ఫేటు ఎరువుల మొత్తం కేటాయింపు 4,79,206 టన్నులు. పంపకం చేయడానికి ఉద్దేశించిన ఎరువుల పరిమాణం కన్నా ఇది 19.8 శాతం యెక్కువ.

పైవాటితోడు 25,000 టన్నుల అమ్మోనియం ఫాస్ఫేటు (20 ఎన్: 20 పి.) ను ఈ సంవత్సరం పంపకం చేయదలచడమైంది. ఈ మొత్తం యెరువునంతా భారత ప్రభుత్వంవారు మన రాష్ట్రానికి కేటాయించారు.

భారత ప్రభుత్వంవారి కేటాయింపులనుంచి చేసిన ఇండెంటు క్రింద, సరకు రవాణా చేయబడుతూ వుంది. కేటాయించిన మొత్తం పరిమాణం 1963—64 ప్రధాన పంట సీజనుకోసం రాష్ట్రంలో తగినంత స్టాకు ఉండేటట్లుగా 1963 జూలై ఆఖరువరకు అందుతాయని ఆశింపబడుతోంది. కాబట్టి యెరువుల సరఫరా చాలా తృప్తికరంగానే వుంది.

1963-64 లో దశలవారి కార్యక్రమం

ఈ రాష్ట్రంలో యెరువుల గిరాకి పెరిగిపోతున్నందువల్ల ఈ రాష్ట్రానికి యెక్కువ కేటాయింపులను చేయాల్సిన అవసరాన్ని గురించి భారత ప్రభుత్వంవారికి నొక్కి చెప్పడం జరిగింది. వారుకూడా ఇందుకు అంగీకరించారు. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పంపిణీ చేయడానికి కావలసిన రసాయనిక యెరువులలో అమ్మోనియం సల్ఫేటు 23,48,500 టన్నులు వుంటుంది.

1963—64 లో వివిధ నత్రజని యెరువులలో 4,75,000 టన్నుల అమ్మోనియం సల్ఫేటు పంపిణీ చేయడానికి తలపెట్టబడింది. ఇది కాక 1963—64 లో 50,000 టన్నుల అమ్మోనియం ఫాస్ఫేటు (20 ఎన్: 20 పి తో కూడి వుండేది) పంపిణీ చేయడానికి తలపెట్టబడింది. 1963—64 లో ఫ్లూ పద్ధతిని పదనుచేసిన వర్జీనియా పొగాకు, ప్రత్తికోసం ప్రత్యేక కేటాయింపులు చేయవలసిందిగా భారత ప్రభుత్వంవారిని కోరడం జరుగుతున్నది. అందిన సమాచారాన్నిబట్టి సరఫరా పరిస్థితి మెరుగు అయిందనీ ఈ సంవత్సరంలో ఇంకా మెరుగు కావచ్చుననీ తెలుస్తున్నది.

పంపిణీ ఏర్పాట్లు

సరఫరా పరిస్థితి మెరుగు అయినందువల్ల, వ్యవసాయదారులు తమకు కావలసిన యెరువులను పూర్తిగా యెట్టి నిర్బంధాలు లేకుండా పొందేటందుకు వీలుగా ప్రభుత్వం వారు ఉత్తరువుచేసిన, జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులద్వారా యెరువుల పంపిణీ యేర్పాటు సడలించబడింది. అమ్మోనియం సల్ఫేటుతప్ప మిగిలిన అన్ని నత్రజని యెరువుల విషయంలో కార్డుపద్ధతినుంచి అమోనియం సల్ఫేటు తీసివేయబడింది. సహకార సంఘాలకు యెరువులు అధిక పరిమాణంలో అందుతున్నాయి. అట్టి యెరువులను తీసికోడానికి ఈ పద్ధతిలో చాలా ఇబ్బందులున్నాయని ఆ సంఘాలవారు తెలుపుతున్నారు. కన్‌సైనుమెంటు-కం-క్రెడిట్ ప్రాతిపదికపై స్టాకులు తీసికోడానికి వారికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ పద్ధతి ప్రకారం 6 నెలల వాయిదాపై వారికి స్టాకులు ఇవ్వబడతాయి. దానిపై సాలీనా $3\frac{1}{2}$ శాతం వడ్డీ ఛార్జి చేయబడుతుంది. సహకార సంఘాలు స్టాకును విక్రయించిన తరువాత 7 దినముల లోపల ఆ పైకాన్ని చెల్లించాల్సి వుంటుంది. లేనియెడల $7\frac{1}{2}$ శాతం వడ్డీ ఛార్జి చేయబడుతుంది. సహకార సంఘాలకు ఇప్పుడు ఇచ్చిన సదుపాయాలతో 1963-64లో కూడా యెరువుల పంపిణీ విషయంలో యెట్టి ఇబ్బందులూ వుండవని సరఫరా పరిస్థితి చాలా తృప్తికరంగా వుంటుందని ఆశింపబడుతోంది.

మూడవ ప్రణాళికలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు

యూరియా రూపంలో 80,000 టన్నుల నత్రజని తయారుచేసే కొత్తగూడెంలోని రసాయనిక యెరువుల ఫ్యాక్టరీ, అమ్మోనియం సల్ఫేటు (20 : 20) రూపంలో 80,000 టన్నుల నత్రజని తయారుచేసే విశాఖపట్నంలోని ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించిన మీదట రాష్ట్రంలో రసాయనిక యెరువుల సరఫరా పరిస్థితి చాలావరకు మెరుగవుతుందని ఆశింపబడుతోంది. అతిముఖ్యమైనటువంటి అందరికి తెలిసినటువంటి రసాయనిక యెరువు అయిన సూపర్ ఫాస్ఫేటు విషయంలో మన రాష్ట్రంలో పరిస్థితి సంతృప్తికరంగానే వుంటున్నది. ఇప్పుడు రాష్ట్రంలో మౌలాలి, బెల్లంపల్లి, తాడేపల్లి, కొవ్వూరులలో వున్న నాలుగు ఫ్యాక్టరీలు ప్రతి సంవత్సరం 15,000 టన్నులకు పైగా సూపర్ ఫాస్ఫేటు ఉత్పత్తి చేస్తాయి. ఈ విషయం దృష్ట్యాను దక్షిణ మండలంలోని చాల ఫర్ములు ఆంధ్రప్రదేశ్‌కు సూపరు ఫాస్ఫేటు సరఫరా చేయడానికి ముందుకు వస్తున్న విషయం దృష్ట్యాను మన రాష్ట్రంలో వ్యవసాయదార్లు వారికి కావలసిన మొత్తం సూపరు ఫాస్ఫేటును సబబైన రేట్లపై పొందగలుగుతారు.

స్థానిక ఎరువు వనర్లు :— భూసారాన్ని అధికం చేయడానికినీ కాపాడడానికినీ కంపోస్టు యెరువులను పచ్చి యెరువులను వాడడం అవసరం. కంపోస్టు

ఎరువును తయారుచేయడానికై స్థానిక ఎరువు వనర్లను బాగా వినియోగపరచుకోవడానికినీ రసాయనిక ఎరువుల కొరతను తీర్చడానికిగాను అన్నివిధాల పచ్చి ఎరువులు ఇంకా ఎక్కువగా వినియోగించబడేటట్లు చూడడానికినీ ప్రభుత్వంవారు తగు చర్యలు తీసుకొంటున్నారు. పరిమాణంలోను నాణ్యంలోను కంపోస్టు ఎరువు ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికిగాను గ్రామాల్లో కంపోస్టు ఎరువు ఉత్పత్తి కోసం స్థానిక ఎరువు వనర్ల పథకం 1957—58 లో దశలవారి కార్యక్రమంగా ప్రారంభించబడింది. 1963—64 ఆఖరు వరకు యావత్తు రాష్ట్రం ఈ పథకం క్రిందికి వస్తుంది. ఈ పథకం క్రింద క్రొత్తగా ఎంపిక చేయబడ్డ వందమంది రైతులకు శాస్త్రీయంగా కంపోస్టు ఎరువు తయారుచేసే ఆధునిక పద్ధతిలోను పచ్చిఎరువు తయారీ పద్ధతిలోను మూడుదినములపాటు శిక్షణ ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. అట్లు శిక్షణ పొందిన రైతులు, కంపోస్టు ఎరువును పచ్చిఎరువును ఏ విధంగా తయారు చేయాలో గ్రామస్థులందరికీ చెప్పుతారు. 1962—63 లో, 1962 డిసెంబరు ఆఖరు వరకు 73.35 లక్షల టన్నుల కంపోస్టుఎరువు తయారుచేయబడింది. క్రొత్తగా ఎంపిక చేయబడిన బ్లాకుల్లో 3,200 మంది రైతులకు శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

1963—64 ఈ పథకానికి ఆఖరు సంవత్సరం కాబట్టి మొత్తం రాష్ట్రం ఈ పథకం క్రిందికి వచ్చేటట్లుగా మిగత 87 బ్లాకులకు ఈ పథకాన్ని విస్తరింపజేయడానికి ప్రతిపాదించబడింది. ఈ కార్యక్రమం ప్రకారం ఈ 87 బ్లాకుల్లోను 8,700 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

పచ్చి ఎరువులు :— వ్యవసాయదారులు పచ్చిఎరువులను ఎక్కువగా వాడుతున్నారు. వ్యవసాయదార్లకు కావలసిన పచ్చిఎరువు విత్తనాలు చాలినన్ని దొరకని ప్రాంతాల్లో పచ్చిఎరువుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి వివిధ చర్యలు తీసికోబడుతున్నాయి. విత్తనాలకోసం పొలం గట్లమీద పచ్చిఎరువు మొక్కల్ని పెంచడానికి రైతులకు 4 ఔన్సుల ప్యాకెట్లలో జీలుగజనుము (జెయంచ) సెస్బానియా విత్తనాలు పంపిణీ చేయబడుతున్నాయి. పచ్చిఎరువు విత్తనాలను సంపాదించుకోడానికి మెట్టపైరులు వేసేటప్పుడు ఆ పైరు విత్తనాలతో పచ్చిఎరువు విత్తనాలు కలిపి వేయాలని రైతులకు సలహా ఇవ్వబడుతోంది. పచ్చిఎరువు విత్తనాలు కొనుక్కోడానికి తక్కావి ఋణాలు మంజూరు చేయబడుతున్నాయి. 1963–64 లో రాష్ట్రంలో అదనంగా 2.60 లక్షల ఎకరాల భూమిలో పచ్చిఎరువులు వాడడానికి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రైతులు పచ్చిఎరువుగా వాడుకోడానికి పచ్చి ఆకులను నామమాత్రపు రుసుము చెల్లించి అడవులనుండి తెచ్చుకోవడానికికూడా అటవీ శాఖవారు సౌకర్యాలు కలుగజేస్తున్నారు. స్థానిక ఎరువు వనర్ల అభివృద్ధికిగల ప్రాముఖ్యత దృష్ట్యా ఈ పథకాన్ని 1963—64 లో కూడా కొనసాగించడం జరుగుతోంది.

సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం:— ప్యాకేజి పథకంగా వ్యవహరింపబడుతున్న సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం 1960—61 రాబీ సీజనులో పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం రైతుల సేద్యావసరాలకు కావలసినవాటిని సమకూర్చుటద్వారా స్వల్పకాలంలో వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి ముఖ్యంగా ఉద్దేశించబడింది. ఫోర్డు ఫౌండేషనువారు, భారత ప్రభుత్వంవారు, రాష్ట్ర ప్రభుత్వంవారు అంగీకరించిన దామాషాలో ఈ పథకానికి ఉమ్మడిగా ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ పథకం రు. 100 లక్షల మొత్తం కేటాయింపుతో 5 సంవత్సరాలపాటు నిర్వహింపబడుతుందని ఆశింపబడుతోంది.

ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాలేవంటే:—

1. ఒక్కొక్కరైతుకు క్షేత్ర ఉత్పత్తి ప్రణాళికలు తయారుచేయడం,
2. ఉత్పత్తి ప్రణాళికలనుబట్టి రైతుల అవసరాలను మదింపుచేయడం.
3. రైతులకు కావలసిన మేలు రకం విత్తనాలు, యెరువులు, సస్యరక్షణ పరికరాలు మొదలైన వాటిని చాలినన్ని సకాలంలో అందుబాటులో ఉంచడం.
4. రైతుల అవసరాలను తీర్చడానికి సరియైన పరపతి సౌకర్యం కల్పించడం.
5. రైతుల పొలాల్లో అనేకప్రదర్శనలు ఏర్పాటు చేయుటద్వారా శాస్త్రీయ పద్ధతుల్లో రైతులకు శిక్షణ ఇవ్వడం.

ఒక్కమాటలో చెప్పాలంటే రైతులకు అవసరమైన వాటన్నింటిని ఏకకాలంలో అందజేసి వారి పొలాల్లో అభివృద్ధికి సంబంధించిన ప్రదర్శన ఏర్పాటు చేయడమే ఈ పథకంయొక్క ఉద్దేశం.

ఈ పథకం వరి, చెరకు, మిర్చి, అరటి పంటలతో ప్రారంభించబడింది. తర్వాత వేరుశనగ, పొగాకు, కూరగాయలు, పండ్లుకూడా ఈ పథకంలో చేర్చబడ్డాయి. ఈ పథకం ఇప్పుడు 22 బ్లాకుల్లో నిర్వహించబడుతోంది. 1963—64 లో దీనిని మిగతా 3 బ్లాకులకు అంటే వీరవాసరం, పెరవలి, తేతలి బ్లాకులకుకూడా విస్తరింపచేయబడుతుంది. అప్పుడు మొత్తం జిల్లా ఈ పథకం క్రిందికి వస్తుంది.

ఈ కార్యక్రమంవల్ల సాధించిన ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా వున్నాయి. 1960—61 రాబీలో ఎకరానికి 518 పౌనుల వరిధాన్యం, 158 పౌనుల ఎండు మిర్చి అధికంగా పండింది. ఇది సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం అమలులోలేని

ప్రాంతంలోని దిగుబడికంటె వరి విషయంలో 38 శాతం ; మిర్చి విషయంలో 22 శాతం అధికంగా వుంది.

1961 ఖరీఫ్‌లో సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం అమలులో వున్న ప్రాంతంలో ఎకరానికి 732 పౌనుల వరిధాన్యం అదనంగా పండింది. ఇది సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం అమలులోలేని ప్రాంతంలో పండినదానికంటే 36 శాతం అధికంగా వుంది. చెరుకు విషయంలో సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం అమలులో లేని ప్రాంతంకంటే ఆ కార్యక్రమం అమలులోవున్న ప్రాంతంలో ఎకరానికి 10.67 మెట్రిక్ టన్నులు అధికంగా పండింది. అంటే దిగుబడి 36 శాతం పెరిగింది.

1961—62 రాబీలో సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం అమలులోలేని ప్రాంతంకంటే ఆ కార్యక్రమం అమలులో వున్న ప్రాంతంలో వరిపంట ఎకరానికి 218 పౌనులు అధికంగా పండింది. అంటే 12 శాతం పెరిగింది.

మరో పదిజిల్లాల్లో ప్యాకేజి కార్యక్రమం :— స్థిరమైన నీటిపారుదల సౌకర్యం గల ప్రాంతాల్లోను, చాలినంత వర్షపాతం వుండే ప్రాంతాల్లోను రైతులకు సేద్యావసరాలకు కావలసిన అన్ని వస్తువుల సరఫరాను కేంద్రీకృతం చేయడం అధికాహారోత్పత్తిని సత్వరంగా సాధించే పద్ధతుల్లో ఒకటి గత రెండు సంవత్సరాలుగా గోదావరిజిల్లా ప్యాకేజి కార్యక్రమంవల్ల కలిగిన ఫలితాలు ప్రోత్సాహకరంగా వున్నాయి. కాబట్టి వచ్చే మూడుసంవత్సరాల్లో, నీటిపారుదల సౌకర్యాలు, ఉత్పత్తికి కావలసిన గరిష్ఠ అవకాశాలు వున్న 150 బ్లాకులతో కూడిన పదిజిల్లాల్లో కొద్దిమార్పులతో ఇటువంటి పథకాన్నొకదాన్ని అమలుపరచడానికి తలపెట్టబడింది. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, పరపతి, సాంకేతిక విజ్ఞానము మొదలైనవాటిని రైతులకు అందజేయడానికి ఈ పథకం ఉద్దేశింపబడింది. ఈ పథకం భారత ప్రభుత్వంవారు సూచించిన పద్ధతుల ప్రకారం రూపొందించబడింది. అయితే అధిక వ్యవసాయోత్పత్తికి కావలసిన సౌకర్యాలన్ని ఉన్నందువల్ల ప్రతిపాదించినదానికంటే ఎక్కువ జిల్లాలు ఇందులో చేర్చబడ్డాయి,

నవరించిన ప్యాకేజి పథకాన్ని అమలు పరచడానికి రైతులకు సరియైన పరపతి సౌకర్యం కూడా కలుగ జేయడం అవసరం. ప్రణాళికా కేటాయింపు మితంగా ఉన్నందువల్లను ప్రణాళికేతర రంగంలో కొద్ది మొత్తాలు మాత్రమే అందుబాటులో వున్నందువల్లను ఈ కార్యం నిమిత్తం నిధులను మళ్లించడం సాధ్యంకాదు.

పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులకు కావలసిన అప్పులు ప్రాథమిక సహకార సంఘాల ద్వారా పూర్తిగా ఇవ్వబడుతున్నాయి. ఆ సంఘాలకు ఎపెక్సు సహకార

బ్యాంకు, కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా రిజర్వు బ్యాంకు నుండి డబ్బు దొరుకుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం వారు రిజర్వు బ్యాంకుకు అవసరమైన గ్యారంటి ఇచ్చారు. పది జిల్లాల్లో సవరించిన ప్యాకేజి పథకం విషయంలో కూడా రిజర్వు బ్యాంకు, సహకార సంఘాల సహాయంతో ఇటువంటి పరపతి సౌకర్యాలు కల్పించడం అవసరం.

ఈ పథకాన్ని అమలు పరచడానికి 3 సంవత్సరాలకు అప్పు లివ్వడానికి కావలసిన మొత్తం కాక రు. 171.83 లక్షల మొత్తం ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ఈ పథకం ప్రభుత్వం వారి పరిశీలనలో వుంది.

పైన తెలిపిన ఏర్పాట్ల మూలంగా, మూడవ ప్రణాళిక ఆఖరి మూడు సంవత్సరాల కాలంలో ఇది వరకే తలపెట్ట బడిన అదనపు ఉత్పత్తి కంటే సుమారు 20 శాతం ఎక్కువ ఉత్పత్తిని సాధించవచ్చునని ఆశింపబడుతోంది.

సీజనల్ ఉద్యమాలలో ప్యాకేజి కార్యక్రమం

1960—61లో ఖరీఫు, రాబీ ఉద్యమాల కాలంలో ప్రతి జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం రైతుల్లో ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. ఇది 1961—62లో ప్రతి బ్లాకులోను ఒక గ్రామంలో అమలుపరచబడింది. 1962—63లో ఈ ప్యాకేజి కార్యక్రమాన్ని ప్రతి గ్రామ సేవకుని సర్కిలులో ఒక గ్రామానికి విస్తరింప జేయబడింది.

నీటి పారుదల సౌకర్యాలున్న ఏక ఖండాలుగా ఉండే గ్రామాలను ఇందు కోసం ఎంచుకోవడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి రైతును మేలురకం విత్తనాలు వినియోగించడానికి ప్రోత్సహించడం జరిగింది. ఉత్తమ సేద్యం, ఎరువుల వాడకం సస్య రక్షణ—ఈ పద్ధతులను పాటించాలని సిఫారసు చేయ బడింది. ఇది బాగా అమలు జరిగేటట్లు చూడడానికై తక్కావి, ప్రత్యేక అప్పుల రూపంలో రైతులకు అవసరమైన పరపతి సౌకర్యాలు కల్పించ బడ్డాయి.

ఈ ప్యాకేజి కార్యక్రమం వల్ల మంచి ఫలితాలు కలుగుతున్నాయి. కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రతి బ్లాకుకు పది గ్రామాల చొప్పున 1963—64 సంవత్సరంలో కూడా కొనసాగించడం జరుగుతుంది.

విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం.

భారత ప్రభుత్వం, ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ శిశుసంక్షేమ నిధివారు కలిసి ప్రారంభించిన విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం

కూరగాయలు, పండ్లు, చేపలు, గ్రుడ్లు మొదలైన పుష్టికరమైన ఆహార ఉత్పత్తిని అధికం చేసి ప్రజలకు అందజేయడానికి ఉద్దేశింపబడింది.

ఈ పథకం 3 సంవత్సరాలకాలం అనగా 1960—63 లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించేటట్లు దశలవారీగా ఏర్పాటు చేయబడింది. 1960 లో ఈ పథకం బ్లాకుకు పది గ్రామాల చొప్పున నాలుగు జిల్లాల్లోని నాలుగు బ్లాకుల్లో 40 గ్రామాల్లో ప్రారంభించబడింది. రెండో సంవత్సరంలో ఇతర జిల్లాల్లోని మరో 8 బ్లాకుల్లో 80 గ్రామాలకు ఈ పథకం విస్తరింపజేయబడింది. ఈ సంవత్సరం ఈ పథకాన్ని 8 జిల్లాల్లో మొత్తం 200 గ్రామాలకు విస్తరింపజేయబడింది.

ఈ శాఖకు సంబంధించినంత వరకు, బడిపిల్లల మధ్యాహ్న భోజనానికి అవసరమైన పండ్లు, కూరగాయలను సమకూర్చటానికిగాను, ఎంపిక చేయబడిన గ్రామాలలోని పాఠశాలలలో తోటలు వేయటం ఈ పథకంలో చేరివుంది. ఒక క్రమపద్ధతితో పాఠశాలలో తోటలు పెంచడానికి ఈ శాఖవారు సలహాలిస్తూ సహాయం చేస్తారు. త్వరగా పెరిగే ఫలాలు, కూరగాయలు పండించటంలో, విత్తనాలు, ఎరువులు, చీడల మందులు, తోట పరికరాలు తదితర అవసరాలు పాఠశాలలకు అందజేయబడుతున్నాయి.

ఒక క్రమపద్ధతిలో ఈ తోటలను నిర్వహించటానికిగాను పాఠశాల ఉపాధ్యాయులకు తోటపనికి సంబంధించిన శిక్షణ రెండు వారాలపాటు ఇవ్వటం జరిగింది. వివిధ పంటల పెంపకంలో నిపుణులు, ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి గాను ఉద్దేశించబడిన, ఆహార వ్యవసాయ సంస్థకు చెందిన తోటపని నిపుణుడు 20 బ్లాకులకు సంబంధించిన వ్యవసాయ విస్తరణాధికార్లకు ఈ పథకానికి సంబంధించిన సాంకేతిక పరిభాగాన్ని గురించి ఈ పడాదిలో ఒక పక్షం రోజులు శిక్షణ ఇవ్వటం కూడ జరిగింది. క్రమమైన పద్ధతులలో ఈ తోటలను వేయటంలోను, వాటిని చక్కగా నిర్వహించటంలో పాఠశాల ఉపాధ్యాయులకు సహాయపడటంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. పుష్టికరమైన పండ్లను, కూరగాయలను అధికంగా లభింపచేసేటట్లుగాను, గ్రామీణ ప్రాంతాలలో పెరటితోటలను వేయటానికి ఆదర్శవంతంగా వుండే విధంగాను ఈ కార్యక్రమం రూపొందించబడింది.

1962—63 లో 142 పాఠశాలలో తోటలువేయగా, 1963 జనవరి మాసాంతానికి అందులో 1,31,570 పౌనులు కూరగాయలు పండాయి. ఇవన్నీ మధ్యాహ్న భోజన పథకం క్రింద ఆయా పాఠశాలలోని ప్రాథమిక విభాగానికి చెందిన పిల్లలకోసం వాడబడ్డాయి.

ఈ పథకం క్రింద అంతర్జాతీయ శిశుసంక్షేమ నిధివారు, సాంకేతిక సప్లయిల సామగ్రి, స్ప్రేయిపండ్లగురించి ఆర్థిక సహాయం మొదలైనవి సమకూరుస్తారు, ఈ శాఖకు సంబంధించినంతవరకు ఆయిలింజన్లు అయితేనేం, ఎలక్ట్రిక్ మోటార్లు అయితేనేం.

మొత్తం 100 పంపుసెట్లను, తోట పనిముట్లు 200 సెట్లు, మేలుజాతి విదేశ కూరగాయ విత్తనాల పొట్లాలను, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యవసాయ విస్తరణాధికార్ల గురించి స్టయిపండ్లను, అంతర్జాతీయ శిశుసంక్షేమనిధివారు అందజేస్తారు.

ఈ పథకాన్ని మరో రెండు సంవత్సరాలపాటు పొడిగించటానికి ఉద్దేశించబడింది. ప్రస్తుత మున్నవికాకుండా 1963—64 లో మరో 58 తోటలను వేయటం కూడా జరుగుతుంది.

సస్య సంరక్షణ

చీడలు తెగుళ్ళవల్ల సంభవించే నష్టం నుంచి పంటలను సంరక్షించేటందుకు తగినన్ని ముందు జాగ్రత్తలు తీసుకొన్నప్పుడు మాత్రమే సాంద్ర వ్యవసాయం చేయడమనేది సాధ్యమవుతుంది. మన వ్యవసాయోత్పత్తిలో చీడలు తగలటం మూలంగా ప్రతి ఏడాది సాధారణంగా నష్టం 10% వుంటుందని అంచనా కట్టబడింది. ముఖ్యంగా ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా నివారించటానికి వీలుండే ఈ నష్టాన్ని నిరోధించవలసి వుంది. ఈ శాఖవారు ఈ అవసరాన్ని గుర్తించారు. క్రిమి సంహారక మందులు, సాధన సామగ్రి, సాంకేతిక పరిజ్ఞానం మొదలైనవాటికి సంబంధించి వ్యవసాయదార్లకు అవసరమైన వాటిని ఈ కార్యానికి గాను ఉద్దేశించబడిన ప్రత్యేక సస్య సంరక్షణ సిబ్బందిద్వారా ఈ శాఖవారు లభ్యమయ్యేటట్టు చూస్తారు. క్రిమి సంహారక మందులుసాంకేతిక సిబ్బంది, వ్యాధులున్న కాలంలో గ్రామాలలో లభ్యం కాగలందులకు శాఖవారికి 5 సస్య సంరక్షణ మొబైలు వ్యానులు ఉన్నాయి. ఈ పనిగురించి త్వరలోనే మరో మూడు వ్యానులు ప్రవేశ పెట్టబడతాయి.

గ్రామాలలో ముఖ్యంగా వ్యాధులున్న కాలంలో క్రిమి సంహారక మందుల అవసరం పెరుగుతోంది. ఈ పెరుగుతున్న అవసరాన్ని తీర్చటానికి గాను అట్టి అవసర కాలాలలో మందుల గురించి రైతులు ఇబ్బంది పడకుండా వుండటానికిగాను అదనంగా మందులను అందించవలసి వుంది. ఈ సంవత్సరంలో మామూలు బడ్జెటు కేటాయింపుకు మించి, 7 లక్షల రూపాయల మేరకు అదనపు నిధులను సమకూర్చటానికి ఉద్దేశించబడింది. 1963—64 లో కూడా ఇదే విధమైన ఏర్పాట్లు చేయాలని ఆలోచనవుంది.

విమానాల ద్వారా జరిపిన సస్యరక్షణ చర్యలకు ఈ రాష్ట్రంలో చాలా వరకు ప్రజాదరణ లభించింది. ఈ సంవత్సరంకూడ విమానాల ద్వారా మందులను చల్లటం జరిగింది. కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని దాదాపు 25,000 ఎకరాల ప్రాంతంలో, మొదటి పంటకాలంలో వరి, ప్రత్తి పంటలమీద చీడలు, తెగుళ్ల నిరోధక చర్యలు జరుపబడ్డాయి. అదేవిధంగా భారియెత్తున విమానాలద్వారా రెండవ పంటకాలంలో 20,000 ఎకరాలలోని వరిపంట మీద కాడ తెగులు వ్యాధి నిరోధక చర్యలను,

మరో 20,000 ఎకరాలలోని వేరుసెనగ పంటమీద లీఫ్ వెబ్బరు, ఆఫిడ్సు వ్యాధి నిరోధక చర్యలను ప్రారంభించే పథకంకూడా వుంది. రైతులు ఉత్సాహం చూపిన కారణంగా అలా భారీయెత్తున సస్యరక్షణ చర్యలు తీసుకోటానికి వీలు కలిగింది. విమానాల ద్వారా జరిపే సస్యరక్షణ చర్యలు చీడలు, తెగుళ్ళ బారినుంచి పంటలను పటిష్టంగాను, త్వరితంగాను రక్షిస్తాయి కాబట్టి ఆ చర్యలను ప్రోత్సహించ వలసిన అవసరాన్ని ప్రభుత్వంవారు కూడా గుర్తించారు. వారు ఈ విషయాన్ని గుర్తించారు. కాబట్టే విమానాలద్వారా జరిపే రక్షణ చర్యల గురించి 1962 ఖరీఫ్ కాలంలో ఎకరం 1 కి 3 రూపాయల మేర సబ్సిడీ రూపంలో సహాయం చేశారు. వచ్చే యేడాది 1963—64 లో కూడా ఇవే ఏర్పాట్లు చేయాలని తలంచబడింది.

వాణిజ్య పంటల అభివృద్ధి పథకం

1. ప్రత్తి:— రాష్ట్రంలో ప్రత్తి ఉత్పత్తి అధికం చేసే వుద్దేశంతో సమీకృత ప్రత్తి అభివృద్ధి పథకం ఒకటి అమలు పరచబడుతూంది. ప్యాకేజి పథకం క్రింద ఉత్పత్తి చేయవలసిన అంచనా కాకుండా అదనంగా 0.12 లక్ష బేళ్ళను 1962—63 సంవత్సరంలో ఉత్పత్తి చేయటానికి కార్యక్రమం నిర్ణయమైంది. 1963—64 వ సంవత్సరానికి కూడా అదే పరిమితి తలపెట్టబడింది. ఇంతవరకు ఈ సంవత్సరంలో 8,953 బేళ్ళ ప్రత్తిని ఉత్పత్తిచేసే స్తోమతు లభించింది. విస్తృత, సాంద్ర, వ్యవసాయ పద్ధతులను అమలుపరచటం ద్వారా పై అంచనాలను సాధించటానికి ఉద్దేశించబడింది. పై అంచనాలకు తోడుగా మూడవ ప్రణాళిక కాలంలో ప్రత్తి విషయంలో సాంద్ర వ్యవసాయ పథకం క్రింద 25,000 బేళ్లు అదనంగా ఉత్పత్తి కాగలవని ఆశించబడుచున్నది. ఈ సంవత్సరంలోనే కోస్తా జిల్లాలలోని వరిపొలాలలో సాంద్ర వ్యవసాయ పథకం ప్రారంభించబడింది. 1962—63 లో ఇదే పథకం క్రింద 15,000 ఎకరాల ప్రాంతంలో 7,500 బేళ్ళ ప్రత్తిని అదనంగా పండించాలని నిర్ణయం తీసుకోబడింది. 1963—64 లో అదనంగా 15,000 బేళ్ళను ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోబడింది

నూనె విత్తనాలు:—నూనె విత్తనాల విషయంలో మరింత ఎక్కువగా ఉత్పత్తిని సాధించే ఉద్దేశంతో రాష్ట్రంలో 1961—62 నుంచి సమీకృత నూనె విత్తనాల పథకం ఒకటి అమలులోవుంది. మూడవ ప్రణాళికా కాలానికి, ఈ పథకంక్రింద అదనంగా 3.58 లక్షల టన్నుల నూనె విత్తనాలను పండించడానికి నిర్ణయం తీసుకోబడింది. సాంద్ర వ్యవసాయ పద్ధతులను అనుసరించటం ద్వారా దీన్ని సాధించవచ్చునని తలంచబడింది. 0.80 లక్షల టన్నుల నూనె విత్తనాలు పండే ప్రాంతంలో 1.23 లక్షల టన్నులను అధికంగా పండించే స్తోమతు 1961—62 లో కలిగింది. 1960—61 లో పండిన పంటకన్నా 1962—63 లో 1.60 లక్షల టన్నులు అదనంగా పండగలవని ఆశించబడింది. ఇంతవరకు 0.94 లక్షల టన్నుల నూనె విత్తనాలను అదనంగా పండించే

స్తోమత కల్పించబడింది. దీనికి సంబంధించిన పని కొనసాగుతూనేవుంది. మొత్తం అనుకొన్న పరిమితి ఈ సంవత్సరాంతానికి సాధించగలదని ఆశించబడుతున్నది. 1963–64 నాటికి 2.40 లక్ష టన్నుల నూనె విత్తనాలను అదనంగా పండించే స్తోమత కల్పించటానికి కార్యక్రమం నిర్ణయించబడింది.

నమ్మకమైన నీటి వసతీ, చాలినంత వర్షపాతమూ ఉన్న ప్రాంతాలలో రైతులకు రుణం, సాంకేతిక పరిజ్ఞానంతో సహా అన్ని అవసరాలను సమకూర్చటం ద్వారా నూనె విత్తనాల విషయంలో అధికోత్పత్తిని సాధించటానికి వీలుంటుంది. దీనికి అనుగుణంగా వేరుసెనగ పంట గురించి కర్నూలు జిల్లా తుంగభద్ర ప్రాజక్టు ప్రాంతంలో ఒకటి, చిత్తూరు, మహబూబునగరు జిల్లాలలో చెరిఒకటి మొత్తం మూడు సాంద్ర వ్యవసాయ పథకాలు, మొత్తం 60,000 ఎకరాల ప్రాంతంలో మూడవ ప్రణాళికాంతానికి అమలుపరచటానికిగాను రూపొందించటం జరిగింది, కర్నూలు జిల్లాలోని తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో వేరుసెనగ వేయటానికి సంబంధించిన ప్యాకేజి పథకం మంజూరైంది ఆ పథకం ప్రస్తుత రాబీపంటకాలంలో 21–12–1962 తేదీన ప్రారంభించబడి మిగతా రెండు పథకాలు మంజూరు కావలసి వున్నాయి.

చెరకు పంట:—సాంద్ర వ్యవసాయ అభివృద్ధి కార్యకలాపం ద్వారా ఎక్కువ ప్రాంతాలలో ఎకరానికి చెరకు పంట దిగుబడిని పెంచటానికిగాను రాష్ట్రంలో చెరకు అభివృద్ధి పథకం అమలు జరుగుతూవుంది. మూడవ ప్రణాళికా కాలంలో, బెల్లం విషయంలో అదనంగా 1.18 లక్షల టన్నుల ఉత్పాదకశక్తిని చేకూర్చాలని లక్ష్యం పెట్టుకోబడింది. సాంద్ర వ్యవసాయ పద్ధతులను అమలుపరచటం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవలసి వుంది. 1961–62 లో ఉత్పాదకశక్తి లక్ష్యం 0.29 లక్షల టన్నులుకాగా అదనంగా 0.45 లక్షల టన్నుల ఉత్పాదకశక్తి ఏర్పాటయింది. 1962-63, 1963-64 లలో ప్రతి సంవత్సరము 0.24 లక్షల టన్నుల చెరకు (బెల్లం) పండగలదని ఆశించబడుచున్నది.

పొగాకు : పొగాకు పండించే రైతులకు, శాస్త్రీయపద్ధతులలో వ్యవసాయం చేయటంలోను, కోతలుజరపటంలోను బ్యారన్లకు చేర్చకముందు పచ్చిఆకు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మేలురకం ఆకు తయారుకావటానికి క్యూరింగులోను, గ్రేడింగులోను తీసుకోవలసిన జాగ్రత్తలగురించి అక్కులరు తదితర సాపేక్ష ప్రదర్శనల ద్వారా, ప్రత్యక్షశిక్షణ యిచ్చే వుద్దేశంతో రాష్ట్రంలో గుంటూరు ఏలూరులలో పొగాకు విస్తరణపథకాలు పనిచేస్తున్నాయి. ఈ పథకంక్రింద పొగాకు రైతులకు సిసలైన మేలురకం విత్తనాలను పంపకం చేయటంతోపాటు, మొక్కలను సక్రమంగా ఉంచుటలోను, ఆరబంకి అనే కీటకాన్ని పొగాకుతోటలనుంచి తొలగించటంలోను తెలియ చెప్పటం జరుగుతుంది. పై అభివృద్ధి పథకానికి తోడుగా, గుంటూరు, ఏలూరులతో పొగాకుపంట రక్షణచర్యల పథకం ఒకటి అమలులో వుంది. ఈ పథకంద్వారా ప్రతి

సంవత్సరం ప్రతి కేంద్రంలోను 60 స్ప్రేయర్లు కొనుగోలుచేసి వాటిని కేవలం పొగాకు పండించే రైతులకు నామమాత్రపు రేటుమీద, అంటే రోజుకు 25 న. పై రేటుమీద ఆంధ్రప్రాంతంలో కిరాయికిస్తారు. కాగా తెలంగాణాప్రాంతంలో మాత్రం ఉచితంగా సప్లయిచేస్తారు.

పంటల పోటీలు : వరి, జొన్న, వేరుశనగ, చెరకుపంటల విషయంలో పంటలపోటీలు కొనసాగించ బడుతున్నాయి.

రాష్ట్రంలో జరిపిన ఈ పోటీలసందర్భంలో 1960-61 సంవత్సరానికి సంబంధించి రికార్డుచేసిన అత్యధిక దిగుబడులు ఈ క్రిందివిధంగా వున్నాయి. వరి—4,850 కిలో గ్రాములు ; జొన్న — 2,245 కిలోగ్రాములు ; వేరుశనగకాయలు — 1,409 కిలోగ్రాములు ; చెరకు—121 టన్నుల 194 పౌన్లు (మెట్రిక్ తూకంలో 123 టన్నుల 117 కిలోగ్రాములు) 1961-62 లో రాష్ట్రప్రభుత్వం ద్రాక్షతోటల పెంపకం విషయంలో పోటీలు నిర్వహించి, 1963 లో భారతప్రభుత్వం 'ఉద్యాన పడింత్' బిరుదప్రధానంకోసం జరుపబోయే అఖిలభారత ద్రాక్షతోటల పెంపకం పోటీలలో పాల్గొనేటందుకుగాను ముగ్గురువ్యక్తులను ఎన్నికచేసింది.

విస్తృతంగా ఎరువుల వాడకానికి సంబంధించిన పథకం క్రింద రసాయనిక ఎరువుల కొనుగోలు

ఋణం మంజూరు చేయటానికిగాను విధించిన మామూలు షరతులను పాటించటానికి సిద్ధపడే వ్యక్తులకుమాత్రమే ఈ ఋణాలు మంజూరు చేయబడతాయి. వరి, రాగి, జొన్న, వ్యాపారపంటలైన ప్రత్తి, పండ్లు, కాయగూరలు, తోటపంటలు, పొగాకు, పసుపు, మిరపకాయలు, చెరకు మొదలైన వివిధ పంటల విషయంలో ఈ పథకంక్రింద ఋణాలు మంజూరు చేయబడుతున్నాయి.

1961-62 నుంచి ఈ పథకం మొత్తం రాష్ట్రానికంతటికి విస్తరింప చేయబడింది. ఇందుకోసం 1963-64 సంవత్సరానికి బడ్జెటులో 50,00,000 ల మొత్తం కేటాయించబడింది.

ఖారిఫ్, రాబీ పుద్యమాలక్రింద ప్రత్యేక ఋణాలు

1962-63 లో ఖారిఫ్, రాబీ పుద్యమాలక్రింద స్వల్పకాలానికి ఋణాలను ఇవ్వటానికిగాను ప్రభుత్వం 30 లక్షల రూపాయలను కేటాయించింది. (1962 ఖారీఫ్ పంటలగురించి రు 20 లక్షలు, 1962-63 రాబీ పంటలనుగురించి రు 10

లతులు) ఈ స్వల్పకాలిక ఋణాలు ఎక్కడికక్కడ వ్యక్తిగత పూచీమీద ఇవ్వబడతాయి. ప్రతి రైతూ 50 రూపాయల ఋణాన్ని పొందవచ్చును.

1963–64 లో కూడా ఈ పరపతిసౌకర్యాలు కొనసాగించబడతాయి.

సాముదాయక అవార్డులు

భారత ప్రభుత్వంవారిచే ప్రారంభించబడిన ఈ పథకాన్ని అనుసరించి, ఆ యా పంటకాలాల ఉద్యమాల సందర్భంగా ఆహారోత్పత్తి, క్రితం మూడు సంవత్సరాల సరాసరి దిగుబడికన్నా 15 శాతం ఎక్కువ కనపరచిన జిల్లాలకు అవార్డులు పంపకం చేయబడతాయి 1959 ఖరీఫ్ పంటకాలంలో విశాఖపట్నం, కర్నూలు, హైదరాబాదు, మహబూబునగరు, నల్గొండ, వరంగల్లు మొత్తం ఏడు జిల్లాలు ఈ అవార్డులను గెలుచుకొన్నాయి. ఆ తరువాత 1959–60 రాబీ పంట కాలంలో విశాఖపట్నం, చిత్తూరు, హైదరాబాదు, నిజామాబాదు, మెదకు మొత్తం ఐదుజిల్లాలు ఈ అవార్డులను గెలుచుకొన్నాయి. ఆధునిక వ్యవసాయ పనిముట్లు మొదలైనవాటి రూపంలో పంపకం చేయబడే ఈ అవార్డులు ఒక్కొక్క దాని విలువ 10,000 రూపాయలు వుంటుంది. హైదరాబాదుజిల్లా, ఈ అవార్డును గెలుచుకోవటమే కాకుండా, రాష్ట్రంలో ఎక్కువశాతం అధిక దిగుబడిచూపిన కారణంగా 1955, 1960 లో వరుసగా ఖరీఫ్, రాబీపంటల ఉద్యమాల సందర్భంగా 'రాజ్య కలశం' సంపాదించుకొన్న ఘనతకూడ దక్కించుకొంది. అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో 2—2—1963 తేదీన జరిగిన 'హార్టికల్చరల్ షో' సందర్భంగా ఏర్పాటుచేయబడిన సభలో సంబంధించిన జిల్లాపరిషత్తుల అధ్యక్షులకు ఈ అవార్డులు బహూకరించబడ్డాయి.

పండ్లు, కూరగాయలు

హైదరాబాదులోను, దాని చుట్టుప్రక్కలా ద్రాక్షసాగును ముఖ్యంగా 'అనాబ్-ఇ-షాహి' రకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో, ద్రాక్షను పెంచేవారికి సబ్సిడీని మంజూరు చేసే పథకం ఒకటి 1961–62 లో ప్రారంభించబడింది. కనీసం రెండుచెట్లు పెంచే కొద్దిపాటి పెంపకంకొరకు, రూ 100 గరిష్టపరిమితికి లోబడి 20 రూపాయల సబ్సిడీ ఇవ్వబడుతుంది. కాగా 15 చెట్లువేసే లేదా ఇరవై సెంట్ల భూమిలో చెట్లువేసే మోతుబరి పెంపకందారుకు 500 రూపాయల గరిష్టపరిమితికి లోబడి 250 రూపాయల సబ్సిడీ ఇవ్వబడుతుంది. ఈ పథకాన్ని 1962–63 లో కూడ కొనసాగించడం జరిగింది. 1961–62 లో సుమారు 13,000 రూపాయల మొత్తం సబ్సిడీగా ఇవ్వబడింది. 1963 మార్చి అంతానికి రూ 15,000 పంపకం చేయబడుతుందని ఆశించబడుతున్నది.

తోటల పెంపకం సిబ్బంది, విస్తరణ సిబ్బంది వివిధరకాల పండ్లను, కూరగాయలను పండించటంలో రైతులకు తోడ్పడుతున్నారు. హైదరాబాదు నగరమున, దాని చుట్టుప్రక్క ప్రాంతాలలోను జనసంఖ్య 50 వేలకు మించియుండే పట్నాలలోను కూరగాయలు ఎక్కువగా పండించేట్టు ప్రోత్సాహమివ్వటానికి సంబంధించిన ఒక పథకం ప్రస్తుతం ప్రభుత్వంవారి పరిశీలనలో వుంది. మేలురకం కూరగాయల విత్తనాలను, మొక్కలను రైతులకు సరఫరాచేయటానికి వారికి సగం ధరకు క్రిమిసంహారకాలను సమకూర్చటానికి ఈ పథకం క్రింద ఉద్దేశించబడింది. అంతేకాకుండా సస్యరక్షణ పరికరాలను, ఎకరాకు రూ 500 ల చొప్పున స్వల్పకాలిక ఋణాలను సమకూర్చటం ద్వారా రైతులకు తోడ్పడడానికికూడా ఉద్దేశించబడింది. ఈ ఏర్పాట్లతో హైదరాబాదు చుట్టుప్రక్కలలో అదనంగా 5 వేల ఎకరాల భూమిలోనూ, ఒక్కొక్కపట్నంలో 100 ఎకరాలచొప్పున 40 పట్నాలలో 41,000 ఎకరాల భూమిలో కూరగాయలు పండించబడతాయని ఆశించబడుతున్నది.

కూరగాయలను పండించటానికి సంబంధించిన కార్యకలాపాలను విస్తృతపరచటానికి ఉద్దేశించబడ్డ పై పథకానికి తోడుగా, 1962 అక్టోబరునుంచి జంటనగరాలలో ఇంటింటికి తిరిగి కూరగాయల విత్తనాలు, మొక్కలు సరఫరా చేయటంతోసహా తీవ్ర కృషి కొనసాగించబడుతున్నది. ఇంతవరకు 12,000 కిలోగ్రాముల కూరగాయల విత్తనాలు, సుమారు 11 లక్షల మొక్కలు పదివేల కుటుంబాలకు సరఫరాచేయబడ్డాయి. కూరగాయల విత్తనాలవిషయంలో పెరుగుతున్న గిరాకిదృష్ట్యా, వాటిని సబబైన ధరలకు అందుబాటులో వుండేటట్టు చూడటానికిగాను అన్ని వ్యవసాయ పరిశోధనా కేంద్రాలలోను, శాశ్వత ప్రభుత్వ విత్తనాల కేంద్రాలలోను కూరగాయల విత్తనాలను అధికంగా పండించే కార్యక్రమం చేపట్టబడింది. ప్రాధాన్యతా ప్రాతిపదికమీద ఈ పనిని చేపట్టవలసిందిగా పరిశోధనా కేంద్రాలపై అజమాయిషీ వహించే అధికార్లతోసహా, వ్యవసాయ అధికార్లందరినీ ఆదేశించటం జరిగింది. వారు రైతాంగంలో సన్నిహితంగా మెలగుతూ, సకాలంలో వారికి సలహాలిస్తూ, కావలసిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు మొదలైనవాటి సరఫరాగురించి తగు ఏర్పాట్లుచేస్తూ, వారికి తోడ్పడుతారు. ఈ చర్యలతోపాటు కూరగాయలను పండించటంకోసం ప్రతిపాదించబడిన విస్తృతపథకంద్వారా నానాటికి పెరుగుతున్న కూరగాయల గిరాకీని తీర్చటానికి, వాటి ధరలను సబబైన స్థాయిలోవుంచటానికి ఆస్కారం ఏర్పడుతుంది.

వ్యవసాయ ఇంజనీరింగు

భూమిని సేద్యార్హం చేయడం, భూసారరక్షణ, బావులుత్రవ్వడం, అద్దెకు ఆయిలుఇంజన్లు, విద్యుచ్ఛక్తి మోటారుపంపుసెట్లు సరఫరా చేయడం—ఇవన్నీ వ్యవసాయ ఇంజనీరింగు కార్యకలాపాలలోకి వస్తాయి. వీటి వివరాలు ఇలా వున్నాయి.

1. భూమిని సేద్యార్హం చేయడం : భూమి అభివృద్ధి కార్యక్రమాలక్రింద ఈ శాఖవారు నీటిపారుదల ప్రాజెక్టులక్రింద ఉన్న భూములను చదునుచేసే పనిని, కలుపు మొక్కలున్న భూములను, పనికిరాని అడవులను సేద్యార్హంచేసే పనిని నిర్వహిస్తున్నారు.

భూములను సేద్యార్హం చేయడానికై ఈ శాఖకు 165 బుల్‌డోజర్లు, క్రాలర్ ట్రాక్టర్లు ఉన్నాయి. వీటిలో మిట్టపల్లాలను చదునుచేయడానికి 125 యంత్రాలను, దున్నడానికి 40 ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. ఈ సంవత్సరం ఈ యంత్రాలన్నీ కలసి ఇంతవరకు 11,780 ఎకరాలలో 58,893 గంటల పాటు పని చేశాయి.

ప్రణాళికా పరిమితులపైన నిర్బంధం ఉన్న మూలంగా 1963—64 సంవత్సరానికి భూమి అభివృద్ధి కార్యక్రమం క్రింద రూ. 4.00 లక్షల ప్రణాళికా కేటాయింపు మాత్రమే చేయబడింది. ఇది ఈ యంత్రాలను నిర్వహించడానికి మాత్రమే సరిపోతుంది.

కేంద్ర రంగం క్రింద బంజరు భూములను (బంజరు భూములను సేద్యార్హం చేయడానికి సంబంధించిన సంఘం సర్వే చేసిన బంజరు భూములను) సేద్యార్హం చేయడానికై ఒక పథకాన్ని 1963—64లో తలపెట్టడం జరిగింది. దీని క్రింద ట్రాక్టర్లు మొదలైన వాటిని కొనడానికి 2,400 ఎకరాల ప్రాంతాన్ని సేద్యార్హం చేయడానికి రూ. 15 లక్షల ప్రణాళికా కేటాయింపు చేయబడింది.

భూసార రక్షణ

వ్యవసాయ ఇంజనీరింగు క్రింద ఉన్న మరో ముఖ్య కార్యకలాపం భూసార రక్షణ, కాంటూరు కట్టల నిర్మాణం, ఆ తరువాత తగిన చర్యలు తీసికోవడం ఈ పథకంలో ముఖ్యమయిన అంశాలు. రెండవ ప్రణాళికా కాలంలో భూసార రక్షణ చర్యలు 71,338 ఎకరాలలో తీసుకోబడ్డాయి, దానికి 71.62 లక్షలు ఖర్చయ్యాయి.

పెద్ద తరహా ప్రదర్శన ప్రాజెక్టులను కొనసాగించడం భూసార రక్షణ కార్యక్రమాల్లో ముఖ్యమైన అంశం. ఈ కార్యక్రమం క్రింద తగిన విధంగా నేల కోత నివారణ, ఎరువుల వాడకం వంటి కలయిక పద్ధతులతో భూసార రక్షణ చర్యలన్నింటిని ప్రదర్శించి మెట్ట సాగులో ఇట్టి కలయిక పద్ధతులవల్ల కలిగె సత్ప్రయోజనాలను గురించి వ్యవసాయదార్లకు నచ్చ చెప్పడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఇలాంటివి అయిదు ప్రాజెక్టులున్నాయి. అందులో నాలుగు కేంద్ర ప్రభుత్వానివి, అయిదోది రాష్ట్ర ప్రభుత్వ పథకం. ఇవి కడప జిల్లా రాయచోటిలోను, హైదరాబాదు జిల్లా

కొత్తూరు, కనకమామిడిలలోను, శ్రీకాకుళం జిల్లా రణస్థలంలోను, నెల్లూరు జిల్లా జమ్మలతాలెంలోను ఉన్నాయి. ఈ పథకాల కోసం కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద రూ. 0.56 లక్ష కేటాయింపు, కనకమామిడి పెద్ద తరహా ప్రదర్శనా ప్లాటులకోసం రాష్ట్ర ప్రణాళికా క్రింద రూ. 0.06 లక్ష కేటాయింపు చేయబడింది.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 3.27 లక్షల ఎకరాల ప్రాంతం ఈ కార్యక్రమంలో చేర్చబడింది. 1961—62లో 27,335 ఎకరాల ప్రాంతంలో ఈ కార్యక్రమం అమలు జరపబడింది. 1963—64 లో రూ. 50 లక్షల కేటాయింపు చేయబడింది. ఇందులో ప్రణాళికా కేటాయింపు కాని రూ. 25 లక్షలు కూడా చేరి ఉన్నాయి.

ప్రస్తుత అవాంతర పరిస్థితి దృష్ట్యా దేశంలో అధికాహారోత్పత్తి అవసరం ఎంతైనా ఉన్నది. భూసార రక్షణకు ఏర్పాటు చేసిన పథకాలన్నీ అధికాహారోత్పత్తికి తోడ్పడేవే కనుక భూసార రక్షణ కార్యక్రమాలను ఉధృతంగా కొనసాగించడానికి తలపెట్టబడింది. మూడవ ప్రణాళికా కాలంలో, భూసార రక్షణ కార్యక్రమాల క్రింద రాష్ట్ర ప్రభుత్వం గనక రూ. 1.00 కోటి కేటాయించినట్లయితే రూ. 2.00 కోట్ల అదనపు నిధులను యివ్వడానికి భారత ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఈ కేటాయింపులో ప్రస్తుతమున్న గరిష్ట పరిమితికి పైగా ప్రణాళికా కేటాయింపు కాక 1962—63 లో రూ. 5.00 లక్షలు, 1963—64 లో రూ. 25.00 లక్షలు లక్ష్యం చేయబడ్డాయి.

చిన్నతరహా నీటిపారుదల కార్యక్రమాలు

నీటి పారుదల అభివృద్ధిలో పెద్ద తరహా నీటిపారుదల పనులు ఎంత ముఖ్యమో చిన్న తరహా నీటి పారుదల పనులు కూడా అంతే ముఖ్యం. ఎందు వల్లనంటే వాటిని తక్కువ పెట్టుబడితో, అది స్థానిక వనర్లతో శీఘ్రంగా పూర్తి చేయవచ్చు. ఫలితాలు కూడ సత్వరంగా లభిస్తాయి. బావిలోని నీటిని వినియోగించడానికై వ్యవసాయశాఖ వారు కొన్ని పథకాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద అద్దె కొనుగోలు పద్ధతిపై ఆయిలు ఇంజన్లు, విద్యుచ్ఛక్తి మోటారు పంపు సెట్లు కొనుక్కోవడానికి అప్పులు యివ్వబడుతున్నాయి; ఆర్టీషియన్ బావులను త్రవ్వుకోవడానికి కూడ దీని క్రింద అప్పులు యివ్వబడుతాయి. పై వాటికి తోడు ప్రస్తుతం ఉన్న బావులలో బోరింగు పెట్టడానికి, గొట్టం బావులను నిర్మించడానికి, శాఖకు సంబంధించిన బోరింగు యంత్రాలను, రాళ్లు బద్దలు గొట్టె యంత్రాలను అద్దెకివ్వడానికి కూడ తలపెట్టబడింది. తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకమైన తోడిపోత సాగు పథకం ఒకటి కూడా అమలు జరుపబడుతూంది. దీని క్రింద ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో ప్రాథమిక సర్వే చేయబడింది. కాల్వలనుంచి నీటిని తోడి పోసుకోడానికై పంపు సెట్లను పెట్టుకోడానికి గాను

సహకార సంఘాలుగా ఏర్పడే వ్యవసాయదార్లకు అప్పులను మంజూరు చేయడానికి కూడ తలపెట్టబడింది.

తోడు పోత సాగు పథకాలు రెండింటిని అమలు పరచడం, ప్రైవేటు గొట్టపు బావులు త్రవ్వడమే కాకుండా 225 ఆయిలు ఇంజన్లు 275 విద్యుచ్ఛక్తి మోటారు పంపుసెట్లు ఏర్పాటు చేసుకోవడానికి 50 ఆర్టీషియన్ బావులు త్రవ్వుకోడానికి అప్పులను మంజూరు చేయడానికై 1962-63 లో రూ.30.00 లక్షల ప్రణాళికా కేటాయింపు చేయబడింది. చిన్న తరహా నీటి పారుదల కార్యక్రమాల క్రింద 283 ఆయిలు ఇంజన్లు 284 విద్యుచ్ఛక్తి మోటారు పంపు సెట్లు పంచిపెట్టడానికి, 50 ఆర్టీషియన్ బావులను త్రవ్వడానికి 1963-64 లో రూ. 20.00 లక్షల ప్రణాళికా కేటాయింపు చేయడానికి తలపెట్టబడింది. రాళ్లు పగులగొట్టే యంత్రాల ద్వారా ప్రస్తుతమున్న మామూలు బావులను లోతు చేయడానికిగాను బోరింగు యంత్రాలను అద్దెకివ్వడంతో పాటు తోడి పోత సాగు ప్రాజెక్టులు రెండింటిని అమలు పర్చడానికి పంపింగు సెట్ షెడ్డులను నిర్మించడానికి ప్రస్తుతమున్న గొట్టం బావులను విద్యుదీకరించడానికి కూడ తలపెట్టబడింది.

వర్షాభావం వల్ల ఎప్పుడూ దెబ్బతింటుండే ప్రాంతాల అభివృద్ధి

దక్షిణ భారత రాష్ట్రాలలో వర్షాభావంవల్ల ఎప్పుడూ దెబ్బతింటుండే ప్రాంతాలను అభివృద్ధి చేయడానికై శాశ్వత నివారణ చర్యగా ఒక మూసాయిదా ప్రణాళికను భారత ప్రభుత్వం వారు తయారు చేశారు. వర్షాభావంవల్ల దెబ్బతింటున్న జిల్లాలను కొన్నింటిని ఎంపికచేసి వాటిలో మూడేళ్ళపాటు ఈ పథకాన్ని పైలటు ప్రాతిపదికపై నిర్వహించాలనీ అప్పుడు దానిమీద గడించిన అనుభవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రాంతాలకు వర్తించేటట్లుగా ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించుకోవచ్చునని వారు తెలిపారు. సంబంధించిన శాఖాధిపతులతో ఈ ముసాయిదా ప్రణాళికా గురించి రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించింది. పైలెటు ప్రాతిపదికపై ఈ పథకాన్ని అమలు పరచడానికిగాను నల్లగొండ, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్, హైదరాబాదు, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్క తాలూకా అనంతపురం చిత్తూరు తాలూకాలు రెండూ ఎంపిక చేయబడ్డాయి.

1962-63 లో భారత ప్రభుత్వంవారు ఈ పథకాన్ని ఆమోదించారు. ప్రణాళికతో కాకుండా రూ. 35.00 లక్షల కేటాయింపు చేయబడింది. 1963-64 సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళికలో కాకుండా రూ. 81.00 లక్షల మొత్తం తలపెట్టబడింది. రాళ్లు పగులగొట్టడానికి, బావులను లోతు చేయడానికి అవసరమైన సామగ్రి, పవర్ డ్రిల్లర్లు మొదలైనవాటిని కొనడానికి పంపు సెట్లను కొనుక్కొనేందుకు అప్పులివ్వడానికి ఈ పథకం ఉద్దేశిస్తుంది.

వ్యవసాయ పనిముట్లు

రాజేంద్రనగర్ ప్రాంతంలో మేలురకం వ్యవసాయ పనిముట్లను గూర్చి పరిశోధనా పరీక్షలు జరిపి, శిక్షణ ఇచ్చే కేంద్ర స్థాపనకు పథకం.

1962–63 లో ఈ పథకం ప్రారంభించబడింది. భవనాల నిర్మాణం, యంత్రాలు కొనడం జరుగుతున్నది. దిగువ తెలిపిన పనులతో ఈ పథకం 1963–64 లో కొనసాగించబడుతుంది.

(1) వరిసాగుకు పనిముట్లను రూపొందించడం.

(i) వరి విత్తనాలు నాటేవి.

(ii) పైరును కోసేవి.

(iii) కుప్పనూర్చేవి, తూర్పార పట్టేవి.

(2) వివిధ పంటలకు విత్తనాలు ఎరువు డ్రిల్లును అభివృద్ధి పరచబడేవి.

(3) కాయగూరల పంటకోసం తోటభూమి పనిముట్లును అభివృద్ధిపరచడం.

(4) ఒంటెద్దు పనిముట్లను అభివృద్ధి పరచడం.

(5) పొగాకు మిర్చి పంటలకు లోతున ఎరువులువేసే పనిముట్లను అభివృద్ధి పరచడం.

(6) రూపొందించబడి తయారుచేయబడిన పనిముట్లను పరీక్షచేసి చూడడం.

(7) వ్యవసాయదార్లకు పనికివచ్చే పనిముట్లను తయారుచేసి సరఫరాచేయడం.

వ్యవసాయ కార్యాల నిమిత్తం ఇనుము, ఉక్కు

రేకులు తప్ప వ్యవసాయ కార్యాలకు అవసరమయ్యే దాదాపు అన్ని రకాల వస్తువుల పంపిణీపై నిషేధాన్ని భారతప్రభుత్వంవారు సడలించారు. ప్రస్తుత విధానాన్ని బట్టి బండి చక్రాలకు ఎం. ఎస్. ప్లాట్లు, ఇరుసులకు ఎం. ఎస్. స్క్వేర్లు వంటి వాటిని ఎవరైనా సరే పర్మిట్లు లేకుండానే కొనుక్కోవచ్చు.

జి. సి. రేకులు తదితర రేకుల సరఫరా పరిస్థితి ఏమీ బాగుపడలేదు. ఈ విషయం భారత ప్రభుత్వం వారి దృష్టికి తేబడింది. ఈ రాష్ట్రానికి రేకుల సరఫరాను ఎక్కువ చేయడానికై కొత్త ఢిల్లీలో ఇనుము, ఉక్కుకు సంబంధించిన లైజాను ఆఫీసరు చర్యలు తీసుకుంటున్నారు. ఇంతవరకు 2,600 టన్నుల రేకులు అందాయి.

ఇనుము, ఉక్కే కాకుండా రద్దీ ఇనుము కూడా మనకు అందుతుంది. 1962—63 లో ఇంతవరకు 286 టన్నుల రద్దీ ఇనుము అందినది. వ్యవసాయ పనిముట్లను తయారు చేయడానికి ఈ శాఖ ఆమోదించిన వారికి ఈ రద్దీ ఇనుము పంపిణీ చేయబడుతుంది. అలా ఉత్పత్తి చేయబడిన పనిముట్లు జిల్లా వ్యవసాయాధికార్లు నిర్ణయించిన రేట్ల ప్రకారం రైతులకు అమ్మబడుతున్నాయి.

ప్రచారం

వ్యవసాయదారుని ప్రయోజనం కోసం వివిధ పరిశోధనా ఫలితాలను గురించి అధిక వ్యవసాయోత్పత్తికి మేలు రకపు పద్ధతుల గురించి సమాచారాన్ని అందజేయడమే ఈ ప్రచార విభాగ ముఖ్యోద్దేశం. సినిమా ప్రదర్శనలు, ప్రదర్శనలు, సరళ శైలిలోను వ్యవసాయదారుని భాషలోను వ్రాయబడినట్టి లీఫ్‌లెట్లను, కరపత్రాలను, ఫోల్డర్లను, చిన్న పుస్తకాలను, పోస్టర్లను పంచి పెట్టడం ద్వారా ఈ ప్రచారం సాగుతున్నది. అంతేగాకుండా "పాడి పంటలు" అనే పేరుతో తెలుగులో ఒక మాసపత్రిక కూడా ప్రచురించబడుతున్నది. ఈ పత్రిక ప్రతులు సగటున 40,000 అమ్ముడు పోతున్నాయి.

జాతీయ అవాంతర పరిస్థితి దృష్ట్యా 1962—63 లో హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల్లోను బయటా వివిధ అంశాల మీద ముఖ్యంగా కాయగూరలను అధికంగా పండించడానికి సంబంధించి వంద సినిమా ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి, విజయవాడలో సర్వోదయ సమ్మేళనం వారు, తిరుపతిలో యువజన కాంగ్రేసువారు, హైదరాబాదులో పారిశ్రామిక ప్రదర్శన సంఘంవారు ఏర్పాటు చేసిన అఖిల భారత స్థాయి ప్రదర్శనాల్లో యీ శాఖ పాల్గొన్నది. ఈ పటి హైదరాబాదు ప్రదర్శనలో ఈ శాఖ మన ప్రస్తుత కర్తవ్యం అంటే "జాతీయ అవాంతర పరిస్థితి"లో వ్యవసాయం నిర్వహించే పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వ నిర్ణయించి పెవిలియనును ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఉత్తమ ప్రదర్శనాలయంగా నిర్ణయించబడింది. అలంకరణకు, ప్రదర్శనలకు రెంటికీ మొదటి తరగతి బహుమానాలు వచ్చాయి. గత సంవత్సరం మద్రాసులో జరిగిన రెండవ జాతీయ వ్యవసాయ ప్రదర్శనలో కూడ మన రాష్ట్రపెవిలియనుకే ప్రథమ బహుమతి వచ్చిన సంగతి గౌరవ సభ్యులు ఎరిగినదే. ఈ విషయంలో వ్యవసాయ శాఖ ప్రముఖ పాత్ర వహించింది.

ఈ సంవత్సరంలో మొత్తం 58,605 కరపత్రాలు మొదలైనవి ఈ శాఖకు చెందిన ఆఫ్ సెట్ ప్రెస్ లో తెలుగులోను, ఇంగ్లీషులోను ప్రచురించబడ్డాయి. మరో 5,000 పత్రాలు ప్రభుత్వ ముద్రణాలయంలోను ప్రైవేటు ఈ ముద్రణాలయంలోను ముద్రించబడ్డాయి. ఉత్పత్తికి, ఎరువుల వాడకాలకు, సస్యరక్షణ, కూరగాయలు, పళ్ళు మొదలైన వ్యవసాయ సంబంధమైన 37 విషయాలను గురించి వీటిలో వివరించడం జరిగింది.

కడప జిల్లా అనంతరాజు పేటలోని ప్రభుత్వ పండ్ల నిలువ కార్మాగారంలో తయారైన పండ్ల వస్తువులను ప్రచారంలోకి తేవడానికి గాని మొత్తం రూ. 1.00 లక్ష కేటాయింపుతో మూడవ ప్రణాళికా కాలంలో అమలు జరపడానికి ఒక పథకాన్ని మంజూరు చేయడం జరిగింది.

ముఖ్యంగా ప్రస్తుత జాతీయ అవాంతర పరిస్థితి వంటి క్లిష్ట పరిస్థితుల్లో వ్యవసాయ ప్రముఖమైన పాత్ర వహిస్తుందనే సంగతి గౌరవ సభ్యులకు తెలిసినదే. పౌరులకూ యుద్ధంలో పోరాడుతున్న జవానులకూ కావలసిన ఆహారాన్ని తదితర అవసరాలను సమకూర్చేది వ్యవసాయమే కదా. ప్రస్తుతం మనకున్న వనర్లన్నిటితోను మన సైనిక బలాన్ని సన్నద్ధం చేయడమే అత్యంత ముఖ్యం. కాబట్టి, అట్టే అదనపు ఆర్థిక చిక్కులకు లోనుగాకుండా వ్యవసాయోత్పత్తికి అవసరమైన ప్రాముఖ్యాన్ని ఇస్తూ మన ప్రణాళికను సవరించుకోవడానికి తీవ్రంగా కృషి చేయ వలసి యున్నది.

ఆహార ధాన్యాలు, ప్రత్తి, నూనె విత్తనాలు, చెరకు, కాయగూరల ఉత్పత్తిని అధికం చేయవలసిన అవసరం యెంతైనా ఉన్నది. కనుకను ఈ ఈ లక్ష్యాలను సాధించడానికి అదనపు నిధులను కేటాయించడం సాధ్యం కాదు. కనుకను వ్యవసాయ శాఖ వారు ప్రస్తుతం అమలు పరుస్తున్నటువంటి పథకాలను పునః పరిశీలించి ప్రస్తుతం అంత ముఖ్యం కానటువంటి పరిశోధనా పథకాల అమలును పరిస్తుతానికి తగ్గించి వేయడమో వాయిదా వేయడమో జరిగింది. సత్వర ఫలితాలు యివ్వగలిగిన చిన్నతరహా నీటి పారుదల, భూసార రక్షణ కార్యక్రమాల కేటాయింపులను చాలవరకు అధికం చేయడం కూడ జరిగింది. ప్రస్తుతం అమలు జరుపుతున్నట్టి ఈ చర్యలతో వ్యవసాయోత్పత్తి క్రింద వచ్చే పదాదికి నిర్ణయించిన లక్ష్యాలను నిస్సందేహంగా సాధించగలమని విశ్వశిస్తున్నాను. ప్రధానమైన నిర్మాణాత్మకమైన ఈ కృషిలో సహకరించవలసిందని గౌరవ సభ్యులను, జిల్లా పరిషత్తులను, పంచాయతీ సమితులను ఉత్సాహవంతులైన వ్యవసాయదార్లను అర్థిస్తున్నాను.

మార్కెటింగు

మన రాష్ట్రంలో విస్తారంగా పండించబడుతూ వున్న వ్యవసాయ సరుకుల క్రయ విక్రయాలకు అధిక ప్రాముఖ్యమున్నది.

2. ఇంతకు ముందు వ్యవసాయ శాఖలో ఒక భాగంగా వుంటూవున్న మార్కెటింగు వ్యవస్థ, పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోని మార్కెటు శాఖ మాదిరిగా 1-2-1962 వ తేదీ నుండి ఒక ప్రత్యేక శాఖగా రూపొందించబడింది. "మార్కెటింగు డైరెక్టరు" ఈ శాఖకు అధిపతిగా వుంటారు.

3. వ్యవసాయ ఉత్పత్తులకు సరియైన ధర, చక్కటి మార్కెటు సౌకర్యాలు కలిగించే ఉద్దేశంతో వ్యవసాయ మార్కెట్ల చట్టం క్రింద రాష్ట్రంలో క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బహిరంగ వేలానికీ, ఆ రోజు వ్యాపారం పూర్తయ్యే సమయానికి అమ్మకం కాకుండా మిగిలిపోయిన సరుకును తాత్కాలికంగా నిలువ చేసుకోడానికి ఆంధ్ర ప్రాంతంలో మార్కెటు కమిటీలు తగు సౌకర్యాలు కలిగిస్తున్నాయి, ఆ విధంగా నిలువ చేసుకొనేటందుకు సౌకర్యాలను కలిగించడానికి గుంటూరు, శ్రీకాకుళం, కడప, కర్నూలు మార్కెటు కమిటీలకు అప్పుగా రెండవ పంచవర్ష ప్రణాళికలో రూ. 14.00 లక్షల మొత్తం మంజూరు చేయటం జరిగింది. 1961–62 లో కూడా విజయవాడ, అనకాపల్లి, అనంతపురం, చిత్తూరు మార్కెటు కమిటీలకు రూ. 2.04 లక్షల మొత్తం అప్పుగా ఇవ్వబడింది. 1962–63 లో ఆంధ్ర ప్రాంతంలోని వివిధ మార్కెటు కమిటీలకు అప్పులివ్వడానికి మొత్తం రూ.1,82,000/–లు మంజూరు చేయబడ్డాయి. అత్యవసర పరిస్థితి కారణంగా ప్రణాళికను మార్పు చేయవలసిన అవసరం దృష్ట్యా ఋణసహాయంగా 1963–64 బడ్జెటులో ఇట్టి మొత్తాన్ని ఏర్పాటు చేయడానికి వీలులేకపోయింది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కారణంగా ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన పూర్వపు హైదరాబాదు రాష్ట్ర మార్కెటు కమిటీల కేంద్ర నిధి 40 శాతం విరాళాల దిగుళ్ళనుండీ, తెలిక వాయిదాలలో వసూలు చేయబడే 10 శాతం కేంద్ర నిధిలోని మిగుళ్ళ నుండీ తెలంగాణాలోని మార్కెటు కమిటీలకు అప్పులు ఇవ్వబడ్డాయి. రెండవ పంచవర్ష ప్రణాళికలో మార్కెటు యార్డులకోసం స్థలాలను సేకరించేటందుకు నల్గొండ మార్కెటు కమిటీకి రూ.30,000లు, సూర్యాపేట మార్కెటు కమిటీకి రూ. 20,000 లు ఋణాలుగా కేంద్ర నిధినుండి ఇచ్చారు, 1961–62 లో మార్కెటు కమిటీలకు రూ. 7,700 మొత్తం ఇవ్వబడింది. 1962–63 లో మార్కెటు కమిటీలకు ఋణాలుగా కేంద్రనిధి బడ్జెటులో రూ. 79.100 లు కేటాయించబడ్డాయి. ఈ మొత్తాన్ని తేలిక వాయిదాలపై వడ్డీతోసహా తీర్చాల్సి వుంటుంది. అదే విధంగా 1963–64 లో మార్కెటు కమిటీలకు ఋణాలుగా కేంద్ర నిధి బడ్జెటులో ఒక లక్ష రూపాయల మొత్తం కేటాయించబడుతుంది. 1962–63 లో తెలంగాణా ప్రాంతంలో క్రమబద్ధమైన మార్కెట్లుగా 7 కేంద్రాలను ప్రకటించడం జరిగింది. అవేమిటంటే కొల్హాపూరు, వేములవాడ, సిరిసిల్ల, ఆసీఫాబాదు, బోధన్ చెన్నూరు, ఎల్లందు.

4. 1961–62 లో తెలంగాణాలోని మార్కెటు కమిటీలకు రూ. 20,938ల మేరకు సహాయక గ్రాంటు ఏర్పాటు చేయటం జరిగింది. 1962–63 బడ్జెటులో కూడ రూ. 26,902 లు కేటాయించబడ్డాయి. తమ సొంత ఆదాయ మార్గాల నుండి అభివృద్ధి పనులను చేపట్టలేని మార్కెటు కమిటీలకు ఆర్థిక సహాయాన్ని కలుగజేసేటందుకు కేంద్రనిధి మిగుళ్ళ నుండి మార్కెటింగు డైరెక్టరు ఈ సహాయక గ్రాంట్లను మంజూరు చేస్తున్నారు. 1963–64లో కేంద్రనిధి బడ్జెటులో సహాయక గ్రాంట్లుగా రూ.75,000ల మొత్తం కేటాయించబడుతుంది.

5. వరుసగా మూడు సంవత్సరాలకు వార్షిక సబ్సిడీగా 50:50 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా క్రమబద్ధమైన ప్రతి మార్కెటుకు రూ.1,666లు చొప్పున రూ. 11,662 ల సబ్సిడీని 1961–62లో ఇచ్చారు. ఈ సబ్సిడీ క్రమబద్ధమైన మార్కెట్ల సబ్సిడీ పథకం క్రింద వార్షిక ఆదాయం రూ. 25,000 లకు తక్కువ వుండే మార్కెట్లకు లభ్యమౌతుంది. 50 : 50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ఇచ్చిన రూ. 13,000ల మొత్తం 1962–63 సంవత్సరానికి కేటాయించడం జరిగింది. అందులో రూ. 7,00 లు ఆంధ్రప్రాంతంలోని మార్కెటు కమిటీలకు, రూ. 6,000 లు తెలంగాణా ప్రాంతంలో మార్కెటులకు ఈ సంవత్సరం ఇచ్చారు. అత్యవసర పరిస్థితి కారణంగాను, ఆర్థిక ఇబ్బందులవల్లా 1963–64 సంవత్సరానికి ఎటువంటి కేటాయింపు చేయడానికి వీలులేకపోయింది. వ్యవసాయదారునికి మంచి ధరలు వచ్చేటట్లు చేయగలిగే మరొక ముఖ్యమైన సాధన యేమిటంటే వ్యవసాయోత్పత్తులను వర్గీకరించడం అంటే వాటి వాటి నాణ్యతను బట్టి సరుకులను వర్గీకరించడం అన్నమాట. వ్యవసాయోత్పత్తులను వర్గీకరించడానికి వీలు కలిగించేటందుకు స్టాండర్డు అగ్‌మార్కు స్పెసిఫికేషన్లతో 1937, కేంద్ర వ్యవసాయోత్పత్తి (గ్రేడింగు, మార్కెటింగు) చట్టం అమలులో వుంది. బియ్యం, బెల్లం, పళ్ళు, నెయ్యి, గ్రుడ్లు, వర్జీనియా పొగాకు, జనుమువంటి వివిధ సరుకుల విషయంలో స్పెసిఫికేషన్లు ఏర్పాటు చేశారు. వర్జీనియా పొగాకు గ్రేడింగు కోసం అధికారం పొందిన ప్యాకర్లు 210 మందికి పైగా ఉన్నారు. నేతి గ్రేడింగు కేంద్రాలు 18 ఉన్నాయి. 1962-63 లో సుమారు 44,600 మణుగుల నెయ్యి, 59 మి. పౌన్ల వర్జీనియా పొగాకు, 2,800 మణుగుల నువ్వుల నూనె, 6,200 బేళ్ళ (బేలు 400 పౌన్లు) జనుము, 38,500పౌన్ల చందన తైలం రాష్ట్రంలో వర్గీకరింపబడ్డాయి. నేతి వర్గీకరణకు ప్రభుత్వానికి చెందిన ప్రయోగశాలల స్థాపనకు 1961–62 లో లక్షరూపాయల ఖర్చు అయ్యే పథకం ఒకటి ప్రతిపాదింపబడింది. ప్రభుత్వానికి చెందిన ప్రయోగశాలలలో నేతి వర్గీకరణలో బహుశా ఏవైనా లోపాలు జరిగినపుడు అందుపై ఏర్పడే చట్టబద్ధమైన అంశాలకు సంబంధించి విశదీకరణ అవసరమైన కారణంగా దీనిని ప్రారంభించడానికి వీలు లేకపోయింది. అయినప్పటికి 1962-63 లో ప్రభుత్వానికి సంబంధించిన ప్రయోగశాలల స్థాపనకోసం రూ.65,000ల మొత్తం ఉద్దేశింపబడింది. కడపజిల్లా ముద్దనూరులో ప్రభుత్వ నేతి వర్గీకరణ ప్రయోగశాలను స్థాపించడానికి ప్రభుత్వంవారు రూ.24,545ల మొత్తం మంజూరు చేశారు. ఇది త్వరలో ప్రారంభించబడుతుంది. ప్రభుత్వానికి చెందిన ప్రయోగశాలలను స్థాపించడమే కాకుండా మార్కెటింగు శాఖ, మూడవ పంచవర్ష ప్రణాళికలో పై కేంద్ర చట్టం క్రింద వ్యవసాయోత్పత్తులను వర్గీకరించేటందుకు పథకం ఒకదాన్ని ప్రతిపాదించింది. ముఖ్యమైన వ్యవసాయ సరుకులు అవి మొట్టమొదట చేరవేయబడే ప్రదేశంలోనే వర్గీకరింప బడడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 1961–62 లో ఇందుకోసం రూ. 70;000 లు కేటాయించారు. తెలంగాణా ప్రాంతంలోని 7 మార్కెట్లలో ఈ పథకాన్ని అమలుపరచడం జరిగింది. 7 కేంద్రాలలో అంటే నిజామాబాదు. భువనగిరి, వరంగల్లు, బడేపల్లి, జహీరాబాదు, ఖమ్మం, సూర్యాపేటలలో ఈ

పథకాన్ని కొనసాగించేటందుకు 1962-63 లో రూ. 26,500ల మొత్తాన్ని ప్రభుత్వం వారు మంజూరు చేశారు. మూడు వ్యాపార కేంద్రాలలో మాత్రమే ఈ పథకాన్ని కొనసాగించేటందుకు 1963-64 సంవత్సరానికి రూ. 10,000 లు మాత్రమే కేటాయించారు.

7. చాలమంది వ్యవసాయదార్లకు ప్రస్తుత మార్కెటుధరలు తెలియవు. తరుచుగా వారు చాలతక్కువ ధరలకే గ్రామాలలో తమ పంటలను అమ్మకుంటూ వుంటారు. ముఖ్యమైన వస్తువులకు ఆ రోజు మార్కెటులో వున్న ధరలను ఆంధ్రలో వున్న 38 కేంద్రాలలోను తెలంగాణాలో వున్న కేంద్రాలలోను సేకరించడం జరుగుతూవుంది. ముఖ్య వ్యాపార కేంద్రాలలో ధరలను ఆకాశవాణి, హైదరాబాదు, విజయవాడ కేంద్రాలకు గ్రామస్థుల కార్యక్రమంలో ప్రసారం చేసే నిమిత్తం పంపబడుతూ వున్నాయి. ఇందువల్ల మారుమూల గ్రామంలో వున్న వ్యవసాయదారులుకూడ వారి పంటల ధరలు ఏవిధంగా ఉన్నాయో తెలుసుకొని సాధ్యమైనంతవరకు గరిష్టంగా లాభాన్ని పొందేలా వారి పంటలను ఎప్పుడు అమ్ముకోవడమో, ఎప్పుడు నిలువ చేసుకోవడమో వారంతట వారే నిర్ణయించుకోవడానికి వీలు కలుగుతుంది. మన దేశంలో వ్యవసాయ మార్కెటింగు అభివృద్ధికి, మార్కెటు సమాచారాన్ని అందించే ఏకీకృత పథకంగా, పేర్కొనబడే పథకం క్రింద ఇది అమలు జరపబడుతూ వుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడ ఆర్థిక సహాయాన్ని ఇస్తున్నది. రెండవ ప్రణాళికలో ఇది అమలు జరపబడింది. మూడవ ప్రణాళికలో ఇది కొనసాగింపబడుతున్నది. 1961-62 లో ప్రణాళికేతర కార్యక్రమం క్రింద రూ. 60,000 లు, ప్రణాళికా పథకం క్రింద రూ. 1,26,000లు కేటాయించడం జరిగింది. నిర్ణయించిన ఖర్చుక్రింద రూ.60,000లు ప్రణాళిక క్రింద రూ. 1,08,000 లు 1962-63 లో కేటాయించడం జరిగింది. ఈ పథకాన్ని కొనసాగించేటందుకు, మరో తొమ్మిది కేంద్రాలు దీనిని విస్తరించేటందుకు 1963-64 సంవత్సరానికి ప్రణాళికేతర పద్దుక్రింద రూ. 60,100 ల మొత్తం మూడవ పంచవర్ష ప్రణాళిక క్రింద పథకాన్ని విస్తరించేటందుకు 1963-64 బడ్జెటులో మరో 1,40,000 ల మొత్తం కేటాయించడం జరిగింది.

8. రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వేరు వేరు మార్కెటింగు చట్టాలు అమలులో వున్న సంగతి గౌరవ సభ్యులకు తెలిసే వుండవచ్చును. 1961-62 లో ఏకీకృత మార్కెట్ల బిల్లును ప్రభుత్వంవారు రాష్ట్ర శాసన మండలిలో ప్రవేశపెట్టారు. శాసన మండలి దానిని జాయింటు సెలెక్టు కమిటీకి పంపించింది. వ్యవసాయ సంఘాలనుండి, వర్తక సంఘాలనుండి, వివిధ కేంద్రాలలో ప్రజలనుండి అనేక విన్నపాలు జాయింటు సెలెక్టు కమిటీకి అందాయి. జాయింటు సెలెక్టు కమిటీ తిరిగి చర్చలు ప్రారంభించింది కాని గత శాసన సభ కాలపరిమితి ముగిసేలోగా వాటిని పూర్తి చేయ లేకపోయింది. వివిధ వర్గాలనుంచి అందిన విన్నపాలను పురస్కరించుకొని పూర్వపు

ఏకీకృత మార్కెట్టు బిల్లు సవరింపబడుతుంది. అది వచ్చే సమావేశంలో ప్రవేశ పెట్టబడు తుంది. ఆ ప్రకారం ఏకీకృత మార్కెట్ల బిల్లుకూడ తుదిరూపం పొందుతూవున్నది.

గిడ్డంగులు :

జమ్మూ, కాశ్మీరు మినహా దేశమంతటా గిడ్డంగులను ఏర్పాటు చేసేటందుకు అఖిల భారత గ్రామీణ ఋణసౌకర్యాల పరిశీలన సమితి సిఫారసులను పురస్కరించుకొని 1956 లో వ్యవసాయోత్పత్తి (అభివృద్ధి గిడ్డంగి సౌకర్యాలు) కార్పొరేషను చట్టం చేయబడింది. నిల్వ చేయడంలో జరిగే లోపాల కారణంగా నష్టాలు రాకుండా కాపాడేటందుకూ, దయా దాక్షిణ్యములేని వడ్డీవ్యాపారుల నుండి వ్యవసాయదార్లను కాపాడుతూ గిడ్డంగి రసీదు రూపంలో వ్యవసాయ ఋణసౌకర్యాన్ని వారికి కలుగజేసేటందుకు ఈ చట్టం చేయబడింది. సదరు చట్టపు నిబంధనల క్రింద కేంద్ర గిడ్డంగి కార్పొరేషను, అనేక రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషన్లు ఆ ప్రకారం నెలకొల్పబడ్డాయి. ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం 1958 ఆగస్టులో ఆంధ్రప్రదేశ రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషనును ఏర్పరచింది. ఇందులో ఐదుగురు డైరెక్టర్లు, ఒక మేనేజింగు డైరెక్టరు ఉంటారు. వీరిని ఆంధ్రప్రదేశ ప్రభుత్వం నియమిస్తుంది. కార్పొరేషను అధికృత వాటా మూలధనం ఒక కోటి రూపాయలు. ఒక్కొక్కటి వందరూపాయలు. చేసేటటువంటి లక్ష వాటాలు అందులో ఉన్నాయి. రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషను అప్పుడప్పుడు జారీచేసే వాటా మూలధనానికి 50 : 50 నిష్పత్తిలో కేంద్ర గిడ్డంగి కార్పొరేషను, రాష్ట్ర ప్రభుత్వము విరాళమిస్తూ వుండాలి. 1961–62 సంవత్సరాంతానికి ఈ కార్పొరేషను రూ.21·70లక్షల మొత్తాన్ని వాటా మూలధనంగా జారిచేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 1962–63 లో మరో నాలుగు లక్షల వాటా మూలధనం జారీచేయడానికి ఉద్దేశింపబడింది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా మూలధనం క్రింద 1963–64 లో రూ. 2·58 లక్షల మొత్తం కేటాయించడం జరిగింది.

10. (i) గిడ్డంగులస్థాపన, (ii) గిడ్డంగులనిర్మాణం, (iii) స్థలసేకరణ, (iv) వినియోగదార్లను చేర్చుకోవడం, (v) ఋణసౌకర్యాలను కలిగించడంలో ఇంతవరకు సాధించిన ప్రగతిని ఇందుకు జతపరచిన పట్టీ తెలుపుతుంది. కార్పొరేషను పని ప్రారం భించిన సుమారు మొదటి మూడు సంవత్సరాలలోను గిడ్డంగి వసతులను సంపాదించు కోవడంలోను, వినియోగదార్లు గిడ్డంగులకు అలవాటు పడేటట్లు చేయడంలోను మొదట్లో కొన్ని చిక్కులను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ పథకానికి ప్రజాదరణ లభిం చడంవల్ల, దాని కార్యకలాపాలు విస్తరించడంవల్ల వెనుకటి సంవత్సరంలోకంటే ఇపుడు అధికంగా వినియోగదార్లు అలవాటుపడేటట్లు చేయగలిగింది, మొదట్లో కార్పొ రేషనుకు వచ్చిన నష్టం ఇపుడు వచ్చిన లాభంతోను ముందు సంవత్సరాలలో వచ్చే లాభాలతోను భర్తీ చేయబడుతుందని ఆశింపబడుతున్నది. అయితే గిడ్డంగుల వినియోగ

దార్లు ఇదే ప్రకారం వినియోగించుకోవడం జరిగినప్పుడే ఇది సాధ్యమౌతుంది. గిడ్డంగి రసీదులు ఇవ్వడంలోగూడ ధాన్యంపైనా, బియ్యంపైనా అడ్వాన్సులిచ్చే పద్ధతిమీద నిర్బంధాలు విధిస్తూ రిజర్వుబ్యాంకువారు ఇటీవల జారీచేసిన ఆదేశాన్ని బట్టి గిడ్డంగులలో నష్టం వచ్చేటట్లుగా వుంది. 1961–62 లో కూడా గిడ్డంగి రసీదుల ద్వారా జారీచేసిన అడ్వాన్సులను లెక్కలోకి తీసుకొంటూ ధ్యానం, బియ్యంమీద అడ్వాన్సు ఇవ్వడంలో గరిష్ఠపరిమితులను నిర్ణయిస్తూ ఈ ఆదేశం ఇవ్వబడింది. అయితే సహకార మార్కెటింగు ప్రాసెసింగు సంఘాలకు ఇచ్చే అడ్వాన్సులకు ఇది వర్తించదు. గిడ్డంగి రసీదులద్వారా వ్యవసాయదారు తమ పంటలమీద బ్యాంకులలో అడ్వాన్సు తీసుకొనే సౌకర్యాన్ని ఈ నిర్బంధాలు తొలగించి వేస్తున్నాయి. ఎందుకంటే బ్యాంకులు నిర్ణయించిన గరిష్ఠ పరిమితుల మేరకు బ్యాంకు ఏజెంట్లు ఎప్పుడూ తమవద్దకు వచ్చే వర్తకులకు మొత్తాలను పంచివేస్తుంటారు. అందువల్ల వ్యవసాయదార్లకు అడ్వాన్సు లివ్వడానికి పైకం మిగలదు. ఈ చిక్కులను అధిగమించి, కనీసం 1961–92 లో సాగిస్తున్న కార్యకలాపాల మేరకైనా పరిస్థితిని నిలబెట్టే ఉద్దేశంతో కేంద్ర గిడ్డంగి కార్పొరేషనుకు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు, భారత ప్రభుత్వానికి ఈ పరిస్థితి తెలియ జేయబడింది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియావారి ఆదేశానికి కొన్ని సవరణలను సూచిస్తూ ఈ విషయాన్ని భారతప్రభుత్వం, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పరిశీలించాలని కోరడం జరిగింది.

వినియోగదార్లు, బ్యాంకు అడ్వాన్సులు మొదలైనవాటిని చూపే పట్టిక

(i)	బ్యాంకు అడ్వాన్సులు	రూ. 2,96,42,431/-
(ii)	1962–63 లో వినియోగదార్ల వద్దనుంచి అన్ని నెలలకన్నా ఎక్కువగా.	4,46,500 క్వింటాళ్ళు
(iii)	1963 జనవరిలో లభించిన అత్యధికడిపాజిట్లు	2,34,730 క్వింటాళ్ళు
(iv)	ఏడు కేంద్రాలలో గిడ్డంగుల నిర్మాణం చేపట్ట బడింది. త్వరలో మరొక కేంద్రంలో కూడ ప్రారంభింపబడవచ్చు.	
(v)	జి. టి. ఎఫ్. గిడ్డంగులు మూడు కేంద్రాలలో స్వాధీనం చేసుకోబడ్డాయి, మరికొన్ని కేంద్రాలలో గిడ్డంగులను తీసుకొనే ప్రతిపాదన పరిశీలనలో వుంది.	

(vi) మెస్సర్స్ హిందూపూరు వెజిటబుల్స్‌కు చెందిన ఒక పక్కా గిడ్డంగి కూడ తీసుకోబడింది.

(vii) మరో రెండు కేంద్రాల్లో భూ సేకరణకు సంబంధించిన ప్రొసీడింగులు పూర్తి కావస్తున్నాయి. భూములను త్వరలో కార్పొరేషనుకు అప్పగించవచ్చును.

(viii) కొన్ని ఇతర కేంద్రాలలో స్థలాలు సేకరించే విషయం చురుకుగా పరిశీలింప బడుతోంది.

(ix) ఇంతవరకు 39 స్థలాలలో గిడ్డంగులు నెలకొల్పబడ్డాయి. వాటికి 90 బ్రాంచి గిడ్డంగులు ఉన్నాయి.

(x) 1963-64 లో ఇంకా 11 గిడ్డంగులను నెలకొల్పడానికి ప్రతిపాదింపబడింది.